
**Rahul's ✔**
*Topper's Voice*

**AS PER CBCS SYLLABUS**



**LATEST EDITION**
**2022**

# B.A., B.Sc., B.Com., B.B.A. & B.S.W

## I Year I Sem

# తెలుగు

- స్టడీ మ్యాన్యువల్
- స్వల్ప సమాధాన ప్రశ్నలు
- బహుళైచ్ఛిక ప్రశ్నలు
- ఖాళీలను పూరించండి
- ప్రశ్నాపత్రములు
- మాదిరి ప్రశ్నాపత్రములు

**Price ` 119-00**

- by -
**WELL EXPERIENCED LECTURER**

**Rahul Publications**™
**Hyderabad. Ph : 66550071, 9391018098**

All disputes are subjects to Hyderabad Jurisdiction only

# B.A., B.Sc., B.Com., B.B.A. & B.S.W

## I Year I Sem

# తెలుగు

*Inspite of many efforts taken to present this book without errors, some errors might have crept in. Therefore we do not take any legal responsibility for such errors and omissions. However, if they are brought to our notice, they will be corrected in the next edition.*

© *No part of this publications should be reporduced, stored in a retrieval system, or transmitted in any form or by any means, electronic, mechanical, photocopying, recording and/or otherwise without the prior written permission of the publisher*

***Price ` 119-00***

***Sole Distributors :*** ☎ : **66550071, Cell : 9391018098**

VASU BOOK CENTRE

**Shop No. 2, Beside Gokul Chat, Koti, Hyderabad.**

**Maternity Hospital Opp. Lane, Narayan Naik Complex, Koti, Hyderabad.**
**Near Andhra Bank, Subway, Sultan Bazar, Koti, Hyderabad -195.**

C O N T E N T S

# తెలుగు


| | |
|---|---|
| **యూనిట్ - I: ప్రాచీన కవిత్వం** | **1 - 44** |
| **1. శకుంతలోపాఖ్యానం – నన్నయ** | **1 - 17** |
| పద్యాలు – ప్రతిపదార్థ తాత్పర్యములు | 3 - 7 |
| వ్యాసరూప ప్రశ్నలు | 7 - 8 |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | 8 - 12 |
| వ్యాకరణము | 12 - 13 |
| సమాసములు | 13 - 14 |
| **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | **15 - 17** |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 15 - 15 |
| ఖాళీలను పూరింపుము | 16 - 16 |
| లఘు సమాధానం గల ప్రశ్నలు | 17 - 17 |
| **2. గొడగూచి కథ - పాల్కురికి సోమన** | **18 - 30** |
| వ్యాసరూప ప్రశ్నలు | 20 - 22 |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | 22 - 26 |
| వ్యాకరణము | 26 - 27 |
| సమాసములు | 27 - 27 |
| **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | **28 - 30** |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 28 - 28 |
| ఖాళీలను పూరింపుము | 29 - 29 |
| లఘు సమాధానం గల ప్రశ్నలు | 30 - 30 |
| **3. సంవరణుడి తపస్సు - అద్దంకి గంగాధర కవి** | **31 - 44** |
| పద్యాలు – ప్రతిపదార్థ తాత్పర్యములు | 31 - 35 |
| వ్యాసరూప ప్రశ్నలు | 35 - 37 |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | 37 - 39 |

| | |
|---|---|
| వ్యాకరణము | 40 - 40 |
| సమాసములు | 41 - 41 |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | **42 - 44** |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 42 - 42 |
| ఖాళీలను పూరింపుము | 43 - 43 |
| లఘు సమాధానం గల ప్రశ్నలు | 44 - 44 |
| **యూనిట్ - II: ఆధునిక కవిత్వం** | **45 - 90** |
| **1. కాసులు–గురజాడ అప్పారావు** | **45 - 57** |
| పాఠ్యభాగ నేపథ్యం | 45 - 46 |
| పాఠ్యభాగ సారాంశము | 46 - 47 |
| వ్యాసరూప ప్రశ్నలు | 47 - 48 |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | 49 - 51 |
| వ్యాకరణము | 52 - 53 |
| సమాసములు | 53 - 54 |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | **55 - 57** |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 55 - 55 |
| ఖాళీలను పూరింపుము | 56 - 56 |
| లఘు సమాధానం గల ప్రశ్నలు | 57 - 57 |
| **2. రాజు – కవి – డా॥ గుఱ్ఱం జాషువా** | **58 - 71** |
| పాఠ్యభాగ నేపథ్యం | 58 - 58 |
| పాఠ్యభాగ సారాంశము | 58 - 59 |
| వ్యాసరూప ప్రశ్నలు | 60 - 61 |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | 62 - 64 |
| వ్యాకరణము | 64 - 66 |
| సమాసములు | 66 - 68 |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | **69 - 71** |

| | |
|---|---|
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 69 - 69 |
| ఖాళీలను పూరింపుము | 70 - 70 |
| లఘు సమాధానం గల ప్రశ్నలు | 71 - 71 |
| **3. గంగిరెద్దు – పల్లా దుర్గయ్య** | **72 - 81** |
| పాఠ్యభాగ నేపథ్యం | 72 - 72 |
| పాఠ్యభాగ సారాంశము | 72 - 73 |
| వ్యాసరూప ప్రశ్నలు | 73 - 75 |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | 75 - 77 |
| వ్యాకరణము | 77 - 78 |
| సమాసములు | 78 - 78 |
| **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | **79 - 81** |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 79 - 79 |
| ఖాళీలను పూరింపుము | 80 - 80 |
| లఘు సమాధానం గల ప్రశ్నలు | 81 - 81 |
| **4. జయభేరి – శ్రీశ్రీ** | **82 - 90** |
| పాఠ్యభాగ నేపథ్యం | 82 - 82 |
| పాఠ్యభాగ సారాంశము | 83 - 83 |
| వ్యాసరూప ప్రశ్నలు | 83 - 84 |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | 85 - 86 |
| వ్యాకరణము | 86 - 86 |
| సమాసములు | 87 - 87 |
| **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | **88 - 90** |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 88 - 88 |
| ఖాళీలను పూరింపుము | 89 - 89 |
| లఘు సమాధానం గల ప్రశ్నలు | 90 - 90 |

**యూనిట్ - III: ఉపవాచకం** 91 - 110

రుద్రమదేవి (నవల) – ఒద్దిరాజు సోదరులు

పాఠ్యభాగ నేపథ్యం 92 - 92

పాఠ్యభాగ సారాంశము 92 - 92

వ్యాసరూప ప్రశ్నలు 92 - 103

సంగ్రహ సమాధాన ప్రశ్నలు 104 - 110

**యూనిట్ - IV: వ్యాకరణం** 111 - 142

1. పర్యాయ పదాలు 111 - 115
2. నానార్థాలు 116 - 121
3. తెలుగు వాక్యం 122 - 134
4. సంధులు 135 - 139
5. సమాసాలు 140 - 142

SOLVED PREVIOUS QUESTION PAPERS

**August - 2021** **143 - 146**

**November - 2020** **147 - 150**

**November / December - 2019** **151 - 154**

SOLVED MODEL PAPERS

**మాదిరి ప్రశ్నాపత్రము – I** **155 - 157**

**మాదిరి ప్రశ్నాపత్రము – II** **158 - 160**

**మాదిరి ప్రశ్నాపత్రము – III** **161 - 163**

# సిలబస్

## యూనిట్ - I: ప్రాచీన కవిత్వం

1. శకుంతలోపాఖ్యానము - నన్నయ
2. గొడగూచికథ - పాల్కురికి సోమన
3. సంవరణుని తపస్సు - అద్దంకి గంగాధర కవి

## యూనిట్ - II: ఆధునిక కవిత్వం

1. కాసులు - గురజాడ అప్పారావు
2. రాజు - కవి - డా ॥ గుఱ్ఱం జాషువా
3. గంగిరెద్దు - పల్లా దుర్గయ్య
4. జయభేరి - శ్రీశ్రీ

## యూనిట్ - III: ఉపవాచకం

1. రుద్రమదేవి (నవల) - ఒద్దిరాజు సోదరులు

## యూనిట్ - IV: వ్యాకరణం

1. పర్యాయ పదాలు
2. నానార్థాలు
3. తెలుగు వాక్యం
4. సంధులు
5. సమాసాలు

| యూనిట్-1 | **ప్రాచీన పద్యభాగం**<br>1. శకుంతలోపాఖ్యానము<br>2. గొడగూచి కథ<br>3. సంవరణుని తపస్సు |
|---|---|

## 1. శకుంతలోపాఖ్యానము

-నన్నయ

### కవిపరిచయం

"శకుంతలోపాఖ్యానము" అనే పాఠ్యభాగమును రచించినది. 'ఆదికవి' నన్నయగారు. ఈతడు 11వ శతాబ్దమునకు చెందినకవి. చాళుక్యప్రభువైన "రాజరాజ నరేంద్రుని ఆస్థానకవి. రాజు గారి అభ్యర్థన మేరకు, ప్రాచీన ధర్మం, సంస్కృతీ ఉద్దీపనలకై, వ్యాస ప్రణీత సంస్కృతంలో రచించబడిన 'మహాభారతాన్ని' తెలుగులో అనువదించే కార్యక్రమము చేపట్టాడు. 18 పర్వాలలోని ఆది, సభా పర్వాలలోని, అరణ్యపర్వంలోని కొంత భాగాన్ని నన్నయ అనువదించాడు.

భారత రచనలో కావ్యదురంధరుడైన నారాయణ భట్టు నన్నయకు సహకరించాడు. నన్నయ రచించిన భారతమే తెలుగులో తొలికావ్యం కావడం వల్ల దీనికి "ఆదికావ్యం" ప్రసిద్ధి. అప్పటి వరకు తెలుగు సాధారణ భాసగా ఉన్న దానికి 'కావ్యభాష'గా గుర్తింపు తెచ్చినందుకు నన్నయను "వాగనుశాసనుడు" అను బిరుదు వచ్చింది.

నన్నయ నిత్య సత్యవచనుడు, పంచమ వేదమని ప్రశస్తి పొందిన 'వ్యాస భారతమును సందర్భాన్ని బట్టి కాలానుగుణంగా ఔచిత్యమయిన మార్పులు చేర్పులు చేశారు. మూలకధకు ఏమాత్రం భంగం కలగకుండా విద్వజ్జనుల అనుగ్రహంతో 'భారత' రచనను తీర్చిదిద్దారు.

నన్నయ "అంధ్రశబ్దచింతావణి, చాముండికా విలాసము, ఇంద్ర విజయము, రాఘవాభ్యుదయము అనే రచనలు కూడా చేశారు.

నన్నయ మహాభారతాన్ని మహేతిహాసంగా మలచాడు. ప్రసన్నకథాకలితార్థయుక్తి, అక్షరరమ్యత, నానారుచిరార్థ సూక్తి నిధిత్వములను కవితా గుణాలుగా పేర్కొన్నారు. కథాకధన శైలితో సంస్కృత బహుళమైన ప్రసన్న పద్ధతిలో మహాభారతాన్ని నడిపించాడు.


Rahul Publications

## పాఠ్యభాగ నేపథ్యం

దుష్యంత మహారాజు ఒకసారి అడవిలో వేటకు వెళ్ళి అక్కడ ఒక పుణ్యనదీ తీరంలో ఉన్న పవిత్రమైన 'కణ్వ' మహర్షి ఆశ్రమములో ఉన్న శకుంతలను చూశాడు. శకుంతల కణ్వ మహర్షికూతురు అపురూప సౌందర్యరాశి, దుష్యంతుడు తొలిచూపులోనే ఆమె పట్ల ఆకర్షితుడై తన ప్రేమను ఆమెతో చెప్పాడు. ఆమెను అన్ని విధాల ఒప్పించి 'గాంధర్వ వివాహము' చేసుకున్నాడు. శకుంతల కోరిక మేరకు తనకు పుట్టబోయే బిడ్డను భావిభారత చక్రవర్తిగా పట్టాభిషిక్తున్ని చేస్తానని మాట ఇచ్చి దుష్యంతుడు తన రాజ్యానికి తిరిగి వెళుతాడు.

కాలక్రమంలో శకుంతలకు పుత్రుడు జన్మిస్తాడు. అతడు శిశువుగా ఉన్నపుడే అడవి జంతులను మచ్చిక చేసుకుంటాడు. అందుకే ఆశ్రమంలోని మునులు అతనికి 'సర్వదమనుడు' అనే పేరు పెడతారు. సర్వదమనుడి తేజోరూప, పరాక్రమ గుణాలకు సంతసించిన కణ్వ మహర్షి అతడు యువరాజు అగుటకు తగిన సమయం అని భావించి, సాధ్వీమణులు ఎక్కువ కాలం పుట్టినింట ఉండడం తగదని, భర్త వద్ద ఉండడమే సబబు అని తలచి, శకుంతలకు తోడుగా తన శిష్యులను, సర్వదమనునితో కూడి శకుంతలను దుష్యంతుని వద్దకు పంపించాడు.

శకుంతల నేరుగా దుష్యంతుని ఆస్థానమునకు వెళ్ళింది. దుష్యంతున్ని చూచింది, కాని దుష్యంతుడు ఏమీ పట్టనట్టు తన పనులలో మునిగి పోయాడు. తనని ఒక అపరిచితురాలిగా చూడడం తట్టుకోలేకపోయింది". మరచిపోయిన వాడికి గుర్తు చేయవచ్చు, తెలియని వాడికి తెలుపవచ్చు, కాని తెలిసి కూడా తెలియనట్లు నటించే వారికి తెలపడం బ్రహ్మతరం కాదని, అయినా వచ్చి ఊరకే వెళ్ళకూడదని, వారి పూర్వ వృత్తాంతాన్ని తెలిపి, కుమారున్ని చూపిస్తాను" అని నిశ్చయించుకొని దుష్యంతునితో సంభాషించడమే ఈ పాఠ్యాంశము.

నన్నయ రచించిన మహాభారతములోని ఆదిపర్వము, చతుర్థాశ్వాసం నుండి ఈ పాఠ్యభాగం గ్రహింపబడినది.

Rahul Publications

## పాఠ్యభాగ సారాంశము

ఓ దుష్యంత మహారాజా! మీరు గతంలో వేట నిమిత్తమై కణ్వమహర్షి ఆశ్రమ పరిసరాల విచ్చేసినారు. అక్కడ మీరు నన్ను చూసి, ప్రేమించి గాంధర్వ వివాహము చేసుకొంటిరి. మనకు కలిగిన కుమారుణ్ణి మహారాజుని చేస్తానని వాగ్దానం చేసినారు. ఇతను మీ కుమారుడు, బాలసూర్య తేజస్సుతో ఉన్న ఈ బాలుడు మీ వారసుడు, వంశోద్ధారకుడు" అని చెప్పి యువరాజుని చెయ్యమని దుష్యంతన్ని కోరింది. కాని దుష్యంతుడు" నేను నిన్ను ఇప్పటివరకు చూడనే లేదు, అనవసర మాటలు వద్దు, ఎక్కడ నుండి వచ్చారో అక్కడికే వెళ్ళండి" అని అన్నాడు ఆ మాటలు విన్న శకుంతల దుఃఖంలో మునిగిపోయి, రోదిస్తూ దుష్యంతునితో ఇలా అంది" ఓ మహారాజా! అన్నీ తెలిసి కూడా,ఏమీ తెలియనట్లు నటించే వారికి నచ్చచెప్పడం కష్టమైన విషయం, అయినా మీ లాంటి ధర్మాత్ములు ఇలా అబద్ధం ఆడడం సరియైనది కాదు. మనిషి ప్రవర్తనను పంచభూతాలు, వేదాలు, సూర్యచంద్రులు, యమధర్మరాజు అను నిత్యం గమనిస్తూనే ఉంటారు, కుమారున్ని కాదన్నవారికి ఇహలోకం, పరలోకం రెండూ ప్రాప్తించవని పెద్దలంటారు.

భార్య భర్తలో సగం, భర్త భార్యయందు సగమై పుత్రుడికి జన్మనిస్తాడు. ఆ పుత్రుడు తల్లిదండ్రులను పున్నామ నరకం నుండి రక్షిస్తాడు. ఉత్తమమైన కుమారుడు ఇరువంశాలను ఉద్ధరిస్తాడు. అలాంటి పుత్రగాత్ర పరిష్వంగ సుఖాన్ని అనుభవించండి. నీ కుమారుడు నూరు వాజపేయ యాగాలను చేసే వంశోద్ధారకుడని ఆకాశవాణి చెప్పింది. అలాంటి కుమారుణ్ణి వద్దనుకోవడం సరికాదు. నూరు మంది కుమారులకంటే సత్యము' గొప్పది, వెయ్యి అశ్వమేధ యాగాలకంటె సత్యవాక్యము వల్ల కలిగిన పుణ్యం గొప్పది. సర్వతీర్థాలను సేవించడం, వేదాలు చదివిన పుణ్యం కూడా సత్యంతో సమానం కావు, అని ఋషులు చెప్పారు. కావున కణ్వమహర్షి ఆశ్రమంలో మీరిచ్చిన మాట నిలబెట్టుకోండి".

"నెనెక్కడ, నువెక్కడ, నేను నిన్ను చూడలేదు. అబద్ధాలను నిజాలుగా నమ్మించాలని చూడడం తగదు, ఎవరైనా వింటే నవ్వుతారు, లోక విరుద్ధమైన మాటలు మాట్లాడకుండా, ఇక్కడ నుంచి వెళ్ళిపో" అని దుష్యంతుడు శకుంతలను ఆజ్ఞాపించాడు. అప్పుడు శకుంతల" పుట్టినప్పుడు తల్లిదండ్రులు వదిలేశారు. ఇపుడు భర్త కూడా దూరం అవుతున్నాడు. పూర్వజన్మలో మంచినోములు నోచలేదేమో!" అని మనసులో దుఃఖించి, ఇక నాకు దేవుడే దిక్కు అనుకూంటూ కొడుకును తీసుకొని వెళ్ళడానికి సిద్ధపడింది. అపుడు ఆకాశవాణి" ఓ మహారాజా! ఈ కుమారుడు నీకు, శకుంతలకు జన్మించినవాడు, శకుంతల మహాపతివ్రత, ఆమె సత్యమునే చెప్పింది. అని చెప్పి శకుంతల పాతివ్రత్యాన్ని, భరతుని జన్మ వృత్తాంతాన్ని, సభికులు ఆశ్చర్యపడే రీతిలో చెప్పింది. ఈ మాటలు విన్న దుష్యంతుడు" నేను శకుంతలను గంధర్వ వివాహము చేసుకొన్నాను. లోకాపవాదు భయంతో నిజం తెలిసినా ఈ కుమారున్ని కాదనుకున్నాను. ఇపుడు ఆకాశవాణి జనులందరికి సత్యము నిరూపించబడినందున, నా పొరపాటును అంగీకరించి శకుంతలను అర్థాంగిగా, ఈ పిల్లాడిని నా కుమారునిగా స్వీకరిస్తున్నాను". అని కుమారుని ఎత్తుకొని ముద్దాడాడు, ప్రేమతో శకుంతలను ఆదరించి, తాను ఇచ్చిన మాట ప్రకారము భరతున్ని "యువరాజు"గా పట్టాభిషేకం చేశాడు.

Rahul Publications

## పద్యాలు – ప్రతిపదార్థ తాత్పర్యములు

**1.** చ. **విమలయశోనిధీ! పురుషవృత్త మెఱుంగుచునుండుఁ జూవె వే**
**దములునుఁ బంచభూతములు ధర్మువు సంధ్యలు నంతరాత్మయున్**
**యముఁడునుఁ జంద్రసూర్యులు సహంబును రాత్రియు నన్మహాపదా**
**ర్థము లివి యుండఁగా నరుఁడు దక్కొననేర్చునె తన్ను ముచ్చిలన్.**

**కవి పరిచయం :** ఈ పద్యం ఆదికవి నన్నయ రచించిన ఆంధ్ర మహా భారతం ఆదిపర్యం నుండి గ్రహింపబడినది. "శకుంతలోపాఖ్యానము" అనే పాఠ్యాంశములోనిది.

**సందర్భం** : శకుంతల దుష్యంతుని సభకు వచ్చి తనను భార్యగా, మన కుమారుడిని యువరాజుగా చెయ్యమని అడిగినపుడు, దుష్యంతుడు నిరాకరిస్తాడు. దుఃఖించిన శకుంతల దుష్యంతునికి ధర్మబోధ చేస్తున్న సందర్భములోనిది ఈ పద్యము.

**ప్రతిపదార్థము**

| | | |
|---|---|---|
| నిర్మల యశోనిధీ (యశః + నిధీ) | = | నిర్మలమైన కీర్తిని కలిగిన వాడా! |
| వేదములునిన్ | = | వేదాలను |
| పంచభూతములున్ | = | భూమి, నీరు, అగ్ని, వాయు, ఆకాశము అనే ఐదు ప్రకృతులును. |
| ధర్మమున్ | = | ధర్మమునూ |
| సంధ్యలున్ | = | ఉదయము, సాయం సంధ్యలును |
| అంతరాత్మయున్ | = | తన హృదయమును |
| యముడును | = | యమధర్మరాజునూ |
| చంద్రసూర్యులున్ | = | చంద్రుడునూ, సూర్యుడునూ |
| అహంబున్ | = | పగలునూ |
| రాత్రియున్ | = | రాత్రియును |
| అన్ | = | అని పిలువబడే |
| మహత్ పదార్థములు | = | గొప్ప పదార్థములు |
| పురుష వృత్తము | = | మనుషులు చేసే పనులు |
| ఎరుంగుచుండున్ | = | గమనించుచుండు |
| చూచె | = | సుమా! |
| తన్ను ఇది | = | తనను ఇవన్నీ |
| నరుడు | = | మానవుడు |
| క్రుచ్చిలన్ | = | కప్పి పుచ్చుకోవడానికి |
| తక్కొనన్ | = | పూనుకొనడానికి |
| నేర్చునే | = | సమర్థుడు అవుతాడా? |

Rahul Publications

**తాత్పర్యము :** నిర్మలమైన కీర్తి కల్గిన ఓ దుష్యంత మహారాజా! వేదాలు, పంచభూతాలు, ధర్మము, ఉభయ సంధ్యలు, హృదయము, యముడు, చంద్రసూర్యులు, రాత్రింబగళ్ళు అనే మహా పదార్థాలు మానవుడి ధర్మప్రవర్తనను ఎల్లపుడూ గమనిస్తూ ఉంటాయి. సుమా! ఈ మహా పదార్థాలు ఉండగా, మానవుడు తనను తాను మోసం చేసుకొంటూ సరైన సత్యాన్ని తెలుసుకోకుండా వంచించుకోలేడని భావం.

2. చ. **నుతజలపూరితంబు లగు నూతులు నూటికంటె సూనృత**
**వ్రత యొకబావి మేలు మఱి బావులు నూటికంటె నొక్కస**
**త్క్రతు వదిమేలు తత్క్రతుశతంబునకంటె సుతుండు మేలు త**
**త్సుతశతకంబుకంటె నొక సూనృత వాక్యము మేలు సూడఁగన్.**

**కవి పరిచయం :** ఈ పద్యం ఆదికవి నన్నయ రచించిన ఆంధ్ర మహా భారతం ఆదిపర్యం నుండి గ్రహింపబడినది. "శకుంతలోపాఖ్యానము" అనే పార్యాంశములోనిది.

**సందర్భం :** శకుంతల దుష్యంతుడికి సత్యవాక్యము యొక్క గొప్పతనాన్ని, మహిమను వివరిస్తున్న సందర్భములోనిది ఈ పద్యం

Rahul Publications

**ప్రతిపదార్థము**

| | | |
|---|---|---|
| నుతజలపూరితంబులగు | = | మంచినీటితో నిండిన చేద బావులు |
| సూనృత వ్రత | = | సత్యమును మాట్లాడడము అనే నియమము |
| నూతులు నూటికంటె | = | వందబావుల కంటె ఒక దిగుడు బావి మేలు |
| సత్క్రతువది మేలును | = | ఒక మంచి యజ్ఞం చాలా ఉత్తమం |
| తత్క్రతుశతంబు | = | అలాంటి నూరు యజ్ఞములు |
| కంటెన్ | = | కంటె, మించి |
| సుతుఁడు | = | కుమారుడు |
| నొక సూనృత వాక్యము | = | ఒక సత్యవాక్యము (చాలా గొప్పది) |
| మేలు సూడఁగన్ | = | చూడగా ఉత్తమమైన (వాక్యము) |

**తాత్పర్యము :** సత్యవ్రతాన్ని ఆచరించే ఓ దుష్యంత మహారాజా! మంచినీటితో నిండిన నూరు చేదబావుల కంటె ఒక దిగుడు బావి మేలు, వంద దిగుడు బావుల కంటె ఒక యజ్ఞము మేలు (గొప్పది). అలాంటి నూరు యజ్ఞాలు చెయ్యడం కంటె ఒక్క కుమారుడిని కలిగి ఉండడం

గొప్ప అదృష్టము. అలాంటి వందమంది కుమారుల కంటె ఒక్క సత్యవాక్యము చాలా గొప్పది.

3. **మ. తడయక పుట్టిననా డ తల్లిచేఁ దండ్రిచే విడువఁ**

**బడితి నిప్పుడు పతిచేతను విడువఁబడియెద నొక్కొ**

**నుడువులు వేయు నింకేల యిప్పాటినోములు దొల్లి**

**కడ గి నోఁచితిని గాకేమి యనుచును గందె డెందమున.**

**కవి పరిచయం :** ఈ పద్యం ఆదికవి నన్నయ రచించిన ఆంధ్ర మహా భారతం ఆదిపర్వం నుండి గ్రహింపబడినది. "శకుంతలోపాఖ్యానము" అనే పాఠ్యాంశములోనిది.

**సందర్భం :** దుష్యంతుడు, శకుంతలను అక్కడి నుండి వెళ్ళమనగా, శకుంతల బాధపడుతూ, నేను నోచిన నోముల ఫలితమింతే నేమో అని తలచి, దేవునిపై భారమేసి తిరిగి వెళుతున్న సందర్భములోనిది.

**ప్రతిపదార్థము**

| | | |
|---|---|---|
| తడయక | = | ఏ మాత్రం ఆలోచించకుండా |
| పుట్టిన నాడ | = | నేను పుట్టిన నాడు |
| తల్లిచేఁ | = | తల్లిచేత (మేనక చేత) |
| తండ్రిచేఁ | = | తండ్రిచేత (విశ్వామిత్రుని చే) |
| విడువబడితి | = | వదిలివేయబడితిని |
| వేయన్ | = | వేయి మాటలు |
| ఇంకేల | = | ఇంకెందుకు |
| ఈ పాటి నోములు | = | ఇలాంటి నోములు (ఫలములిచ్చేవి) |
| తొల్లి | = | ఇంతకుముందు |
| కడను | = | పూనుకొని |
| నోచితిన్ గాకేమి | = | నోచితిని కాబోలు |
| యనుచున్ | = | అనుకుంటూ |
| డెందమున్ | = | మదిలో, మనసులో |
| కందెన్ | = | బాధపడెను |

Rahul Publications

**తాత్పర్యము :** నేను పుట్టిన వెంటనే నా తల్లిదండ్రులు, మేనకా విశ్వామిత్రులు నన్ను వదలి వెళ్ళిపోయారు. ఇపుడు నా భర్త కూడా నన్ను వదిలేస్తాడేమో, ఇలా వేయి మాటలెందుకు? పూర్వం నేను ఎలాంటి నోములు నోచానేమో! అని శకుంతల దుఃఖించినది.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. "శకుంతలోపాఖ్యానము" ఆధారంగా నన్నయ కవిత్వాన్ని వివరించండి?**

**లేదా**

**భార్యా, పుత్రుల గొప్పతనాన్ని "శకుంతలోపాఖ్యానము" ద్వారా వివరించండి.**

**లేదా**

**"శకుంతలోపాఖ్యానము" పాఠ్యాంశ సారాంశాన్ని వివరించండి?**

**జవాబు:**

వ్యాస విరచిత మహాభారతాన్ని నన్నయ తెలుగులో అనువదించడం ఆరంభించాడు. భారతంలోని ఆది పర్వము నుండి ప్రస్తుత పాఠ్యభాగము "శకుంతలోపాఖ్యానము" గ్రహించబడినది.

దుష్యంత మహారాజు వేటకై అడవికి వెళ్ళినపుడు కణ్వమహర్షి ఆశ్రమములో అందాల భరిణె అయిన శకుంతలను చూచి మోహించి, తతని ఒప్పించి గాంధర్వవివాహము చేసుకుంటాడు. వారికి పుట్టిన బిడ్డను యువరాజును చేస్తానని మాట ఇచ్చి తిరిగి వెళుతాడు. కాలక్రమంలో వారికి ఒక మగబిడ్డ జన్మిస్తాడు. ఆ బాలుడు పుట్టుకతోనే అడవి జంతువులను వశపరచుకొంటాడు. అందుకు మునులు ఆ బాలుడికి "సర్వదమనుడు" అని నామకరణం చేస్తారు. ఆ బాలుడు సూర్యతేజంతో పరాక్రమాలను గమనించిన కణ్వ మహర్షి శకుంతలకు తోడుగా తన శిష్యులను వెంట నిచ్చి అత్తవారింటికి పంపిస్తాడు.

స్త్రీలు ఎక్కువ కాలం పుట్టింట్లో వుండరాదని, భర్త వద్ద ఉండడమే ఉత్తమమని శకుంతలకు, కణ్వమహర్షి నచ్చ చెబుతాడు.

తన తనయుడిని తోడ్కొని దుష్యంతుని రాజసభకు చేరుకుంటుంది శకుంతల, కానీ దుష్యంతుడు చూసీ చూడనట్లు ప్రవర్తించి, తన పనుల్లో నిమగ్నమైపోతాడు.

కణ్వాశ్రమములో తనపై చూపించిన ప్రేమ ఆదరణ మరిచిపోయాడేమో అని భావించి, లేక నటిస్తున్నాడేమో అని భావించి బాధపడుతుంది. మరచిపోయినవాడికి గుర్తు చేయవచ్చు, తెలియని వారికి తెలియచెప్పవచ్చు కానీ తెలిసి కూడా తెలియనట్లు నటించేవాడికి గుర్తు చేయడం బ్రహ్మతరం గాదని అయినా ఇంతదూరం వచ్చాక మహారాజుకు గుర్తు చేస్తాను అని తలచి దుష్యంతునితో ఇలా మాట్లాడుతుంది. "విమల యశోకీర్తులైన ఓ దుష్యంత మహారాజా! ధర్మాత్ములైన మహారాజులు ఇలా అబద్ధములు చెప్పవచ్చా? ఒక మనిషి ధర్మప్రవర్తనను.

పంచభూతములు, వేదములు, చంద్రసూర్యులు, యమధర్మరాజు, రాత్రిపగలు, మన హృదయం ఎల్లపుడూ గమనిస్తూ ఉంటాయి. ఇవన్నీ మనల్ని గమనిస్తున్నపుడు మనం సత్యాన్ని కప్పిపుచ్చేలా మాట్లాడకూడదు. ఓ మహారాజా! మీరు మనకుమారుణ్ణి యువరాజును చేస్తానని మాట ఇచ్చారు. కావున నన్ను మీ అర్ధాంగిగా స్వీకరించి, కుమారుడికి యువరాజ పట్టాభిషేకం చేయండి అని కోరింది. అపుడు దుష్యంతుడు " నేను నిన్ను ఇంతకు ముందు చూడలేదు. అనవసర అబద్ధాలు చెప్పి, అవి నిజాలని నమ్మించే ప్రయత్నం చేయ్యొద్దు, ఇక్కడి నుండి వెళ్ళండి" అని ఆజ్ఞాపించాడు. అంతట శకుంతల దుష్యంతునికి గతాన్ని గుర్తు చేసే ప్రయత్నం చేసింది. ఓ మహారాజా! భార్యను తిరస్కరించే భర్తకు ఇహ, పర లోకాలు ప్రాప్తించవు. అలాగే పుత్రుడు తల్లిదండ్రులను పున్నామ నరకం నుండి తప్పిస్తాడు.ఓ రాజా! పుత్రుడిని ఆదరించి "పుత్రగాత్ర పరిష్టంగ సుఖాన్ని పొందండి, ఈ బాలుడు నూరు వాజపేయ యాగాలు చేస్తాడని ఆకాశవాణి చెప్పింది. ఓ మహారాజ! నూరు చేద బావులకంటె ఒక దిగుడు బావి మేలు, అలాంటి నూరు దిగుడు బావుల కంటె ఒక యజ్ఞం గొప్పది, అలాంటి నూరు యజ్ఞాల కంటె ఒక కుమారుడు గొప్ప, అలాంటి నూరుగురు కుమారుల కంటె ఒక సత్యవాక్యము శ్రేష్ఠమైనది. వేయి అశ్వమేథాల ఫలం కంటే ఒక్క సత్యవాక్యము గొప్పది. కావున సత్యమార్గమును పాటించి కుమారుణ్ణి ఆదరించండి మీరిచ్చిన మాటను నిలబెట్టుకోండి అని దుష్యంతున్ని కోరింది.

అయినను దుష్యంతుడు శకుంతల మాటలు చెవిన పెట్టకుండ వెళ్ళిపోవాలని ఆజ్ఞాపిస్తాడు, నేను గతంలో నోచిన నోముల ఫలమేమో, అటు పుట్టింటికీ, ఇటు అత్తవారింటికీ కాకుండా అయిపోయిందని బాధ పడుతూ తిరిగి వెళ్ళేందుకు సిద్ధమయ్యింది. అపుడు ఆకాశవాణి" ఓ దుష్యంతమహారాజా! ఈ కుమారుడు నీకు, శకుంతలకు జన్మించినవాడే, వానిని స్వీకరించుము. శకుంతల మహాపతివ్రత ఆమె జరిగిన యదార్థాన్ని సత్యంగా పలికింది." అని చెప్పెను. ఈ విషయాన్ని ప్రజలందరితో బాటు దుష్యంతుడు కూడా ఆలకించి", ఈ విషయం నాకు తెలుసు మీ ముందు తెలియనట్లు అసత్యమాడాను. ఆకాశవాణి మాటల ద్వారా మీ అందరికి నిజం తెల్సింది, నేను శకుంతలను గాంధర్వవివాహము చేసుకొన్నాను. మాకు కలిగే సంతానానికి యువరాజు పట్టాభిషేకం చేస్తానని మాట ఇచ్చాను. దుష్యంతుడు ప్రేమతో తన కుమారుణ్ణి కౌగిలించుకొని "పుత్రగాత్ర పరిష్వంగ సుఖాన్ని" అనుభవించాడు. శకుంతలను తన అర్థాంగిగా స్వీకరించాడు. భరతున్ని యువరాజుగా పట్టాభిషేకం చేసి తాను సత్యవ్రతున్ని అని నిరూపించుకున్నాడు.

## సందర్భ సహిత వ్యాఖ్యలు

**1. జననాథ వేట నెపమున (లేదా) నాకు నీ ఇచ్చిన వరము తలప వలయు జిత్తములోనన్.**

**కవి పరిచయం :** ఈ వాక్యము నన్నయ రచించిన ' ఆంధ్ర మహాభారతం' లోని ' ఆదిపర్వము' నుండి గ్రహించిన 'శకుంతలోపాఖ్యానము' అనే పాఠ్యాంశములోనిది.

**సందర్భము** : శకుంతల దుష్యంతునితో మాట్లాడుతూ, గతంలో దుష్యంతుడు కణ్వ ఆశ్రమముకు వచ్చి తనకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోమని చెప్పిన సందర్భములోనిది.

**వ్యాఖ్యనము** : ఓ దుష్యంత మహారాజా! మీరు వేట నెపమున కణ్వాశ్రమము పరిసరాలకు విచ్చేసి, నన్ను చూచి, గాంధర్వ వివాహము చేసుకొని, నాకు ఇచ్చిన మాట గుర్తుచేస్తున్నాను. మీరు నన్ను వివాహమాడిన అనంతరము మనకు పుట్టబోయె బిడ్డను యువరాజుగా పట్టాభిషేకం చేస్తానని మాట ఇచ్చారని గుర్తుచేసింది.

**2. జననాథ వేట నెపమున (లేదా) నాకు నీ ఇచ్చిన వరము తలప వలయు జిత్తములోనన్.**

**కవి పరిచయం :** ఈ వాక్యము నన్నయ రచించిన ‘ ఆంధ్ర మహాభారతం’ లోని ‘ ఆదిపర్వము’ నుండి గ్రహించిన ‘శకుంతలోపాఖ్యానము’ అనే పాఠ్యాంశములోనిది.

**సందర్భము** : శకుంతల, దుష్యంతుడు కణ్వాశ్రమములో తనకు ఇచ్చిన మాటను గుర్తు చేసుకోమన్నపుడు దుష్యంతుడు పలికిన మాటలు.

**వ్యాఖ్యనము** : శకుంతల తనను భార్యగా, కుమారుణ్ణి యువరాజు అంగీకరించమని కోరినపుడు దుష్యంతుడు” ఎవరు నువ్వు, నిన్ను ఇప్పటివరకు చూడనే లేదు, అనవసర అబద్ధాలు మాట్లాడకుండ మీరు ఎక్కడ నుంచి వచ్చారో అక్కడికే తిరిగి వెళ్ళండి. ఇలాంటి అనుచిత మాటలు మాట్లాడ వద్దని హితవు పలికాడు.

**3. ఏల యెఱుక లేని యితరుల యట్ల (లేదా) తప్పఁబలుక నగునే ధార్మికులకు.**

**కవి పరిచయం :** ఈ వాక్యము నన్నయ రచించిన ‘ ఆంధ్ర మహాభారతం’ లోని ‘ ఆదిపర్వము’ నుండి గ్రహించిన ‘శకుంతలోపాఖ్యానము’ అనే పాఠ్యాంశములోనిది.

**సందర్భము** : మన ఇద్దరి గాంధర్వ వివాహము జరిగిన విషయం ఎవరికీ తెలియదు, ధర్మము తెలిసిన మీరే అసత్యాలు మాట్లాడుతున్నారా! అని దుష్యంతున్ని శకుంతల ప్రశ్నించింది. ఈ వాక్యం ఆ సందర్భములోనిది.

**వ్యాఖ్యనము** : దుష్యంతుడు శకుంతలను, నువ్వు ఎవరు, నా భార్యవు కావు అని నిరాకరించాడు. శకుంతల మనసులో బాధపడి ఓ మహారాజా! అన్నీ తెలిసిన మీరే మన వివాహానికి సాక్షులు ఎవరూ లేరని అనుచితంగా మాట్లాడుతున్నారు. ధర్మాత్ములైనమీరు అధర్మాలు మాట్లాడవచ్చా అని శకుంతల దుష్యంతున్ని ప్రశ్నించింది.

**4. విమల యశోనిధీ పురుషవృత్త మెఱుంగుచునుండు**

**(లేదా)**

**నరుఁడు దక్కొన నేర్చునే తన్ను మ్రుచ్చిలన్.**

Rahul Publications

**కవి పరిచయం :** ఈ వాక్యము నన్నయ రచించిన ' ఆంధ్ర మహాభారతం' లోని ' ఆదిపర్వము' నుండి గ్రహించిన 'శకుంతలోపాఖ్యానము' అనే పాఠ్యాంశములోనిది.

**సందర్భము :** మనుషుల ప్రవర్తనను పంచభూతాలు, సూర్యచంద్రులు యమధర్మరాజు మొదలగు గొప్పవాళ్లు గమనిస్తూ ఉంటారు. అలాంటప్పుడు మనం అబద్ధాలాడడం వంచన మాత్రమే అవుతుందని శకుంతల, దుష్యంతునికి జ్ఞానబోధ చేసిన సందర్భములోనిది.

**వ్యాఖ్యనము :** శకుంతల తనకు జరిగిన అవమానమును తలచుకొని మనసులో బాధపడి, దుష్యంతునితో–" మీలాంటి ధర్మాత్ములు అబద్ధాలు ఆడరాదు. మనుషుల యొక్క ధర్మప్రవర్తనను పంచభూతములు, సూర్యచంద్రులు, వేదాలు, రాత్రిపగలు, యమ ధర్మరాజు మన హృదయం అను నిత్యం గమనిస్తూనే ఉంటాయి. అలాంటి మహాశక్తులు గమనిస్తున్నాయని తెలిసీ అబద్ధాలు మాట్లాడితే అవి ఎన్నటికీ సత్యాలు కాలేవు. మనల్ని మనమే వంచించుకున్నట్లు అవుతుంది. కాబట్టి మీరు ధర్మం తప్పకూడదని శకుంతల దుష్యంతునికి ధర్మబోధ చేసింది.

**5. దీపంబువలన నొండొక దీపము ప్రభవించినట్లు**

**(లేదా)**

**పున్నామ్నో నరకాత్త్రాయత ఇతిపుత్ర.**

**కవి పరిచయం :** ఈ వాక్యము నన్నయ రచించిన ' ఆంధ్ర మహాభారతం' లోని ' ఆదిపర్వము' నుండి గ్రహించిన 'శకుంతలోపాఖ్యానము' అనే పాఠ్యాంశములోనిది.

**సందర్భము :** శకుంతల, పుత్రుని యొక్క ప్రాధాన్యాన్ని వివరిస్తూ దుష్యంతునికి వివరిస్తున్న సందర్భములోనిదే ఈ వాక్యము.

**వ్యాఖ్యనము :** శకుంతల, పుత్రని ప్రాధాన్యతను వివరిస్తూ ..... పుత్రుడు పున్నామ నరకము నుండి రక్షిస్తాడు. ఒక దీపం నుండి మరొక దీపంను వెలిగించినట్లే, కుమారుడు ఉభయ వంశాలను ఉద్ధరిస్తాడు అలాంటి పుత్రుడిని కౌగిలించుకో, ఆ కౌగిలి వల్ల కలిగే సుఖాన్ని అనుభవించుము, అలా చేయడం వల్ల పొందే అనుభూతి మరేదాని వల్ల పొందలేమని చెప్పింది. అలాంటి పుత్రున్ని స్వీకరించమని దుష్యంతున్ని కోరింది.

**5. ఒక సూనృత వాక్యము మేలు చూడఁగన్**

**(లేదా)**

**వెలయగ నశ్వమేధములు వేయున్.**



Rahul Publications

**కవి పరిచయం :** ఈ వాక్యము నన్నయ రచించిన ' ఆంధ్ర మహాభారతం' లోని ' ఆదిపర్వము' నుండి గ్రహించిన 'శకుంతలోపాఖ్యానము' అనే పాఠ్యాంశములోనిది.

**సందర్భము :** సత్యవాక్య మహిమను, విశిష్ఠతను శకుంతల దుష్యంతుడికి వివరించిన సందర్భములోనిది.

**వ్యాఖ్యనము :** మంచి నీటితో నిండిన నూరు చేద బావుల కంటె ఒక దిగుడు బావి గొప్ప అలాంటి నూరు దిగుడు బావుల కంటె ఒక యజ్ఞం గొప్పది, అలాంటి నూరు యజ్ఞాల కంటె ఒక కుమారుడు శ్రేష్ఠమైనవాడు. అలాంటి నూరుగురు కొడుకుల కంటె ఒక సత్య వాక్యము గొప్పది. వెయ్యి అశ్వమేధ యాగాలు చేస్తే వచ్చే ఫలితముకన్నా ఒక్క సత్య వాక్యము మిన్న. ఈ విధంగా సత్యవాక్య గొప్పదనాన్ని దుష్యంతునికి వివరిస్తూ తనకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవలసినదిగా శకుంతల కోరింది.

**7. జీవులకు హృద్యంచే కదున్ శీతయే.**

**కవి పరిచయం :** ఈ వాక్యము నన్నయ రచించిన ' ఆంధ్ర మహాభారతం' లోని ' ఆదిపర్వము' నుండి గ్రహించిన 'శకుంతలోపాఖ్యానము' అనే పాఠ్యాంశములోనిది.

**సందర్భము :** శకుంతల, దుష్యంతునికి పుత్రుడి ప్రాధాన్యాన్ని గుర్తు చేసింది. పుత్రుడి ఆలింగనం వల్ల కలిగే సౌఖ్యాన్ని వివరిస్తున్న సందర్భములోనిదే ఈ వాక్యం.

**వ్యాఖ్యనము :** శకుంతల పుత్ర ప్రాధాన్యాన్ని దుష్యంతుడికి వివరించి, ఆ బాలున్ని కుమారుడుగా ఆదరించమని కోరుతుంది. కుమారున్ని ఆలింగనం చేసుకోవడం వల్ల కలిగే సౌఖ్యం, ముత్యాల హారాలు, మంచిగంధం, పచ్చకర్పూరపు దట్టమైన పూత, చల్లని వెన్నెల అనుభవించడం ద్వారా వచ్చే సౌఖ్యం కంటె గొప్పదని చెప్పింది. శకుంతల మాటల్లో చక్కని ధర్మ ప్రభోదం దాగి ఉంది. కుమారుడి స్పర్శ, కౌగిలింత యొక్క సౌఖ్యాన్ని చక్కగా వర్ణించబడింది.

**8. ఇప్పాటి నోములు తొల్లి కడగి నోచితి గాకేమి?**

**కవి పరిచయం :** ఈ వాక్యము నన్నయ రచించిన ' ఆంధ్ర మహాభారతం' లోని ' ఆదిపర్వము' నుండి గ్రహించిన 'శకుంతలోపాఖ్యానము' అనే పాఠ్యాంశములోనిది.

**సందర్భము :** దుష్యంతుడు శకుంతల మాటలను అంగీకరించకుండా వారిని తిరిగి ఆశ్రమానికి పొమ్మంటాడు. శకుంతల అబద్ధమాడుతొందని అంటాడు, దానికి శకుంతల మనసులో బాధపడుతుంది. స్త్రీ సహజ స్వభావంతో తాను పూర్వజన్మలో అంతటి ఫలాన్నిచే నోములు నోచి ఉంటానేమో అనుకొనే సందర్భములోనిది ఈ వాక్యం.

**వ్యాఖ్యానము** : దుష్యంతుడు శకుంతలను ఆశ్రమానికి తిరిగి పొమ్మని చెప్పినపుడు మనసులో చాలా బాధపడి, నేను ఇటువంటి కొర నోములు నోచానేమో కాబోలు అని, తాను పుట్టినపుడు తల్లిదండ్రులు తనని విడిచి వెళ్ళారని, ఇపుడు భర్త కూడా విడిచి పెడతాడేమో అని, వేయి మాటలు అనవసరం అని, స్త్రీలు సహజంగా ఏదైనా జరిగితే పూర్వజన్మలో చేసిన నోముల ఫలితమే అని బాధ పడతారు. నన్నయ స్త్రీల సహజ ప్రవృత్తిని ఈ సందర్భములో వెల్లడించారు.

## వ్యాకరణము

**సంధులు :**

**1. సవర్ణ ధీర్ఘసంధి :**

**సూత్రము :** అ, ఇ, ఉ, ఋ లకు సవర్ణమయిన అచ్చులు పరమైనప్పుడు వాటి దీర్ఘము ఏకాదేశమవుతుంది.

1. కణ్వ + ఆశ్రమము = కణ్వాశ్రమము – సవర్ణధీర్ఘసంధి
2. బాల + ఆర్క = బాలార్క – సవర్ణధీర్ఘ సంధి
3. గుణ + ఆలయ = గుణాలయ – సవర్ణధీర్ఘ సంధి
4. ధర్మ + అర్థ = ధర్మార్థ – సవర్ణ ధీర్ఘసంధి
5. లోక్ + అపవాదము = లోకాపవాదము – సవర్ణధీర్ఘసంధి

**2. గుణసంధి :**

**సూత్రము :** 'అ' కారమునకు ఇ, ఉ, ఋ లు పరమైనపుడు క్రమంగా ఏ, ఓ, అర్ లు ఏకాదేశమగును.

1. ధర్మ + ఇతరను = ధర్మేతరను – గుణసంధి
2. శకుంతల + ఉపాఖ్యానము = శకుంతలోపాఖ్యానము – గుణసంధి
3. భరత + ఉత్పత్తి = భరతోత్పత్తి – గుణసంధి

**3. యణాదేశ సంధి :**

**సూత్రము :** ఇ, ఉ, ఋ లకు అసవర్ణములైన అచ్చులు పరమైనపుడు క్రమముగా య, వ, ర లు ఆదేశంబగును.

1. అతి + అంత = అత్యంత = యణాదేశ సంధి

Rahul Publications

**4. త్రిక సంధి**

**సూత్రము :** 1) త్రికము మీది అసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగానగు

2) ద్విరుక్తంబగు హల్లు పరమగునపుడు ఆచ్ఛికంబగు దీర్ఘమునకు హ్రస్వంబగు.

1. ఇప్పాటి : ఈ + పాటి = ఇప్పాటి – త్రిక సంధి
2. ఇత్తన్వి : ఈ + తన్వి = ఇత్తన్వి – త్రికసంధి

**5. గసడ దవాదేశ సంధి**

**సూత్రము :** ప్రథమ మీది పరుషములకు గ, స, డ, ద, వ లు బహుళంబుగానగు.

1. అవజ + చేయు = అవజ్ఞసేయు – గసడదవాదేశ సంధి
2. ములు + చూపు = ములుసూపు – గసడదవాదేశ సంధి
3. సత్యము + పల్కె = సత్యము వల్కె – గసడదవాదేశ సంధి
4. బొంకు + పలుకు = బొంకువలుకు – గసడదవాదేశ సంధి

## సమాసములు

**1. పంచమీ తత్పురుష సమాసము :**

1. పరిష్వంగ సుఖంబు – పరిష్వంగము వలన సుఖం
2. లోకాపవాద భీతి – లోకాపవాదము వలన భీతి
3. రాజ్యసుఖములు – రాజ్యము వలన సుఖములు

**2. తృతీయా తత్పురుష సమాసము**

సమాసపదం విగ్రహ వాక్యం సమాసం పేరు

1. లోక స్తుతుడు – లోకం చేత స్తుతించబడినవాడు
2. కరుణాదృష్టి – కరుణతోడి దృష్టి
3. చింతాక్రాంత – చింత చేత క్రాంత

**3. నఞ్ తత్పురుష సమాసము**

1. అయుక్తంబులు – యుక్తములు కానివి
2. అనుచితంబులు – ఉచితములు కానివి
3. అన్యాయము – న్యాయము కానిది

Rahul Publications

**4. విశేషణ పూర్వపదకర్మదారయము**

1. సత్క్రతువు – మంచిదైవ క్రతువు
2. సూనృతవాక్యము – సూనృతమైన వాక్యము
3. ప్రియసందనుడు – ప్రియమైన నందనుడు
4. విమల ప్రతిభ – విమలమైన ప్రతిభ
5. మహానందము – గొప్పదైన ఆనందము

**5. ద్విగు సమాసము**

1. పంచభూతములు – అయిదైన భూతములు
2. ఇరుగదులు – రెండైన గదులు

**6. బహువ్రీహి సమాసము**

1. తపోధనులు – తపస్సే ధనముగా గలవారు
2. బాలార్క తేజుడు – బాలార్కుని వంటి తేజం గలవాడు
3. అంబురహాసన – అంబురుహము వంటి ఆననం కలది
4. కమల గర్భుడు – కమలం గర్భము నందు కలవాడు (బ్రహ్మ)
5. సారమతి – సారమైన మతి గలవాడు.

**7. షష్ఠీ తత్పురుష సమాసము**

1. ధాత్రీ తలనాధుడు – ధాత్రీ తలమునకు నాధుడు
2. వినువీధి – విన్ను యొక్క వీధి
3. ధరాధినాధులు – ధరకు అధినాధులు
4. శకుంతలోపాఖ్యానము – శకుంతల యొక్క ఉపాఖ్యానము
5. యశోనిధి – యశస్సునకు నిధి
6. గుణాలయుడు – గుణములకు ఆలయుడు
7. కెందమ్మిరేకులు – కెందమ్మియొక్క రేకులు
8. చంద్రజ్యోత్స్న – చంద్రుని యొక్క జ్యోత్స్న
9. కణ్వాశ్రమము – కణ్వుని యొక్క ఆశ్రమము
10. ఉర్వీనాధుడు – ఉర్వి యొక్క నాధుడు

Rahul Publications

# బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. "శకుంతలోపాఖ్యానం" ఏ గ్రంథం నుండి స్వీకరించబడింది? – (అ)

(అ) ఆంధ్రమహాభారంత (ఆ) రామాయణం

(ఇ) భాగవతం (ఈ) బసవ పురాణం

2. "శకుంతలోపాఖ్యానం" పాఠ్యభాగాన్ని రచించిన కవి _______ (ఇ)

(అ) తిక్కన (ఆ) ఎర్రన

(ఇ) నన్నయ (ఈ) పోతన

3. శకుంతలను పెంచిన తండ్రిపేరు _______ (ఆ)

(అ) దుష్యంతుడు (ఆ) కణ్వుడు

(ఇ) విశ్వామిత్రుడు (ఈ) వశిష్టుడు

4. శకుంతలను గాంధర్వ విధిన వివాహం చేసుకున్నది ఎవరు? (ఇ)

(అ) ఇంద్రుడు (ఆ) అగ్ని

(ఇ) దుష్యంతుడు (ఈ) వరుణుడు

5. నన్నయ బిరుదులు ఏవి? _______ (అ)

(అ) ఆదికవి (ఆ) భక్తకవి

(ఇ) సహజకవి (ఈ) ఉభయ కవి మిత్రుడు

Rahul Publications

# ఖాళీలను పూరించండి

1. పంచమ వేదం అని ___________ పేరు.
2. ___________ మహాభారత రచనలో నన్నయకు తోడ్పడ్డాడు.
3. నన్నయ ___________ కాలం నాటివాడు.
4. రాజరాజ నరేంద్రుడు ___________ పాలించేవాడు.
5. శకుంతలోపాఖ్యానం ___________ నుండి గ్రహింపబడింది.

**సమాధానాలు**

1) మహాభారతానికి
2) నారాయణ భట్టు
3) 11వ శతాబ్దం
4) రాజమహేంద్రవరాన్ని
5) ఆంధ్ర మహాభారతం, ఆదిపర్వం, చతుర్థాశ్వాసం

Rahul Publications

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. నన్నయ కవితా లక్షణాలు తెలపండి?**

**జవాబు:**

1) ప్రసన్న కథా కలితార్థయుక్తి, 2) అక్షర రమ్యత 3) నానారుచిరార్థ సూక్తి నిధిత్వం

**2. శకుంతల, దుష్యంతుల కుమారుని పేరు ఏమిటి?**

**జవాబు:**

సర్వదమనుడు

**3. మనిషి ప్రవర్తనను ఏవి గమనిస్తూ ఉంటాయి?**

**జవాబు:**

పంచభూతాలు, వేదాలు, సూర్యచంద్రులు, యమధర్మరాజు

**4. ఎవరు వాజపేయ యాగాలు చేస్తారు అని ఎవరు చెప్పారు?**

**జవాబు:**

సర్వదమనుడు, నూరువాజపేయ యాగాలు చేసి వంశోద్ధారకుడు అవుతాడు అని మునులు, ఆకాశవాణి ద్వారా తెలియజేశారు.

**5. దుష్యంతుడు ఎవరిని తన భార్యా,పుత్రులుగా స్వీకరించాడు?**

**జవాబు:**

శకుంతల, సర్వదమనులను తన భార్యాపుత్రులుగా, దుష్యంతుడు స్వీకరించాడు.

Rahul Publications

## 2. గొడగూచి కథ

**- పాల్కురికి సోమనాథుడు**

**కవిపరిచయం**

'వరంగల్ జిల్లా పాలకుర్తిలో 12వ శతాబ్దంలో పాల్కురికి సోమన జన్మించాడు. ఆ గ్రామంలో వెలసిన సోమేశ్వరుని అనుగ్రహంతో జన్మించడం వల్ల ఆయన తల్లిదండ్రులు సోమనాథుడు అని పేరు పెట్టారు. సోమన తల్లిపేరు శ్రియాదేవి, తండ్రి విష్ణురామిదేవుడు.

సోమనాథుడు తెలుగు సాహిత్యంలో శైవ సాహిత్యానికి సుస్థిర స్థానాన్ని సంపాదించి పెట్టాడు. అచ్చమైన తెలంగాణ కవిగా , తెలంగాణ తెలుగు సాహిత్యానికి ఆదికవిగా విమర్శకుల, చరిత్రకారుల గుర్తింపు పొందాడు.

సోమన రచనలన్నీ స్వతంత్ర్య రచనలే అనువాదాలు కావు. నన్నయ ప్రారంభించిన ఆంధ్రీకరణ విధానాన్ని ఈయన అనుసరించలేదు. కావ్య ప్రారంభంలో సంస్కృత శ్లోకాన్ని రచించే పద్ధతిని కూడా వదిలి, తెలుగు పద్యంతోనే రచన మొదలు పెట్టాడు. అనేక దేశీయ తెలుగు సాహత్య ప్రక్రియలకు ఆద్యుడు. తొలి తెలుగు శతకం, తొలి తెలుగు ద్విపద, తొలి తెలుగు ఉదాహరణ కావ్యం మొదలైన స్వతంత్ర సాహిత్య ప్రక్రియల్ని చేపట్టిన మార్గదర్శకుడు సోమన. ఈయన తాను చేసే రచనలు సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా మార్గకవిత స్థానంలో దేశికవితకు ప్రాముఖ్యత కల్పించి 'జాను తెలుగు' అనే కీర్తిని తెలుగు భాషకు సుస్థిరం చేశాడు.

అనుభవసారం, వృషాధిప శతకం, చతుర్వేద సారం, చెన్నమల్లు సీసములు, బసవ పురాణం, పండితారాధ్య చరిత్ర సోమన ప్రసిద్ధ రచనలు. ఇవేకాక రుద్రభాష్యం, బసవరగడ, సద్గురు రగడ, పంచప్రకార రగడ, పంచ ప్రకార గద్య, నమస్కార గద్య అక్షరాంక గద్య, బసవోదాహరణ, బసవలింగ నామావళి మొదలైన లఘుకృతులెన్నో రచించాడు.

సోమన పాత్ర సృష్టి అద్భుతమైంది, అపూర్వమైంది. రచన ఎంతో సరళం, గంభీరం, సౌందర్యమాధురీ భరతం. తెలుగు పలుకుబళ్ళు సంస్కృత పదాలతో సమానంగా పోటీ పడుతూ ఉంటాయి. తెలుగు వారు జరుపుకునే పండుగలు, పబ్బాలు, వేషభాషలు, దేశీయమైన వాతావరణ సృష్టి సోమన రచనల్లో కనపడుతుంది. అల్పాక్షరాలతో అనల్పార్థమైన భావాలు, ప్రజలు పాడుకోవడానికి వీలుగా ద్విపద ఛందస్సులో రచనలు చేశారు.

## పాఠ్యభాగ నేపథ్యం

తెలుగుభాషలో వచ్చిన మొట్టమొదటి పురాణం బసవపురాణం ఇందులో వీరశైవమత సిద్ధాంతాలను బసవేశ్వరుడు చెప్పినట్లుగా ఉంది. 'బసవపురాణం' అష్టాదశ పురాణాల్లో ఏ పురాణానికి అనువాదం కాదు. ఇది స్వతంత్రమైన కావ్యం. ఇందులో బసవేశ్వరుని చరిత్రనే ప్రధానమైన కథ బసవేశ్వరుని మహిమలను ప్రాచీన కాలంలోని భక్తులు పాడుకునే పాటల్లో ఉన్న కథలను సోమన బసవపురాణంగా రచించాడు. బసవ పురాణం ఏడు అశ్వాసాల కావ్యం.



Rahul Publications

బసవ పురాణంలోని పాత్రల సృష్టి అద్భుతమైంది. సోమన సృష్టించిన పాత్రలు సామాజిక జీవనానికి దగ్గరగా, సహజంగా, సజీవంగా కన్పిస్తాయి. ప్రత్యేకమైన వ్యక్తిత్వంతో వైవిధ్యభరితంగా ఉంటాయి. పాత్రల ముగ్ధత్వాన్ని ప్రదర్శించడంలో సోమనను మించిన కవి లేడు.

పాల్కురికి చిత్రించిన రుద్రపశుపతి, బెజ్జమహాదేవి, ముగ్ధ సంగయ్య, ఉడుమూరి కన్నప్ప, చిరుతొండనంబి, గొడగూచి మొదలైన భక్తుల పాత్రలు ముగ్ధత్వానికి, నిర్మలమైన మనస్తత్వానికి తాదాత్మ్య భక్తి ప్రపత్తులకు తార్కాణంగా నిలుస్తాయి.

బసవపురాణంలో గొప్ప భక్తుల కథల్లో గొడగూచి కథ కూడా ఒకటి. బసవేశ్వరుడు చెన్నబసవనికి గొడగూచి కథను చెప్పాడు. గొడగూచి అమ్మాయి పాత్రలోని అమాయకత్వం, నిర్మలమైన భక్తిని, ఆమె మనస్తత్వాన్ని ఆవిష్కరించి, ఆ బాలికలోని ముగ్ధభక్తిని అద్భుతమైన వర్ణన చేశాడు.

ప్రస్తుత పాఠ్యాంశం "బసవపురాణం" తృతీయాశ్వాసంలోని 'గొడగూచికథ"లోనిది.

## పాఠ్యభాగ సారాంశము

గొడగూచి 10-12 సంవత్సరాల చిన్న బాలిక ఆ అమ్మాయి. తల్లిదండ్రులు ప్రతిరోజు తమ ఊరిలోని శివలింగమూర్తికి కుంచెడు పాలు నైవేద్యం పెట్టేవారు. గొడగూచి తండ్రి శివదేవుడు గొప్ప శివ భక్తుడు.

ఒక నాడు శివదేవుడు తన భార్యతో కలసి పొరుగూరికి వెళుతూ గొడగూచితో ప్రతిరోజు శివాలయానికి వెళ్ళి పరమ శివుడికి పాలను నైవేద్యంగా పెట్టమని, ఆ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించమని చెప్పి వెళ్ళాడు.

మరునాడు గొడగూచి మంచి ఆవుపాలను శుచిగా మరగకాచి, కుంచెడు పాలు కొలిచి, గిన్నెలో పోసుకొని దేవాలయానికి వెళ్ళి, లింగమూర్తి ఎదుట పెడుతుంది. శివుడు ఆ పాలను స్వయంగా తాగుతాడని, తన అమాయకత్వంతో గొడగూచి అనుకుంది. శివుడు పాలను ఆరగించకపోవడంతో బాధపడుతుంది. తాగమని వేడుకుంది. పాలు తాగనందుకు కారణాలు తెల్సుకోవాలి అని ప్రయత్నించింది. ఈశ్వరుని అడిగింది. శివుడికి ఆకలి లేకపోయినా గ్రుక్కెడు పాలైనా తాగి, మిగిలినవి తనకు మిగల్చమంది ఏవేవో తెచ్చిస్తానని శివుడికి ఆశపెట్టింది. కోప్పడింది. అరిచింది. ఏడ్చింది. కాళ్ళను నేలకు తాటించింది. తన అసహనాన్ని వ్యక్తం చేస్తూ " నీవు పాలు త్రాగకపోతే మా వాళ్ళు నన్ను చంపేస్తారు. వాళ్ళ చేతిలో చావడం కంటే ఇప్పుడు ఇక్కడే చస్తాను" అంటూ శివలింగానికి తలను తాకించి బద్దలు కొట్టుకొని ప్రాణత్యాగం చెయ్యటానికి సిద్ధపడింది.

అప్పుడు శివుడు గొడగూచిని చిరునవ్వుతో ఓదార్చి, ఆ గిన్నెలోని పాలను ఆరగించాడు. "చిన్న పిల్లనని ఇంతగా నన్ను ఏడిపిస్తావా? మా అన్నకు చెపుతానుండు" అంటూ శివుడిని బెదిరిస్తూ ఇంటికి వెళ్ళింది. ఈ విధంగా ప్రతిరోజు శివుడికి పాలను నైవేద్యంగా సమర్పించి, ఖాళీ గిన్నెతో ఇంటికి వెళుతోంది.

ఒక రోజు అలా ఖాళీ గిన్నెతో వస్తున్న గొడగూచిని అప్పుడే ఊరినుండి వస్తున్న ఆమె తండ్రి చూసి, పాలను ఏమి చేశావని అడుగుతాడు. గొడగూచి శివుడు పాలు తాగాడని చెపుతుంది. శివదేవుడు ఈ మాటలను

నమ్మలేదు. నిరూపించమన్నాడు. మరునాడు గొడగూచి వెంట తండ్రి కూడా వెళ్ళాడు. కాని శివుడు ఆ రోజు పాలు త్రాగలేదు. దాంతో కోపం వచ్చిన శివదేవుడు గొడగూచి నిత్యం శివుని పేరు చెప్పి, తానే పాలు తాగుతోందని నిందించి నీ కడుపు చీల్చి ప్రాణాలు తీస్తాను అంటూ గొడగూచిని పట్టుకోబోయాడు. శరణు కోరిన గొడగూచిని శివుడు తనలో ఐక్యం చేసుకున్నాడు. ఈ విధంగా గొడగూచి యొక్క ముగ్ధ భక్తిని పాల్కురికి సోమన ఈ కథలో చక్కగా ఆవిష్కరించాడు.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. 'గొడగూచి' వృత్తాంతాన్ని తెల్పండి?**

**లేదా**

**'గొడగూచి' ముగ్ధత్వాన్ని వివరించండి?**

**లేదా**

**'గొడగూచి' ముగ్ధభక్తి గూర్చి తెలపండి?**

**లేదా**

**గొడగూచి శివుడిలో ఐక్యమైన విధానాన్ని గూర్చి రాయండి?**

**లేదా**

**శివుడు పాలు త్రాగకపోవటానికి గల కారణాలను రాయండి?**

**లేదా**

**గొడగూచి పాత్రలో వ్యక్తమయ్యే చిన్న పిల్లల మనస్తత్వాన్ని తెలియచేయండి?**

Rahul Publications

**జవాబు:**

పాల్కురికి సోమనాథుడు బసవపురాణంలో అనేకమైన ముగ్ధభక్తుల కథల్లో గొడగూచి కథ కూడా ఒకటి. ముగ్ధ అంటే వికసిస్తున్న యవ్వనం కలది అని అర్థం. గొడగూచి పది, పన్నెండు సంవత్సరాల వయసులోని అమ్మాయి. ఈ వయసులో ఉండే చిన్న పిల్లల మనస్తత్వాన్ని, వారి ఆలోచన విధానాలను, పిల్లల్లో ఉండే దైవభక్తి వంటి విషయాలను చాలా చక్కగా, సహజంగా వర్ణించాడు సోమన.

గొడగూచి తండ్రి శివదేవుడు నిత్యం ఆ ఊరిలోని శివుడికి కుంచెడు పాలు నైవేద్యం పెట్టేవాడు. అతను గొప్ప శివభక్తుడు. ఒక సారి తన భార్యతో కలిసి పొరుగూరికి వెళుతూ, తన కూతరు గొడగూచితో నిత్యం శివుడికి కుంచెడు పాలను ఆరగింపు పెట్టమని, మర్చిపోవద్దని చెప్పి వెళ్ళాడు. వెళ్తూ, వెళ్తూ కూతురికి బొమ్మ పొత్తికలు తీసుకు వస్తానని చెప్పాడు.

మరునాడు గొడగూచి తండ్రి చెప్పినట్లే మంచి ఆవుపాలను మరగకాచి, కుంచెడు పాలను గిన్నెలో పోసుకుని, ఆ గిన్నె ఎవ్వరికి కనిపించకుండా ఒక వస్త్రం కప్పుకుని శివాలయానికి వెళ్ళి, శివలింగం ఎదురుగా పాలపాత్రను పెట్టి, పాలు త్రాగమని నివేదించింది. శివుడు స్వయంగా పాలుత్రాగుతాడని, అమాయకంగా అనుకుంది. కాని శివుడు పాలు త్రాగకపోయే సరికి బాధపడింది. ఆందోళన పడింది. పాలు త్రాగమని ప్రార్థించింది.

గొడగూచి తన ముగ్ధభక్తితో శివుడు పాలు త్రాగకపోవడానికి గల కారణాలను ఈ విధంగా అనుకుంది. “శివుణ్ణి ఇలా ప్రశ్నించింది. “ చిన్న పిల్ల పాలు తెచ్చింది అని పాలు త్రాగటం లేదా? నువ్వు పాలను త్రాగు నీకు కావాలంటే గుజ్జు, ఓగిరము, నూనెపోలెలు తెస్తాను. నెయ్యి, కలకండము, పాలన్నము తెచ్చిస్తాను.” అని చిన్న పిల్లలు మారాం చేసినపుడు పెద్దలు ఏ విధంగా బుజ్జగిస్తారో ఆ విధంగా అమాయకంగా శివుణ్ణి బుజ్జగించింది. ‘ఓ లింగమూర్తి ! పాలు వేడిగా ఉన్నాయా? కమ్మని వాసన రావడం లేదా? పాలు శుభ్రంగా లేవా? లేకపోతే పాలు విరిగిపోయాయా? పాలు త్రాగే సమయం దాటి పోయిందా? పాలు పొగవాసన వేస్తున్నాయా? పాలల్లో నీళ్ళు కలిశాయా? ఈ పాలు నీకు సరిపోవా? ఈ పాలలో నెయ్యి వేయడం మర్చిపోయాననా? నీకు అసలు పాలు తాగాలనే ఆలోచనే లేదు”. ఒక్కసారి పాలు త్రాగు” అంటూ బ్రతిమిలాడింది. “మంగళవాయిద్యాలు లేకుండా ఒంటరిగా పాలు తెచ్చాననా? లేక పాత్రబాగోలేదా? నాకు నైవేద్యం సరిగా పెట్టడం రావడం లేదనా? ఈ పాలపైన మీగడ సరిగా కట్టలేదా? ఈ పాలు తెస్తుంటే ఎవరిదైనా దృష్టిపడిందనా? ఊరికనే నువ్వు ఏ కారణం లేకుండా పాలు ఎందుకు త్రాగడం లేదు?” అంటూ పరిపరి విధాలుగా శివుడు పాలు త్రాగకపోవడానికి గల కారణాలను ఆలోచించింది.

చిన్నపిల్లలు పాలు త్రాగనపుడు సాధారణంగా తల్లులు ఈ విధంగానే బుజ్జగిస్తారు. అపుడు పిల్లలు తల్లి ఇచ్చిన పాలనే త్రాగుతారు. వేరే పిల్లలు ఇస్తే త్రాగరు. చిన్న పిల్లలు పాలు తాము త్రాగకూడదని అనుకున్నప్పుడు చిన్న చిన్న కారణాలను వెతికి మరీ సాకుగా చెప్తారు. పాత్రలో పాలు నిండుగా లేకపోయినా, బాగా వేడిగా, లేదా చల్లగా ఉన్నాయనో, ఏదైనా వాసన వస్తుందనో, పాత్ర శుభ్రంగా లేదనో అంటూ పాలు త్రాగడం మానివేస్తారు. అపుడు తల్లి వారిని రకరకాలుగా బుజ్జగించి, బ్రతిమిలాడి, కథలు చెప్తూ చివరికి పిల్లల చేత పాలు తాగిస్తుంది. గొడగూచి కూడా పై విధంగా శివుణ్ణి బ్రతిమిలాడటం, బుజ్జగించడం ద్వారా ఆమె చిన్న పిల్లల మనస్తత్వం అర్థమవుతుంది.

ఎప్పుడైనా పిల్లలు పాలు త్రాగనపుడు తల్లులు వారికి అది ఇస్తాం. ఇది ఇస్తాం, అంటూ ఆశపెడతారు. గొడగూచి కూడా శివుడికి మభ్యపెట్టి, పాలు త్రాగించే ఉద్దేశంతో “నీవు పాలు త్రాగితే వీర మఠంలో పాయసం ఉంది. తెచ్చిస్తాను. షోడశ పండుగకు తీసుకువెళ్తాను. పాలల్లోకి అటుకులు తెచ్చిఇస్తాను “అంటూ శివుణ్ణి బుజ్జగించింది. పిల్లలకి నచ్చనవి ఏమైనా జరిగితే పిల్లలు బాగా ఏడ్వడం, అరిచిగోలపెట్టడం, నేలమీద కాళ్ళు తాకించడం లాంటి పనులు చేస్తారు. గొడగూచి కూడా శివుణ్ణి పాలు త్రాగమని ఏడుస్తూ , కాళ్ళు తపతపా నేలకి తాటిస్తూ, కిందపడి దొర్లుతూ బాధపడింది.

అయినా శివుడు పాలు త్రాగకపోయేసరికి " నువ్వు ఇప్పుడు పాలు త్రాగకపోతే మా వాళ్ళు నన్ను చంపుతారు. వాళ్ళు చేతిలో చావడం కంటే నేనే, నీ ముందు తల బద్దలు కొట్టుకుని చస్తాను" అని తన తలను శివలింగానికి కొట్టుకొని చనిపోవడానికి సిద్ధపడింది.

గొడగూచి ముగ్ధభక్తికి, ముచ్చటపడిన శివుడు పాలు త్రాగాడు. గొడగూచి ఎంతో సంతోషించింది. కానీ వెంటనే "నేను చిన్న పిల్లనని ఇంతగా ఏడిపిస్తావా? మా అన్నకు చెబుతాను ఉండు" అని బెదిరించడం పూర్తిగా చిన్న పిల్లల మనస్తత్వానికి, ముగ్ధభావనకు ప్రతీకగా నిలుస్తుంది.

ఈ విధంగా గొడగూచి రోజు పాలను శివునికి నైవేద్యంగా సమర్పించి. ఖాళీ గిన్నెతో ఇంటికి తిరిగి వస్తుంది. ఒక నాడు ఊరి నుండి తిరిగి వచ్చిన తండ్రికి చేతిలో ఖాళీగా ఉన్న గిన్నె కనపడుతుంది. అది చూసి గొడగూచిని పాలు ఏమి చేశావని తండ్రి అడుగుతాడు. అపుడు శివుడు పాలు త్రాగాడు అని సమాధానం చెపుతుంది. గొడగూచి శివదేవుడు గొడగూచి మాటలను నమ్మలేదు. నిరూపించమన్నాడు.

మరునాడు గొడగూచిని తండ్రి గుడికి తీసుకువెళ్ళాడు. శివుడుకి పాలను నైవేద్యంగా పెట్టమన్నాడు. గొడగూచి పాలు నైవేద్యంగా పెట్టినా, శివుడు ఆ రోజు పాలు త్రాగలేదు, కోపం వచ్చిన శివదేవుడు గొడగూచిని "శివుని పేరు చెప్పి నీవు ప్రాలు త్రాగుతున్నావు." అని నిందించి " నీ కడుపు చీల్చి ప్రాణాలు తీస్తాను" అంటూ పట్టుకోబోయాడు. గొడగూచి శివుడిని శరణు కోరింది. శరణు కోరిన గొడగూచిని శివుడు తనలో లీనం (ఐక్యం) చేసుకున్నాడు.

ఈ విధంగా గొడగూచి ముగ్ధభక్తిని, శివుని యొక్క మహిమను పాల్కురికి సోమన ఈ కథలో అత్యంత సహజ రీతిలో చక్కగా ఆవిష్కరించాడు.

Rahul Publications

## సందర్భ సహిత వ్యాఖ్యలు

**1. నమ్మి పోయెదము సుమ్మమ్మ!**

**(లేదా)**

**నీకొక మంచి బొమ్మయ, నిన్ని బొమ్మ పొత్తికలును బోయి తెచ్చెదము.**

**(లేదా)**

**పదుచులతో నాడబఱవకు మమ్మ !**

**నొడివిన మాత్రతం బెడపకు మమ్మ !**

**కవి పరిచయం :** ఈ వాక్యం 'పాల్కురికి సోమనాథుడు' రచించిన 'బసవపురాణం' తృతీయాశ్వాసం నుండి గ్రహించబడిన 'గొడగూచి కథ' పాఠ్యాంశం లోనిది.

**సందర్భము** : గొడగూచి తల్లిదండ్రులు ఊరికి వెళ్తూ, తమ ఊరిగుడిలోని లింగమూర్తికి పాలు నైవేద్యం రోజూ పెట్టమని చెప్తూ, తగిన జాగ్రత్తలు చెప్పే సందర్భంలోనిది.

**వ్యాఖ్య** : శివదేవుడు నిత్యం శివుడికి పాలను నైవేద్యంగా పెట్టేవాడు. ఒకసారి భార్యతో కలసి పొరుగూరికి వెళ్ళాల్సి వచ్చింది. అపుడు తన కూతరు గొడగూచికి "శివుడికి పాలను నైవేద్యంగా పెట్టే మన వ్రతాన్ని విడువరాదని, స్నేహితులతో ఆడుతూ శివునికి పాల నైవేద్యాన్ని పెట్టడం మర్చిపోవద్దనీ అన్నాడు. "నిన్ను నమ్మి వెళ్తున్నాను. మేము వచ్చేటప్పుడు నీకు బొమ్మలు, బొమ్మపొత్తికలు తెస్తాము." అని చెప్పాడు.

**2. పాలేల యారగింపవు లింగమూర్తీ !**

**(లేదా)**

**కడువేడియో నీరు గలిసినవనియొ !**

**కవి పరిచయం :** ఈ వాక్యం 'పాల్కురికి సోమనాథుడు' రచించిన 'బసవపురాణం' తృతీయాశ్వాసం నుండి గ్రహించబడిన 'గొడగూచి కథ' పాఠ్యాంశం లోనిది.

**సందర్భము** : తండ్రి చెప్పినట్లే గొడగూచి కుంచెడు ఆవుపాలు శివాలయానికి తీసుకువెళ్ళి శివుడికి నైవేద్యం పెట్టింది. కాని శివుడు పాలు త్రాగలేదు. 'పాలెందుకు త్రాగడం లేదు?' అని గొడగూచి శివుణ్ణి కారణాలు అడుగుతున్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య** : శివుడు పాలెందుకు త్రాగడం లేదో కారణాలను ఊహిస్తూ, శివుణ్ణి "పాలు వేడిగా లేవా? కమ్మగా లేవా? పాలు పొగవాసన వేస్తున్నాయా? బాగా పొద్దు పోయిందనా? పాలల్లో నీరు ఎక్కువగా కలిసిందనా? లేకపోతే నీకు ఆకలిగా లేదా? "అంటూ ప్రశ్నించింది.

**3. ఆరగింపగబెట్టనేరకుండితివో?**

**కోర బెడుంగనో కుంచెడు లేవో ?**

**యూరకేమిటికి బాలొల్లవు ద్రావ**

**గారణం బేమేని గల దేని జెపుమా!**

**కవి పరిచయం :** ఈ వాక్యం 'పాల్కురికి సోమనాథుడు' రచించిన 'బసవపురాణం' తృతీయాశ్వాసం నుండి గ్రహించబడిన 'గొడగూచి కథ' పాఠ్యాంశం లోనిది.

**సందర్భము** : గొడగూచి శివుడు పాలు త్రాగక పోవడానికి గల కారణాలను ఊహించి, శివుణ్ణి ప్రశ్నించిన సందర్భం లోనిది.

Rahul Publications

**వ్యాఖ్య** : గొడగూచి శివుడిని " ఈ పాలు వేడిగా లేవా? లేక పాలల్లో నీళ్ళు కలిశాయనా? ఇవి కుంచెడు లేవనుకున్నావా? నీవు పాలు ఎందుకు త్రాగడం లేదు? ఊరికే అలా ఎందుకు త్రాగడం లేదు? కారణం ఏమిటో చెప్పు! అని ప్రశ్నిస్తుంది.

**4. నిక్కంపుటాకలి నీకు లేదని**

**గ్రుక్కెడైనను గొని చిక్కించునాకు**

**కవి పరిచయం :** ఈ వాక్యం 'పాల్కురికి సోమనాథుడు' రచించిన 'బసవపురాణం' తృతీయాశ్వాసం నుండి గ్రహించబడిన 'గొడగూచి కథ' పాఠ్యాంశం లోనిది.

**సందర్భము** : గొడగూచి నైవేద్యంగా పెట్టిన పాలుశివుడు త్రాగక పోయేసరికి. నీకు ఆకలి లేకున్నా కొద్దిగానైన త్రాగు అని అంటున్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య** : శివుడు పాలు ఏల త్రాగడం లేదని గొడగూచి కారణాలు అడుగుతుంది. ఒకవేళ నీకు ఆకలిగా లేకపోతే కొన్ని పాలను త్రాగి, మిగిలిన పాలను నాకు వదిలెయ్యి అని గొడగూచి అంటుంది.

Rahul Publications

**5. నీ వారగింపమి మా వారు విన్న !**

**జావనద్దురు నను సంశయం బేల !**

**తనకు నెప్పుడు జావు దప్పదు**

**చని నిచ్చటనె చత్తు సరివోదు ననుచు!**

**కవి పరిచయం :** ఈ వాక్యం 'పాల్కురికి సోమనాథుడు' రచించిన 'బసవపురాణం' తృతీయాశ్వాసం నుండి గ్రహించబడిన 'గొడగూచి కథ' పాఠ్యాంశం లోనిది.

**సందర్భము** : శివుడు పాలను త్రాగక పోయేసరికి గొడగూచి శివుడితో నీవు ఈ పాలను త్రాగకపోతే మా వాళ్ళు నన్ను చంపేస్తారు. వాళ్ళ చేతిలో చావడం కంటే ఇక్కడ తల బద్దలు కొట్టుకు చస్తాను అంటున్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య** : గొడగూచి శివునికి పాలను నైవేద్యంగా పెట్టి, ఎన్ని విధాలుగా బ్రతిమిలాడినా శివుడు పాలు త్రాగలేదు. అపుడు గొడగూచి, నీవు పాలను త్రాగకపోతే మా వాళ్ళు నన్ను చావగొడ్తారు. వాళ్ళ చేతిలో చావడం కంటే ఇక్కడ చస్తాను" అంటూ తన తలను శివలింగానికి కొట్టుకోవడం ప్రారంభించింది.

**6. కరకంఠ! యింతయు మరువకు మనుచు**

**గుడుక దెమ్మని పుచ్చుకొనుచు నబ్బాల**

**(లేదా)**

**వడిగొని యింటికి వచ్చి నిత్యమ్ము**

**కవి పరిచయం :** ఈ వాక్యం 'పాల్కురికి సోమనాథుడు' రచించిన 'బసవపురాణం' తృతీయాశ్వాసం నుండి గ్రహించబడిన 'గొడగూచి కథ' పాఠ్యాంశం లోనిది.

**సందర్భము :** గొడగూచి శివుడు పాలు త్రాగకపోయేసరికి, అన్ని విధాలా బ్రతిమిలాడి, చివరకు ప్రాణత్యాగానికి సిద్ధపడటంతో, శివుడు ప్రత్యక్షమై పాలు త్రాగిన సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** శివుడు ప్రత్యక్షమై చిరునవ్వుతో పాలపాత్రను తీసుకొని పాలు త్రాగాడు. అప్పుడు గొడగూచి 'ఇంతసేపు చిన్న పిల్లని చేసి ఏడిపించావు కదా! ఉండు మా అన్నతో చెప్తాను" అంటూ ఖాళీ పాత్రను తీసుకువెళ్ళింది.

**7. శివునకు నని యుద్దేసించిన పాలు**

**దవిలి నిత్యంబును ద్రావిన ద్రోహి!**

**కవి పరిచయం :** ఈ వాక్యం 'పాల్కురికి సోమనాథుడు' రచించిన 'బసవపురాణం' తృతీయాశ్వాసం నుండి గ్రహించబడిన 'గొడగూచి కథ' పాఠ్యాంశం లోనిది.

**సందర్భము :** నిత్యం శివుడికి పాలు ఆరగింపు బెట్టి, ఖాళీ పాత్రతో గొడగూచి ఇంటికి వచ్చేది. ఒక రోజు ఊరు నుండి వచ్చిన తండ్రి అది చూసి కోపంతో గొడగూచిని ప్రశ్నించిన సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** గొడగూచి శివునికి పాలు నైవేద్యంగా పెట్టి, ఖాళీ పాత్రతో తిరిగి వస్తున్నప్పుడు ఊరి నుండి తిరిగి వచ్చిన తండ్రి అది చూసి పాలు ఏవి? అని ప్రశ్నించగా, 'శివుడు త్రాగాడ'ని బదులిస్తుంది గొడగూచి. నమ్మని శివదేవుడు మరునాడు గొడగూచిని గుడికి తీసుకువెళ్ళి పాలు నైవేద్యం పెట్టమంటాడు. గొడగూచి పాలు నైవేద్యం పెట్టినా శివుడు పాలు త్రాగలేదు. దాంతో ఆగ్రహించిన శివదేవుడు "శివునికి నైవేద్యం పెట్టాల్సిన పాలు నువ్వే త్రాగుతున్నావా? ద్రోహి!" అంటూ నిందించాడు.

**8. పొట్టప్రచ్చెద నెందుబోయెద వనుచు**

**హాలింగ ! హా లింగ ! హా లింగ ! యనుచు.**

**కవి పరిచయం :** ఈ వాక్యం 'పాల్కురికి సోమనాథుడు' రచించిన 'బసవపురాణం' తృతీయాశ్వాసం నుండి గ్రహించబడిన 'గొడగూచి కథ' పాఠ్యాంశం లోనిది.

Rahul Publications

**సందర్భము** : శివుడికి నైవేద్యం పెట్టాల్సిన పాలు గొడగూచియే త్రాగివేస్తుందని శివదేవుడు గొడగూచిని నిందించి. ' నిన్ను పొట్ట చీల్చి చంపుతాను' అని పట్టుకోబోగా గొడగూచి శివుడిని శరణు వేడిన సందర్భంలోనిది.

**వ్యాఖ్య** : శివదేవుడు గొడగూచిని శివుడికి పాలు నైవేద్యంగా పెట్టమనగా, పాలు నైవేద్యంగా పెట్టినా శివుడు త్రాగలేదు. అపుడు శివదేవుడు కోపించి "నైవేద్యంగా పెట్టాల్సిన పాలు నువ్వే త్రాగుతున్నావా? ద్రోహి!, ఉండు. నీ పొట్ట చీల్చివేస్తాను" అంటూ గొడగూచిని పట్టుకోబోగా, గొడగూచి "హా లింగ ! " అంటూ శివుడిని శరణు వేడగా, శివుడు ప్రత్యక్షం అయి పాలు త్రాగి, గొడగూచి భక్తిని వెల్లడించి గొడగూచిని తనలో ఐక్యం చేసుకుంటాడు.

## వ్యాకరణము

**సంధులు :సంస్కృత సంధులు**

**1. సవర్ణ దీర్ఘసంధి :**

**సూత్రము :** అ, ఇ, ఉ, ఋ లకు సవర్ణమయిన అచ్చులు పరమైనప్పుడు వాటి దీర్ఘము ఏకాదేశమవుతుంది.

1. మారారి = మార + అరి
2. హసితాస్యుడు = హసిత + అస్యుడు
3. శివాగారంబు = శివ + గారంబు

**తెలుగు సంధులు**

**1. అత్వసంధి :** అత్తునకు సంధి బహుళము

1. ఒక్కింత = ఒక్క + ఇంత
2. ఊరకేమిటిన్ = ఊరక + ఏమిటికిన్

**2. ఇత్వ సంధి :** ఏమ్యాదులందిత్తునకు సంధి వైకల్పికముగానగు.

1. గుడికేగి = గుడికి + ఏగి
2. ఏమేని = ఏమి + ఏని

**3. ఉత్వ సంధి :** ఉత్తునకు అచ్చు పరమగునపుడు సంధియగు

1. పొర్గూరికి = పొరుగు + ఊరికి

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2. | కాపిడి | = | కాపు | + | ఇడి |
| 3. | తల్లడమంది | = | తల్లడము | + | అంది |
| 4. | ప్రొద్దెక్కు | = | ప్రొద్దు | + | ఎక్కు |
| 5. | గ్రుక్కెడైన | = | గ్రుక్కెడు | + | ఐన |

## సమాసములు

**1. ద్వితీయ తత్పురుష సమాసం :**

పురహరుడు = పురములను హరించువాడు

**2. తృతీయ తత్పురుషం :**

శివభక్తి యుతుడు = శివభక్తితో, యుతుడు

**3. చతుర్థీ తత్పురుషం :**

బొమ్మ పొత్తికలు = బొమ్మ, కొఱకు పొత్తికలు

**4. షష్ఠీ తత్పురుషం :**

గొడగూచి కథ = గొడగూచి యొక్క కథ

Rahul Publications

# బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. "గొడగూచి కథ" స్వీకరించబడిన గ్రంథం________ (అ)

    (అ) బసవపురాణం (ఆ) గరుడ పురాణం

    (ఇ) వాయు పురాణం (ఈ) అగ్ని పురాణం

2. 'గొడగూచి కథ' పాఠ్యభాగాన్ని రచించిన కవి ________ (ఇ)

    (అ) నన్నయ (ఆ) తిక్కన

    (ఇ) పాల్కురికి సోమనాధుడు (ఈ) పోతన

3. 'పాల్కురికి సోమనాధుడు జన్మించిన గ్రామం ________ (ఈ)

    (అ) బమ్మెర (ఆ) వరంగల్

    (ఇ) వెల్దండ (ఈ) పాలకుర్తి

4. పాల్కురికి సోమనాధుడు 'గొడగూచికథ' ఈ ఛందస్సులో రాశాడు ________ (ఇ)

    (అ) కందం (ఆ) సీసం

    (ఇ) ద్విపద (ఈ) ఆటవెలది

5. తెలంగాణ సాహిత్యానికి పాల్కురికి సోమనాధుని ఏమని అంటారు.________ (ఆ)

    (అ) ఉభయ కవి మిత్రుడు (ఆ) ఆదికవి

    (ఇ) భక్తకవి (ఈ) సహజకవి

Rahul Publications

# ఖాళీలను పూరించండి

1. గొడగూచి కథ ________ నుండి స్వీకరించబడింది.
2. శివదేవుడు శివలింగానికి ________ నైవేద్యంగా పెట్టేవాడు.
3. నైవేద్యంగా పెట్టిన పాలను గొడగూచి ________ అని భావించింది.
4. శివుడు పాలను త్రాగకపోతే గొడగూచి ________
5. గొడగూచి ________ భక్తి ఈ కథలో వర్ణితమైంది.

**సమాధానాలు**

1) బసవపురాణం, తృతీయాశ్వాసం
2) కుంచెడు పాలు
3) శివుడు త్రాగుతాడని
4) ప్రాణత్యాగానికి సిద్ధపడింది
5) ముగ్ధ

Rahul Publications

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. గొడగూచి పాలను ఎవరికి నైవేద్యంగా పెట్టింది?**

**జవాబు:**

శివునికి

**2. శివుడిని పాలు త్రాగమని బ్రతిమిలాడింది ఎవరు?**

**జవాబు:**

గొడగూచి

**3. గొడగూచి తండ్రి పేరు ఏమిటి?**

**జవాబు:**

శివదేవుడు

**4. గొడగూచి శివుడిని ఏమని బెదిరించింది?**

**జవాబు:**

'చిన్నపిల్లని చేసి ఏడిపించావు కదా! మా అన్నతో చెబుతా ఉండు" అంటూ బెదిరించింది.

**5. గొడగూచి ఎవరిలో లీనం అయింది?**

**జవాబు:**

గొడగూచి శివునిలో లీనం అయింది.

Rahul Publications

# 3. సంవరణుని తపస్సు

-అద్దంకి గంగాధరుడు

**కవిపరిచయం**

ప్రస్తుత పాఠ్యభాగమును, 'మల్కిభరాము'గా ప్రసిద్ధి చెందిన గోల్కొండ నవాబు ఇబ్రాహీం కుతుబ్‌షా ఆస్థాన కవి శ్రీ అద్దంకి గంగాధరుడు రచించాడు. ఈయన క్రీ.శ. 1525–1585 సం॥ ల మధ్య కాలంలో జీవించాడు. ఇతని ఏకైక రచన "తపతీ సంవరణోపాఖ్యానము". మహాభారతంలోని ఆది పర్వములోని 24 గద్య పదాల్లో ఉన్న తపతి – సంవరణుల కథను వివిధ శృంగార వర్ణనలను తన దైన శైలిలో కూర్చిన ఐదు ఆశ్వాసాల ప్రబంధం ఇది.

సూర్యుని కుమార్తె తపతి, హస్తినాపుర పాలకుడు సంవరణుడు, చిలుక రాయబారం నెరపి వీరిద్దరు ప్రేమించుకొని, వివాహం చేసుకొనేలా చేయడం దీని కథాంశం. సమకాలీన సాంఘిక విశేషాలు, చక్కటి లోకోక్తులతో 24 రకాల వర్ణనలతో రచించబడిన ప్రబంధమిది. పారిజాతాపహరణములో శ్రీకృష్ణదేవరాయల కథ అంతర్లీనంగా కనిపించినట్లే, మల్కిభరాముని ప్రేమకథ ఈ ప్రబంధంలో వ్యక్తమవుతుంది.

## పాఠ్యభాగ నేపథ్యం

ప్రస్తుత పాఠ్యభాగము "తపతీ సంవరణోపాఖ్యానము"లోని ద్వితీయాశ్వాసం నుండి గ్రహింపబడింది. తపతి ప్రేమను పొందడానికి సంవరణుడు సూర్యుడి అనుగ్రహం కోసం తపస్సు చేయడం చివరికి తపతి ప్రేమను పొందడం ఈ పాఠ్యాంశంలో అద్భుత వర్ణనలతో రచించడం జరిగింది.

## ప్రతిపదార్థ – తాత్పర్యములు

1. శా. **నాళీకాప్తుఁడు గోరగించునట మున్ ప్రత్యూష కాలంబునన్**
**వాలాయంబుగ పుల్లతామరస భవ్యంబైన శృంగారపుం**
**గేళాకూళినిఁ దీర్థమాడి యనురక్తిన్ ధౌతకాషాయుఁడై**
**ఫాలాది స్థలులందు నవ్యభసిత ప్రాగల్భ్య మేపారఁగన్.**

**కవి పరిచయం :** గోల్కొండ ప్రభువైన కులీకుతుబ్‌షా ఆస్థాన కవి అయిన అద్దంకి గంగాధరుడు రచించిన "తపతీ సంవరణోపాఖ్యానం" అనే ప్రబంధ కావ్యంలోని ద్వితీయాశ్వాసం నుండి గ్రహింపబడినది.

**సందర్భం :** తపము ఆచరించుటకై సంవరణుడు ప్రభాతవేళ మేల్కొని, కాలకృత్యములు తీర్చుకొని తనకు తాను ఎలా సిద్ధమవుతూ అలంకరించుకొనేవాడో తెలియచేసే సందర్భము లోనిది ఈ పద్యం

**ప్రతిపదార్థము**

| | | |
|---|---|---|
| నాళీకాప్తుఁడు | = | పద్మము (నాళీకం) ల మిత్రుడు అయిన సూర్యుడు |
| కోరగించు | = | ఉదయించే |
| అటమున్ | = | ఆ సమయానికి ముందే |
| ప్రత్యూష కాలంబునన్ | = | ప్రభాత సమయంలో (తెల్లవారు ఝామున) |
| పుల్ల | = | వికసించిన |
| తామరస | = | పద్మములతో |
| భవ్యంబైన | = | శుభప్రదమైన |
| శృంగార పుం | = | అందమైన |
| కేళాకూళినిన్ | = | క్రీడా సరస్సులో |
| తీర్థమాడి | = | స్నానమాచరించి |
| అనురక్తిన్ | = | ఆసక్తితో |
| ధౌతకాషాయుడై | = | శుద్ధి చేయబడిన కాషాయ వస్త్రములు గలవాడై |
| ఫాలాది స్థలులందున్ | = | నుదురు మొదలైన ప్రదేశములందు |
| నవ్య | = | క్రొత్తదైన |
| భసిత | = | విభూతి యొక్క |
| ప్రాగల్భము | = | దిట్టతనము (గాఢంగా విభూతి పెట్టుకొన్న) |
| ఏ పారగన్ | = | అతిశయంబుగా |

**తాత్పర్యము :** సంవరణుడు, సూర్యుడు ఉదయించుటకు పూర్వమే, ప్రభాత సమయాన వికసించిన శుభప్రదమైన, అందమైన తామరపూవులు గల సరస్సులో స్నానము చేసి, ఆసక్తితో శుద్ధి చేసుకొనిన కాషాయ వస్త్రములను ధరించి, నుదురు, చేతులు, భుజములు, ఛాతీ మొదలైన శరీరభాగములందు కొత్తగా విభూతిని దట్టంగా పెట్టుకొనేవాడు.

Rahul Publications

2. ఉ. ఆ నడబావిదండ గలయం జిగిరించిన దేవదారు శా
ఖానికరంబు క్రిందట నొకానొకచోc గురువిందతీవ పూc
బానుపుటింటిలోన వనపాలుర కెవ్వరికి న్నుడుంగcగా
రాని ప్రదేశమందున ధరాధిపుc డొంటి సమాధి నిష్ఠcదై

**కవి పరిచయం :** గోల్కొండ ప్రభువైన కులీకుతుబ్‌షా ఆస్థాన కవి అయిన అద్దంకి గంగాధరుడు రచించిన "తపతీ సంవరణోపాఖ్యానం" అనే ప్రబంధ కావ్యంలోని ద్వితీయాశ్వాసం నుండి గ్రహింపబడినది.

**సందర్భం :** సంవరణుడు తెల్లవారకముందే లేచి స్నానం చేసి సంధ్యావందనాదులు పూర్తిచేసి, భద్రాసనం వేసుకొని, మెడలో రుద్రాక్షలు ధరించి తపస్సుకు సిద్ధమయ్యాడు. కవి ఈ సందర్భములో తపస్సు చేసే ప్రదేశాన్ని వర్ణిస్తూ చెప్పిన పద్యం.

**ప్రతిపదార్థము**

| | | |
|---|---|---|
| ఆ నడబావి దండన్ | = | ఆ దిగుడు బావి సమీపంలో |
| కలయన్ | = | అంతటనూ |
| చిగిరించిన | = | చిగురించిన |
| దేవదారు శాఖానికరంబు | = | దేవదారు చెట్లకొమ్మల సమూహము |
| క్రిందటన్ | = | క్రిందను |
| ఒకానొక చోన్ | = | ఒకానొక చోట |
| కురువింద తీవపైల | = | ఇంగిలీకపు తీగల |
| బానుపు | = | పానుపు |
| టింటిలోనన్ | = | పొదరింటిలో |
| వనపాలురకున్ | = | వనరక్షకులకు |
| ఎవ్వరికిన్ | = | ఎవరికీ |
| నుడుంగగాన్ | = | చెప్పడానికి |
| రాని | = | వీలుగాని |
| ప్రదేశమందునన్ | = | ప్రదేశంలో |

Rahul Publications

| | | |
|---|---|---|
| ధరాధిపుడు | = | రాజు (సంవరణుడు) |
| ఒంటిన్ | = | ఒంటరిగా |
| సమాధి నిష్ఠుడై | = | సాధించవలసిన విషయమందు మనస్సు లగ్నం చేసినవాడై |

**తాత్పర్యము :** ఆదిగుడు బావి సమీపంలో పూర్తిగా చిగురించిన దేవదారు వృక్షాల కొమ్మల క్రింద, కురువింద తీగల పూలపానుపు గల పొదరింటిలో, వన రక్షకుల కెవ్వరికీ చెప్పడానికి వీలుకాని సమాధి నిష్ఠలో నిమగ్నమయ్యాడు.

**3.** **మ. నయమొప్పం బదునాఱుమార్గముల డెందంబందు నర్చించి, భ**
**క్తి యథోక్తంబుగ సావధానమున మూర్తి ధ్యానముం జేయుచో**
**నయతేజోనిధి నిల్చినట్లయిన బ్రహ్మానంద సౌఖ్యంబునన్**
**జయ మార్తాండ ! సరోజినీరమణ ! హంసా ! యంచు వాచార్భటిన్**

**కవి పరిచయం :** గోల్కొండ ప్రభువైన కులీకుతుబ్‌షా ఆస్థాన కవి అయిన అద్దంకి గంగాధరుడు రచించిన "తపతీ సంవరణోపాఖ్యానం" అనే ప్రబంధ కావ్యంలోని ద్వితీయాశ్వాసం నుండి గ్రహింపబడినది.

**సందర్భం :** తపతీ వియోగంతో, గాయత్రీ మంత్రాన్ని పఠిస్తూ సంవరణుడు సూర్యుణి గురించి తపస్సు చేశాడు. అతనికి సూర్యుడు ప్రత్యక్షమైన సందర్భములో కవి చెప్పిన పద్యం

**ప్రతిపదార్థము**

| | | |
|---|---|---|
| నయమొప్పన్ | = | నేర్పు శోభించేట్లు |
| పదునాఱు మార్గములన్ | = | పదహారు మార్గాలలో (షోడశోపచార సేవలు) |
| డెందంబందున్ | = | మదిలో, మనసులో |
| అర్చించి | = | పూజించి |
| భక్తిన్ | = | భక్తితో |
| యథోక్తంబుగన్ | = | చెప్పబడిన విధంగా |
| మూర్తిన్ | = | స్వరూపాన్ని (సూర్యుడి రూపమున) |
| ధ్యానమున్ | = | ధ్యానాన్ని |
| చేయుచోన్ | = | చేస్తూ ఉండగా |

Rahul Publications

| | | |
|---|---|---|
| నయతేజో నిధి | = | మేలయిన తేజస్సునకు నిధి అయిన సూర్యుడు |
| నిల్చినట్లయినన్ | = | ప్రత్యక్షమయినట్లు కాగా |
| బ్రహ్మానంద సౌఖ్యంబునన్ | = | బ్రహ్మానందమును బొందిన సౌఖ్యంబుతో |
| మార్తాండ | = | ఓ సూర్య భగవానుడా |
| జయ | = | నీకు జయమగుగాక ! |
| సరోజినీ రమణ | = | తామర పద్మములకు ప్రియుడా! |
| హంసా | = | ఓ సూర్య భగవానుడా! |
| అంచున్ | = | అంటూ |
| వాచార్భటిన్ | = | వాక్కుల యొక్క మోతతో (వాగాడంబరముతో) |

**తాత్పర్యము :** ఆ విధంగా సంవరణుడు నేర్పుతో షోడశోపచారములతో హృదయములో సూర్యుని పూజించి, భక్తితో శాస్త్రోక్తముగా శ్రద్ధతో సూర్య భగవానుణ్ణి ధ్యానము చేశాడు. అపుడు శ్రేష్ఠమయిన తేజస్సుల నిధి అయిన సూర్యనారాయణుడు ప్రత్యక్షమైనట్లు తోచింది. దానితో బ్రహ్మానంద సౌఖ్యాన్ని పొంది, సంవరణుడు ఓ మార్తాండా! పద్మినీ రమణా! హంసా! నీకు జయము కలుగుగాక అంటూ వాగాడంబరంతో స్తుతించాడు.

## పాఠ్యభాగ నేపథ్యం

'తపతి' సూర్యుని కుమార్తె 'సంవరణుడు' హస్తినాపురపాలకుడు. ఇతడు అజామీలుని కుమారుడు. చిలుక రాయబారము తరువాత వీరిద్దరూ ప్రేమించుకొని వివాహం చేసుకొనేటట్లు చేయడం ఈ కావ్యంలోని కథ. ఈ కావ్యంలో సమకాలీన, సాంఘీక విశేషాలు వర్ణించబడ్డాయి. ఇది కావ్య ప్రత్యేకత. మంచి మంచి లోకోక్తులతో 24 రకాల వర్ణాలతో కూడిన ప్రబంధమిది.

ఈ కావ్యంతో, పారిజాతాపాహరణం ప్రబంధంలో మనకు శ్రీకృష్ణదేవరాయల గారి కథ అంతర్లీనంగా కనిపించినట్లే కవి పోషకుడైన కులీకుతుబ్‌షా (మల్కిభరాము) కథను వర్ణించాడు అద్దంకి గంగాధరుడు.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. సూర్యుడికై సంవరణుడు చేసిన తపోవిధానాన్ని వర్ణించండి?**

**జవాబు:**

సంవరణుడు చంద్ర వంశపు రాజు. అతడు సూర్యుని కుమార్తె 'తపతి' ని ప్రేమించాడు. ఆమెను పొందడానికి సూర్యుని అనుగ్రహం కోసం తపస్సు చేస్తాడు.

సంవరణుడు సూర్యోదయానికి ముందే ప్రత్యూష కాలంలో వికసించే అందమైన, మంగళప్రదమైన పద్మములతో గల క్రీడా సరస్సులో స్నానం చేసేవాడు. శుద్ధి చేసిన కాషాయ వస్త్రాలను ధరించే వాడు. నుదిటిపై, ఛాతీపై భుజాలపై మరియు ఇతర శరీర అవయవాలపై చక్కంగా దట్టంగా విభూతితో అలంకరించుకొనేవాడు.

అర్థోదయ సమయంలో సంధ్యావందనం ఆచరించే వాడు. మెడలో రుద్రాక్షలు ధరించి, భద్రాసనం వేసుకొని తపస్సు చేసేవాడు. దిగుడు బావి దగ్గరలోని దేవదారు వృక్షాల కొమ్మల క్రింది గురువిందపూల తీగల పొదరింటిలో ఎవరికీ తెలియకుండా సంవరణుడు తపఃసమాధిలో నిమగ్నమయ్యేవాడు.

సంవరణుడు సూర్య నారాయణున్ని తన నిశ్చలమైన మనస్సుతో ధ్యానించేవాడు. సూర్య మండల మధ్య ఉండే సూర్యనారాయణమూర్తి పదహారు వన్నెలతో పసిడి వన్నెతో వెలిగే శరీరంతో ఉన్నాడు. నెమలి రంగు శరీర కాంతితో వెలిగిపోతూ ఉన్నాడు. ఆయన మకర కుండలాలు, ముత్యాల హారాలు ధరించి, నవరత్న ఖచిత బంగారు, కిరీటం తలపై ధరించి, ఇరు భుజములపై శంఖు చక్రాలతో పద్మసింహాసనముపై విరాజితుడై ఉన్నాడు. అలా సూర్యమండల మధ్యముడై ఉన్న సూర్యనారాయణున్ని గాలి లేనపుడు కదలని నిశ్చల దీపంలా సంవరణుడు ధ్యానం చేసేవాడు.

అంతరంగంను గాయత్రీ మంత్ర జపం చేస్తూ సూర్యనారాయణ మూర్తికి అంగరంగ పూజలు చేసేవాడు సంవరణుడు. షోడశోపచారాలతో సూర్యున్ని అర్చించేవాడు. అరుణుడి ఆవాహనానికి, ఆసనము, పాద్యము, అర్ఘ్యము,ఆచమనీయము, స్నానము, వస్త్రము, యజ్ఞోపవీతము, గంధం, అక్షతలు, పూలు, దీప ధూపాలు, నైవేద్యం తాంబూలము సమర్పించేవాడు. తనని తన అల్లుడిగా స్వీకరించమని వేడుకొనేవాడు. వేదమాత గాయత్రిని పఠించి, నిశ్చల మనముతో సూర్యుణ్ణి ధ్యాన్నించేవాడు. సూర్యుని మూర్తి సంవరణుడి ముందు ప్రత్యక్షమవడంతో సూర్యున్ని స్తుతించాడు. సంవరణునికి బ్రహ్మానంద సౌఖ్యము కలిగింది. దానితో సూర్యుడినివాగాడంబరంతో స్తుతించాడు. ఓ మార్తాండా నీకు జయమగుగాక ! ఓ పద్మప్రియా నీకు జయమగుగాక! ఓ హంసుడా నీకు జయమగుగాక ! లోకాలకు నేత్రమయిన వాడా ! చండకా! భక్త జనులకు కాపాడేవాడా! సాధు బుద్ధీ ! నీకు జయం పుంఖానుపుంఖాలైన కిరణముల చక్రమును ధరించిన వాడా! నీకు జయము! దివ్యకాంతులకు నిలయమైన వాడా నీకు జయమగు గాక !

ఓ దిన మణి! రమణీయ విగ్రహా! గ్రహములు కుండలములుగా చేయబడిన వాడా! మేరు పర్వతమును కావలి కాచేవాడా! పద్మములకు స్నేహితుడా! సనకాది మునీంద్రులచే పూజింపబడేవాడా! సప్తాశ్వ విరాజితా! పద్మవిరహ నిర్మూలకా! ద్వాదశాత్మకుడవైన ఓ సుందరుడా ! నీకు జయమగు గాక !

సప్తసాగరముల మధ్యగల భూమిని దాటగల పిక్క బలముగల పచ్చని గుఱ్ఱములు గలవాడా ! సూర్యదేవా నీకు జయమగుగాక!

ఈ విధంగా సంవరణుడు సూర్యుడిని మేఘ గంభీర ధ్వనితో స్తోత్రం చేసి, నిత్యము ఆరాధించేవాడు. హవిష్యాన్ని భుజించేవాడు. ధర్భలచాపపై పడుకొనేవాడు. ఇలా కఠోర నియమాలతో సంవరణుడు సూర్యుణ్ణి భక్తితో ఆరాధించాడు.

**2. తపతి పెంపుడు చిలుక వృత్తాంశాన్ని తెలపండి?**

**జవాబు:**

'తపతి' సూర్యుని కుమార్తె. సంవరుణుడు భూలోకంలో చంద్రవంశపు మహారాజు. వీరిద్దరూ ప్రేమించు కున్నారు. సంవరణుడు ఎలాగైనా తపతిని భార్యగా పొందాలని, సూర్యుడిని గూర్చి తపస్సు చేసి, షోడశోప చారాలతో పూజించి స్తుతించాడు.

దేవలోకంలో 'తపతి' కి సరిపడ (తగిన) భర్తలేడని, భూలోకంలో తగిన వాడిని వెతకాలని, తపతి పెంపుడు చిలుక భూలోకానికి వెళ్ళి సంవరణుడిని చూచివచ్చింది. ఆకాశమార్గంలో పయనించి, మేరు పర్వతాన్ని దాటి ఆకాశగంగను దాటి అలసి సొలసి వచ్చి తపతి చేతిపై వాలింది.

తపతి, తిరిగి తిరిగి వచ్చిన చాలకను తన దగ్గరకు తీసుకొని ప్రేమతో నిమిరి, తన మణికట్టుపై ఎక్కించుకొని ముద్దాడింది. తదుపరి చిలుకను ఇలా ప్రశ్నించింది...... ఓ ముద్దుల చిలుకా ! నీవు కుశలమా నీవు ఇన్నాళ్ళు ఎక్కడికి వెళ్ళావు? ప్రాణప్రదమైన నన్ను వదిలి దేశం కానిదేశంలో తిరగడం తగునా? అదిగోచూడు నీ చుట్టాలయిన చిలుకలు నీకై ఎదురు చూస్తూ ఉన్నాయి. నీ సహవాసాలయిన గోరు వంకలు సంతోష దుఃఖాలతో కన్నీటి పర్యంతగా ఏడుస్తూ నీలో గల స్నేహాన్ని తెలియ చేస్తున్నాయి. మమ్మల్నందర్నీ విడిచి వెళ్ళడానికి నీకు మనసెలా ఒప్పింది? అని ప్రశ్నించింది.

తపతి తనపై కురిపించిన ప్రేమానురాగాలకు చిలుక సంతసించి, భయ భక్తులు కలిగాయి. తన వారిలో కొందరికి నమస్కరించింది. కొందరిని ప్రేమగా కౌగిలించుకుంది. ఆనందోత్సాహాలు వెల్లివిరియగా తోటివారితో ఇలా అంది."మిత్రులారా! దేవలోకలో సూర్యుడికి తగిన అల్లుడు లేకపోవంతో భూలోకంలో వెదికితే దొరుకుతాడి భూలోకానికి వెళ్ళివచ్చాను"

అలా చిలుక తన వృత్తాంతాన్ని తపతికీ తన వారికి వివరంగా చెప్పింది.

## సందర్భ సహిత వ్యాఖ్యలు

**1. పవన విరహిత నిభృత దీపంబు పగిది.**

**కవి పరిచయం :** ఈ వాక్యము, అద్దంకి గంగాధరుడు రచించిన "తపతీ సంవరణోపాఖ్యానము" అనే ప్రబంధ కావ్యంలోని ద్వితీయాశ్వాసము నుండి గ్రహింపబడినది. "సంవరణుడి తపస్సు" అనే భాగము నుండి తీసుకోబడినది.

**సందర్భము** : సంవరణుడు సూర్యుడి అనుగ్రహం కోసం కఠోర నియమాలతో కూడిన తపస్సు చేశాడు. సూర్యమండల మధ్యస్థితుడైన సూర్యనారాయణున్ని అచంచల భక్తితో గాలి లేనపుడు నిశ్చలంగా ఉండే దీపంలా తపమాచరించిన సందర్భములో చెప్పినది.

**వ్యాఖ్య** : గాలిలేనపుడు దీపం ఎలాగైతే కదలకుండా నిశ్చలంగా ఉంటుందో అలాగే సంవరణుడు తన హృదయం నిశ్చలంగా ఉంచి సూర్యుని గూర్చి కఠోర తపస్సు చేశాడని కవి ఉపమాలంకారములో వర్ణించాడు.

**2. అయతమతిఁ జేసే సంగరంగపుఁ బూజల్.**

**కవి పరిచయం :** ఈ వాక్యము, అద్దంకి గంగాధరుడు రచించిన "తపతీ సంవరణోపాఖ్యానము" అనే ప్రబంధ కావ్యంలోని ద్వితీయాశ్వాసము నుండి గ్రహింపబడినది. "సంవరణుడి తపస్సు" అనే భాగము నుండి తీసుకోబడినది.

**సందర్భము** : చంద్ర వంశ శ్రేష్ఠుడైన రాజు సంవరణుడు. అతడు సూర్య మండల మధ్యముడైన ఆ నారాయణున్ని ధ్యాన్నించాడు. తరువాత గాయత్రీ మంత్రాన్ని జపించి, సూర్యనారాయణ మూర్తికి అంగరంగ పూజలు చేసిన సందర్భములోనిది.

**వ్యాఖ్య** : ముందుగా, మనస్సులో సూర్యనారాయణమూర్తిని ధ్యానించి ఆ తరువాత ఆయన విగ్రహానికి శోడషోపచారాలతో పూజలు అంగరంగ వైభవంగా సంవరణుడు నిర్వహించాడని కవి తెలియచేశాడు.

**3. అల్లునిగ గూర్పుమని వేడే సబ్జసఖుని.**

**కవి పరిచయం :** ఈ వాక్యము, అద్దంకి గంగాధరుడు రచించిన "తపతీ సంవరణోపాఖ్యానము" అనే ప్రబంధ కావ్యంలోని ద్వితీయాశ్వాసము నుండి గ్రహింపబడినది. "సంవరణుడి తపస్సు" అనే భాగము నుండి తీసుకోబడినది.

**సందర్భము** : సంవరణుడు సమాధి నిష్ఠుడై సవితృమండల మధ్య స్థితుడైన సూర్యనారాయణ మూర్తిని నిశ్చలమైన మనస్సుతో ధ్యానించాడు. గాయత్రీమాత్రం జపించి, సూర్యనారాయణున్ని. అంగరంగ వైభవంగా పూజించి తనను అల్లునిగా చేయమని సూర్యనారాయణ మూర్తిని వేడుకొన్న సందర్భములోనిది.

**వ్యాఖ్య** : సంవరణుడు, సూర్య పుత్రికయైన తపతిని ప్రేమించాడు. కాబట్టి ఆయన కుమార్తెను తనకు ఇచ్చి కన్యాదానం చేయమని సంవరుణుడు షోడశోపచారాలతో అంగరంగ వైభవంగా పూజించి, తనను అల్లుడిగా చేసుకొమ్మని వేడుకున్నాడు.



Rahul Publications

**4. సుఖము దుఃఖంబు కార్యార్థి చూడఁడెందు.**

**కవి పరిచయం :** ఈ వాక్యము, అద్దంకి గంగాధరుదు రచించిన "తపతీ సంవరణోపాఖ్యానము" అనే ప్రబంధ కావ్యంలోని ద్వితీయాశ్వాసము నుండి గ్రహింపబడినది. "సంవరణుడి తపస్సు" అనే భాగము నుండి తీసుకోబడినది.

**సందర్భము :** సంవరణుడు సూర్యుని కుమార్తె తపతిని ప్రేమించాడు. ఆమెను పొందాలంటే సూర్య భగవానుడి అనుగ్రహం పొందాలి, అందుకు కఠోర తపస్సు చెయ్యాలి. ఎన్నీ కష్టనష్టాలొచ్చినా తట్టుకొని సాధించాలని మనస్సులో నిశ్చలంగా ధ్యానించాడు. అనుగ్రహం పొందేందుకు ఎన్ని కష్టాలైనాధరించాలని కవి భావము.

**వ్యాఖ్య :** సంవరణుడు, సూర్యుని కుమార్తెను పొందడానికి సూర్యనారాయణున్ని ప్రసన్నం చేసుకోవాలని, అడవిలోకి వెళ్ళి సూర్యోదయానికి ముందే లేచి స్నానమాచరించి, శరీరం అంతా విభూతి రాసుకొని నిశ్చల మనస్సుతో సూర్యుణ్ణి ధ్యానించాడు. తపస్సు చేసే సమయాలో ఎదురయ్యే ఎలాంటి కష్టనష్టాలనైనా భరించాలనే గుణాన్ని సంవరణుడి తపస్సులో, కవి మనకు తెలియచేశాడు.

కార్యసాధకుడు, తన గమ్యాన్ని చేరుకొనుటకు ఎలాగైనా ప్రయత్నిస్తాడు. ఆ కార్య సాధనలో ఎన్ని కష్టాలొచ్చినా పట్టించుకోడని భావము.

**5. భవదంతః కరణమ్ము మమ్ము నకటా ! పాయంగనెట్లుండెనో !**

**కవి పరిచయం :** ఈ వాక్యము, అద్దంకి గంగాధరుదు రచించిన "తపతీ సంవరణోపాఖ్యానము" అనే ప్రబంధ కావ్యంలోని ద్వితీయాశ్వాసము నుండి గ్రహింపబడినది. "సంవరణుడి తపస్సు" అనే భాగము నుండి తీసుకోబడినది.

**సందర్భము :** తపతికి తగిన భర్తను వెతకడానికి తన పెంపుడు చిలక తమ వారి నందరినీ వదిలి భూలోకంనకు వెళ్ళినపుడు, తిరిగి వచ్చినపుడు తపతి చిలుకను ముద్దాడి, నిమిరి, క్షేమసమాచారములు తెల్పుకొని మమ్మల్ని వదిలి వెళ్ళుటకు నీకు మనసు ఎలా ఒప్పింది అని తపతి అడిగిన సందర్భములోనిది.

**వ్యాఖ్య :** తపతి తన పెంపుడు చిలుకతో, నీ చుట్టాలయిన చిలుకలు ప్రేమతో నీకై ఎదురు చూస్తున్నాయి. నీ సహవాసులైన గోరు వంకలు తమ స్నేహాన్ని కన్నీళ్ళతో చెపుతున్నాయి. మమ్మల్నందర్నీ విడిచి వెళ్ళడానికి నీ మనసెలా అంగీకరించిందో చెప్పు" అని ప్రశ్నించినది. ఈ సందర్భములో తన చిలుకపై వారిక ఎంత ప్రేమానురాగాలను కలిగి ఉన్నారని తెలిసేలా కవి చేశాడు.

# వ్యాకరణము

**సంధులు :**

## 1. సవర్ణ దీర్ఘసంధి

**సూత్రము :** అ, ఇ, ఉ, ఋ లకు సవర్ణాచ్చులు పరమైనపుడు దీర్ఘము ఏకాదేశంబగును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | నాళీకాప్తుడు | = | నాళీక | + | ఆప్తుడు |
| 2. | ఫాలాది స్థలులు | = | ఫాల | + | ఆదిస్థలులు |
| 3. | అర్ద్రోదయావసరము | = | అర్ద్రోయ | + | అవసరము |
| 4. | భద్రాసనస్థుడు | = | భద్ర | + | ఆ సనస్థుడు |
| 5. | నీరజాప్తుడు | = | నీరజ | + | ఆప్తుడు |
| 6. | కార్యార్థి | = | కార్య | + | అర్థి |
| 7. | హవిష్యాశనుడు | = | హవిష్య | + | అశనుడు |
| 8. | వాచార్భటి | = | వాచా | + | ఆర్భటి |

## 2. గుణసంధి

**సూత్రము :** అకారమునకు ఇ, ఉ, ఋ లు పరమైనపుడు క్రమముగా ఏ, ఓ, అర్ లు ఏకాదేశంబగును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | అర్థోదయము | = | అర్థ | + | ఉదయం |
| 2. | ప్రమదోష్ణము | = | ప్రమద | + | ఉష్ణము |
| 3. | యధోక్తంబు | = | యధా | + | ఉక్తము |

## 3. త్రికసంధి

**సూత్రము :** త్రికము మీది అసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగానకు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | అచ్చంచల నేత్ర | = | అ | + | చంచలనేత్ర |

Rahul Publications

## సమాసములు

| | సమాస పదం | | విగ్రహ వాక్యం | | తృతీయా తత్పురుషం |
|---|---|---|---|---|---|
| 1. | మునీంద్రపూజితుడు | – | మునీంద్రులచే పూజితుడు | – | తృతీయా తత్పురుషం |
| 2. | నాళీకాప్తుడు | – | నాళీకములకు ఆప్తుడు | – | షష్ఠీతత్పురుష సమాసం |
| 3. | శాఖా నికరంబు | – | శాఖల యొక్క నికరంబు | – | షష్ఠీతత్పురుష సమాసం |
| 4. | మేదినీశుడు | – | మేదినికి ఈశుడు | – | షష్ఠీతత్పురుష సమాసం |
| 5. | వాచార్భటి | – | వాక్కుల యొక్క ఆర్భటి | – | షష్ఠీతత్పురుష సమాసం |
| 6. | వార్ధిగ భీరుడు | – | వార్ధివలె గభీరుడు | – | ఉపమానపూర్వపద కర్మ దారయము |
| 7. | మోదభయభక్తులు | – | మోదమును, భయమును భక్తియును | – | బహుపద ద్వంద్వ సమాసము |
| 8. | చంచల నేత్ర | – | చంచలములైన నేత్రములు గలది | – | బహుద్రీహి సమాసము |
| 9. | మేరు శైలము | – | మేరువు అనే పేరు గల శైలము | – | సంభావనా పూర్వపద కర్మ దారయము |
| 10. | యథోక్తము | – | చెప్పిన విధముగా | – | అవ్యయీభావ సమాసము |

Rahul Publications

# బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. మల్కిభరాముడిగా ప్రసిద్ధి చెందిన గోల్కొండ ప్రభువెవరు? (ఇ)

 (అ) ఇబ్రహీం కుతుబ్‌షా (ఆ) నసీరుద్దీన్ కుతుబ్‌షా

 (ఇ) మహమ్మద్ కులీకుతుబ్‌షా (ఈ) ఎవరూ కాదు

2. సంవరణుడు ఏ వంశానికి చెందిన రాజు. (అ)

 (అ) చంద్రవంశము (ఆ) ఇక్ష్వాకు వంశము

 (ఇ) రఘు వంశము (ఈ) సూర్య వంశము

3. అద్దంకి గంగాధరుడు ఏ శతాబ్దానికి చెందినవాడు? (ఆ)

 (అ) 15వ శతాబ్దం (ఆ) 16వ శతాబ్దం

 (ఇ) 14వ శతాబ్దం (ఈ) 17వ శతాబ్దం

4. తపతీ – సంవరణుడి మధ్య ప్రేమ రాయబారాన్ని నడిపిందె (ఆ)

 (అ) హంస (ఆ) చిలుక

 (ఇ) పావురం (ఈ) ఏదీకాదు

5. సూర్యుని కుమార్తె ఎవరు? (ఇ)

 (అ) అనసూయ (ఆ) సావిత్రి

 (ఇ) తపతి (ఈ) ఛాయ

Rahul Publications

# ఖాళీలను పూరించండి

1. హస్తినా పురాన్ని పరిపాలించిన రాజు ________ .
2. తపతీ సంవరణోపాఖ్యానములో ________ వర్ణాలున్నాయ.
3. సంవరణుడు ________ కోసం తపస్సు చేశాడు.
4. అద్దంకి గంగాధరుడు ________ వద్ద ఆస్థానవి
5. ________ పద్మములకు మిత్రుడు.

**సమాధానాలు**

1) సంవరణుడు
2) 24
3) సూర్యుని
4) కులీకుతుబ్‌షా
5) సూర్యుడు

Rahul Publications

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. సంవరణోపాఖ్యానములోని ఏ ఆశ్వాసం నుండి ఈ పాఠ్యభాగం గ్రహింపబడినది?**

**జవాబు:**

ద్వితీయాశ్వాసము నుండి గ్రహింపబడినది

**2. తపతీ సంవరణుడి ప్రేమకథలో రాయబారం చేసినవారెవరు?**

**జవాబు:**

చిలుక

**3. సంవరణుడు సూర్యుని అనుగ్రహానికై తపస్సు చేసి ఏమి కోరుకున్నాడు?**

**జవాబు:**

తనను సూర్యుని అల్లునిగా చేసుకోమని కోరుకున్నాడు.

**4. ప్రస్తుత పాఠ్యభాగాన్ని రచించిన కవి ఎవరు?**

**జవాబు:**

అద్దంకి గంగాధరుడు

**5. సంవరణుడు అడవిలో ఎక్కడ తపస్సు చేశాడు?**

**జవాబు:**

సంవరణుడు అడవిలో దేవదారు వృక్షాల కొమ్మల కింద గల గురుపాదపూల పానుపుపై తపస్సు చేశాడు.

Rahul Publications

# యూనిట్-2

## ఆధునిక కవిత్వం

1. కాసులు
2. రాజు - కవి
3. గంగిరెద్దు
4. జయభేరి

## 1. కాసులు

**- గురజాడ అప్పారావు**

### కవిపరిచయం

గురజాడ అప్పారావు, విశాఖపట్టణం జిల్లా ఎలమంచిలి తాలూకా రాయవరం గ్రామంలో 1862 సెప్టెంబర్ 21వ తేదీన జన్మించాడు. తల్లిదండ్రులు కౌసల్యమ్మ, వెంకట రామదాసు.

1886లో గురజాడ బి.ఎ. పూర్తి చేసి, ఉపాధ్యాయునిగా, హెడ్ గుమాస్తాగా, విజయనగర సంస్థాన పరిశోధకునిగా పనిచేశాడు. గురజాడ తెలుగులో సంఘసంస్కరణ దిశగా కవిత్వాన్ని నడిపించిన కవి. నవ్య సాహిత్యోద్యమానికి నాంది పలికిన నవయుగ వైతాళికుడు.

పాశ్చాత్య సాహిత్య అధ్యయన స్ఫూర్తితో తెలుగు సాహిత్యానికి అడుగుజాడగా నిలిచాడు గురజాడ. 1883లో సారంగధర ఇంగ్లీష్ పద్యకావ్యం, 1910లో తెలుగులో తొలి కథానిక 'దిద్దుబాటు', 1897లో తెలుగుసాహిత్యంలో అజరామరమైన 'కన్యాశుల్కం' నాటకాన్ని రచించాడు. గిడుగు రామమూర్తిగారి వ్యావహారిక భాషోద్యమానికి ఆచరణపూర్వకమైన రచనగా కన్యాశుల్కాన్ని తీర్చిదిద్దాడు.

"ముత్యాలసరాలు" అనే సరళమైన కొత్త ఛందస్సులో రాసిన కవితలు నవ్యకవిత్వానికి వెలుగుబాటలు. బిల్హణీయం, కొండు భట్టీయం నాటకాలు, వ్యాసచంద్రిక, మీ పేరేమిటి, మెటిల్డా మొదలైన కథలను రచించాడు. సార్వజనీనతకు తార్కాణమైన రచనలు చేసిన దార్శనికుడు గురజాడ అప్పారావు.

### పాఠ్యభాగ నేపథ్యం

స్త్రీ, పురుషుల మధ్య అన్యోన్యమైన ప్రేమ ఉండాలి. అది లేని జీవితాలు ఏనాటికైనా వ్యర్థమే. " ప్రేమించాలి – ప్రేమించబడాలి" అనే సార్వకాలిక ప్రేమైక సత్యాన్ని ఆనాడే గురజాడ చెప్పాడు. ప్రేమ శారీరక పరిధుల్ని దాటి మానసిక ఆవరణలోకి ఎదగాలని తపించాడు. ప్రేమికుల మధ్య భార్యాభర్తల మధ్య ఉండాల్సింది ప్రేమ మాత్రమేనని, ఆకర్షణ, మోహం కాదని గురజాడ అభిప్రాయం 'కాసులు' అనే శీర్షక సంపదకు, బంగారానికి ప్రతీక. మానవులందరికి సంపద పట్ల, బంగారం పట్ల వ్యామోహం అధికంగా ఉంటుంది. కాని సంపదలు,

పసిడి శాశ్వతం కాదని, అంతకుమించిన సంపద "ప్రేమ" అని అదే జీవితాంతం నిలిచి ఉంటే గొప్ప సంపద అని "కాసులు" అనే కవితా ఖండికలో తెలిపాడు గురజాడ.

ప్రస్తుత పాఠ్యభాగం "కాసులు" "గురజాడ రచనల" నుండి గ్రహింపబడింది.

## పాఠ్యభాగ సారాంశం

"మనకు తగాదా దేవి గురించి వచ్చిందో నీకు తెలుసా? ఎందుకు నవ్వుతున్నావు? కారణం ఏమైనా నేను చెబుతాను విను. ధనం రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి మట్టిలో పుడుతుంది. రెండవది హృదయంలో పుడుతుంది. ఈ రెండు ఒకే చోట ఉండవు. ఈ రెండింటిలో భార్యలు దేనిని కోరుకోవాలి?

ధనమంటే బంగారం కాకుండా వేరే ఏముంటుంది? అని నువ్వు నీ మనసులో అనుకుంటావు. నువ్వు ఏమిటి? అన్నీ తెలిసిన వారు కూడా బంగారానికి ఆకర్షితులౌతారు. చంచలమైన మనసు కలిగిన నువ్వు ఆకర్షింపబడకుండా ఎలా ఉంటావు?

తీగలకు పూలు ఎలా అందం కలిగిస్తాయో, అలాగే స్త్రీలకు బంగారం అందం కలిగిస్తుంది. ప్రేమంటే సువాసనలు వెదజల్లే పువ్వుల వంటిది. ప్రేమలేని స్త్రీ అందం సువాసన లేని మంకెన పూవు వంటిది.

ప్రేమను ఎవరైనా కొరుక్కుతింటారా? ప్రేమ ఎలా ఉంటుంది? అని వింతగా అలా చూడకు.

బంగారపు రంగుతో మెరిసే శరీరానికి పసుపు పూసుకున్నావు. పువ్వుల వంటి వెంట్రుకలకు నూపె రాసుకున్నావు. కళ్ళకు కాటుక పెట్టుకున్నావు. తాంబూలం వేసుకున్నావు. నీ పళ్ళు తెల్లగా మెరుస్తున్నావు. నీ అందాలు ఒకదానితో ఒకటి కలిసి నీ ఆకారం మెరుస్తున్నా, నువ్వు ప్రేమను పెంచకపోతే పెరగదు సుమా!

ప్రేమ గొప్ప సంపద కళ దాన్ని ఇంట్లో నేర్పరు. గురువులు బోధించరు. ప్రేమ విషయంలో శాస్త్రాలు కూడా మౌనంగా ఉన్నాయి. అదృష్టవశాత్తు కవులు తమ హృదయంలో ప్రేమతత్త్వాన్ని నింపుకుని అందమైన కవితల ద్వారా తెలియజేస్తున్నారు. ప్రేమ రత్నాల వంటిది. ఆ రత్నాలకు నీకు ఇస్తున్నాను. నా హృదయాన్ని ఇస్తున్నాను. నా హృదయాన్ని ఇస్తున్నాను. ఆ రత్నాలను నీవు స్వీకరించు.

అయినా ప్రేమ అనే రత్నాలను శరీరం మీద ఎలా ధరించాలి అంటావా? చూడు ! నేను ధరించాను.

నా కళ్ళలోకి చూడు. భార్యల అందం అనే కమల వనానికి భర్తల ప్రేమ సూర్యుని వంటిది. ప్రేమ లేకపోతే బ్రతుకు చీకటి అవుతుంది. ఈ ప్రేమను మనసులో నింపుకుంటే మంచిది. శారీరకమైన కోరికలే ప్రేమ అని అనుకోకు. ఆ కోరికలు వయసుతో పాటు అంతరిస్తాయి. కాని ప్రేమ మాయ, మర్మం తెలియని స్నేహితుడు. స్త్రీలకైనా, పురుషులకైనా హాయిగా, సుఖంగా జీవించటం వారి జీవితానికి రాజమార్గం ప్రేమ ఇస్తే ప్రేమ వస్తుంది. ప్రేమను నిలిపితే ప్రేమ నిలుస్తుంది. నీకు కాసులు ఇవ్వలేక పోతున్నాను అని భావించవద్దు. నీ కంఠాన్ని చేరే కవితా హారాన్ని నీకు ఇస్తున్నాను. నీ బంగారు రంగు శరీరానికి ఇది మరింత అందాన్ని ఇస్తుంది.

భర్తే దేవుడు అనేది పాత మాట. భర్తనే భార్యకు ప్రాణమిత్రుడు అనేది నేటి మాట. ఎవరైతే భార్య ప్రేమను పొందలేనివాడు ఎంత ఐశ్వర్యం ఉన్నా పేదవాడే. భార్య చూపించే ప్రేమ ఇంద్రపదవి కన్నా గొప్పది. ఇంద్రుడు అనుభవించే సుఖసంతోషాలకన్నా ఎక్కువ ఆనందాన్ని ఇస్తుంది.

ఈ విధంగా ఈ సృష్టిలో స్త్రీ, పురుషులిద్దరు సమానమే అని "కాసులు" లో గురజాడ తెలియజేశాడు.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. 'కాసులు' కవితాఖండికలో గురజాడ ప్రేమ తత్త్వాన్ని ఏ విధంగా తెలియజేశాడు?**

**(లేదా)**

**'కాసులు' కవితా వైశిష్ట్యాన్ని వివరించండి?**

**(లేదా)**

**'బంగారం కన్నా ప్రేమ గొప్పది' అని 'క్లాసులు' లో గురజాడ ఏ విధంగా తెలియజేశాడు?**

**(లేదా)**

**'ప్రేమపెన్నిధి' – అని 'కాసులు' కవితా ఖండిక ద్వారా సమర్థించండి?**

**జవాబు:**

'కాసులు' అనే కవితా ఖండికలో స్త్రీ, పురుషుల మధ్య అన్యోన్యమైన ప్రేమ ఉండాలని, ఆ ప్రేమ లేకపోతే జీవితం వ్యర్థం అని గురజాడ తెలిపాడు. ఆ అన్యోన్యమైన ప్రేమే అసలైన ప్రేమతత్త్వం అన్నాడు.

కాసులు సంపదకు, బంగారానికి ప్రతీక బంగారం కావాలని వేధించే భార్యకు భర్త ప్రేమ గురించి చెప్తున్నట్లుగా ఈ కవిత సాగుతుంది.

మనకు తగాదా ఎందుకు వచ్చింది? దానికి కారణం నువ్వు బంగారం కావాలంటావు. బంగారం కంటే ప్రేమ గొప్పది అని నేనంటాను. నువు కాదు అంటావు. సంపద రెండు రకాలు. ఒకటి మట్టిలో పుడుతుంది. ఇంకోటి హృదయంలో పుడుతుంది. మట్టిలో పుట్టే బంగారం, హృదయంలో పుట్టే ప్రేమ రెండు ఒకే చోట ఉండవు. మరి అపుడు ఈ రెండు సంపదల్లో భార్యలు దేన్ని కోరుకోవాలి?బంగారాన్ని? ప్రేమనా? ప్రేమ ఉన్న వారికి ధనం ఉండదు. ధనం ఉన్నవారికి ప్రేమించే గుణం ఉండదు. సంపద అంటే బంగారం కాకుండా ఇంకేముంటుంది? అనుకుంటావు నువ్వే కాదు అన్నీ తెలిసిన వారే బంగారానికి ఆకర్షింపబడతారు. అలాంటివి నీవు లొంగిపోవడంలో ఆశ్చర్యం లేదు.

తీగలకు పూలు ఎలా అందాన్ని ఇస్తామో, స్త్రీలకు బంగారం అదే విధంగా అందం కలిగిస్తుంది. కాని అది తప్పు. ప్రేమ సువాసనలు వెదజల్లే పువ్వు వంటిది. ప్రేమలేని స్త్రీ అందం ఎంత బంగారం ధరించినా వాసన లేని మంకెన పువ్వులా ఉంటుంది. కనుక ప్రేమే బంగారం కన్నా గొప్పది. "ప్రేమను కొరుక్కుతింటారా? ప్రేమ ఎలా ఉంటుంది?" అని నావైపు అలా వింతగా చూడకు.



Rahul Publications

నీ శరీరానికి పసుపు రాసుకోవడంతో, బంగారు వర్ణంతో మెరిసిపోతుంది. పువ్వులలాంటి నీకురులకు నూనె రాసుకున్నావు. కళ్ళకు కాటుక పెట్టుకున్నావు. తాంబూలం వేసుకున్నావు. నీ పండ్లు తెల్లగా మెరుస్తున్నాయి. వీటన్నింటితో కలిసి నీ అందం రెట్టింపవుతుంది. కాని ప్రేమని పంచలేకపోతేఈ అందం అంతా వ్యర్థమే సుమా!

లోకంలో గొప్ప సంపద ఐశ్వర్యం అనుకుంటారు. నిజానికి ప్రేమను మించిన గొప్ప సంపద ఈ లోకంలో ఏదీ లేదు.

ప్రేమ గొప్ప సంపద, కళ దాన్ని ఇంట్లోను, నేర్పరు. ఏ గురువులు బోధించరు. ప్రేమ విషయంలో శాస్త్రాలు కూడా ఏమి చెప్పలేక మౌనంగా ఉన్నాయి. కాని అదృష్టవశాత్తు కవులు తమ కవితల్లో ప్రేమ గురించి చెప్పగా తెలుసుకున్నాను. ఆ ప్రేమ అనే రత్నాలను నాహృదయంలో నింపుకుని నీకు కంఠహారంగా ఇస్తున్నాను. స్వీకరించు. ఆ బంగారం కంటే ప్రేమ అనే రత్నాలు విలువైనవి సుమా !.

ప్రేమ అనే రత్నాలని శరీరం మీద ఎలా ధరించాలా? అని అంటావు. నా కళ్ళలోకి చూడు. భార్యల అందం అనే కమల వనానికి భర్తల ప్రేమ సూర్యుని వంటిది. సూర్యుని కిరణాలకు కమలాలు ఏ విధంగా వికసిస్తాయో, భర్తల ప్రేమకు భార్యల అందం పరిమళిస్తుంది. ఆ ప్రేమే లేకపోతే బ్రతుకు చీకటితో సమానం.

మనసులో ప్రేమ భావన కలిగితే భార్యాభర్తలు నిజమైన ఆనందాన్ని పొందుతారు. 'ప్రేమ' వ్యామోహానికి, ఆకర్షణకు సంబంధించింది కాదు. శారీరక సుఖాన్ని ఆశించదు. వయసులో ఉన్నపుడు కలిగే కోరికలు వయసుతో పాటే అంతరిస్తాయి. ప్రేమ మాత్రం జీవితాంతం శాశ్వతంగా ఉంటుంది.

మాయ, మర్మం తెలియని ప్రేమే స్త్రీలు అయినా, పురుషులైనా సుఖంగా బ్రతకడానికి రాజమార్గం. ప్రేమను అందిస్తేనే ప్రేమ తిరిగి వస్తుంది.

బంగారం ఇవ్వలేక కవిత్వం రాసిస్తున్నా' అని అనుకోకు. ప్రేమే నిజమైన సంపద. నా హృదయంలో ప్రేమ అనే రత్నాలను నింపుకుని నీ కంఠ హారంగా ఇస్తున్నాను. ఈ అందమైన కవితా హారమే నీ కంఠసీమలో చేరి బంగారు రంగుతో ప్రకాశిస్తుంది.

భర్త దేవుడనేది పాతమాట. భర్తే భార్యకు ప్రాణమిత్రుడు అనేది నేటి మాట. నీ ప్రేమను పొందలేని నాడు ఎంత సంపద ఉన్నా నేను పేదవాడినే. నీ ప్రేమ ఉంటే చాలు అది నాకు దేవేంద్ర పదవితో సమానం. భార్య భర్తల మధ్య ప్రేమ, అనుబంధం శారీరక పరిధుల్ని దాటి మానసిక ఆవరణలోకి ప్రవేశించాలి. ఇద్దరి మధ్య ఉండాల్సింది ప్రేమ మాత్రమే, ఆకర్షణ, వ్యామోహం కాదు. ప్రేమించాలి – ప్రేమించబడాలి. ఇదే సార్వకాలీనమైన ప్రేమతత్త్వం.

ఈ విధంగా మానవ సంబంధాల్లో ప్రేమ భావనల ప్రాముఖ్యాన్ని గురజాడ చాలా గొప్పగా స్పష్టం చేశాడు.

## సందర్భ సహిత వ్యాఖ్యలు

**1. ధనములు రెండు తెరగులు**

**మదియు నిది యొక్కెడను కలుగుట యరుదు.**

**కవి పరిచయం :** ఈ వాక్యం గురజాడ అప్పారావుచే రచింపబడిన 'కాసులు' అనే కవితా ఖండిక లోనిది.

**సందర్భం :** ధనం, ప్రేమ గురించి భార్యకు తెలుపుతూ కవి అన్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** "ధనం రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి మట్టిలో పుట్టింది. అది బంగారం. రెండవది హృదయంలో పుట్టింది. అది ప్రేమ. సహజంగా ఈ రెండూ ఒకే చోట ఉండవు. ధనం ఉన్నచోట ప్రేమ, ప్రేమ ఉన్నచోట ధనం ఉండవని కవి భార్యకు తెలియజేశాడు.

**2. చపల చిత్తల కన్ను చెదురుట చిత్రమా !**

**కవి పరిచయం :** ఈ వాక్యం గురజాడ అప్పారావుచే రచింపబడిన 'కాసులు' అనే కవితా ఖండిక లోనిది.

**సందర్భం :** సంపద అంటే బంగారం అనుకొని దానికే అందరు ఆకర్షితౌతారని, అలాంటిది నీవు ఆకర్షింపబడటంలో ఆశ్చర్యం లేదని కవి అంటున్న సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** ధనమంటే బంగారం కాకుండా ఇంకేముంటుంది? అని మనసులో అనుకుంటావు. అన్నీ తెలిసినవాళ్ళే బంగారానికి లొంగిపోతారు. చపలచిత్తవైన నీవు సంపదకు లొంగిపోవడంలో ఆశ్చర్యం ఏముంది?

**3. మంకెన కెంపు కాంతల యందము.**

**కవి పరిచయం :** ఈ వాక్యం గురజాడ అప్పారావుచే రచింపబడిన 'కాసులు' అనే కవితా ఖండిక లోనిది.

**సందర్భం :** ప్రేమ, బంగారం గురించి కవి చెప్పే సందర్భం లోనిది

**వ్యాఖ్య :** "తీగలకు పూలు ఎలా అందాన్ని ఇస్తాయో, స్త్రీలకు బంగారం ఆ విధంగా అందాన్ని ఇస్తుంది. కాని ప్రేమ లేని స్త్రీ అందం వాసన లేని మంకెన పూల అందం వంటిది అని కవి చెప్పాడు.

**4. వింత చూపును చూచెదవు.**

**కవి పరిచయం :** ఈ వాక్యం గురజాడ అప్పారావుచే రచింపబడిన 'కాసులు' అనే కవితా ఖండిక లోనిది.

**సందర్భం :** ప్రేమలేని అందం, వాసనలేని మంకెన పూవు వంటిదని కవి అన్నపుడు ఆమె ఆశ్చర్యపోయింది. వింతగా చూసింది. అపుడు కవి ఆమెను చూచి అన్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** ఆమె ' ప్రేమను ఎవరైనా కొరుక్కుతింటారా? అది ఎలా ఉంటుంది? ఆమె చూపులో ప్రశ్నించినట్లు భావన వింతగా ఉండటంతో, కవి ప్రేమ లేని అందం వాసన లేని మంకెన పూవు వంటిదని తెలిపాడు.

**5. ప్రేమ పెంచక పెరుగునే.**

**కవి పరిచయం :** ఈ వాక్యం గురజాడ అప్పారావుచే రచింపబడిన 'కాసులు' అనే కవితా ఖండిక లోనిది.

**సందర్భం :** ఇతర సాధనాలతో అందాన్ని పెంచుకోవచ్చు. కాని ప్రేమను పెంచుకోలేమని కవి భార్యకు తెలియజేసే సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** బంగారం లాంటి శరీరానికి పసుపు రాసుకున్నావు. పువ్వుల్లాంటి మెత్తని కురులకు నూనె రాసినావు. కళ్ళకి కాటుక పెట్టుకున్నావు. తాంబూలం వేసుకున్నావు. నీవు నవ్వినపుడు మెరిసే పళ్ళ వల్ల మరింత అందంగా ఉన్నావు. ఇవన్నీ చేయడం వల్ల అందం ఇంకా పెరుగుతుంది. కాని ప్రేమ పెరగడానికి ఇతర సాధనాలు అవసరం లేదు. అది ఏ సహాయం లేకుండానే మనం పెంచితే పెరుగుతుంది.

Rahul Publications

**6. మరులు మరలును వయసుతోడనె**

**పతుల ప్రేమయె వే వెలుగు**

**ప్రేమ కలుగక బ్రతుకు చీకటి.**

**కవి పరిచయం :** ఈ వాక్యం గురజాడ అప్పారావుచే రచింపబడిన 'కాసులు' అనే కవితా ఖండిక లోనిది.

**సందర్భం :** అదృష్టవశాత్తు ప్రేమ పెన్నిధి అని కవుల దయతో తెలుసుకున్నాను. వయసులో కలిగిన కోరికలు వయసుతోనే ముగుస్తాయి. కాని ప్రేమ జీవితాంతం ఉంటుంది. అలాంటి ప్రేమనే భార్యలు కోరుకోవాలి. ఆ ప్రేమ లేకపోతే బ్రతుకు చీకటి అని కవి అంటున్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య** : వయసులో ఉన్నప్పుడు కలిగే కోరికలు వయసుతో పాటే అంతరిస్తాయి. కాని భార్యాభర్తల మధ్య ఉండాల్సింది ప్రేమ. అది లేని రోజు జీవితం చీకటి అవుతుంది. ప్రేమ అనే రత్నాల హారాన్ని నీకు ఇస్తున్నాను. నా కళ్ళలోకి చూడు. ఆ ప్రేమ కనిపిస్తుంది. భార్యల అందం అనే కమల వనానికి భర్తల ప్రేమ అనే సూర్యుడు ఉంటేనే ఆ స్త్రీ అందం వికసిస్తుంది. ప్రేమ లేని జీవితమంతా చీకటే సుమా! అని కవి తన భార్యకు తెలియజేశాడు.

**7. ప్రేమ నిచ్చిన ప్రేమ వచ్చును.**

**ప్రేమ నిలిపిన ప్రేమ నిలుచును.**

**కవి పరిచయం :** ఈ వాక్యం గురజాడ అప్పారావుచే రచింపబడిన 'కాసులు' అనే కవితా ఖండిక లోనిది.

**సందర్భం** : ప్రేమ గొప్పతనాన్ని కవి భార్యకు చెప్పే సందర్భంలోనిది.

**వ్యాఖ్య** : "ప్రేమకు మాయ, మర్మం తెలియదు. సుఖంగా బ్రతకడానికి ప్రేమే రాజమార్గం. ప్రేమను మనం పంచితేనే తిరిగి ప్రేమ లభిస్తుంది. ప్రేమను నిలిపితే నిలుస్తుంది." అని కవి తెలియజేశాడు.

Rahul Publications

**8. మగడు వేల్పన పాత మాటది.**

**ప్రాణమిత్రుడు నీకు.**

**నా పదవి వేల్పుల రేనికెక్కడ?**

**కవి పరిచయం :** ఈ వాక్యం గురజాడ అప్పారావుచే రచింపబడిన 'కాసులు' అనే కవితా ఖండిక లోనిది.

**సందర్భం** : సొమ్ములు ఇవ్వకుండా కవిత్వం రాస్తున్నాని అనుకోవద్దు. ప్రేమే కాసులు (సంపద) అని కవి భార్యతో అంటున్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య** : "నీకంఠంలో నా ప్రేమ రత్నాలనే కవితాహారం చేరి బంగారం రంగుతో ప్రకాశిస్తుంది. భర్తే దైవమన్నది పాతమాట భర్త దైవం కాదు. ప్రాణమిత్రుడు. నీ ప్రేమ లేకపోతే ఎంత ఐశ్వర్యం ఉన్నా నేను నిరుపేదను. నీ ప్రేమ లభిస్తే నాకు ఆ ఇంద్రుని పదవి కూడా అక్కరలేదు" అని కవి తన భార్యకు దాంపత్యంలో ప్రేమ అవసరాన్ని తెలియజెప్పాడు.

# వ్యాకరణము

**తెలుగు సంధులు :**

**1. ఇత్వసంధి (ఇకార సంధి) :**

**సూత్రము :** ఏమ్యాదుల ఇత్తునకు సంధి వైకల్పికముగానగు.

**వివరణ :** ఇత్తు అనగా 'హ్రస్వ" ఇకారము

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | ఎట్టిది | + | అది | = | ఎట్టిదని |
| 2. | కొలది | + | ఇది | = | కొలదిది |
| 3. | రేనికి | + | ఎక్కడ | = | రేనికెక్కడ |

**2. ఉత్వసంధి (ఉకారసంధి) :**

**సూత్రం :** ఉత్తునకచ్చు పరంబగునపుడు సంధియగు.

**వివరణ :** ఉత్తు అనగా "హ్రస్వఉకారము"

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | పోరాటము | + | ఇప్పుడు | = | పోరాటమిప్పుడు |
| 2. | నవ్వెదవు | + | ఏల | = | నవ్వెదవేల |
| 3. | సింగారము | + | అందురు | = | సింగారమందురు |
| 4. | ఒజ్జలు | + | ఎవ్వరు | = | ఒజ్జలెవ్వరు |
| 5. | నీకు | + | ఉండు | = | నీకుండు |
| 6. | కాసులు | + | ఇవే | = | కాసులివే |
| 7. | వేల్పు | + | అన | = | వేల్పన |
| 8. | నేర్పరు | + | ఈకళ | = | నేర్పరీకళ |

**3. యడాగమ సంధి :**

**సూత్రం :** సంధిలేని చోట స్వరంబు కంటే పరంబైన స్వరంబునకు యడాగమమగు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | కలుగుట | + | అరుదు | = | కలుగుటయరుదు |
| 2. | కాంతల | + | అందము | = | కాంతలయందము |

**4. గసడదవాదేశ సంధి :**

**సూత్రం :** ప్రథమ మీది పరుషములగు 'గ స డ ద వ'లు బహుళంగా వస్తాయి.

1. కానిమ్ము + కాని = కానిమ్ముగాని

**5. పుంప్వాదేశ సంధి :**

**సూత్రం :** కర్మధారయంబున "ము" వర్ణకమునకు పంపులగు.

1. కమలము + సౌరభము = కమలంపు సౌరభము

## సమాసములు

**1. షష్ఠీతత్పురుష సమాసం :**

1. కమలంపు సౌరభము = కమలముల యొక్క సౌరభం
2. పుష్పనిచయము = పుష్పముల యొక్క నిచయం
3. మంకెన కెంపు = మంకెన యొక్క కెంపు
4. కాంతలయందము = కాంతల యొక్క అందం
5. కవుల కృప = కవుల యొక్క కృప
6. సతులసౌరు = సతుల యొక్క సౌరు
7. కంఠసీమ = కంఠం యొక్క సీమ
8. వేల్పుల రేడు = వేల్పుల యొక్క రేడు

**2. విశేషణ పూర్వపద కర్మధారయం :**

1. కమ్మని తావి = కమ్మనైన తావి
2. మిసిమి మేను = మిసిమి అయిన మేను
3. పెన్నిధి = పెద్దదైన నిధి
4. రాజమార్గం = రాజమైన మార్గం

**3. ఉపమాన పూర్వపద కర్మధారయం :**

1. బంగారు వన్నె = బంగారం వంటి వన్నె

Rahul Publications

**4. రూపక సమాసం :**

1. హృత్కమలము = హృదయమనెడి కమలము

**5. ఉపమాన ఉత్తరపద కర్మధారయం :**

1. కురులనలరులు = అలరుల వంటి కురులు

**6. బహుర్రీహి సమాసం :**

1. చపల చిత్త = చపలమైన చిత్తము కలది
2. వేవెలుగు = వేయి వెలుగులు కలవాడు

**7. తృతీయ తత్పురుషం :**

1. ప్రాణమిత్రుడు = ప్రాణంతో సమానుడైన మిత్రుడు
2. రతనాల కొమ్మ = రతనాలతో నిండిన కొమ్మ

**8. ద్వంద్వ సమాసం**

1. మాయామర్మము = మాయయును మర్మమును

**9. ద్విగు సమాసం :**

1. రెండు తెరగులు = రెండైన తెరగులు

Rahul Publications

# బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. గురజాడ సృష్టించిన కొత్త ఛందస్సు ఏది? (ఇ)

(అ) ఉత్పలమాల (ఆ) మత్తకోకిల

(ఇ) ముత్యాలసరం (ఈ) ద్విపద

2. 'కాసులు' అనే పాఠ్యభాగాన్ని రచించిందెవరు ? (ఇ)

(అ) గుఱ్ఱం జాషువా (ఆ) రాయప్రోలు సుబ్బారావు

(ఇ) గురజాడ అప్పారావు (ఈ) కందుకూరి వీరేశలింగం

3. భార్యా భర్తల మధ్య ప్రేమ ఎలా ఉండాలి? (ఈ)

(అ) దర్పంతో కూడిన (ఆ) గర్వంతో

(ఇ) మోసంతో కూడిన (ఈ) నిజమైన ప్రేమతో

4. భర్తే దేవుడు పాత మాట ...... మరి ఇప్పుడు భర్త (ఆ)

(అ) శత్రువు (ఆ) మిత్రుడు

(ఇ) మోసకారి (ఈ) గర్వాంధుడు

5. గురజాడ జయంతిని ఏ రోజు జరుపుకుంటాము (ఈ)

(అ) నవంబరు 30 (ఆ) డిసెంబరు 2

(ఇ) అక్టోబర్ 21 (ఈ) సెప్టెంబరు 21

Rahul Publications

# ఖాళీలను పూరించండి

1. గురజాడ అప్పారావు జన్మించిన గ్రామం ________ .
2. తెలుగు భాషలో అజరామరమైన నాటకం ________ .
3. తెలుగులో ________ తొలి కథానిక.
4. గురజాడ 1883లో ________ అనే ఆంగ్ల పద్య కావ్యం రచించాడు.
5. గురజాడకు ________ అనే బిరుదు గలదు.

**సమాధానాలు**

1) ఎస్. రాయవరం
2) కన్యాశుల్కం
3) దిద్దుబాటు
4) సారంగధర్
5) నవయుగ వైతాళికుడు

Rahul Publications

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. నవయుగ వైతాళికుడు ఎవరు?**

**జవాబు:**

గురజాడ అప్పారావు గారి నవయుగ వైతాళికుడు అని బిరుదు.

**2. గురజాడ రచనలు ఏవి?**

**జవాబు:**

గురజాడ సారంగధర అనే ఆంగ్ల పద్యకావ్యం, కన్యాశుల్కం (నాటకం) బిల్హణీయం, కొండు భట్టీయం, దిద్దుబాటు, మీ పేరేమిటి మెటిల్డా మొ॥నవి.

**3. మానవ సంబంధాల్లో జీవితాంతం నిలిచి ఉండేది ఏది?**

**జవాబు:**

మానవ సంబంధాల్లో కలకాలం నిలిచి ఉండేది ప్రేమభావన.

**4. ప్రేమించే గుణం లేని అందాన్ని దేనితో పోల్చాడు?**

**జవాబు:**

ప్రేమించే గుణం లేని అందాన్ని మంకెన పువ్వుతో పోల్చాడు.

**5. గురజాడ ఏ చంధస్సులో రచనలు చేశాడు?**

**జవాబు:**

సామాన్య ప్రజలు పాడుకొనడానికి వీలుగా 'ద్విపద'లో రచనలు చేశాడు.

Rahul Publications

## 2. రాజు - కవి

**- డా ॥ గుఱ్ఱం జాషువా**

**కవిపరిచయం**

డా ॥ గుఱ్ఱం జాషువా 1895 సెప్టెంబర్ 28న గుంటూరుజిల్లా వినుకొండలో జన్మించాడు. తెలుగు సాహిత్యంలో దళిత వేదనకు, ప్రతిఘటన చైతన్యానికి, ధిక్కార స్వరానికి ప్రతినిధి గుఱ్ఱం జాషువా. ప్రాథమికోపాధ్యాయుడిగా తన జీవితాన్ని ప్రారంభించాడు. మూకీ సినిమాలకు వ్యాఖ్యాతగా ఆకాశవాణిలో తెలుగు ప్రొడ్యూసర్‌గా పలు ఉద్యోగాలు చేశాడు.

అనాథ, స్వప్నకథ, గబ్బిలం, ముసాఫిరులు, ఫిరదౌసి, ముంతాజ్‌మహల్, కాందిశీకుడు, క్రీస్తు చరిత్ర వంటి కావ్యాలతో పాఠక హృదయాల్లో శాశ్వతస్థానాన్ని సంపాదించుకున్నాడు.

వీరి 'క్రీస్తుచరిత్ర' కావ్యానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ' నా కథ' అనే స్వీయ చరిత్ర మూడు భాగాలుగా రచించాడు. కవి కోకిల, మధురశ్రీనాథ, నవయుగ కవిచక్రవర్తి మొదలైన బిరుదులు, కళాప్రపూర్ణ, పద్మభూషణ్ అవార్డులు పొందాడు. కనకాభిషేకం, గండపెండేర సత్కారాలతో పాటు, పగలు దివిటీల మధ్య ఏనుగు అంబారీపై ఊరేగింపబడిన కవిగా గౌరవ సత్కారాలు అందుకున్నాడు.

జాషువా తన కవిత్వం ద్వారా విశ్వనరుడిగా, మానవాళికి గొప్ప మానవతా సందేశాన్ని అందించాడు. 1971 జులై 24న ఈ లోకం నుండి సెలవు తీసుకున్నాడు.

Rahul Publications

### పాఠ్యభాగ నేపథ్యం

జాషువా వయసు ముదిరిన తర్వాత రచించిన కావ్యం. వయసుతో పాటు ఆలోచనల్లో మార్పు వచ్చింది. సమాజంలోని పరిణామాలకు, విప్లవాత్మక భావాలను రూపొందిస్తూ ఈ "కొత్తలోకం " కావ్యాన్ని ఒక కొత్త కోణం నుండి కవి ఆవిష్కరించేలా చేసింది. కవి జాతిని జాగృతం చేస్తాడు. పాత సమాజం నుండి జాతిని కొత్త లోకం వైపు నడిపిస్తాడు. ఈ భావాన్నే జాషువా ఈ కావ్యంలో సృష్టించాడు.

ఈ కావ్యాన్ని రచించే సమయంలోనే జాషువా అర్థాంగి మరణించారు. అందుకే ఈ కావ్యాన్ని జాషువా ఆమెకు అంకితం చేశాడు.

జాషువా రాజుకు కవికి మధ్యగల తేడాను చర్చిస్తూ, కవి గొప్పదనం, కవి ప్రాధాన్యం, కవికి ఉన్న బాధ్యతలు ఈ పాఠంలో చెప్తూ గుర్తు చేశాడు.

### పాఠ్యభాగ సారాంశం

ఒకడు రాజసౌధంలో జన్మించాడు. మరొకడు పూరి గుడిసెలో పుట్టాడు. ఇద్దరూ పెరిగి పెద్దవారయ్యారు. రాజసౌధంలో పుట్టినవాడు రాజయ్యాడు. రెండవ వాడు కవి అయ్యాడు. రాజుకు అధికారం, ధనం, సంపదలు

ఉన్నాయి. కవి దగ్గర కావ్యాలు శతకాలు ఉన్నాయి. రాజు రత్నకాంతులతో నిండిన అంతఃపురంలో నివసిస్తే, రాళ్ళతో నిర్మించిన ఇంట్లో కవి నివాసం ఉన్నాడు. రాజుకు కవి తెలుసు. కవికి రాజు తెలుసు, అయినా కవి రాజును లెక్కచేయడు. ఎవరి ఆత్మగౌరవం వారిది.

ప్రజలు భయంతో రాజును పొగుడుతారు. కవిని మాత్రం భక్తితో కీర్తిస్తారు. రాజు చేతిలోని కత్తి రక్తాన్ని చిందిస్తే, కవి చేతిలోని కలం అమృతకావ్యాలను అందిస్తుంది. రాజు ప్రపంచాన్ని పాలిస్తే.కవి ఇహ, పరలోకాలను పాలిస్తాడు. రాజు చనిపోతే ఆకాశం నుండి ఒక చుక్క రాలిపోతుంది. కవి చనిపోతే ఆకాశంలో ఒక చుక్క మెరుస్తుంది. రాజు రాతి విగ్రహాల్లో జీవిస్తే, కవి ప్రజల నాలుకల మీద జీవిస్తాడు, అని రాజుకు, కవికి గల బేధాలను కవి వర్ణిస్తాడు.

తెలుగు జాతికి ఉన్న సమస్యలు, దుఃఖాలన్నీ తొలగిపోయాయి. ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలు ఏకం అయి ఆంధ్రప్రదేశ్‌గా అంతా సిరిసంపదలతో వర్థిల్లుతుంది. బ్రహ్మనాయుడు ఆశించినట్లు హరిజనోద్ధరణ కోసం పంచవర్ష ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కృష్ణానది వల్ల ఆంధ్రదేశం పచ్చగా మారుతున్నది. మధురమైన కవితలు రాస్తూ కవులు పాటలు పాడుతున్నారు. తెలుగు ప్రజల కోరికలు తీరుస్తూ మంచి పాలన కొనసాగుతుంది. స్వాతంత్ర పోరాటంలో విజయం సాధించి స్వాతంత్ర్యాన్ని పొందాం. ఇప్పుడు తెలంగాణలోను అధికారం భారత ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చింది.

తెలుగువారిగా మేము ఐకమత్యంగా ఉంటాం. నేను ఏమి చేయాలనుకుంటున్నానో చెబుతాను. గాంధీ చెప్పిన మాటలు ఆచరిస్తాను. కుల, మత బేధాలను తొలగించి ప్రజలకు అన్నం పెడతాను.కులబేధాలు తొలగిస్తాను. చీకటిని అంతం చేస్తాను. మూఢ నమ్మకాలను కళ అనే గొడ్డలితో నరికివేస్తాను. అహింస నాకు కవచం. సహనం నా ఆయుధం. ధర్మం నా వాహనం సత్యమే నన్ను నడిపిస్తుంది. దేశ వినాశనం కోరే వారి గుండెల్లో బాకునవుతాను.

ప్రతి సంవత్సరం రత్నాలు పండించే నాగార్జున సాగరం నాకు రైతు. చలిచీమలకు కూడా అపకారం చేయని బుద్ధుడు నాకు ఉపాధ్యాయుడు ఆంధ్ర, తెలంగాణలను కలిపిన హైదరాబాద్ నా రాజ్యం అటు గోల్కొండ, ఇటు శ్రీశైలం, బంగారు పంటలు పండించే ప్రాంతం ఒకటి, ఇటు వజ్రవైఢూర్యాలు లభించే ప్రాంతం ఒకటి. పరాక్రమశీలి బాలచంద్రుడు నాతోటివాడు.

భారీ పరిశ్రమలతో కరువు పోతుంది. వెన్నెల వంటి విద్యుత్తు ప్రతి గ్రామంలో పారుతుంది. బంగారు పంటలు ఆంధ్రదేశంలో పండుతాయి. కవులు ఆత్మశుద్ధితో ప్రజలకు బుద్ధిబలాన్ని కలిగించే కావ్యాలు రచించమంటూ హితవు చెబుతాను.

తెలుగు ప్రజలు రామలక్ష్మణుల వలె సోదరభావంతో ఐకమత్యంతో ఉండాలి. అది మన దేశానికి మేలు చేస్తుంది. పదవులు లభించినా, ప్రజలకు దూరం కాకూడదు. పొగడ్తలకు, ప్రశంసలకు పొంగిపోరాదు. గర్వంతో ఇతరులను నిందించరాదు. అందరిని సమానంగా ప్రేమించాలి ఆదరించాలి. మానవుడు విశ్వనరుడిగా మారాలని కొత్తలోకం కావ్యంలో జాషువా ఆశించాడు.

## ప్రశ్నలు - జవాబులు

1. 'రాజు – కవి' అనే పాఠ్యభాగం ఆధారంగా రాజు కంటే కవి గొప్పవాడని నిరూపించండి?

(లేదా)

'రాజు – కవి' వీరిద్దరిలో ఎవరు గొప్పవారు?

(లేదా)

జాషువా 'కవి' గొప్పతనాన్ని ఎలా ప్రశంసించారో తెలపండి?

**జవాబు:**

కవి జాతిని జాగృతం చేస్తాడు. కొత్తలోకాన్ని సృష్టించి, నడిపిస్తాడు. రాజుకు–కవికి మధ్య ఎంతో వ్యత్యాసం ఉంది. రాజు కంటే కవి గొప్పవాడు. అతనికి సమాజంలో ప్రాధాన్యం ఎక్కువగా ఇవ్వాలి అనే ఉద్దేశంతోనే రాజు – కవికి మధ్య వ్యత్యాసాలను తెలుపుతూ కవి గొప్పతనాన్ని వర్ణించాడు.

రాజకుమారుడు పెద్ద రాజభవనంలో జన్మిస్తాడు. కవి పూరి గుడిసెలో జన్మిస్తాడు. రాజు అంతఃపురంలో పెరిగితే, కవి పూరి గుడిసెలో పెరుగుతాడు. రాజు చేతిలోని రాజదండం అధికారాన్ని, గర్వాన్ని ప్రదర్శిస్తే, కవి చేతిలోని కలం కావ్య, శతకాలను రచిస్తుంది. రాజు ఇల్లు రత్నాలతో నిండి ఉంటే, కవి ఇల్లు కఠిన శిలలతో కూడి ఉంటుంది.

కవికి రాజు తెలుసు రాజుకు కవి తెలుసు. రాజు కవిని లెక్కచేయడు. కవి రాజును లెక్కచేయడు. ఇద్దరూ ఆత్మగౌరవం కవిని లెక్కచేయడు. కవి రాజును లెక్కచేయడు. ఇద్దరూ ఆత్మగౌరవం కలిగిన వారే. రాజు కవి కంటే తన గొప్ప అనుకుంటే, రాజు కంటే కవి గొప్ప అని భావిస్తాడు.

రాజును ప్రజలు భయంతో కీర్తిస్తే, కవిని భక్తితో ప్రశంసిస్తారు. రాజు జీతం ఇచ్చి సేవలు చేయించు కుంటారు. ఎలాంటి జీతం ఆశించకుండానే ప్రజలు కవిని సేవిస్తారు. రాజు చేతిలోని కత్తి రక్తాన్ని వర్షిస్తుంది. కవి చేతిలోని కలం అమృతాన్ని కురిపిస్తుంది. రాజు ఈ ప్రపంచాన్నే పాలిస్తే, కవి ఈ ప్రపంచాన్నే కాక, పై లోకాలను కూడా పరిపాలిస్తాడు.

రాజు మరణిస్తే ఆకాశంలో నుండి ఓ నక్షత్రం రాలిపోతుంది. కవి మరణిస్తే ఆకాశంలో కొత్తనక్షత్రం చేరుతుంది. రాజు మరణించిన తరువాత విగ్రహాలు ఏర్పాటు చేస్తారు. రాజు ఆ విగ్రహాల్లోనే నిల్చి ఉంటాడు. కవి మరణిస్తే ప్రజల నాలుకల మీద చిరంజీవిగా నిలిచి ఉంటాడు.

ఏ విధంగా చూసినా కవిరాజు కంటే గొప్ప వాడని జాషువా ' రాజు–కవి' అనే పాఠ్యాంశం ద్వారా తెలియజేశాడు.

**2. ఆంధ్ర రాష్ట్రాభివృద్ధికి జాషువా ప్రతిపాదించిన ప్రణాళికలేవి?**

**(లేదా)**

**తెలుగువారు ఎలా ఉంటే అభివృద్ధిని సాధించగలరని జాషువా భావించాడు?**

**జవాబు:**

రాజు కంటే కవి గొప్పవాడని జాషువా తెలియజేస్తాడు. ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజలు – నాయకులు ఎలా ఉండాలో, ఏమేం చేయాలో 'రాజు–కవి' కవితా ఖండికలో స్పష్టం చేశాడు.

తెలంగాణలో నిజాం నుండి పూర్తిగా అధికారం మనకు లభించింది. లోపాలు లేని పరిపాలన కొనసాగించాలి. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి అయింది. ఇంక ఇప్పటి నుండి ఈ ప్రాంతం పచ్చని పంటలతో మూడు కాలాలు కళకళ లాడుతుంది. ఒకప్పుడు హరిజనోద్ధరణ కొరకు పాటుపడిన బ్రహ్మనాయుని ఆశయం నెరవేరుతుంది. పంచవర్ష ప్రణాళికల వల్ల నగరాలు అభివృద్ధి చెంది,క భారీ పరిశ్రమలు ఏర్పడి నిరుద్యోగ సమస్య తీరుతుంది. జీవనది అయిన కృష్ణమ్మ చల్లని చూపులతో ఈ ప్రాంతంలో ముక్కారు పంటలు పండుతాయి. ప్రజలు ఆకలి తీరుతుంది. ఈ ప్రాంతంలో తెలుగు కవులు ఈ ప్రాంత వైభవాన్ని కీర్తిస్తూ పాటలు పాడుతున్నారు.

గాంధీ మార్గాన్ని అనుసరించాలి. దేశంలో ప్రజలు ఆయన చెప్పిన మాటలు అనుసరించాలి. కులమత బేధాలను వదిలి, జాతి ప్రజల ఆకలిని తీర్చాలి. మూఢనమ్మకాలు, మూఢ విశ్వాసాలు, అజ్ఞానం అనే చీకటిని పారద్రోలాలి. సహనాన్ని ఆయుధంగా ధరించి సత్యమార్గంలో నడవాలి. దేశవినాశనం కోరే వారి గుండెల్లో బాకును దించాలి.

ప్రతి సంవత్సరం  పంట చేలల్లో రత్నాలు పండించే నాగార్జున సాగరమే మనకు రైతు. చలిచీమల మరణానికి కన్నీరు కాల్చిన గౌతమ బుద్ధుడు మనకి ఉపాధ్యాయుడు ఆంధ్ర, తెలంగాణాలను కలిపే హైదరాబాద్ మన రాజధాని. వజ్రాలు పండించే పొలాలు మనకు ధనాగారాలైన కోలారు గనులు. అటు గోలుకొండ, ఇటు శ్రీశైలం మనం ఆడుకునే రత్నాల కొండ శిఖరాలు రత్నసంపదలు కలిగిన ప్రాంతం మనది.

భయం అంటూ తెలియని వీర పరాక్రమ శాలి బాలచంద్రుడు మన స్నేహితుడు. తెలంగాణలో కరువు తొలిగిపోవాలి. ఆంధ్ర దేశం సిరిసంపదలతో సుఖంగా వర్థిల్లాలి. తెలుగు ప్రజలు రామలక్ష్మణుల వలె సోదరభావంతో, ఐక మత్యంగా ఉండాలి. అది మన దేశానికి మేలు చేస్తుంది. శుష్క పండితులు మనలో అనైక్యతను ఆసరా చేసుకొని ఈర్ష్యాద్వేషాలు రగిలిస్తారు. అది దేశానికి క్షేమం కాదు.

పదవి వచ్చిందని ప్రజలకు దూరం కాకూడదు. పొగడ్తలకు, ప్రశంసలకు పొంగిపోరాదు. చదివినవారం అనే గర్వంతో ఇతరుల్ని నిందిస్తూ చిన్నచూపు చూడరాదు. అందరిని సమానంగా ప్రేమించాలి. ఆదరించాలి. మానవుడు విశ్వనరుడిగా మారాలని 'కొత్తలోకం' కావ్యంలో జాషువా ఆశించాడు.

Rahul Publications

## సందర్భ సహిత వ్యాఖ్యలు

1. **ఇతని ఇల్లు గండ వితతిమయము.**

**(లేదా)**

**కవియును రాజిద్దరాత్మ గౌరవముల్.**

**కవి పరిచయం :** ఈ కావ్యాన్ని డా॥ గుఱ్ఱం జాషువా రచించిన "కొత్తలోకం" కావ్యం నుండి గ్రహించిన 'రాజు – కవి' అనే పాఠ్యాంశం లోనిది.

**సందర్భం :** రాజు–కవికి గల బేధాలను వివరిస్తూ కవి చెప్పిన సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** రాజు కుమారుడు రాజభవనంలో పుట్టి, పెరిగి రాజు అయ్యాడు. అతని ఇల్లు రత్నాల మయం.కవి పూరి గుడిసెలో పుట్టి గొప్ప కావ్యాలు రాశాడు. ఇతని ఇల్లు రాళ్ళతో నిండి ఉంటుంది. రాజు కవి ఇద్దరూ ఒకరికొకరు తెలుసు. అయినా ఇద్దరూ ఒకరినొకరు లెక్కచేయరు. వారిద్దరూ ఆత్మగౌరవాన్ని కలిగిన వారే " అని కవి ఇద్దరి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెలియజేశాడు.

Rahul Publications

2. **ఈతడేల గలుగు నిహము పరము**

**సుకవి జీవించు ప్రజల నాలుకల యందు.**

**కవి పరిచయం :** ఈ కావ్యాన్ని డా॥ గుఱ్ఱం జాషువా రచించిన "కొత్తలోకం" కావ్యం నుండి గ్రహించిన 'రాజు – కవి' అనే పాఠ్యాంశం లోనిది.

**సందర్భం :** రాజు ఈ లోకాన్ని పాలిస్తే, కవి ఇహంతో పాటు పరలోకాన్ని కూడా పాలిస్తాడు అని కవి చెప్పే సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** రాజు మరణిస్తే ఆకాశంలోని ఒక తార రాలిపోతుంది. సుకవి మరణిస్తే ఆకాశంలో మరో నక్షత్రం మెరుస్తుంది. రాజు రాతి విగ్రహాల్లో జీవిస్తాడు. సుకవి ప్రజల నాలుకల యందు చిరంజీవిలా ఉంటాడు."

3. **జీతమీక సుకవిసేవలందు.**

**కవి పరిచయం :** ఈ కావ్యాన్ని డా॥ గుఱ్ఱం జాషువా రచించిన "కొత్తలోకం" కావ్యం నుండి గ్రహించిన 'రాజు – కవి' అనే పాఠ్యాంశం లోనిది.

**సందర్భం :** రాజు–కవికి మధ్యగల వ్యత్యాసాలను వర్ణిస్తూ జాషువా చెప్పిన సందర్భంలోనిది.

వ్యాఖ్య : రాజును ప్రజలు భయంతో కీర్తిస్తారు. కాని అదే ప్రజలు కవిని భక్తితో ప్రశంసిస్తారు. రాజు జీతం ఇచ్చి ప్రజల చేత సేవలు పొందితే. కవి మాత్రం జీతం ఇవ్వకుండానే సేవలు పొందుతాడు. అని జాషువా ఇద్దరి మధ్య తేడాను తెలిపాడు.

4. **ఆడిన మాట తప్పను**

**మహాత్ముని చెప్పుల జాడలోన కాలాడ చరించెదన్**

**ప్రజల కన్నము బెట్టెద**

**వర్ణబేధపు జీడ నణంచెదన్**

**కటిక చీకటి నాపెద**

**కవి పరిచయం :** ఈ కావ్యాన్ని డా॥ గుఱ్ఱం జాషువా రచించిన "కొత్తలోకం" కావ్యం నుండి గ్రహించిన 'రాజు – కవి' అనే పాఠ్యాంశం లోనిది.

**సందర్భం** : అధికారం వచ్చినాక తను ఏ ప్రణాళికలను అనుసరిస్తాడో కవి చెపుతున్న సందర్భం లోనిది.

**వ్యాఖ్య** : రాజ్యానికి వచ్చిన తర్వాత తాను ప్రజలకు ఉపయోగపడే విధంగా అధికారాన్ని వినియోగిస్తానని, గాంధీ చెప్పిన మార్గంలో నడుస్తానని, ప్రజలకు ఆహారం దొరికేటట్లు చేస్తానని, వర్ణబేధాలు లేకుండా చేస్తానని, ప్రజల జీవితాల్లో చీకట్లు పోగొట్టి వెలుగు వచ్చే విధంగా చేస్తానని కవి తన ప్రణాళికను ప్రకటించాడు.

Rahul Publications

5. **నా కవచంబహింస**

**సహనంబు మహాయుధం**

**ఎక్కిరింత దర్మైకనిరూఢి**

**సత్యము నియంత**

**లోకమోహన సబర్మతి సమ్మనికిం గుమారుడన్.**

**కవి పరిచయం :** ఈ కావ్యాన్ని డా॥ గుఱ్ఱం జాషువా రచించిన "కొత్తలోకం" కావ్యం నుండి గ్రహించిన 'రాజు – కవి' అనే పాఠ్యాంశం లోనిది.

**సందర్భం** : అధికారం వచ్చిన తర్వాత తన ప్రణాళిక లేమిటో కవి చెప్తున్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య** : కవి అహింసయే తన కవచమని, సహనమే తన ఆయుధమని, ధర్మం తన వాహనమని, సత్యము తనను నడిపిస్తుందని చెప్పాడు. లోకమంతా ఎదురుగా వచ్చినా గెలుపు

తనదే అని అన్నాడు. వినాశనం కలిగించే వారి గుండెలో బాకు నవుతానని, తాను గాంధీ కుమారుడినని, ఆయన సూక్తులను పాటిస్తానని చెప్పాడు.

**6. బాలచంద్రు సాటివాడ.**

**కవి పరిచయం :** ఈ కావ్యాన్ని డా॥ గుఱ్ఱం జాషువా రచించిన "కొత్తలోకం" కావ్యం నుండి గ్రహించిన 'రాజు – కవి' అనే పాఠ్యాంశం లోనిది.

**సందర్భం :** తాను తెలుగువాడినని, తెలుగువారి తత్వం ఎలాంటిదో కవి చెప్పే సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** చలిచీమ చనిపోయినా కన్నీరు కార్చే బుద్ధుడు నాకు గురువు. ప్రతి సంవత్సరం రత్నాలు పండించే నాగార్జున సాగర్ నాకు రైతు తెలంగాణ, ఆంధ్రలకు సయోధ్య కుదిర్చే హైదరాబాదు నా రాజధాని వజ్రాలు పండించే పంట పొలాలు నాకు ధనాగారాలైన కోలారుగనులు. గోలుకొండ, శ్రీశైలాలు నాకు ఆటలాడుకునే పర్వతాలు. భయం ఎరుగని పరాక్రమశాలి బాలచంద్రుడు నాకు సాటివాడు" అని కవి ఆంధ్రుల గొప్పతనాన్ని అన్యాపదేశంగా తెలియజేశాడు.

**7. సన్నుతులకు చేయి సాచలేను.**

**ప్రేమించకుండ నీసడించలేను.**

**కవి పరిచయం :** ఈ కావ్యాన్ని డా॥ గుఱ్ఱం జాషువా రచించిన "కొత్తలోకం" కావ్యం నుండి గ్రహించిన 'రాజు – కవి' అనే పాఠ్యాంశం లోనిది.

**సందర్భం :** తనకు పదవి లభిస్తే ఏ విధంగా తాను ఉంటానో కవి చెప్తున్న సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** నాకు పదవి లభిస్తే ప్రజలకు దూరం కాను. ప్రశంసలకు దూరంగా ఉంటాను. చదువుకున్నాని సాటి వారిని హీనంగా చూడను. ప్రజలను ప్రేమిస్తాను. అని కవి అన్నాడు.

## వ్యాకరణము

**సంధులు : సంస్కృత సంధులు**

**1. సవర్ణదీర్ఘసంధి :**

**సూత్రము :** అ, ఇ, ఉ, ఋ లకు సవర్ణాచ్చులు పరమైతే వాటి దీర్ఘాలు ఏకాదేశమగును.

1. హరిజన + అభ్యుదయము = హరిజనాభ్యుదయము
2. అక్షర + అక్షరం = అక్షరాక్షరం

Rahul Publications

3. ప్రజ + అభీష్టము = ప్రజాభీష్టము

4. మహా + ఆత్ముడు = మహాత్ముడు

5. మహా + ఆయుధము = మహాయుధము

6. నాగ + అర్జునుడు = నాగార్జునుడు

**2. గుణసంధి :** అకారమునకు ఇ, ఉ, ఋ లు పరములైతే క్రమముగా ఏ, ఓ, అర్ లు ఆదేశమగును.

**సూత్రం :** ఉత్తునకచ్చు పరంబగునపుడు సంధియగు.

1. ఆంధ్ర + ఓర్వి = ఆంధ్రోర్వి

**3. యణాదేశ సంధి :** ఇ, ఉ, ఋలకు అసవర్ణాచ్చులు పరమైనపుడు క్రమంగా య, వ, ర లు ఆదేశమగును.

1. అభి + ఉదయం = అభ్యుదయం

**4. వృద్ధి సంధి :** అకారమునకు ఏ,ఐలు పరమైనచో ఐకారము, ఓ,ఔలు పరమైనచో ఔకారము ఆదేశమగును.

1. ధర్మ + ఏకము = ధర్మైకము

Rahul Publications

**తెలుగు సంధులు**

**1. ఉత్వ సంధి :**

1. రాజు + అయ్యె = రాజయ్యె

2. జీతము + ఈక = జీతమీక

3. సేవలు + అందు = సేవలందు

4. అతడు + ఏలు = అతడేలు

5. గగనము + ఎక్కు = గగనమెక్కు

6. కాలు + ఆడు = కాలాడు

7. ఎదురు + ఐన = ఎదురైన

8. తావులు + ఒసంగి = తావులొసంగి

**2. యడాగమ సంధి :** సంధి లేని చోట స్వరంబు కంటే పరంబయిన స్వరంబునకు యడాగమంబగు.

1. సుకవి + అయ్యె = సుకవియయ్యె

2. కవి + ఎరుంగు = కవియెరుంగు

**3. గసడదవా దేశ సంధి :** ప్రధమ మీది పరుషములకు గసడదవలు బహుళంబుగానగు.

1. చీకటి + పాపెద = చీకటివాపెద

**4. సరళాదేశ సంధి :**

(i) ద్రుత ప్రకృతికము మీది పరుషములకు సరళలములగు.

1. మునికిన్ + కుమారుడు = మునికిన్ + గుమారుడు = మునికిగుమారుడు
2. ముక్కారున్ + పంట = ముక్కారున్ + బంట = ముక్కారుబంట

(ii) ఆదేశ సరళములకు ముందున్న ద్రుతమునకు బిందు సంశ్లేషలు విభాషనగు.

1. మునికిన్ + గుమారుడు = మునికింగుమారుడు
2. ముక్కారున్ + బంట = ముక్కారుంబంట

**5. పుంప్వాదేశ సంధి :** కర్మధారయంబున మువర్ణకమునకు పంపులగు.

1. వినాశము + బాంబు = వినాశపు బాంబు

**6. ఆమ్రేడిత సంధి :** ఆమ్రేడితంబు పరంబగునపుడు విభక్తి లోపంబు బహుళంబుగానగు.

1. ఊరన్ + ఊరన్ = ఊరూరన్
2. ఏటన్ + ఏటన్ = ఏటేటన్

Rahul Publications

## సమాసములు

**1. విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము**

1. మధురసస్యంది = మధురమైన సస్యంది
2. కటిక చీకటి = కటినమైన చీకటి
3. స్వతంత్రజీవి = స్వతంత్రమైన జీవి
4. అనంత జగత్తు = అనంతమైన జగత్తు
5. అశోకముద్రిక = అశోకమైన ముద్రికలు
6. ప్రపంచప్రభలు = ప్రపంచమైన ప్రభలు
7. శుష్క పండితులు = శుష్కమైన పండితులు
8. దృఢ సాధనము = దృఢమైన సాధనము
9. రాతి విగ్రహము = రాతిదైన విగ్రహము

**2. రూపక సమాసం :**

| | | | |
|---|---|---|---|
| 1. | దయానయనము | = | దయ అనెడి నయనము |
| 2. | సౌభాగ్య సాగరము | = | సౌభాగ్యమనెడి సాగరము |
| 3. | ప్రతిష్టాభేరి | = | ప్రతిష్ట అనెడి భేరి |
| 4. | చిత్తపద్మము | = | చిత్తమనెడి పద్మము |
| 5. | అభ్యుదయ సంధ్య | = | అభ్యుదయమనెడి సంధ్య |
| 6. | కవి కోకిలలు | = | కవులనెడి కోకిలలు |
| 7. | కళాకుతారము | = | కళ అనెడి కుతారము |
| 8. | వర్ణభేధపు చీడ | = | వర్ణభేధమనెడి చీడ |

**3. సంభావనా పూర్వ పద కర్మధారయ సమాసం :**

| | | | |
|---|---|---|---|
| 1. | తెలుగు రాణి | = | తెలుగు అనెడి రాణి |
| 2. | తెలుగు జాతి | = | తెలుగు అనే పేరుగల |
| 3. | నైజాము సీమ | = | నైజాము అనే పేరుగల సీమ |

**4. ఉపమాన పూర్వపద కర్మధారయ సమాసం :**

| | | | |
|---|---|---|---|
| 1. | రత్న పథకము | = | రత్నము వంటి పథకము |

**5. తృతీయా తత్పురుష సమాసం :**

| | | | |
|---|---|---|---|
| 1. | పూరి గుడిసె | = | పూరి తోడి గుడిసె |
| 2. | సువర్ణ దండము | = | సువర్ణముతోడి దండము |
| 3. | మణీపీఠము | = | మణులతో పీఠము |
| 4. | రత్నగిరి | = | రత్నములతోడి గిరి |

**6. చతుర్థీ తత్పురుష సమాసం :**

| | | |
|---|---|---|
| సంక్షేమశాఖ | = | సంక్షేమం కొరకు శాఖ |

**7. రూపక సమాసం :**

| | | |
|---|---|---|
| రాజదండము | = | రాజు యొక్క దండం |
| ప్రజల నాలుకలు | = | ప్రజల యొక్క నాలుకలు |

Rahul Publications

| | | |
|---|---|---|
| గండ వితతి | = | గండముల యొక్క వితతి |
| హరిజనాభ్యుదయం | = | హరిజనులయొక్క అభ్యుదయం |
| జగత్ప్రభువు | = | జగత్తులకు ప్రభువు |
| కవి కోటి | = | కవుల యొక్క కోటి |

**8. సప్తమీ తత్పురుష సమాసం :**

| | | |
|---|---|---|
| సౌధరాజము | = | సౌధముల యందు రాజము |
| వర్ణబేధం | = | వర్ణముల యందు బేధం |
| లోక మోహనం | = | లోకం నందు మోహం |

**9. నఞ్ తత్పురుష సమాసం :**

| | | |
|---|---|---|
| అశోకము | = | శోకము కానిది |

**10. బహువ్రీహి సమాసం :**

| | | |
|---|---|---|
| మహాత్ముడు | = | గొప్పదైన ఆత్మకలవాడు |

**11. ద్వంద్వ సమాసం :**

| | | |
|---|---|---|
| రామలక్ష్మణులు | = | రాముడు మరియు లక్ష్మణుడు |
| భక్తిశ్రద్ధలు | = | భక్తి మరియు శ్రద్ధ |

Rahul Publications

# బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. జాషువా గారి ఆత్మకథ పేరేమి? (ఆ)

   (అ) జీవనయానం (ఆ) నా కథ

   (ఇ) అనంతం (ఈ) దిద్దుబాటు

2. రాజు – కవి పాఠ్యభాగం ఏ గ్రంథం నుండి గ్రహించబడింది. (అ)

   (అ) కొత్తలోకం (ఆ) క్రీస్తు చరిత్ర

   (ఇ) ఫిరదౌసి (ఈ) ముంతాజ్‌మహల్

3. జాషువా పొందిన కేంద్ర ప్రభుత్వ గౌరవ పురస్కారమేది? (ఈ)

   (అ) పద్మ విభూషణ్ (ఆ) పద్మశ్రీ

   (ఇ) భారతరత్న (ఈ) పద్మభూషణ్

4. రాజు – కవి లో ఎవరు గొప్ప అని జాషువా చెప్పాడు. (ఆ)

   (అ) కవి (ఆ) రాజు

   (ఇ) ఇద్దరూ (ఈ) ఎవరూ కాదు

5. జాషువా ఎన్ని ఖండకావ్యాలు రచించాడు. (ఆ)

   (అ) ఆరు (ఆ) ఏడు

   (ఇ) ఎనిమిది (ఈ) తొమ్మిది

Rahul Publications

# ఖాళీలను పూరించండి

1. "కవి కోకిల" అనే బిరుదు ఎవరికి ఉంది ________ .
2. జాషువా తెలుగు ప్రొడ్యూసర్‌గా ________ సంస్థలో పనిచేశారు.
3. జాషువా రచించిన ________ అనే కావ్యానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది.
4. జాషువా ________ అనే గ్రామంలో జన్మించాడు.
5. ________ జాషువా ఆత్మకథ

**సమాధానాలు**

1) జాషువా
2) ఆకాశవాణి
3) క్రీస్తు చరిత్ర
4) వినుకొండ
5) నా కథ

Rahul Publications

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. ఏ రచనకు, జాషువాకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది?**

**జవాబు:**

క్రీస్తు చరిత్ర అనే కావ్యానికి, జాషువాకు కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు వచ్చింది.

**2. ఆంధ్రవిశ్వవిద్యాలయం జాషువాను ఏ బిరుదుతో సత్కరించింది?**

**జవాబు:**

ఆంధ్ర విశ్వవిద్యాలయము జాషువాను "కళాప్రపూర్ణ" బిరుదుతో సత్కరించింది.

**3. జాషువా యొక్క స్వీయ చరిత్ర పేరేమి? ఎన్ని భాగాలుగా రచించాడు?**

**జవాబు:**

జాషువా తన ఆత్మకథను "నాకథ" అని మూడు భాగాలుగా రచించాడు.

**4. 'కవికోకిల' అని ఎవరికి బిరుదు?**

**జవాబు:**

కవి జాషువాకు "కవికోకిల" అను బిరుదు కలదు.

**5. జాషువా రచనల్లో అత్యంత ప్రశస్తి పొందిన రచన ఏది?**

**జవాబు:**

జాషువా రచనల్లో "గబ్బిలం" అత్యంత ప్రశస్తి పొందిన రచన.

Rahul Publications

# 3. గంగిరెద్దు

– డా ॥ పల్లా దుర్గయ్య

**కవిపరిచయం**

పల్లాదుర్గయ్య వరంగల్ జిల్లా మడికొండలో 1961లో జన్మించాడు. 1942లో ఉస్మనియా విశ్వవిద్యాలయం నుండి తెలుగులో ఎం.ఎ స్నాతకోత్తర డిగ్రీ పొందిన విద్యార్థి. ఈయన విద్వత్కవి అయినా నిరాడంబరుడు. 1960లో "ప్రబంధ వాఙ్మయ వికాసం' అనే అంశంపై పి.హెచ్.డి పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్నాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖలో అధ్యాపకులుగా పనిచేసి 1967లో ఉద్యోగ విరమణ చేశాడు. పల్లా దుర్గయ్య ఆంధ్ర సారస్వత పరిషత్తు, తెలంగాణా రచయితల సంఘం మొదలైన స్థానిక సంస్థలతో సన్నిహితంగా ఉండి, సాహిత్య చైతన్యానికి తోడ్పడేవాడ. 1956లో గంగిరెద్దు కావ్యాన్ని వెలువరించాడు. 'పాలవెల్లి' ఖండకావ్యం, చతుర వచోనిధి, అల్లసానిపెద్దన అనే రెండు విమర్శ గ్రంథాలను రాశాడు.

పద్యాన్ని, గేయాన్ని కూడా అలవోకగా రాయగలడు. దుర్గయ్య డా॥సి. నారాయణరెడ్డి "తెలంగాణ జనపదాల్లో వాడుకలో ఉన్న ఆణిముత్యాల వంటి నానుడులను, పగడాల వంటి పలుకు బీళ్ళను సందర్భోచితంగా కూర్చి, కావ్యహారాన్ని సౌందర్యం అందించడంలో వీరికి విశిష్ఠ స్థానమున్నదని అన్నారు.

## పాఠ్యభాగ నేపథ్యం

డా॥ పల్లా దుర్గయ్య ఇంతకు ముందు ఎవరూ రాయని సరికొత్త వస్తువును స్వీకరించి హృద్యమైన పద్యాలతో 'గంగిరెద్దు' కావ్యం రాశాడు.

ఒక ఆవుకు అవలక్షణాలతో కూడిన కోడెపుడుతుంది. కొంతకాలానికి కోడెదూడ తల్లి చనిపోతుంది. కోడె యజమాని ఇంటి నుండి పారిపోతుంది. ఒక గంగిరెద్దులవాడు ఆ కోడెను పెంచుకుంటూ రకరకాలు విద్యలు నేర్పి ఊరూరా తిప్పి, దానిపై ఆధారపడి జీవిస్తుంటాడు.

ప్రస్తుత పాఠ్యభాగం గంగిరెద్దులవాడు ఆ గంగిరెద్దును అలంకరించిన విధం, దాంతో చేయించిన విన్యాసాలు, విద్యలు ప్రదర్శింపజేసిన పద్ధతులు, కళాప్రదర్శన అనంతరం ప్రేక్షకులు తనకు, గంగిరెద్దుకు కానుకలు అర్పించిన విధం హృద్యంగా వర్ణించబడింది. అంతరించిపోతున్న ఒక వృత్తికళా వైభవం, ఈ పాఠం ద్వారా దర్శించవచ్చు. ప్రకృతిలో ఇతర జీవులపై ఆధారపడే మనుషులు, సహజీవన సంస్కృతి, జీవకారుణ్య అంశాలు ఈ కావ్యం ద్వారా మనకు అవగతమవుతాయి.

ప్రస్తుత పాఠ్యభాగం "గంగిరెద్దు" కావ్యం నుండి గ్రహించబడింది.

## పాఠ్యభాగ సారాంశం

గంగిరెద్దుల వాడు గంగిరెద్దు కళ్ళకు గంతలు కట్టి జనంలో చొరబడి దాక్కొని 'బసవన్నా!" అని పిలిచాడు. ఆ శబ్దాన్ని పసిగట్టి ఆ గంగిరెద్దు అతని వద్దకు చేరింది. గంగిరెద్దు కళ్ళగంతలను విప్పి, దాని కొమ్ముల మీద చేతులు ఉంచి, కాళ్ళు మీదికి వచ్చేట్లు తలక్రిందులుగా నిలబడ్డాడు.

అతన్ని కొమ్ములపై మోస్తూ బసవన్న పరుగుతీసింది. ఆ తర్వాత గంగిరెద్దుల వాడు డోలుకొట్టి వెల్లకిలా పడుకున్నాడు. బసవన్న వెనుక కాళ్ళు అతని తొడల మీద, ముందుకాళ్ళు అతని రొమ్ము మీద ఉంచింది. ఊపిరి బిగపట్టింది. తర్వాత గంగిరెద్దుల వాడు 'సై' అని చేత్తో సైగ చేశాడు. బసవన్న గజ్జెలు, గంటలు మ్రోగుతుండగా అతనిపై ఉయ్యాలలూగింది. అది చూసి ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

గంగిరెద్దుల వాడు బసవడిని కిందికి దించి, ఒళ్ళు ఝాడించాడు. బసవన్నను మెచ్చుకుంటూ "బసవన్నా! నీ పనులకు దొరలు, దొరసానులు ఎంతో సంబరపడ్డారు. ఈ రోజుకు ఈ పనులు చాలు. దాన ధర్మాలు చేసే దాతలకు, చాడీలు చెప్పే వారినోట్లో ఎలా మట్టి కొడతావో చూపించు. నీకు పట్టు వస్త్రాలు కప్పుతారు. పసుపు, కుంకుమలతో పూజ చేస్తారు. దాతలకు దయ కలిగేటట్లు వారి కడుపులో తలను పెట్టు" అంటూ బసవన్నను ప్రజలకు దగ్గరికి పంపుతూ, తాను డోలు వాయిస్తూ దాని వెంట వెళ్ళాడు.

ఆట చూడటానికి వచ్చిన జనులను చూస్తూ గంగిరెద్దుల వాడు" మీరు కట్టి విడిచిన వస్త్రాల కోసం యాచిస్తున్నాను. ఒక జరీ ధోవతి, ఒక రైక, ఒక పంచె, ఒక కండువా నాకు ఇచ్చివెళ్ళండి. అమ్మ ఒక చీర, మరొక అమ్మ ఒక రైక, ఒక నిషాని ఇవ్వండి. అమ్మ పేరు మీద, మామయ్య పేరు మీద వాటిని బసవన్న తన శరీరంపై ధరిస్తాడు. మాలాంటి పేదలకు చేసిన దానం ఊరకే పోదు.పల్లెల్లో, పట్నాల్లో పేర్లు చెప్పుకుంటాను. మీదానం తిరిగి మీకు లాభం కలిగిస్తుంది. ఈ శాలువాను ఒక పటేలు, ఇది ఒక జమీందారు, ఇది ఒక దొర, ఈ పట్టు వస్త్రం ఒక దేశముఖీ కానుకలు ఇచ్చారు. దొరలు మాకుదానం చేసి మర్చిపోతారు. కాని మేము మర్చిపోము. పేదవాడికి ఇచ్చిన గడ్డిపోచ కూడా బంగారు, బిళ్ళుగా మీకు చేరుతుంది. అమ్మకు, అయ్యకు, ప్రభువులకు, మా రాజులకు మొక్కుతున్నాను. నేను అడుక్కుతినే నర్తివాడను. మీ ఆడబిడ్డలవంటి వాడను". అని అందరికి నమస్కరించాడు.

ఆట చూస్తున్న ప్రజలు అతనికి కండువాలు, రుమాళ్ళు, పాతకోకలు, రవికలు, ధనం ఇచ్చారు. ఒక దాత బగువడికి వెండి గిట్టలు చేయించమని పాతిక రూపాయలు ఇస్తే, మరొక దాత నూటపదహార్లు బంగారు కొమ్ములు చేయించమని దానం ఇచ్చాడు. స్త్రీలు చేటల్లో జొన్నలు, బియ్యం, కొంతమంది వంటకాలు తెచ్చి, ఇచ్చారు. వచ్చిన దానాలన్నీ గంగిరెద్దులవాడు స్వీకరించి సంతోషంతో ' మీ సంతానం, మీ అయిదవతనం మంచిగా ఉండేట్లు చూడమని దేవుడ్ని ప్రార్థిస్తున్నాను. మీ ఇల్లు, మీఊరు పిల్లాజెల్లలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నా. వచ్చే సంక్రాంతికి మళ్ళీ వస్తాను అంతవరకు సెలవు" అని సంతోషంగా ఆన గంగిరెద్దుతో వెళ్ళిపోయాడు.

## వ్యాసరూప సమాధానాలు

**1. గంగిరెద్దులవాడు గంగిరెద్దుతో చేయించిన విన్యాసాలేవి?**

**(లేదా)**

**గంగిరెద్దులవాడు ప్రజలను ఎలా అలరించాడు?**

**గంగిరెద్దు విన్యాసాలు తెలుపండి?**

**(లేదా)**

**గంగిరెద్దులవాడు ప్రజలను ఏ విధంగా ఆశీర్వదించాడు.**

**జవాబు:**

గంగిరెద్దు అనే పాఠ్యాంశాన్ని డా॥పల్లాదుర్గయ్య గారు రచించారు. గంగిరెద్దుల వాడు తన గంగిరెద్దుతో చేయించిన విన్యాసాలను, కళాప్రదర్శనను ఉన్నది ఉన్నట్లుగా, జీవకళ ఉట్టిపడే విధంగా సహజ సుందరమైన శైలిలో ఎంతో చక్కగా వర్ణించాడు దుర్గయ్య.

గంగిరెద్దుల వాడు గంగిరెద్దుకు కండ్లకు గంతలు కట్టి తాను జనం మధ్యలోకి వెళ్ళి "బసవన్నా!" అని పిలవగానే, ఆ శబ్దాన్ని పసిగట్టిన బసవడు అతని వద్దకు వెళ్ళింది. అపుడు గంగిరెద్దుల వాడు కండ్లకు కట్టిన గంతులను విప్పి, దాని కొమ్ములపైన చేతులు ఉంచి, కాళ్ళు పైకి లేపి తలక్రిందులుగా నిలబడ్డాడు. గంగిరెద్దు అతనిని మోస్తూ, పరుగెత్తింది. అపుడు ప్రజలు సంతోషంతో చప్పట్లు కొట్టారు.

గంగిరెద్దుల వాడు వెల్లకిలా పడుకుని, తన రొమ్ముపై గంగిరెద్దు ముందు కాళ్ళను, వెనుక కాళ్ళను తొడలమీద ఉంచగా, గంగిరెద్దు ఊపిరి బిగపట్టి నిల్చుంది. గంగిరెద్దుల వాడు అపుడు డోలు వాయిస్తూ "సై" అంటూ సైగ చేశాడు. ఆ సైగను గ్రహించిన బసవడు మెడలోని గంటలు మ్రోగుతుండగా అతని పైన ఉయ్యాలలు ఊగింది. అక్కడి ప్రజలు అందరు చప్పట్లు కొడుతూ తమ హర్షధ్వానాలు తెలియజేశారు.

గంగిరెద్దుల వాడు బసవన్నను క్రింద దించి తాను పైకి లేచి, గంగిరెద్దు శరీరాన్ని ప్రేమతో నిమిరి, అది చేసిన విన్యాసాలను మెచ్చుకున్నాడు. చిన్న పిల్లలకు జోల పాడమన్నాడు. "బసవన్నా! నీవు ఈ రోజు నీ విన్యాసాలు చక్కగా ప్రదర్శించావు. ఈ రోజుకు ఇవి చాలు చాడీలు చెప్పే పుండాకోర్ల నోట్లో ఎలా మన్ను కొడతావని చూపమనగా, బసవడు కొమ్ములతో మట్టిని పైకి చిమ్మింది. అపుడు గంగిరెద్దుల వాడు తన ఆట నేర్పుతో పాటు మాటకారి తనంతో ప్రజల హృదయాలను గెలుచుకునేలా మాట్లాడాడు.

"ఎందరో దాతలు దానధర్మాలు చేసేవారు ఇవాళ నీకు పట్టువస్త్రాలను బహుమతిగా ఇస్తారు. పసుపు కుంకుమలతో నిన్ను పూజిస్తారు. వారి మనసులు సంతోషించేలా వారి కడుపులో తలపెట్టు అన్నాడు. గంగిరెద్దు అలానే చేసింది.

"అయ్యలారా, అమ్మలారా! మీరు పుణ్యాత్ములు. మీ దగ్గరకు ఐదు కాళ్ళు, రెండు తోకలు ఉన్న బసవన్న వెండి కొండ నుండి వచ్చింది. దానికి దానాలు చేసి పుణ్యం కట్టుకోండి. మీరు కట్టుకున్న చెమట బట్టలకు ఆశపడి కొంగు చాపుతున్నాను. ఒక ధోవతో, ఒక రైకో, ఒక పంచో, ఒక కండువానో, ఒక చీరో, ఒక నిషాని పాతవి ఉంటే ఇప్పించండి. తల్లులారా! మీ పేరుమీద, మామయ్య పేరు మీద బసవన్న ధరిస్తాడు". ప్రతీ పల్లెలో, పట్టణంలో దొరలు, దొరసాన్లుపేరు సంతోషంగా చెప్పుకుంటాను. పేదలకు చేసిన దానం వృథా కాదు. ఈ

శాలువా పటేలు ఇచ్చాడు. ఇది ఒక జమీందారు ఇచ్చాడు. ఇది ఒక దొర ఇచ్చాడు. ఈ పట్టువస్త్రం దేశముఖ్ ఇచ్చాడు. దొరలు మాకు దానమిచ్చి మర్చిపోయినా మేం మర్చిపోం ముష్టివానికి పూచిక పుల్ల దానం చేస్తే అది బంగారు బిళ్ళగా తిరిగి వస్తుంది. మారాజులందరికి దండు. అడుక్కుతినేవాడిని. మే ఆడబిడ్డ వంటివాడను." అని గంగిరెద్దుల వాడు చుట్టూ చేరిన ప్రజలను వేడుకున్నాడు.

ఈ విధంగా గంగిరెద్దులవాడు అనగానే అక్కడున్న దాతలు తమ కండువాలు, రుమాళ్ళు, పాత కోకలు, రవికలు దానం చేశారు. కొందరు పైస, కాసు, వీసం ఇచ్చారు. బసవన్న వెండిగిట్టలు చేయించమని ఒక దాత పాతిక ఇస్తే, ఒక దానకర్ణుడు బంగారు కొమ్ములు చేయించమని నూటపదహార్లు ఇచ్చారు. కొంతమంది తల్లులు చేటల్లో జొన్నలు, బియ్యం తెచ్చారు. వంటకాలు కొన్ని ఇచ్చారు.

ఈ దానాలన్ని గంగిరెద్దుల వాడు తీసుకుని అందరికి నమస్కరించి సంతోషంగా " మీరు, మీ సంతానం, మీ ఐదవతనం, కలకాలం ఉండాలని ప్రార్థిస్తున్నాను. మీ ఇల్లు, మీ ఊరు పిల్లా జెల్లలతో పచ్చగా ఉండాలి. తిరిగి సంక్రాంతికి వచ్చి మీ దర్శనం చేసుకుంటాను." అని తన గంగిరెద్దుతో వెళ్ళిపోయాడు.

ఈ విధంగా దుర్గయ్యగారు గంగిరెద్దులవాని మాట నేర్పరితనాన్ని, దానికి స్పందించిన దాతల దానాలను తెలియజేశాడు.

Rahul Publications

## సందర్భ సహిత వ్యాఖ్యలు

**1. వాని దరిజేరె నెద్దు 'వహ్వా' యనంగ**

**కవి పరిచయం :** ఈవాక్యం డా॥ పల్లాదుర్గయ్య రచించిన 'గంగిరెద్దు' అనే పాఠ్యం నుండి గ్రహించబడింది.

**సందర్భం :** గంగిరెద్దుల వాడు బసవడితో విన్యాసాలు చేయించే సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** గంగిరెద్దుల వాడు బసవడి కళ్ళకు గంతలు కట్టి, తను జనంలోకి వెళ్ళి "బసవా" అని పిలవగానే, ఆ శబ్దాన్ని పసిగట్టిన బసవడు వాని దగ్గరకి జేరింది. అపుడు ప్రజలు "వహ్వా" మెచ్చుకున్నారు.

**2. ప్రజల హర్షధ్వనులు మిన్ను పగులదన్నె**

**కవి పరిచయం :** ఈవాక్యం డా॥ పల్లాదుర్గయ్య రచించిన 'గంగిరెద్దు' అనే పాఠ్యం నుండి గ్రహించబడింది.

**సందర్భం :** గంగిరెద్దుల వాడు బసవడితో విన్యాసాలు చేయించే సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** "సై" అంటూ గంగిరెద్దుల వాడు సైగ చేయడంతో గంగిరెద్దుల వాడిపై నిల్చున్న బసవడు ఉయ్యాలలూగింది. అది చూసి ప్రజలు ఆకాశం పగిలేటట్లు ఆనందంతో చప్పట్లు కొట్టారు.

**3. తల్లుల మది సంబరం నింపు**

**కవి పరిచయం :** ఈవాక్యం డా॥ పల్లాదుర్గయ్య రచించిన 'గంగిరెద్దు' అనే పాఠ్యం నుండి గ్రహించబడింది.

**సందర్భం :** గంగిరెద్దుల వాడు బసవడితో తల్లుల మనసు హాయి గొలిపే విధంగా చేయమని చెప్పే సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** "ఓ బసవన్నా! నీవు చేసిన విన్యాసాలు, పనులు చూసి, దొరలు, దొరసానుల మనసులు సంతోషపడేలా చేశావు. వారి పిల్లలకు ఒళోళోళో అంటూ జోల పాడి వాళ్ళకు ఆనందం కలిగించు.

**4. ప్రభుల కడుపులో తలపెట్టు బసవ దేవ.**

**కవి పరిచయం :** ఈవాక్యం డా॥ పల్లాదుర్గయ్య రచించిన 'గంగిరెద్దు' అనే పాఠ్యం నుండి గ్రహించ బడింది.

**సందర్భం :** గంగిరెద్దుచేత విన్యాసాలు చేయించాక గంగిరెద్దుల వాడు దానితో అన్న సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** 'బసవా! దాతలు నీకు వస్త్రాలు కప్పుతారు. పసుపు కుంకుమలతో పూజలు చేస్తారు. వారి మనసులు కరిగిపోయి దయ కలిగే విధంగా వారి కడుపులో నీతల పెట్టు"! అని గంగిరెద్దులవాడు బసవడితో అన్నాడు.

**5. బీదల కెప్పుడేని యిచ్చినది వ్యర్థముబోదు**

**(లేదా)**

**ముష్టివానికి యిచ్చిన పూరిపిల్ల కూడా బంగారు బిళ్ళయై కూడు పిదప**

**(లేదా)**

**మేము మరువము సామీ**

**కవి పరిచయం :** ఈవాక్యం డా॥ పల్లాదుర్గయ్య రచించిన 'గంగిరెద్దు' అనే పాఠ్యం నుండి గ్రహించబడింది.

**సందర్భం :** గంగిరెద్దుల వాడు బసవడి విన్యాసాలను చూసిన ప్రజలతో అంటున్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** "మీరు పాత బట్టలను ఇచ్చినా మా బసవన్న తన శరీరంపై వేసుకుంటాడు. మీరు ఇచ్చిన దానాలను మీరు మర్చి పోతారు. పేదవాడికి ఇచ్చిన పూచిక పుల్ల కూడా మీకు బంగారు బిళ్ళగా తిరిగి వస్తుంది. పేదలకిచ్చిన దానం వృధాగా పోదు" అని గంగిరెద్దుల వాడు ప్రజలతో అన్నాడు.



Rahul Publications

**6. మీ ఆడుబిడ్డ వంటి వాడ**

**కవి పరిచయం :** ఈవాక్యం డా॥ పల్లాదుర్గయ్య రచించిన 'గంగిరెద్దు' అనే పాఠ్యం నుండి గ్రహించబడింది.

**సందర్భం :** గంగిరెద్దుల వాడు గంగిరెద్దుతో విన్యాసాలు చేయించిన తర్వాత ప్రజలను దానం చేయమని కోరుతున్న సందర్భంలోనిది.

**వ్యాఖ్య :** 'అయ్యలారా! అమ్మలారా! మీకు దండాలు నేను అడుక్కు తినేవాడును. మీకు ఆడపడుచువంటి వాడను" అని గంగిరెద్దుల వాడు ప్రజలతో అన్నాడు. ఆడబిడ్డలకు ఎలా ఇస్తారో తనకు అదే విధంగా దానం చేయమని అన్నాడు.

**7. పిల్ల జెల్లల తోడ వర్థిల్లుదు**

**సంక్రాంతి నాడు మీ దరిసెనము**

**కవి పరిచయం :** ఈవాక్యం డా॥ పల్లాదుర్గయ్య రచించిన 'గంగిరెద్దు' అనే పాఠ్యం నుండి గ్రహించబడింది.

**సందర్భం :** 'మీరు మీ పిల్లలతో వర్థిల్లండి. నేను మళ్ళీ వస్తాను.' అని గంగిరెద్దుల వాడు అనే సందర్భం లోనిది.

**వ్యాఖ్య :** గంగిరెద్దుతో విన్యాసాలు చేయించిన తర్వాత ప్రజలు దానాలు చేయగా వాటిని సంతోషంగా స్వీకరించిన గంగిరెద్దుల వాడు ప్రజలందరు పిల్లాజెల్లలతో సంతోషంగా ఉండాలని, ఊరూరు పచ్చగా ఉండాలని, తిరిగి సంక్రాంతికి వస్తానని చెప్పి గంగిరెద్దుతో వెళ్ళిపోయాడు.

Rahul Publications

## వ్యాకరణము

**సంధులు :**

**1. గ స డ ద వా దేశసంధి :**

**సూత్రము :** ప్రథమ మీది పరుషములకు గ, స, డ, ద, వ లు బహుళముగా వచ్చును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | చప్పట్లు | + | చరగ | = | చప్పట్లు సరగ |
| 2. | వస్త్రాలు | + | కప్పుచు | = | వస్త్రాలుగప్పుచు |
| 3. | ఐదు | + | కాళ్ళు | = | ఐదుగాళ్ళు |

**2. యడాగమ సంధి :**

**సూత్రము :** సంధి లేని చోట స్వరంబు కంటె పరంబైన స్వరంబునకు యడాగమంబగును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | వహ్వా | + | అనంగ | = | వహ్వాయనంగ |
| 2. | సై | + | అటంచు | = | సైయ్యటంచు |
| 3. | మీ | + | ఊరు | = | మీయూరు |

**3. సవర్ణదీర్ఘ సంధి :**

**సూత్రము :** అ,ఇ, ఉ, ఋ లకు సవర్ణమయిన అచ్చులు పరమైనపుడు వాటి దీర్ఘము ఏకాదేశంబగును.

1. ధర్మ + ఆత్ముడు = ధర్మాత్ముడు

**4. గుణ సంధి :**

**సూత్రము :** 'అ కారమునకు ఇ, ఉ, ఋ లు పరమైనపుడు క్రమంగా ఏ,ఓ, ఆర్, లు ఏకాదేశంబగును.

1. బసవ + ఈశుడు = బసవేశుడు

**5. ఉకార సంధి :**

**సూత్రము :** ఉత్తునకు అచ్చు పరమైనపుడు సంధి అగును.

1. డోలు + అదిమి = డోలదిమి
2. తమరు + ఎన్నడు = తమరెన్నడు
3. గజ్జెలు + అవి = గజ్జెలవి
4. చేతులు + ఇడి = చేతులిడి

## సమాసములు

**1. విశేషణ పూర్వపద కర్మధారయము**

| సమాసపదము | - | విగ్రహవాక్యము |
|---|---|---|
| 1. ఆడుబిడ్డ | - | ఆడుదైన బిడ్డ |
| 2. పైడికొమ్మ | - | పైడి దైన కొమ్మ |
| 3. పాతకోక | - | పాతదైన కోక |

**2. తృతీయా తత్పురుష సమాసము**

| | | |
|---|---|---|
| 1. జరీధోతి | - | జరీ తోడి ధోతి |
| 2. బంగారు బిళ్ళ | - | బంగారంతో చేసిన బిళ్ళ |
| 3. హర్షధ్వనులు | - | హర్షముతో చేయుధ్వనులు |

**3. షష్ఠీతత్పురుష సమాసము**

| | | |
|---|---|---|
| 1. మీయూరు | - | మీ యొక్క ఊరు |
| 2. బసవని కన్నులు | - | బసవని యొక్క కన్నులు |

**4. సప్తమీ తత్పురుష సమాసము**

| | | |
|---|---|---|
| 1. బసవేశుడు | - | బసవల యందు ఈశుడు |
| 2. దానకర్ణుడు | - | దానము నందు కర్ణుడు |

**5. ద్విగు సమాసము**

| | | |
|---|---|---|
| 1. ఒక చీర | - | ఒక్కటైన చీర |
| 2. రెండు తోకలు | - | రెండు సంఖ్యగల తోకలు |
| 3. ఐదు కాళ్ళు | - | ఐదు సంఖ్యగల కాళ్ళు |

Rahul Publications

# బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. పల్లా దుర్గయ్య ఏ జిల్లాకు చెందినవాడు (అ)

   (అ) వరంగల్ (ఆ) కరీంనగర్

   (ఇ) నల్లగొండ (ఈ) ఖమ్మం

2. గంగిరెద్దు కావ్యాన్ని రచించెదెవరు (ఆ)

   (అ) జాషువా (ఆ) పల్లా దుర్గయ్య

   (ఇ) గురజాడ (ఈ) గంగాధరుడు

3. పల్లా దుర్గయ్య డాక్టరేట్ (Ph.D) చేసిన అంశం (ఇ)

   (అ) గంగిరెద్దు (ఆ) పాలవెల్లి

   (ఇ) ప్రబంధ వాఙ్మయ వికాసం (ఈ) ఏదీకాదు

4. పల్లా దుర్గయ్య రచించిన మరో ఖండ కావ్యం (ఇ)

   (అ) చతుర వచోనిధి (ఆ) గబ్బిలం

   (ఇ) పాలవెల్లి (ఈ) ఏదీకాదు

5. తెలంగాణా జనపదాల్లో గంగిరెద్దును ఏమని పిలుస్తారు. (ఇ)

   (అ) శంకరన్న (ఆ) చిన్నన్న

   (ఇ) బసవన్న (ఈ) దేవన్న

Rahul Publications

# ఖాళీలను పూరించండి

1. ' నిరాడంబర విద్వత్కవి' గా పేరు గాంచిన వారు ________ .
2. గంగిరెద్దుల వాడు గంగిరెద్దు ________ కు గంతలు కట్టాడు.
3. గంగిరెద్దులవాడు ________ పై తలకిందులుగా నిలుచున్నాడు.
4. పల్లా దుర్గయ్య ________ అనే ఖండకావ్యాన్ని రచించారు.
5. 'అల్లసాని పెద్దన' అనేది పల్లా దుర్గయ్య రచించిన ________ .

**సమాధానాలు**

1) డా ॥ పల్లా దుర్గయ్య
2) కళ్ళకు
3) కొమ్ములపై
4) పాలవెల్లి
5) విమర్శనాత్మక గ్రంథం

Rahul Publications

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. డా॥ పల్లా దుర్గయ్యను ప్రశంసించిన ప్రముఖ వ్యక్తి ఎవరు?**

**జవాబు:**

డా ॥ సి. నారాయణ రెడ్డి

**2. ఆవుకు ఎలాంటి కోడెదూడ పుట్టింది?**

**జవాబు:**

ఆవుకు అవలక్షణాలు గల దూడ పుట్టింది.

**3. గంగిరెద్దును జానపదాల్లో ఏమని పిలుస్తారు?**

**జవాబు:**

'బసవన్న' అని పిలుస్తారు.

**4. పల్లా దుర్గయ్య సమర్పించిన పరిశోధనా గ్రంథమేది?**

**జవాబు:**

ప్రబంధ వాఙ్మయ వికాసం పల్లాదుర్గయ్య సమర్పించిన పరిశోధనా గ్రంథం.

Rahul Publications

## 4. జయభేరి

-శ్రీశ్రీ

### కవిపరిచయం

శ్రీశ్రీ పూర్తి పేరు శ్రీ రంగం శ్రీనివాసరావు. ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో అత్యంత ప్రభావాన్ని చూపిన కవి. ఈయన 1910 విశాఖపట్టణంలో జన్మించాడు. 1931 లో బి.ఎ డిగ్రీ చదివాడు. రేడియోలో, పత్రికల్లో, వివిధ రంగాల్లో అనేక ఉద్యోగాలు చేశాడు.

శ్రీశ్రీ తన 15వ యేట 'పరిణయ రహస్యము' అనే నవలను రాశాడు. భావ కవిత్వోద్యమ ప్రభావంతో 'ప్రభవ' అనే పద్యకావ్యాన్ని విద్యార్థి దశలో రచించాడు. శ్రీశ్రీ పేరు చెబితే మొదట గుర్తుకు వచ్చేది 'మహాప్రస్థానం' అనే కవితా సంపుటి. దానికి వచ్చినంత ఖ్యాతి మరేదానికీ రాలేదు. "మహాప్రస్థానం' అంటే గొప్పప్రయాణం' అని అర్థం మహాప్రస్థానంలోని ప్రతి కవిత సాహిత్యాభిమానులను అలరించెంది. అభ్యుదయ కవిత్వ ఉద్యమానికి దారి చూపింది. విప్లవ కవిత్వోద్యమానికి బీజాలు వేసింది.

చలనచిత్ర రంగంలోకి ప్రవేశించిన శ్రీశ్రీ అనువాద చిత్ర రచయితగా, గీత రచయితగా ప్రఖ్యాతి చెందాడు. శ్రీశ్రీ పాటలన్నీ ఆణిముత్యాలే ఆయన రాసిన 'తెలుగువీర లేవరా దీక్షబూని సాగరా' అనే పాటకు జాతీయ ఉత్తమ గేయ రచయితగా అవార్డును పొందాడు.

శ్రీశ్రీ ఖడ్గసృష్టి, మరో ప్రస్థానం అనే కవితా సంపుటాలు, సిరిసిరి మువ్వ, ప్రాసక్రీడలు, లిమరిక్కులు, మూడు యాభైలు, చరమరాత్రి అనే కథల సంపుటి, 1+1=1 రేడియో నాటికలు, అనంతం అనే ఆత్మకథ, అనేక వ్యాసాలు రచించాడు.

శ్రీశ్రీ అ.ర.సం, వి.ర.సం. వంటి సంస్థలకు అధ్యక్షునిగా పనిచేసి, ఆధునిక కవిత్వానికి సేవ చేశాడు.

'సోవియట్ లాండ్ – నెహ్రూ' అవార్డును అందుఉన్నాడు.

శ్రీశ్రీ కవిత్వంలో ఎన్నో ప్రయోగాలు చేశాడు. వస్తువుతో పాటు కవితా శిల్పరహస్యం శ్రీశ్రీ కి బాగా తెలుసు. కొత్తపద బంధాలు, వినూత్నమైన అభివ్యక్తి, అలంకార వైచిత్రి, అద్భుతమైన ప్రతీకలు ఆయన సొత్తు వచన కవితలో శబ్ద సౌందర్యాన్ని, భావ వైదుష్యాన్ని నింపి సామాజిక చైతన్యాన్ని సాధించిన మహాకవి శ్రీశ్రీ 'కవిత్వమొక తీరని దాహం' గా బ్రతికిన శ్రీశ్రీ 1983 జూన్ 15 తేదీన స్వర్గస్తులయ్యారు.

### పాఠ్యభాగ నేపథ్యం

శ్రీశ్రీ జయభేరి 'కవితను 1933లో రచించాడు. శ్రామిక లోకపు సౌభాగ్యం కోసం, కార్మిక లోకపు కళ్యాణం కోసం మానవతా హృదయంతో, ఉద్యమావేశస్ఫూర్తితో శ్రీశ్రీ రచనలు చేశాడు. ఈ కవిత శ్రీశ్రీ లక్ష్యానికి అనుగుణంగా సాగింది. 'మార్చ్‌ఫాస్ట్' గీతంగా ఆవేశపూరితంగా రచింపబడిన ఈ గేయంలో లయ 'నేను సైతం' అనే మాటల పునరుక్తి చదువరుల్లో భావావేశాన్ని కలిగిస్తాయి.

కవితలోని 'నేను' అనే పదం భావకవిత్వంలో స్ఫురించే వైయక్తికమైన "నేను" కాదు. ఇది సామాజికత కలిగిన పదం. శ్రీశ్రీ "వ్యక్తికి బహువచనం శక్తి" అని నిర్వచించాడు. సామూహిక చైతన్యానికి ప్రతీకగా శ్రీశ్రీ ఈ గేయంలో 'నేను' అని ప్రయోగించాడు. సమిధ, ఆహుతి అనే పదాలను, సంప్రదాయ అర్థంలో కాక, ఉన్నతమైన ఆశయం కోసం తనను తాను సమర్పించుకోవడంగా, స్వార్థం లేకుండా అంకితమైపోవడంగా అర్థం చేసుకోవాలి.

'జయభేరి' అనే ఈ కవిత 'మహాప్రస్థానం' అనే శ్రీశ్రీ కవితా సంపుటి నుండి గ్రహింపబడింది.

## పాఠ్యభాగ సారాంశం

ప్రపంచమంతా అగ్నిలా మండుతూ ఉంటే నేను కూడా ఒక సమిధనై ఆహుతి అయ్యాను. లోకాలను సృష్టించేటప్పుడు నేను కూడా ఒక నీటి బిందువును విడిచాను. లోకం ఘోషిస్తూ ఉంటే నేను కూడా గొంతెత్తి పెద్దగా అరిచాను.

ఎండాకాలంలో మండుతున్న ఎండలకు గబ్బిలం లాగా కాగిపోయాను. వానాకాలంలో ఎడతెగకుండా వర్షం పడుతూ ఉంటే నేను నిలువునా నీరుగా మారిపోయాను. శీతాకాలం కోత పెడితే చైతన్యం కోల్పోయి ఆకలితో అలమటించాను.

నేను ఒక్కడినే ఆగిపోతే వేడిగాలులు, వాన మబ్బులు, మంచు బిందువులు భూమి లేకుండా పోతాయి. ఆకాశంలో చుక్కలు రాలిపోతాయి. నెత్తురు కక్కుకుంటూ పేలిపోతాయి. పగళ్ళు పగిలిపోయి, రాత్రిళ్ళు కుంచించుకుపోయి. మహాప్రళయం లోకమంతా ఆక్రమిస్తుంది. నేనొక్కడినే భూమినంతా ఆక్రమిస్తాను. నేను చేసే 'కుహూ' అనే శబ్దపు తుంపర లోకమంతా వ్యాపిస్తుంది.

ప్రపంచమనే తామర పువ్వుకు నేను ఒక తెల్లరేకు అవుతాను. ప్రపంచమనే వీణకు గాయకుడినై సప్తస్వరాలు పలికిస్తాను. లోకమనే భవనం మీద జెండా ఎగురవేస్తాను. ఈ విధంగా 'జయభేరి'లో తన భావాలను వ్యక్తీకరిరాఊ.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. 'జయభేరి' కవితలో శ్రీశ్రీ చెప్పిన అంశాలేవి?**

**(లేదా)**

**శ్రీశ్రీ మ్రోగించిన 'జయభేరి' లోని విప్లవ శంఖారావాన్ని తెలపండి?**

**(లేదా)**

**'జయభేరి' కవితలోని ప్రగతిశీల భావాలను తెలపండి?**

**జవాబు :**

శ్రీశ్రీ శ్రామిక లోకపు సౌభాగ్యం కోసం, కార్మిక లోకపు కళ్యాణం కోసం కలం పట్టిన మహాకవి. మానవతా హృదయంతో రచనలు చేసిన మానవతా వాది. ఆయన కవిత్వంలో ఆవేశం, చైతన్యం కనిపిస్తుంది. ఉన్నతమైన

ఆశయం కోసం తనను తాను సమర్పించుకుంటానని, సమాజసేవకు అంకితమైన పోయి కొత్త లోకాన్ని సృష్టిస్తానని శ్రీశ్రీ ' ఈ కవిత ద్వారా తెలియజేశాడు.

"ప్రపంచం అగ్నిలా మండుతూ ఉంటే నేను కూడా ఒక సమిధనై ఆ అగ్నిలో ఆహుతి అవుతాను. లోకాలను సృష్టించేటప్పుడు నేను కూడా ఒక కన్నీటి చుక్కను విడుస్తాను. లోకం ఘోషిస్తూ ఉంటే నేను కూడా వెర్రిగొంతుకతో పెద్దగా అరుస్తాను" అంటాడు. అనగా నేను కూడా లోకంలో జరిగే విప్లవంలో భాగం అవుతానంటూ కవి అంటాడు. అనగా నేను కూడా లోకంలో జరిగే విప్లవంలో భాగం అవుతానంటూ కవి అంటాడు. ఆ విప్లవానికి ఆహుతి అవుతాను. వెర్రిగొంతుకతో అమస్తాను' అని తెలియజేస్తాడు.

అందరిలాగే తాను కూడా సమాజంలో బాధలు అనుభవించానని కవి ఈ విధంగా చెప్తాడు "ఎండాకాలంలో మండిపోయే ఎండలకు గబ్బిలంలా కాగిపోయాను. వానాకాలంలో ఎడతెగని వానకు నిలువునా నీరై పోయాను. శీతాకాలం కోతపెడితే చైతన్యం కోల్పోయాను. ఆకలితో అలమటించాను" ఇంతగా తాను ప్రతీకాలంలోనూ బాధ పడినా, తన గురించి తాను ఆలోచించలేదని, ఎవరూ తనకు సాయం అందించలేదని కవి వేదన పొందాడు.

తాను ఒక్కడు కాలానికి ఎదురు తిరిగి నిల్చినా లోకంలో ఎన్నో మార్పులు జరుగుతాయని కవి చెప్పాడు. " నేను ఆగిపోతే వేడి గాలులు, వాన మబ్బులు, మంచు బిందువుల భూమి మీద ఉండవు. ఆకాశంలోని రంగు రంగుల చుక్కలు రాలిపోతాయి. నెత్తురు కక్కుకుంటూ పేలిపోతాయి. పగళ్ళు పగిలి పోతాయి. రాత్రిళ్ళు కృశించి మహాప్రళయం వస్తుంది. నేనొక్కడినే భూమి నిండా నిండిపోతాను. నేను చేసే కుహూరావాలు లోకమంతా జల్లులుగా కురిసే ముహూర్తం వస్తుంది" అనగా విప్లవం తర్వాత కొత్త లోకం ఉదయిస్తుందని, ఆ లోకలంలో కష్టాలు, కన్నీళ్ళు ఉండవని కవి భావిస్తాడు. కొత్తలోకం సృష్టికి తాను ఎలా మారతాడో కవి ఈ విధంగా తెలియజేస్తాడు.

కవి "ప్రపంచమనే తామరపూవులో నేను తెల్లనిరేకుగా ఉదయిస్తాను. ప్రపంచమనే వీణకు గాయకుడిగా సప్తస్వరాలను పలికిస్తాను లోకమనే భవనం మీద జెండాను ఔతాను" అంటాడు.

శ్రీశ్రీ అణగారిపోయిన వారందరు విప్లవాగ్నిలో భాగస్వాములై సామ్యవాదంతో కూడిన నూతన లోకాన్ని సృష్టించాలని, ఆ కొత్తలోకంలో కష్టాలు మరిచి ఆనందం పొందాలని భావించాడు.

ఈ జయభేరి కవిత శ్రీశ్రీ లక్ష్యానికి అనుగుణంగా ఒక మార్చ్‌ఫాస్ట్ గీతంగా, ఆవేశపూరితంగా ఉంటుంది. 'నేను సైతం' అనే పునరుక్తి చదివేవారికి ఆవేశాన్ని కలిగిస్తుంది. ఈ గీతంలో " నేను" అంటే వ్యక్తిగా కాక, సమాజపరంగా కనిపించే సంకేతం, సామూహిక చైతన్యానికి ప్రతీక. ఈ గీతంలో సమిధ, ఆహుతి అనే పదాలను ఆత్మత్యాగాలుగా భావించాలి.

ఈ విధంగా 'మహాప్రస్థానం' లోని 'జయభేరి' కవిత శ్రీశ్రీ యొక్క ఉత్తమమైన భావాలను సంపూర్ణంగా వ్యక్తం చేస్తుంది.

Rahul Publications

## సందర్భ సహిత వ్యాఖ్యలు

**1. సమిధనొక్కటి ఆహుతిచ్చాను**

**(లేదా)**

**అశ్రు వొక్కటి ధార పోశాను**

**(లేదా)**

**వెర్రి గొంతుక నిచ్చి మ్రోశాను.**

**కవి పరిచయం :** ఈ వాక్యము మహాకవి శ్రీశ్రీ రచించిన 'మహాప్రస్థానము' లోని జయభేరి అనే పాఠ్యాంశములోనిది.

**సందర్భం :** శ్రీశ్రీ జయభేరి గేయాన్ని రచిస్తూ విప్లవంలో తనవంతు కర్తవ్యాన్ని ఏ విధంగా నిర్వహిస్తూ, భాగస్వామిని అవుతానో అని తెలిపే సందర్భము లోనిది.

**వ్యాఖ్య :** ప్రపంచమంతా విప్లవాగ్నితో రగిలిపోతూ ఉంటే నేను సమిధలా మారి అగ్నికి ఆహుతి అయ్యాను. లోకాలు సృష్టిస్తున్నపుడు నా వంతుగా కన్నీటి చుక్కను విడిచిపెడతాను. లోకాలన్నీ విప్లవాలతో ఘోషిస్తూ ఉంటే పెద్ద గొంతుతో అరిచాను. లోకంలో జరుగుతున్న పరిణామాలకి, ఎండలకి గబ్బిలంగా కాలిపోయాను. వర్షంలో నీటిలా మారి శీతాకాలంలో చైతన్యం కోల్పోయి ఆకలితో కేకలు వేసాను.

**2. తెల్లరేకై పల్లవిస్తాను.**

**(లేదా)**

**తంత్రినై మూర్ఛనలు పోతాను.**

**(లేదా)**

**బావుటానై పైకి లేస్తాను.**

**కవి పరిచయం :** ఈ వాక్యము మహాకవి శ్రీశ్రీ రచించిన 'మహాప్రస్థానము' లోని జయభేరి అనే పాఠ్యాంశములోనిది.

**సందర్భం :** విప్లవం పూర్తి అయిన తర్వాత మీ కోసం కొత్తలోకం సృష్టిస్తాను. ఆ లోకంలో మీ కోసం నేను ఏ విధంగా మారిపోతానో అనే విషయాన్ని తెలియచేసే సందర్భము లోనిది.

**వ్యాఖ్య :** విప్లవం పూర్తి అయిన తర్వాత కొత్తలోకం ఏర్పాటు అవుతుంది. ఆ లోకంలో కష్టాలు, కన్నీళ్ళు ఉండవు. అలాంటి లోకం కోసం నేను ప్రపంచమనే తామర (కమలం)

పువ్వులో తెల్లని రేకువలె ఉదయిస్తాను. ప్రపంచమనే వీణకు సప్తస్వరాల తంత్రిని అమర్చి గాయకుడిగా కొత్త రాగాలను ఆలాపిస్తాను. లోకం అనే భవనం మీద జెండానై పైకి లేస్థాను అని శ్రీశ్రీ తెలియజేశాడు.

**3. నెత్తురు కక్కుకుంటూ పేలిపోతాయి.**

**కవి పరిచయం :** ఈ వాక్యము మహాకవి శ్రీశ్రీ రచించిన 'మహాప్రస్థానము' లోని జయభేరి అనే పాఠ్యాంశములోనిది.

**సందర్భం :** ప్రపంచమంతా విప్లవం వచ్చినపుడు నేనొక్కడినే నిలిచి పోరాడితే ఎలా ఉంటుందో అని తెలిపే సందర్భములోనిది.

**వ్యాఖ్య :** విప్లవం తరువాత నేనొక్కడినే ఆగిపోతే ఇక్కడ వేడిగాలులు, వాన మబ్బులు, మంచు బిందువులు కనిపించకుండా పోతాయి. ఆకాశంలో మెరుస్తున్న నక్షత్రాలు నెత్తురు కక్కుతూ రాలిపేలి పోతాయి. ప్రపంచంలో విప్లవం వచ్చిన తరువాత లోకమంతా మారిపోతుంది. కొత్తలోకం మన కోసం ఏర్పడుతుందని శ్రీశ్రీ భావం.

## వ్యాకరణము

**సంధులు :**

**1. పుంప్వాదేశ దేశసంధి :**

**సూత్రము :** కర్మధారయంల యందు 'ము' వర్ణమునకు 'పుంపు' లగును

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | అబ్జము | + | తెల్లరేకు | = | అబ్జపు తెల్లరేకు |
| 2. | భవనము | + | బావుటా | = | భవనపుబావుటా |

**2. సవర్ణ దీర్ఘ సంధి :**

**సూత్రము :** అ, ఇ, ఉ, ఋ లకు సవర్ణములయిన అచ్చులు పరమైనపుడు ధీర్ఘము ఏకాదేశమగును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | ప్రపంచం | + | అగ్ని | = | ప్రపంచాగ్ని |
| 2. | ప్రపంచం | + | అబ్జము | = | ప్రపంచాబ్జము |

**3. ఉత్వ సంధి :**

**సూత్రము :** ఉత్తునకు అచ్చుపరమైనపుడు సంధి అవుతుంది.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | భగ్నము | + | అవుతాయి | = | భగ్నమౌతాయి |
| 2. | పగుళ్ళు | + | అన్నీ | = | పగుళ్ళన్నీ |
| 3. | నేను | + | ఒక్కన్ని | = | నేనొక్కన్ని |
| 4. | కేకలు | + | వేసి | = | కేకలేసి |

## సమాసములు

**1. రూపక సమాసం :**

| | సమాసపదము | | విగ్రహవాక్యము |
|---|---|---|---|
| 1. | ప్రపంచాగ్ని | – | ప్రపంచమనెడి అగ్ని |
| 2. | రుతశీకరాలు | – | రుతమనెడి శీకరాలు |
| 3. | భువన భవనము | – | భువనమనెడి భవనం |
| 4. | విశ్వవీణ | – | విశ్వమనెడి వీణ |

**2. సంభావనాపూర్వపద కర్మదారయ సమాసం :**

| | | | |
|---|---|---|---|
| 1. | శీతాకాలం | – | శీత అనే పేరుగల కాలం |
| 2. | ఎండాకాలం | – | ఎండ అనే పేరు గల కాలం |

**3. విశేషణ పూర్వపద కర్మదారయ సమాసం :**

| | | | |
|---|---|---|---|
| 1. | తెల్లరేకు | – | తెల్లనైన రేకు |
| 2. | చంద్రగాడ్పులు | – | చంద్రమైన గాడ్పులు |
| 3. | మహాప్రళయం | – | గొప్పదైన ప్రళయం |

**4. షష్ఠీ తత్పురుష సమాసము :**

| | | | |
|---|---|---|---|
| 1. | మంచు సొనలు | – | మంచు యొక్క సొనలు |
| 2. | భువన ఘోష | – | భువనము యొక్క ఘోష |
| 3. | విశ్వ సృష్టి | – | విశ్వము యొక్క సృష్టి |

Rahul Publications

# బహులైచ్ఛిక ప్రశ్నలు

1. కవిత్వమొక తీరని దాహం" ! గా బ్రతికిన కవి ఎవరు? (ఆ)

   (అ) ఆరుద్ర (ఆ) శ్రీశ్రీ

   (ఇ) ఆత్రేయ్య (ఈ) దాశరధి

2. 'జయభేరి' కవితను శ్రీశ్రీ ఏ సం॥లో రచించినారు. (ఈ)

   (అ) 1930 (ఆ) 1932

   (ఇ) 1931 (ఈ) 1933

3. శ్రీశ్రీని సాహితీ రంగం ఎలా గుర్తించింది? (ఇ)

   (అ) మనసు కవి (ఆ) ఆత్మకవి

   (ఇ) అభ్యుదయ కవి (ఈ) ప్రకృతి కవి

4. 'చరమ రాత్రి' ఏ సాహితీ ప్రక్రియకు చెందింది ? (ఇ)

   (అ) కథ (ఆ) కథానిక

   (ఇ) కథా సంపుటి (ఈ) పద్యసంకలనము

5. శ్రీశ్రీ పొందిన అంతర్జాతీయ పురస్కారమేది ? (ఇ)

   (అ) భారతరత్న (ఆ) మెగసేసే

   (ఇ) సోవియట్ లాండ్ – నెహ్రూ (ఈ) ఏదీకాదు

Rahul Publications

# ఖాళీలను పూరించండి

1. జయభేరి అనే పాఠ్యభాగాన్ని ________ రచించారు.
2. శ్రీశ్రీ గారి ఆత్మకధ పేరు ________
3. ________ అనే పద్య కావ్యాన్ని శ్రీశ్రీ విద్యార్థి దశలో రాశాడు.
4. నేను సైతం ప్రపంచాగ్నికి ________ నొక్కటి ధారపోస్తానని శ్రీశ్రీ అన్నాడు.
5. విప్లవము తరువాత ________ ఏర్పడునని శ్రీశ్రీ భావించాడు.

**సమాధానాలు**

1) శ్రీశ్రీ
2) అనంతం
3) ప్రభవ
4) సమిధ
5) కొత్తలోకం

Rahul Publications

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. ఏసి నీ గేయానికి జాతీయ ఉత్తమ గీత రచయితగా శ్రీశ్రీకి అవార్డు లభించింది?**

**జవాబు:**

అల్లూరి సీతారామరాజు చిత్రంలోని "తెలుగువీర లేవరా" అనే పాటకు శ్రీశ్రీ కి జాతీయ ఉత్తమ గేయ రచయితగా అవార్డు లభించింది.

---

**2. జయభేరి పాఠ్యాంశం దేని నుండి గ్రహింపబడినది?**

**జవాబు:**

జయభేరి పాఠ్యాంశం 'మహాపస్తానం' నుండి గ్రహింపబడినది.

---

**3. శ్రీశ్రీ విద్యార్థి దశలో రచించిన పద్యకావ్యమేది?**

**జవాబు:**

శ్రీశ్రీ తన విద్యార్థి దశలో ఉండగా "ప్రభవ" అనే పద్యకావ్యాన్ని రచించాడు.

---

**4. నిరసం అనగా నేమి?**

**జవాబు:**

విప్లవ రచయితల సంఘం – విరసంకు విస్తృత రూపం

---

**5. శ్రీశ్రీ అనగానే ఎక్కువగా గుర్తుకొచ్చే రచన.**

**జవాబు:**

శ్రీశ్రీ అనగానే మనకు "మహాప్రస్థానము" గుర్తుకొస్తుంది.

Rahul Publications

# యూనిట్-3

## ఉపవాచకం
## రుద్రమ దేవి (నవల)

### రుద్రమ దేవి

**కవిపరిచయం**

తెలంగాణా వైతాళికులుగా ఎంతో గర్వంగా ఒద్దిరాజు సోదరులను పేర్కొనవచ్చు. ఒద్దిరాజు సోదరులు వరంగల్ జిల్లాకే సముద్రం మండలంలోని ఇనుగుర్తి అనే గ్రామంలో జన్మించారు. వీరిలో పెద్దవాడు సీతారామచంద్ర రావు. చిన్నవాడు రాఘవ రంగారావు. సీతారామచంద్ర రామశర్మ 2 ఏప్రిల్ 1887 లో జన్మించాడు. తల్లిదండ్రులు రంగనాయకమ్మ వెంకటరామారావు. ఒద్దిరాజు సోదరాలు తెలుగు సాహిత్య, సాంస్కృతిక వికాసంలో గొప్ప పాత్ర పోషించారు.

వీరిరువురు బహుముఖ ప్రజ్ఞాశాలురు. సంస్కృతం, తెలుగు ఆంగ్లం, ఉర్దూ, తమిళ, బెంగాలీ భాషల్లో పాండిత్యాన్ని నిఘంటువుల ద్వారా సాధించారు. తెలుగులో వీరు చేపట్టని ప్రక్రియ లేదు.

ఎలాంటి వసతి, సౌకర్యాలు లేని ఇనుగుర్తి గ్రామం నుండి 1922 నుండి 1927 వరకు ' తెలుగు' పత్రిక నడిపించారు'. విజ్ఞాన ప్రచారిణీ గ్రంథమాల'ను స్థాపించారు. విద్య, వైద్యం, శాస్త్ర, సాంకేతిక రంగాల్లోనూ పరిజ్ఞానాన్ని సాధించారు. తమ ప్రాంతంలో ఎన్నో కొత్త వస్తువులను పరిచయం చేశారు.

రచనా వ్యాసంగానికి సంబంధించి వీరిద్దరు కలిసి, మరియు విడివిడిగా అనేక నవలలు, నాటకాలు, పద్యకృతులు, మహాకావ్యాలు, ఖండకావ్యాలు, గేయాలు, శాస్త్ర గ్రంథాలు, నవీన విజ్ఞానగ్రంథాలు, సంస్కృత, ద్రావిడ అనువాదాలు రచించారు.

సీతారామచంద్రరావు రుద్రమదేవి, శౌర్యశక్తి, వరాహముద్ర, బ్రాహ్మణ సాహసము అనే నవలలు రచించాడు. రుద్రమదేవి నవలను 1918లో రచించాడు. గ్రాంథిక భాషలో ఉన్న ఈ నవలలు ఎంతో ప్రజాదరణ పొందింది. ద్వితీయ ముద్రణను కూడా సాధించింది.

తెలుగు సాహిత్య, సామాజిక రంగంలో గొప్ప స్ఫూర్తినందించిన సీతారామచంద్రరావు 1956 జనవరి 28న స్వర్గస్తులయ్యారు.



Rahul Publications

## రుద్రమదేవి నవలా నేపథ్యం

ఆంధ్రదేశాన్ని పరిపాలించిన రాజవంశాల్లో కాకతీయ వంశం మిక్కిలి ప్రసిద్ధి చెందింది.'ఓరుగల్లు' ను రాజధానిగా చేసుకొని ఆంధ్రదేశాన్ని పరిపాలించింది. కాకతీయ ప్రభువులలో గణపతిదేవుడు ప్రసిద్ధి చెందినవాడు. అతడికి మగ సంతానము లేదు. అతని తర్వాత ఆయన కుమార్తె "రుద్రమదేవి" రాణి అయ్యింది. స్త్రీని ప్రభువుగా అంగీకరించని సామంతులు ఎదురు తిరిగి, పరాయి రాజులు కాకతీయ సామ్రాజ్యాన్ని ఆక్రమించుకోవడానికి ఎన్నో కుట్రలు, కుతంత్రాలు పన్నారు. ఎన్నో యుద్ధాలు చేశారు. రుద్రమదేవి తన శక్తి సామర్థ్యాలతో దక్షతతో వాటినన్నింటినీ కాపాడకుమే కాక, స్త్రీ జాతికే వన్నె తెచ్చిన వీరవనిత. ఆమె పరాక్రమాన్ని జీవిత విశేషాలను వర్ణించబడిన చారిత్రాత్మక నవల "రుద్రమదేవి"

## సారాంశము

'రుద్రమదేవి' ఒక చారిత్రక నవల. ఒద్దిరాజు సీతారామ చంద్రరావు గారు. ఈ నవలను గ్రాంధిక భాషలో రచించాడు. ఈ నవల ప్రారంభము ఒక ముగ్గురు అజ్ఞాత వ్యక్తుల సంభాషణలతో జరుగుతుంది. నేరుగా రుద్రమదేవి జీవిత విశేషాలను గాని, పరిపాలకు గూర్చి గాని తెలపకుండా కథా కథనంలో ఒక బలమైన ఆసక్తి రేకించాడు రచయిత ఒద్దిరాజు రామచంద్రరావు గారు.

గణపతి దేవుడు పరిపాలన కాలంలో సామంతులు స్వతంత్రులు కావాలని, వారసుడు లేని కారణంగా కాకతీయ సామ్రాజ్యాన్ని కబళించేందుకు దేవగిరి రాజయిన మహదేవుడు, ధర్మవర్ధినుడు, హరిహర దేవుడు, మురారి దేవుడు ముగ్గురు ఏకమై 'కమల' అనే మహిళను రుద్రమదేవి వద్ద చెలికత్తెగా పంపించి ఆమె కదలికలను ఎప్పటికప్పుడు తెల్సుకొంటూ, ఆమెను బంధించేందుకు అనేక కుట్రలు పన్నుతూ ఉంటారు. చివరగా రుద్రమదేవిని మొగిలిచెర్ల వద్ద బంధించే ప్రయత్నం చేస్తే మంత్రి శివదేవయ్య చతురతతో, గోన గన్నారెడ్డి సహకారంతో శత్రువుల కుట్రలను భగ్నం చేసి, వ్యతిరేకులను ఒక రాత్రి యుద్ధంలో సంహరించి, కనులను దేశ బహిష్కారము చేస్తుంది. రుద్రమదేవి ఈ కథనంలో ఎన్నో ఆసక్తికర మలుపులతో ఎంతో హృద్యంగా వర్ణించబడిన నవల 'రుద్రమదేవి'.

Rahul Publications

## వ్యాసరూప ప్రశ్నలు

**1. 'రుద్రమదేవి' పౌరుషాన్ని తెలుపుము?**

**లేదా**

**రుద్రమదేవి గుణశీలములను తెలపండి?**

**లేదా**

**రుద్రమదేవి మహదేవ రాజు పరాజితుల్ని చేసిన విధమెట్టిది?**

లేదా

**రుద్రమదేవి వీరత్వాన్ని, యుద్ధ నైపుణ్యాన్ని వివరించండి?**

**జవాబు :**

'రుద్రమదేవి' కాకతీయ వంశానికి చెందిన రాజు గణపతి దేవుని కుమార్తె. మంత్రి శివదేవయ్య రాజకీయ వ్యూహాల సహాయంతో రాజ్యాధికారాన్ని సాధించింది. ఓరుగల్లును రాజధానిగా చేసుకొని మహారాణి పట్టాభిషిక్తురాలయింది. పరిపాలనలో తండ్రి తగిన తనయగా నిలిచి శత్రువులను ఎదుర్కొనుటలో, ప్రజలకు సుపరిపాలన అందించుటలో ఆమెకు ఆమెపాటి. న్యాయాన్ని కాపాడడంలో, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, ప్రజలను కన్న బిడ్డలవలె చూసుకోవడం, శత్రువులను నిర్దాక్షిణ్యంగా అణిచి వేయడం, రాజకీయ చతురతలో అందెవేసిన చెయ్యి రుద్రమదేవికి మగ సంతానం లేదు. ముమ్మడమ్మ, రుయ్యమ్మ అనే ఇద్దరూ కూతుర్లు. ముమ్మడమ్మను చాళుక్య వంశానికి చెందిన వీరభద్రరాజుకు, రుయ్యమ్మను ఇందలూరి అన్నమ దేవరాజుకు ఇచ్చి పెళ్ళి చేసింది. అల్లుళ్ళిద్దర్నీ తన రాజ్యంలోనే ఉంచుకొని వారికి సముచిత పదవులనిచ్చింది. తన కూతుళ్ళకు కూడా మగ సంతానం లేదనే బెంగ రుద్రమను వేధిస్తూ ఉండేది.

కాకతీయ సామ్రాజ్యానికి, పొరుగు రాజ్యమైన దేవగిరి యాదవ వంశానికి చెందిన మహదేవరాజు పరిపాలించేవాడు. అతడు మహావీరుడు, సంగీత, న్యాయశాస్త్రాల్లో ప్రావీణ్యుడు. ఇతర అనేక రాజ్యాలను జయించి చక్రవర్తి బిరుదు పొందాడు. ఎలాగైనా కాకతీయ సామ్రాజ్యాన్ని జయించాలని పట్టుదలతో ఉన్నాడు. ఒక స్త్రీ ఓరుగల్లును పరిపాలించడం అసూయకు కారణం అయ్యింది. రుద్రమ దేవిని జయించి దక్షిణాపథాన్నంతా తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని భావించాడు.

కాబట్టి రుద్రమదేవిని యుద్ధంలో జయించడం అసాధ్యం అని తెల్సుకొని, కుట్రలు, కుతంత్రాలు, మోసం ద్వారా రుద్రమను బంధించాలని, కాకతీయులకు శత్రువులైన ధర్మవర్ధనుడు, హరిహర మురారి దేవుళ్ళను చేరదీసి ఒక పన్నాగం పన్ని, వాక్చాతుర్యం గల 'కమల' అనే మహిళను 'మదన మంజరి' అనే పేరుతో రుద్రమదేవి కొలువులోకి పంపిస్తాడు.

కమల, మదన మంజరి అనే పేరుతో రుద్రమదేవి అంతఃపురానికి వచ్చి, మీ తల్లిగారి వద్ద, దాసిగా పని చేసిందని , ఆమె ఇపుడు అనారోగ్యముతో చనిపోయిందని, నాకు భర్తలేదని, ఏ ఆధారమూ లేదని, మా అమ్మ చనిపోతూ కోరిన చివరకోరిక ప్రకారం మీ వద్ద కొలువు చెయ్యడానికి వచ్చానని మాయమాటలు చెపుతుంది. ఆమెను పరీక్షించడానికి రుద్రమ రెండు మూడు ప్రశ్నలు అడిగింది. వాటికి కమల నేర్పుగా సమాధానాలు ఇచ్చి రుద్రమను మెప్పించి, అంతఃపురంలో చేరింది. ఆపదలో ఉన్నవాళ్ళను, కష్టాల్లో ఉన్న వాళ్ళను ఆదరించడం, ఆదుకోవడం, దయాగుణాన్ని కలిగి ఉండడం రుద్రమ దేవికి చిన్నతనం నుండి ఉన్న గుణం. అందుకే కమల చేసే మోసాన్ని గ్రహించక 'మదన మంజరని (గా) చేరదీసింది.

అంతరంగిక పరిచారికగా అత్యంత భక్తి శ్రద్ధలతో రుద్రమదేవికి నమ్మకంగా పనిచేసేది మదన మంజరి తక్కువ సమయంలోనే తన సేవల ద్వారా, మాయ మాటల ద్వారా రుద్రమకు ఇష్టసఖిగా మారింది. తీరిక వేళల్లో రుద్రమకు విచిత్ర కథలు చెప్పి ఆనందాన్ని కలిగించేది.

రుద్రమదేవి బలహీనతలను ఆసరా చేసుకొని రుద్రమలో మగ సంతానం కలగాలనే ఆలోచనను రేకెత్తిచింది. దానికై నోములు, వ్రతాలు, దానధర్మాలు చేయించింది. వడ్డేపల్లిలోని బుద్ధగణపతి దేవాలయానికి రుద్రమదేవి, ఆమె ఇద్దరు కూతుళ్ళను తీసుకెళ్ళింది. అక్కడ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి బ్రాహ్మణులకు దానధర్మాలు చేయించింది. అదే సమయంలో ధర్మవర్ధనుడు బ్రాహ్మణ వేషంలో అక్కడికి వచ్చి పూనకం వచ్చినట్లు నటించి మగ సంతానము గూర్చి ఏవో మాటలు చెప్పడానికి ప్రయత్నించాడు. కాని రుద్రమ దేవి యుక్తాయుక విచక్షణ కలదని, పరిస్థితులకు అనుగుణంగా అర్థము చేసుకొని అందుకు అను గుణంగా నడచుకొనే సమర్థురాలని గ్రహిస్తాడు. తదుపరి జరిగిన సంభాషణల్లో తన తియ్యని మాటలతో, వాక్చాతుర్యంతో రుద్రమకు పూర్తి నమ్మకం కలిగేలా ప్రవర్తిస్తుంది మదన మంజరి.

ధర్మవర్ధనుడు చెప్పినట్లు మగ సంతానము కలగాలంటే మొగిలిచెర్లలోని ఏకవీరదేవికి పూజలు చెయ్యడానికి కూతుర్లతో సహ రుద్రమ వెళ్ళింది. తను చుట్టూ నిరంతరం సైనికుల కాపలా ఉన్న తనను బంధించడానికి, హరిహర, మురారి, మహాదేవరాజులు కుట్ర పన్నుతున్నారన్న విషయాన్ని సరిగా అంచనా వెయ్యలేకపోయింది. బహుశా ఏకవీరదేవిపై మనసు లగ్నం చేయడం వల్ల శత్రువుల కదలికలను పసిగట్ట లేకపోయింది.

రుద్రమదేవి వెనుక ఏదోకుట్ర జరుగుతుందని అనుమానించిన గోన గన్నారెడ్డి, రుద్రమకు తెలియకుండా, తన వెనకాలే మొగిలిచెర్లకు వస్తాడు. ప్రమాదాన్ని పసిగట్టి గోన గన్నారెడ్డి రుద్రమ విశ్రాంతి తీసుకొనే ఇంటి నుండి బయట అడవికి చేరుకొనేందుకు రహస్యంగా ఒక సొరంగాన్ని తవ్వించి, రుద్రమకు విషయం తెలిపి, రుద్రమను, ఆమె కూతుళ్ళను అక్కడి నుండి సురక్షిత ప్రాంతానికి తరలించి రక్షిస్తాడు.

మంత్రి శివదేవయ్య ఆదేశానుసారం సైన్యం మహదేవరాజు సైన్యాన్ని ఎదిరించి, హరిహర, మురారిదేవుళ్ళను చంపివేస్తారు.

రుద్రమ, మహదేవరాజు కుట్రపన్ని తనను బంధించడానికి ప్రయత్నం చేశాడని, దానికి కమలను మదన మంజరిగా తన వద్దకు పంపాడని తెల్సుకొని, మదన మంజరిని దేశ బహిస్కారం చేస్తూ, ఆడదానిలా గాజులు తొడుక్కొని తనని ఎదుర్కొలేక ఒక ఆడదాన్ని పంపిస్తావా! ఛీ, సిగ్గులేని వాడా ! నీచమైన పనులు చెయ్యకని సందేశం పంపిస్తుంది. ఈ అవమానాన్ని భరించలేక మహదేవరాజు కాకతీయ సామ్రాజ్యంపై యుద్ధం ప్రకటిస్తాడు.

మహదేవరాజు ఎలాగైనా యుద్ధానికి వస్తాడని ముందుగానే ఊహించి, దుర్భేద్యమైన కోటలుగా తీర్చిదిద్దింది. కోటగోడల నిర్మాణాలు చేయించింది. మహదేవరాజు మూడు లక్షల సైన్యంతో ఓరుగల్లుపైకి దండెత్తి వచ్చాడు. వారిని తగిన విధంగా ఎదుర్కొనేలా రాజ్యంలోని యుద్ధ వీరులందర్ని తయారు చేసి ప్రోత్సహించింది. అవసరమైన

సమయంలో సైనికుల్లో ఉత్సాహాన్ని నింపుతూ మహదేవరాజుపై పోరాటం చేసింది. ఈ యుద్ధంలో మహదేవరాజు సైనికులెందరో మరణించారు. 15వ రోజు రుద్రమదేవి స్వయంగా యుద్ధానికి వచ్చింది. ఆమె యుద్ధ పరాక్రమం వల్ల ఎందరో శత్రు సైనికులు నేలకొరిగారు. చివరకు మహదేవరాజు యుద్ధానికి వచ్చాడు అపుడు యుద్ధంలో కాకతీయ సైనికులెందరో మరణించారు. ఆయుద్ధంలో కాకతీయవీరుడు గుండ దండాదీశ్వరుడు మూర్ఛపోయాడు. తను మూర్ఛ నుండి తీరుకొన్నాక మహదేవుడు యుద్ధం చేద్దామనుకొన్నాడు. కాని అప్పటికే తనసైన్యం పారిపోతున్నట్లు గ్రహించి తనూ యుద్ధ రంగం నుండి పారి పోయాడు.

రుద్రమదేవి, శత్రువులను తుదముట్టించే వరకు విశ్రమించేదికాదు. పారిపోయిన మహదేవరాజును వెంబడించి తెల్లారేసరికల్లా కాకతీయు సైన్యం అతనిని బంధించింది. చేసేదిలేక భోలేశ్వరున్నీ రాయబారిగా రుద్రమ వద్దకు పంపి సంధి ప్రయత్నం చేశాడు.

అపుడు రుద్రమ యుద్ధ నష్టం కింద ఐదుకోట్ల ధనం, యాభై ఏనుగులు, వంద గుర్రములు ఇచ్చి, సామంతుడిగా ఉండమని షరతు పెట్టింది. దానికి అంగీకరించి ప్రాణాలు నిలబెట్టుకొని దేవగిరికి చేరుకున్నాడు. మహదేవరాజు ఎవరినైతే సామంతరాజుగా చేసుకోవాలనుకున్నాడో వారికే తాను సామంత రాజుగా మారి చరిత్రలో నిలిచిపోయాడు.

రుద్రమ దేవి కోసం యుద్ధం చేయడం, ఆమె కోసం ప్రాణాలు అర్పించడం మా అదృష్టం అని ప్రజలు చెప్పడం ఆమెపై గల అభిమానాన్ని, ప్రేమని, భక్తిని తెలియచేస్తాయి. రుద్రమ అంటే కాకతీయ ప్రజలకు, ఉద్యోగులకు ఎనలేని గౌరవం ఆమెకై ప్రాణాలివ్వడానికి సిద్ధంగా ఉండేవారు. అందుకే రుద్రమ ఉద్యోగులను, ప్రజలను కన్న బిడ్డలవలె చూచుకొనేది. యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వీర సైనిక కుటుంబాలను ఆదుకొంది. గాయపడిన సైనికులకు దగ్గరుండి వైద్యం చేయించింది. కోట నుండి భోజనాలు తెప్పించి వారి ఆకలి తీర్చేది. యుద్ధ నష్టంలో పొందిన సొమ్ములో కొంత భాగం యుద్ధంలో పాల్గొన్న సైనికుల సంక్షేమం కోసం వాడింది. అందుకే దేశ చరిత్రలో రుద్రమ ది ఒక ప్రత్యేక స్థానం, గౌరవం పొందగలిగింది. ఆమె పాలనా దక్షత నేటి తరం నాయకులకు మార్గదర్శకం.

**2. మహదేవరాజు గురించి వ్రాయండి?**

**లేదా**

**రుద్రమ చేతిలో మహదేవరాజు ఓడిపోయిన విధము వ్రాయండి.**

**లేదా**

**దేవగిం రాజైన మహదేవ రాజు గురించి వ్రాయండి?**

**జవాబు :**

దేవగిరిని పాలిస్తున్న మహదేవరాజు యాదవ వంశస్థుడు అతడు కృష్ణ భూపాలుడి సోదరుడు. అతని మరణం తర్వాత దేవగిరి మహదేవ రాజు రాజయ్యాడు.

మహదేవరాజు అధిక విద్యావంతుడు. న్యాయశాస్త్రములో, సంగీతములో, జ్యోతిష్యశాస్త్రంలో మంచి ప్రవీణుడు, సంగీత రత్నాకరాన్ని నేర్చుకొన్నాడు.

మహదేవరాజు కొంకణ, ఆంధ్ర, ఘూర్జర దేశాలను జయించి, ఎందరో రాజులను సామంతులుగా చేసుకొన్నాడు. 'చక్రవర్తి' అనే బిరుదు పొందాడు. "యాస్తోరామ్య" అనే యజ్ఞాన్ని చేశాడు. మహదేవ రాజులో ఎన్నో మంచిగుణాలు ఉండేవి. కాని కాకతీయులను జయించి, వారిని సామంతులుగా చేసుకొని దక్షిణా పథాన్ని అంతా తన ఆధీనంలోకి తెచ్చుకోవాలనే అత్యాశ ఉండేది.

అప్పుడప్పుడూ తన సభలో ఈ విషయాన్ని ప్రస్థావించడం గమనించిన కొందరు సామంతులు, ఓరుగల్లుపై యుద్ధం తమకూ ఇష్టమేనని చెప్పారు. ఈ ఆలోచనలతో కాకతీయ రాజ్యాన్ని జయించాలనే కోరిక ఇంకా బలమైనదిగా మారి, దుర్మార్గమైన ఆలోచనలతో, గణపతిదేవుడు చేసిన సహాయాన్ని కూడా మరిచి కుట్ర పన్నడం మొదలు పెట్టాడు. కాకతీయుల శత్రువులైన ధర్మవర్ధనుడు, హరిహరదేవుడు, మురారిదేవుడు లాంటి వారిని చేరదీసి, రుద్రమ దేవిని బంధించుటకు పన్నాగాలు పన్నాడు.

మహదేవరాజుకు యుద్ధనీతి, రాజనీతి కుయుక్తులు బాగా తెలుసు. సామదాన భేద దండోపాయాల ద్వారా కార్యం సాధించాలనే ఆలోచన కలవాడు. రుద్రమదేవిని యుద్ధంలో ఎదుర్కొన్న లేదని తెలిసి మోసం ద్వారా బంధించాలని వాక్చాతుర్యంగల కమలను, ' మదన మంజరి' అనే పేరుతో రుద్రమ అంతః పురానికి పంపాడు. ఆమె నమ్మకంగా పనిచేస్తూ మహదేవుని వ్యూహాలు అమలు పరచేది. ఆమె మాయ మాటలను గ్రహించలేక రుద్రమ, తక్కువ సైన్యంతో వద్దేపల్లి రుద్ర గణపతి దేవాలయానికి, మొగిలిచెర్ల ఏకవీరదేవి ఆయానికి పూజలు చేయుటకు వెళ్ళింది. మహదేవుడు, మదన మంజరి చాక చక్యంతో రుద్రమను బంధించాలని చూశాడు. కాని గోన గన్నారెడ్డి కారణంగా తను పన్నిన వ్యూహాలు విఫలమయ్యాయి. తనను హతమార్చుటకు జరుగుతున్న కుట్రలను గుర్తించి రుద్రమ కమలను బంధించింది ఎదురుపడి యుద్ధం చేయలేక గాజులు తొడుకున్న ఆడదానిలా చాటు మాటు కుట్రలు పన్నే నీచ బుద్ధిని మానుకొమ్మని మహదేవరాజును హెచ్చరించింది. మదన మంజరిని దేశ బహిష్కారం చేస్తూ ఈ సందేశాన్ని మహదేవరాజుకు చేరేలా చేసింది.

విషయం తెల్సుకొన్న మహదేవరాజు ఓరుగల్లు పై ప్రత్యక్ష యుద్ధం ప్రకటించాడు. సుమారు మూడు లక్షల మంది సైనికులతో ఓరుగల్లుపై యుద్ధానికి వచ్చాడు. ఈ విషయాన్ని ముందే పసిగట్టిన రుద్రమ కోటలను పటిష్ఠపరిచింది. వీరులను యుద్ధ సన్నద్ధులను చేసింది. వారిలో ఉత్సాహం నింపింది. వారు మహదేవుని సైన్యాన్ని ఊచకోతకోశారు. చివరకు యుద్ధభూమి నుండి మహదేవుడు పారిపోయాడు. 15 వ రోజు రుద్రమ స్వయంగా పురుష వేశంలో యుద్ధం చేసి శత్రువులను చీల్చిచెండాడింది.

మహదేవరాజు యుద్ధంలో కాకతీయ వీరుడు గుండ దండాదీశ్వరుడితో యుద్ధం చేశాడు. అపుడు మహ దేవుడు మూర్ఛపోయాడు. కొంత సమయం తర్వాత మళ్ళీ మేల్కొని గుండ దండాదీశ్వరుణ్ణి వధించాడు. ఇది గమనించిన గుండదండాధీశ్వరుని సోదరులు మహదేవున్ని ఎదుర్కొన్నారు. మహదేవుడు మూర్ఛపోయాక కోటకి తీసుకెళ్ళాలనే ప్రయత్నం చేశారు. కాని మహదేవుని సైన్యం ఎదురు నిల్చి భీకర యుద్ధం చేశారు. అపుడు చాలా మంది కాకతీయ సైనికులు మరణించారు. మూర్ఛనుండి మేల్కొన్న మహదేవుడు తిరిగి యుద్ధం చేయాలనుకొన్నాడు కాని అప్పటికే కాకతీయ సైన్యం మహదేవుని సైన్యాన్ని భిన్నాభిన్నం చేశాడు. దీనితో ఆ సైన్యం పారిపోయింది. ఇది గమనించి పారిపోయి తలదాచుకోవాలనుకొన్నాడు కాని రుద్రమ సైనికులు వేటాడి, వెంటాడి బంధించారు.

మహదేవుడు చేసేదిలేక భోలేశ్వరున్ని రుద్రమ వద్దకు రాయబారిగా పంపి సంధి ప్రయత్నాలు చేశాడు. అప్పుడు రుద్రమ యుద్ధ నష్టం క్రింద ఐదుకోట్లు, యాభై ఏనుగులు వంద గుర్రములను ఇచ్చి సామంతుడిగా ఉండాలని షరతు విధించింది.

శత్రువుల్ని మోసంతో గెలవాలనుకొన్న, ధైర్యవంతుడు, విద్యావంతుడు, ఒక దుర్మార్గపు ఆలోచనల వల్ల ఎవరినైతే సామంతులు చేసుకోవాలనుకొన్నాడో వారికే తాను సామంతుడుగా మారవలసి వచ్చింది.

గణపతి దేవుడు తన తండ్రికి చేసిన సహాయాన్ని మరచి పోయి, వారినే మోసం చెయ్యాలని తలచినందుకు అందగాడైన మహదేవుడు నీచమైన ఆలోచనల వల్ల చరిత్రలో రుద్రమ దేవికి ప్రతి నాయకుడిగా మిగిలి పోయాడు

**3. సోమదేవుని వృత్తాంతాన్ని, రుద్రమకు మదన మంజరి ఎలా చెప్పిందో వ్రాసి, తదనంతర పరిణామాలను వ్రాయండి.**

**లేదా**

**సోమదేవుని కథను వివరించండి?**

**జవాబు:**

రుద్రమదేవి మనస్సులో తన కూతుళ్ళకు మగ సంతానం కలగడం లేదని బాధ ఉందని గ్రహించిన మదన మంజరి, రుద్రమ దేవి మనస్సుకు ఆనందం కలిగించుటకు, తన వ్యూహాన్ని అమలు పరచడం కోసం సోమదేవుని కథను చెప్పింది.

పూర్వం 'కందార' అనే పట్టణంను సోమదేవరాజు అనే రాజు పరిపాలించేవాడు. అతనికి దైవభక్తి, బ్రాహ్మణుల పట్ల భక్తి కలిగి ఉండేవాడు. రాజ్యాన్ని, ప్రజలను, సురక్షితంగా పాలించేవాడు తను ఆవుల మందల్ని పోషించేవాడు. వాటి మేత కోసం వాటిని గోదావరి నదీ తీరానికి పంపేవాడు.



Rahul Publications

ఆ రోజుల్లో ఉత్కల దేశాన్ని బల్లహుడు అనే రాజు కటక పురాన్ని రాజధానిగా చేసుకొని పరిపాలించేవాడు. సోమదేవుని ఆవుల మందలు గోదావరీ తీరానికి వచ్చాయని తెల్సుకొని, తన సైన్యాన్ని పంపి తీసుకెళ్ళే ప్రయత్నం చేశాడు. అడ్డు వచ్చిన గో సంరక్షకులను చంపించి వేశాడు. గోవులను కటకపురం వైపు మళ్ళించాడు. వారి చేతి నుండి తప్పించుకున్న గో సంరక్షకులు రాజ్యానికి వెళ్ళి సోమదేవునికి జరిగిన విషయం అంతా వివరించరు బల్లహుడిని ఓడించడానికి సోమదేవుడు కటకపురాన్నీ ముట్టడించాడు. ఆ యుద్ధంలో సోమదేవుడు ఓడిపోయి, తిరిగి 'కందార' పట్టణం చేరుకున్నాడు. సంవత్సరం తర్వాత తగిన సైన్యాన్ని సమీకరించుకొని తిరిగి కటకపురంపై దండెత్తాడు. ఈ సారి బల్లహుడి ఓడించి విజయం సాధించాడు. నాలుగు సంవత్సరాల పాటు వారి మధ్య యుద్ధాలు జరుగుతుండేవి. ఒక సారి సోమదేవుడు గెలిస్తే మరొక సారి బల్లహుడు గెలిచే వాడు. కొద్దిరోజుల తర్వాత సోమదేవుడు ఇక యుద్ధం చేయకూడదని నిశ్చయించుకొని, సంతానం కోసం పుత్రకామేష్టి యాగం చేశాడు. ఆ యాగ ఫలం వల్ల సోమదేవుడు భార్య సిరియాల దేవి గర్భవతి అయింది. అదే సమయంలో బల్లహుడు కందార పట్టణాన్ని ముట్టడించాడు. యుద్ధానికి వెళుతూ నేను గెలిస్తే సరి, ఓడిపోతే మాత్రం నీవు పారిపో అని భార్యకు చెప్పి యుద్ధానికి వెళుతాడు. యుద్ధంలో సోమదేవరాజు వీర మరణం పొందుతాడు. బల్లహోడు కాందార పట్టణాన్ని ఆక్రమించుకుంటాడు. సోమదేవరాజు చెప్పిన ప్రకారం సిరియాల దేవి పారిపోతుంది. ఆమె కోసం బల్లహుడు వెతికిస్తాడు. కాని ఆమె జాడ తెలియదు.

సిరియాలదేవి అనుమకొండను పరిపాలించే దేవరాజు వద్దకు చేరితలదాచుకుంటుంది. కాని బల్లహుడికి భయపడి ఆమెకు ఆశ్రమం ఇవ్వడానికి నిరాకరిస్తాడు. సిరియాల దేవి అనుమకొండలో ఉందని తెలిసి బల్లహుడు దండయాత్రకు వస్తాడు.

సిరియాలదేవి భయపడి అనుమకొండ నుండి వెళ్ళిపోతున్న సమయంలో యాదవ శర్మ అనే బ్రాహ్మణుడు ఆమెకు ఆశ్రమం కల్పించి తన ఇంట్లో ఉంచుకొని ఎలాంటి కష్టం రాకుండా చూసుకొంటుంటాడు.

దేవ రాజు చెప్పింది నమ్మని బల్లహుడు అనుమకొండలోని ప్రతి ఇల్లు వెతికిస్తాడు. యాదవశర్మ ఇంట్లో ఉన్నది సిరియాల దేవి అని చూసిన వారు బల్లహుడి చెపుతారు. ఈ లోగా అనుమకొండలోని బ్రాహ్మణులందరూ యాదవశర్మ ఇంట్లో ఉన్నది సిరియాలదేవి కాదని, యాదవశర్మ కూతురు లలిత అని చెప్తారు. అయినను అనుమానంతో బల్లహుడు ఆమెను తీసుకెళతాడు. అయితే లలితకు ఎలాంటి హాని చెయ్యనని శాసనం రాయించి తీసుకెళ్ళమని బ్రాహ్మణులు అడుగుతారు. మమ్మల్ని కాదని లలితకు హాని కలిగిస్తే మేమందరం అగ్నిలో దూకి ప్రాణత్యాగం చేస్తామని హెచ్చరిస్తారు. ఆమె లలిత అయినా, సిరియాలదేవి అయినా మాకేమీ అభ్యంతకం లేదు. ఆమెకు కలిగే బిడ్డను కందార పట్టణానికి రాజును చేసి మాకు సామంతులుగా ఉంచుకొంటామని బల్లహుడు తెల్పుతాడు.

బ్రాహ్మణస్త్రీని మీరు నేరుగా చూడరాదు కాబట్టి రేపు సింగేశ్వరాలయంలో మీకు అందరికీ భోజనాలు ఏర్పాటు చేస్తాము. ఆ సమయంలో మీరు ఆమెను చూసి నిర్ధారణ చేసుకోవచ్చు అని బ్రాహ్మణులు వెళుతారు.

మరుసటి రోజు, బ్రాహ్మణులు సిరియాల దేవిని 'లలిత' వలె అలంకరించి గుడి తీసుకెళుతారు. గర్భవతి అయిన స్త్రీ చేత అన్నం వడ్డింకోరాదు. కాబట్టి ఆమె చేతి గుండా, బెల్లం, నెయ్యి అందిస్తుంది. అపుడు బల్లహుడు ఆమెను చూసి తన అనుమానం నివృత్తి చేసుకొని తిరిగి తన రాజ్యానికి వెళ్ళిపోతాడు.

కొంత కాలానికి సిరియాలదేవి ఓ కుమారునికి జన్మనిస్తుంది. ఆ పిల్లవాడికి, తనుకు ఆశ్రయం ఇచ్చిన యాదవవర్మ పేరు పెట్టుకుంటుంది. ఆ పిల్లవాడు వేదశాస్త్రాలు, యుద్ధ విద్యలు అన్నీ నేర్చుకొని, పెరిగి పెద్దవాడై నాక సిరియాల దేవి వాడికి గతం వివరిస్తుంది. తన ఆశ్రయం ఇవ్వని అనుమకొండరాజు దేవరాజును ఓడించి, ఆ తర్వాత కటకపురాన్ని ముట్టడించి యుద్ధంలో బల్లహుడిని వధించి తన తండ్రి ప్రతీకారాన్ని తీర్చుకొంటాడు. బల్లహుడి కుమారుడైన 'భండి' కి పట్టాభిషేకం చేసి తన సామంత రాజుగా చేసుకొంటాడు. ఆ విధంగా అనుమ కొండ, కాందార పట్టణాలకు రాజై ప్రజానురంజకంగా పరిపాలిస్తాడు. ఈ కథను మదన మంజరి రుద్రమదేవికి వినిపించింది. ఈ కథ విన్న తర్వాత రుద్రమదేవి తనకూ ఓ మనవడు ఉంటే బాగుండు అని అనుకొంటుంది. రుద్రమదేవిలో ఇలాంటి ఆలోచనలు, కోరికలు కలిగించాలనే ఉద్దేశ్యంతో ఈ కథ చెప్పింది. మదన మంజరి ఊహించినట్లు గానే రుద్రమ దేవి కూతుళ్ళతో కలిసి వద్దేపల్లి, మొగిళిచెర్ల దేవాలయాల్లో పూజలు చేయడానికి వెళ్ళింది. అదే సమయంలో రుద్రమదేవిని బంధించే ప్రయత్నం హరిహర దేవుడు, మురారిదేవుడు, ధర్మవర్ధనదు చేశారు. కాని గోన గన్నారెడ్డి చాక చక్యంతో వారిని రక్షించడం వల్ల వీరి కుట్ర భగ్నం అయ్యింది.

సోమదేవుని కథ వల్ల రుద్రమలో కోరిక కల్పించి తన మాటలో పడేయాలనే మదన మంజరి సఫలమైనప్పటికీ, గోన గన్నారెడ్డి వల్ల ఆ కుట్టబెడిసికొట్టింది.

**4. గోన గన్నారెడ్డి రాజనీతిని, యుద్ధవ్యూహాన్ని వివరించండి?**

**(లేదా)**

**గోన గన్నారెడ్డి ప్రతాపాన్ని వర్ణించండి?**

**(లేదా)**

**గోన గన్నారెడ్డి పాత్ర స్వభావాన్ని వివరించండి?**

**జవాబు:**

గోన గన్నారెడ్డి మహావీరుడు. రాజ్యక్షేమం కోసం, ప్రభువుల క్షేమం కోసం ఎంతటి క్లిష్ట పరిస్థితుల నైనా లెక్కచేయక పోరాడేవాడు. సందర్భానుసారంగా తగిన వ్యూహాలు పన్నగల యుక్తిపరుడు. కాకతీయ సామ్రాజ్ఞి అయిన రుద్రమ దేవికి నమ్మినబంటు.

రుద్రమదేవిని సైతం కమల అనే ఒక స్త్రీ మదన మంజరి అనే పేరుతో నమ్మించి ఆమె దగ్గర కొలువు సంపాదించింది. మదన మంజరి తన చమత్కార భాషణాలతో, రాణి గారికి దగ్గర అయింది. కాని గోన గన్నారెడ్డి

Rahul Publications

మాత్రం ఆమె మీద అనుమానం కలిగి, అనుక్షణం జాగ్రత్తగా ఆమెను గమనిస్తూ, ఆమె ప్రతి కదలిక మీద నిఘా ఉంచాడు.

కొంతకాలం తర్వాత మదన మంజరి సోమదేవుని కథ చెప్పి, రుద్రమదేవిని వద్దేపల్లిలో బుద్ధగలణపతిని, మొగిలి చర్ల లోని ఏకవీరను పూజించడం కోసం బయలు దేర తీసింది. ఆ ప్రయాణంలో తమ సైన్యం తక్కువగా ఉండేటట్లు ప్రణాళిక రచించింది. అప్పుడు గన్నారెడ్డి అనుమానం వచ్చి, మారువేషంతో తాను కూడా వద్దేపల్లి వెళ్ళాడు. అక్కడ మదన మంజరిని జాగ్రత్తగా గమనించసాగాడు. సాయంకాలం ఆమె కనిపించలేదు. ఆమెను వెతుకుతూ బుద్ధారెడ్డి చెరువు కట్టపైకి వెళ్ళాడు. అక్కడ మదన మంజరిలో మరో ముగ్గురు పురుషులను చూశాడు. అతని అనుమానం బలపడింది. అదే సమయంలో ఆ ముగ్గురిలో బ్రాహ్మణ వేషంలో ఉన్న ధర్మవర్ధనుడు బుద్ధారెడ్డిని చూసి, 'ఎవడవు నీవు' అని అడిగాడు. గన్నారెడ్డి ఏమీ వినబడని వానివలె, చెవిటి వానివలె నటించి అక్కడ నుండి వెళ్ళిపోయాడు. ఇది గోన బుద్ధారెడ్డి సమయస్ఫూర్తికి నిదర్శనం.

ఆ ముగ్గురు పురుషులు దేవాలయంలోకి వెళ్ళడం చూసి గన్నారెడ్డి వేషం మార్చుకుని, గణపతి ఆలయంలో ప్రవేశించాడు. ధర్మవర్ధనుడు తనకు దేవుడు పూనినట్లుగా నటించడం, రుద్రమదేవిని మొగిలిచర్లకు వెళ్ళమని చెప్పడం. మిగిలిన ఇద్దరు అతనికి సహాయం చేయడం చూశాడు. గన్నారెడ్డి కుట్ర జరుగుతుందని అర్థమైనా, నిరూపించడానికి ఆధారాలు లేక రుద్రమదేవి చెప్పలేక పోయాడు. రుద్రమదేవి కుతుళ్ళతో సహా మొగిలిచర్లకు బయలుదేరగా, గన్నారెడ్డి కూడా రహస్యంగా వారిని అనుసరిస్తూ మొగిలిచర్ల చేరుకున్నాడు.

హరిహర దేవుడు, మురారిదేవుడు, ధర్మవర్ధనుడు మదనమంజరితో మంతనాలు సాగించడం చూసి, ఏదో పెద్ద ప్రమాదాన్ని వారు సృష్టించబోతున్నారని గుర్తించాడు. వెంటనే విషయం చెప్పడానికి మొగిలిచర్లలో రాణి నివాసం ఉన్న భవనం వద్దకు వెళ్ళాడు. దాని చుట్టూ కాపలాగా ఉన్నవారు శత్రువులు, సైనికుల రూపంలో అక్కడ ఉండి, గన్నారెడ్డి రాణి దర్శనానికై ఎంత ప్రాధేయపడినా అతనిని రాణి అనుమతి లేదని నిరాకరించారు. గన్నారెడ్డి ఆ సైనికులకు తెలియకుండా అక్కడే కాపు వేసి, ఏల జరుగుతోంది అని పరిశీలించసాగాడు.మెల్లగా అడవిలోకి వెళ్ళాడు. అక్కడ మదన మంజరి మిగిలిన ముగ్గురితో రహస్యంగా మాట్లాడడం గమనించాడు. వారి మాటలు రహస్యంగా విన్నాడు. ఆ రాత్రికే వారు కుట్రతో రుద్రమ దేవిని బంధించబోతున్నారని గ్రహించాడు. ఆ గ్రామం చుట్టూ, వెళ్ళే మార్గాల్లో శత్రుసైనికులు ఉన్నారని తెలుసుకున్నాడు. అంతటి క్లిష్టపరిస్థితుల్లో కూడా గన్నారెడ్డి ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా ఆలోచించాడు. అతని బుద్ధి పాదరసంలా పని చేసింది. ఏమి చేయాలో నిర్ణయించుకున్నాడు. ఇది అతని బుద్ధికు శాగ్రతను సూచిస్తుంది.

గన్నారెడ్డి మెల్లగా గ్రామంలోకి వెళ్ళి, కొందరు మట్టివాళ్ళను నియమించుకున్నాడు. వారిని గ్రామం వెలుపలికి తీసుకువచ్చి, అక్కడి నుండి రుద్రమదేవి బస చేసిన భవనంలోకి సొరంగం తవ్వించాడు. ఒక వ్యక్తికి ధనమిచ్చి, అతని చేతికి ఒక ఉత్తరమిచ్చి, సైన్యాన్ని వెంటనే పంపవలసిందని మంత్రి శివదేవయ్యకు కబురు చేశాడు. తాను నాలుగు గుర్రాలను, కత్తులను సిద్ధం చేసి సొరంగం దగ్గర రహస్యంగా ఉంచాడు. అదే సొరంగం



Rahul Publications

గుండా లోపలికి రుద్రమ దేవి భవానికి వెళ్ళి, ఆమెని దర్శించి, విషయం అంతా తెలియజేశాడు. మదన మంజరిని బంధించి, రుద్రమదేవిని, ముమ్మడమ్మను, రుయ్యమ్మను సొరంగ మార్గం గుండా పురుషవేషాలలో బయటకు తీసుకువచ్చాడు. అపుడు గ్రామం వెలుపల ఉన్న శత్రు సైనికులు అడ్డుకోగా గన్నారెడ్డి, రుద్రమదేవి వారిని మట్టుబెట్టారు.

అంతలో కొద్దిదూరంలో రెండు సైన్యాలు యుద్ధం చేస్తున్న ధ్వని వినిపించింది. అక్కడికి వెళ్ళి చూస్తే అందులో ఒకటి ఓరుగల్లు సైన్యం ఆ సైన్యాన్ని చూసి, అది శివదేవయ్య పంపిన సైన్యమని గుర్తించి వారికి సహాయంగా శత్రువులను ఎదిరించి పోరాడి, శత్రువులను చంపి, రుద్రమదేవిని కూతుళ్ళతో క్షేమంగా ఓరుగల్లుకు పంపించాడు. ఇది అతని పరాక్రమాన్ని, రాజభక్తిని, దేశాభిమానాన్ని, వ్యూహ చతురతను వెల్లడి చేస్తుంది.

గన్నారెడ్డి రాణిని క్షేమంగా ఉంచడమే కాదు, శత్రువులను తుదముట్టించడమే తన ధర్మమని భావించి, సైన్యంతో మొగిలిచర్ల చేరాడు. కాని ద్రోహులు తప్పించుకున్నారని తెలిసి, వారిని వెదుకుతూ అరణ్యంలోకి వచ్చినా వారి జాడ దొరకలేదు.

రాత్రి అంతా వారి కోసం వెతుకుతూ చెట్లలో కాపుకాస్తూ, వారి కోసం ఎదురు చూడసాగాడు. అక్కడ గన్నారెడ్డి ఉన్న విషయం తెలియక పరిహార, మురారి దేవులు, ధర్మవర్ధనుడు అక్కడికే వచ్చారు. వెంటనే గన్నారెడ్డి వారితో పోరాడి, వారిని చంపివేశాడు. మదన మంజరిగా పిలవబడుతున్న కలమ ద్వారా వారు ధనాన్ని దాచి పెట్టిన చోటు తెలుసుకుని, ఆ ధనాన్ని పెట్టెల్లో తీసుకుని, మదన మంజరితో సహా రాజ్యానికి వచ్చాడు. విషయమంతా రుద్రమదేవికి తెలియజేసి, తాను తెచ్చిన సొమ్మును, బంధించిన మదనమంజరిని అప్పగించాడు.

గోన గన్నారెడ్డి చేసిన పనులు, విని సభికులు ఆశ్చర్య, ఆనందాలతో అతని రాజభక్తిని, శ్రమను ఎంతగానో కీర్తించారు.

రుద్రమదేవి తన పీఠం నుండి లేచింది. “ నా ప్రాణాలను, నా కూతుర్ల మాన ప్రాణాలను రక్షించిన గోన గన్నారెడ్డికి మనస్ఫూర్తిగా నా చేతిముత్తెముల బాకు బహుమతిగా ఇస్తున్నాను”. అని పలికి గన్నారెడ్డి ఆ కానుకను అందజేసింది ఆ కానుకను గ్రహించి గన్నారెడ్డి వందనం చేశాడు. సభ అంతా కరతాళధ్వనులతో మారు మ్రోగినది

గోన గన్నారెడ్డి గొప్ప దేశభక్తుడు. రాజ కుటుంబంపై అచంచలమైన విశ్వాసం కలిగి ఉన్నవాడు. కేవలం గోనగన్నారెడ్డి కారణం చేతనే మహావేవ రాజు వ్యూహం బెడిసి కొట్టింది. రుద్రమదేవి కుటుంబం అంతా రక్షించబడింది. కాకతీయ రాజ్యానికి శత్రువులైన హరిహర, మురారిదేవులు, ధర్మవర్ధనుడు మరణించారు. ద్రోహి అయిన మదనమంజలి బంధింపబడింది. గన్నారెడ్డి ఒక్కడే ఇన్ని కార్యములను సాధించిన గొప్ప వీరుడు. ఇలాంటి వారు చాలా అరుదుగా ఉంటాను. అలాంటి వారు ఉంటే చాలు, ఏ రాజ్యమైన క్షేమంగా ఉంటుంది.

**5. మదన మంజరి రుద్రమదేవి కొలువులో చేరిన రీతిని రాయండి?**

**(లేదా)**

**మదన మంజరి పాత్ర స్వభావాన్ని వివరించండి?**

**జవాబు:**

మదన మంజరి అనే పేరుతో రుద్రమ దేవి కొలువులో చేరిన స్త్రీ అసలు పేరు కమల. ఆమె స్వస్థలం దేవగిరి. మహాదేవ రాజు ఆదేశానుసారం ఓరుగల్లుకు వెళ్ళి, తన వాక్చాతుర్యంతో రుద్రమ దేవి అంతఃపురంలో చేరింది. మంచి సంభాషణా నైపుణ్యం కలది. కథలు బాగా చెప్పగలదు. అబద్ధాన్నైనా గోడ కట్టినట్లు నిజమని నమ్మించగలదు. సమయానుకూలంగా మాట్లాడడం ఆమెకు బాగా తెలుసు రుద్రమదేవిని బంధించడానికి పన్నిన వ్యూహంలో ప్రధాన పాత్ర ఈ కమల రుద్రమదేవి తల్లిదగ్గర లలిత అనే దాసీ ఉండేది. గణపతి దేవుడు అద్దంకి పైకి దండయాత్రకు వెళ్ళినపుడు ఆయనతో పాటు రాణి, ఆమె దాసి లలిత వెళ్ళారు. లలితకు ఒక కూతురు రెండు సంవత్సరాల వయసులో ఉండేది. రుద్రమ వయసు కూడా అపుడు రెండు సంవత్సరాలు.

Rahul Publications

అద్దంకిని గణపతి దేవుడు జయించాడు. అదే సమయంలో లలితను ఎవరో ఎత్తుకు పోయారు. ఈ కథ అంతా తెలుసుకున్న కమల ఎవరో ఎత్తుకుపోయిన లలిత కూతురిగా ఓరుగల్లుకు వెళ్ళాలని వ్యూహం పన్ని ఓరుగల్లుకు వచ్చింది.

రుద్రమదేవిని దర్శించిన కమల తన పేరు మదన మంజరి అని, తన తల్లి కాకతీయుల వద్ద దాసీగా పనిచేసిందని నమ్మబలికింది. తన తల్లిని ఎవరో తీసుకువెళ్ళాక, తనను ఒక కాపు సాకాడని, వివాహం చేశాడని, ఆ తర్వాత కొన్నాళ్ళకు తన భర్త మరణించాడని, చెప్పింది. కొంతకాలం క్రిందట తనను వెతుకుతూ తన తల్లి వచ్చి, కాకతీయ రాజ్యానికి వెళ్ళి, దాసీగా ఉండమని చెప్పి, రోగంతో చనిపోయిందని, అందువల్లనే ఆమె కోరిక మేరకు తాను ఇక్కడకు వచ్చానని చెప్పింది. 'నీ తల్లిపేరు శ్యామల కదా?" అని రుద్రమదేవి ప్రశ్నించగా "కాదు, లలిత" అని తడబాటు లేక నమ్మకం కలిగేలా చెప్పింది. రుద్రమదేవి కమలను తన ప్రశ్నలన్నిటికీ సరైన సమాధానాలు చెప్పడంతో తన అంతఃపురంలో ఉండటానికి అంగీకరించింది. సమాధానాలు అతికనట్లు ఉండటంతో రాణికి ఆమెపై ఎటువంటి అనుమానం రాలేదు. తన కథను చెప్తూ, మధ్య మధ్యలో ఏడవటం, తన స్థితికి బాధ పడటం చేయడం ద్వారా రుద్రమదేవిని నమ్మించడానికి ఎంతగా నటించిందో అర్థం అవుతుంది.

మదన మంజరి అంతఃపురంలో పెద్ద పెద్ద పనులేవీ చేయకుండా చిన్న పనులు చేసేది. గంధం తీయడం, ముమ్మడమ్మ, రుయ్యమ్మల కోసం పూలదండల గుచ్చటం, ప్రక్కలు వేయడం, దేవతా మందిరాన్ని అలికి, ముగ్గులు పెట్టడం మొదలైన పనులు చేసేది తీరిక సమయాల్లో రుద్రమదేవికి కథలు చెప్పి సంతోషం కలిగించేది.

ఒక సందర్భంలో రుద్రమదేవికి సోమదేవుని కథ చెప్పి, ఆమెకు మనవడు పుడితేనే రాజ్యానికి క్షేమం అనే భావన కలిగించి, రుద్రమదేవి వడ్డేపల్లికి, మొగిలిచర్లకు వెళితే మంచిది అని చెప్పింది. రుద్రమదేవిని

రాజధానికి దూరంగా తీసుకెళ్ళడం, అక్కడ బంధించడం, తుదన మంజరి ఉద్దేశం. వద్దేపల్లికి బయలుదేరినపుడు కూడా ఎక్కువ మంది సైనికులు రాణి వెంట లేకుండా చేయగలిగింది. నమ్మకంగా ఉంటూ, తన వ్యూహాన్ని చక్క బెట్టుకోవడంలో మదన మంజరి నేర్పరి అని దీన్ని బట్టి తెలుస్తుంది.

వద్దేపల్లిలో మదనమంజరి హరిహర, మురారి దేవుళ్ని, ధర్మవర్ధనుడిని కలిసి ప్రణాళికను రచించి, వ్యూహాన్ని పన్నింది. ' ఇంతసేపు ఎక్కడికెళ్ళావు?" అని రుద్రమదేవి ప్రశ్నిస్తే, పూలమాలలు కడుతున్నానని ఏదో అప్రస్తుతంగా మాట్లాడి సంభాషణను పక్కదోవ పట్టించింది. ప్రణాళికలో భాగంగా ధర్మవర్ధనుడు బ్రాహ్మణ వేషంలో వచ్చి, దేవుడు పూనినట్లుగా నటిస్తే. రుద్రమదేవి యొక్క కోరికను గురించి కావాలనే అడిగి, అప్పటికప్పుడు రుద్రమ దేవి మొగిలి చర్లకు బయలు దేరే విధంగా చేసింది. కాని ఈమె వ్యూహాన్ని అంతా గోన గన్నారెడ్డి గమనిస్తున్నాడని తెల్సుకోలేక పోయింది.

శత్రువులు పన్నిన పన్నాగం తెలియని రుద్రమదేవి కూతుళ్ళతో కలిసి మొగిలి చర్లకు వెళ్ళింది. అప్పటికే శత్రువులు రుద్రమదేవి బస చేయాల్సిన భవనాన్ని సిద్ధం చేసి, దానికి తమ సైనికులనే కాపలాగా ఉంచారు. రుద్రమ దేవి మొగిలిచర్లకు చేరగానే మదన మంజరి హరిహర, మురారి దేవులు, ధర్మవర్ధనుడిని కలిసి, తమ వ్యూహం గూర్చి చెప్పింది. వారు అనుకున్న సమయానికి తలుపులు పగులకొట్టి భవనంలోకి వచ్చి, రుద్రమదేవి కోసం చూశారు. ముగ్గురు కాని అప్పటికే వీరి వ్యూహాన్ని తెల్సుకున్న గన్నారెడ్డి రుద్రమను, ఆమె కూతుళ్ళను అక్కడి నుండి తప్పించాడు. మదన మంజరిని మాత్రం అక్కడే బంధించి వెళ్ళాడు. వారు ముగ్గురికి రుద్రమ కనిపించలేదు కాని మదనమంజరి కనిపించింది. రుద్రమ దేవి ఎలా తప్పించుకుందో ఆ ముగ్గురికి, మదన మంజరికి అర్థం కాలేదు. ఎవరు తప్పించారో కూడా తెలియలేదు.

దేవగిరికి వెళుతున్న హరిహరమురారిదేవులు, ధర్మవర్ధనుడు, మదన మంజరిని అడవిలో గోనగన్నారెడ్డి తనసైన్యంతో చుట్టుముట్టి, హరిహరి మురారిదేవులు, ధర్మవర్ధనుడిని సంహరించాడు. మదన మంజరిగా ఉన్న కమలను బంధించింది, రుద్రమదేవి అప్పగించాడు.

రాజసభలో గోన గన్నారెడ్డి మదన మంజరిగా పిలవబడుతున్న కమల చేసిన పనులన్నీ చెప్పాడు. అప్పుడు రుద్రమదేవి మహాదేవుడిని నిందిస్తూ, అతనికి సహాయం చేసినందుకు కమలకు దేశ బహిష్కార శిక్షను విధించిది. ఒక వేళ కమల స్త్రీ కాకపోతే మరణశిక్ష విధించేది.

కమల దేశ బహిష్కారానికి గురై, దేవగిరి రాజ్యానికి వెళ్ళింది. మహాదేవుడికి ఒక ఉత్తరం రాస్తూ, అందులో రుద్రమదేవి మహాదేవుని గురించి అన్న మాటలను ప్రస్తావించింది. ఆ ఉత్తరం చదివి మహాదేవుడు కోపంతో ఓరుగల్లుపై దండెత్తి, ఓటమిపాలై కాకతీయులకు సొమ్ము చెల్లించి, సంధి చేసుకున్నాడు. కమల మౌనంగా ఉన్నట్లయితే మహాదేవుడు ఓరుగల్లుపై దండెత్తి, ఓడిపరాభవం పాలై ఉండేవాడు కాదు.

కమల తన పనిని విజయవంతంగా పూర్తి చేయలేకపోయినా, ఆమె వాక్చాతుర్యం, కార్యసాధనా నైపుణ్యం. మెచ్చు కోవాల్సిందే. ఏ మహాదేవుడికి సహాయం చేయాలని రుద్రమదేవి వద్దకు వచ్చిన కమల చివరకు ఆలోచన లేక ఉత్తరం రాసి, అదే మహాదేవుడు ఓటమి పాలై, అవమానం పాలయ్యేటట్లు చేసింది.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. కాకతీయుల శాసనాల గూర్చి తెలపండి?**

**జవాబు :**

"కాకతి" అనే శక్తిని పూజించుట వల్ల వీరికి కాకతీయులనే పేరు వచ్చింది. హనుమకొండలోని పద్మాక్షీ దేవాలయంలో ఉన్న శాసనాన్ని బట్టి కాకతి ప్రోలరాజు జైనమతాన్ని పాటించేవాడని, హనుమకొండలోని మరో శాసనం ద్వారా ప్రోలరాజు మహాబలవంతుడని తెలుస్తున్నది. అనుమకొండలో ఇంకో శాసనంలో 'శివపద పద్మయుగళ' అని ఉండటం వల్ల ప్రోలరాజు మొదట జైనాన్ని ఆదరించినా, కొన్ని సంవత్సరాల తర్వాత శైవమతాన్ని ఆదరించాడని తెలుస్తున్నది.

మానుకోట తాలూకాలోని యనుగుర్తి శాసనం వల్ల ప్రోలరాజు, ముప్పమ్మలకు ప్రతాపరుద్ర మహారాజు జన్మించాడని తెలుస్తోంది. సూర్యాపేట తాలూకాలోని పిల్లల మర్రి శాసనాన్ని బట్టి రుద్రదేవ మహారాజు సముద్ర వేష్ఠితమైన భూమిని పాలించాడని తెలుస్తుంది. "వరువడినాంధ్రభాషగల" అనే పద్యం ప్రతాపరుద్ర మహారాజు సంస్కృత భాషలో గ్రంథం రచించినట్లు తెలియజేస్తుంది. ఇనుగుర్తిలో శాసనంలోని శ్లోకం వల్ల రుద్ర రాజుకు సోదరుడైన మహాదేవరాజునకు గణపతిదేవుడు జన్మించినట్లు తెలుస్తున్నది. ఈ శాసనం, మల్కాపురం శాసనాలను బట్టి గణపతి దేవుడు శత్రువులకు గుండెగాలమని, ఆశ్రితులకు కల్పవృక్షమని, నరపతి శతపోషకుడని తెలుస్తున్నది. ఈ గణపతి దేవుని కుమార్తె రుద్రమ దేవి అని మల్కాపురం శాసనం స్పష్టం చేస్తోంది.

గణపతి దేవుడు మరణించడం జరిగిన తర్వాత మంత్రి శివదేవయ్య సహాయంతో రుద్రమదేవి రాజ్యానికి వచ్చింది. ఆమెకు పుత్రులు లేరు. ముమ్మడమ్మ, రుయ్యమ్మ అనే కూతుర్లు ఉన్నారు. ముమ్మడమ్మను చాళుక్య వంశానికి చెందిన వీరభద్రరాజుకు, రుయ్యమ్మను మైళము భీముని వంశానికి చెందిన యిందలూరి అన్నమ దేవరాజునకు ఇచ్చి, వివాహం చేసింది.

**2. ఓరుగల్లు కోట గురించి రాయండి?**

**జవాబు :**

ఓరుగల్లు కాకతీయుల రాజదాని రుద్రమ దేవి పాలనా కాలంలో దేవగిరి రాజు మహాదేవుడు కాకతీయులకు పెద్ద శత్రువు. ఆ మహాదేవుడు దండయాత్ర చేస్తాడని భావించి, కోటను పటిష్టం చేయాలని భావించింది.

ముందుగా అక్కడక్కడ శిథిలమైన కోట గోడలను బాగు చేయించింది.పట్టణం చుట్టూ కంపకోటను కట్టించింది. కంపకోట అంటే పెద్ద పెద్ద ఇనుపముండ్లు ఉన్న ఇనుప తీగను దట్టంగా పట్టణానికి చుట్టూ వలయాకారంలో ఫిరంగి గుండు అయినా అందులో దూరితే అవతలికి వెళ్ళలేనంత దట్టంగా నిర్మించారు. కంప కోటలో అగడ్త ఉంది. దాని ఆనుకొని లోపలి ప్రక్క మట్టికోట ఉంది. మట్టికోటకు లోపలి భాగంలో రాతికోట

ఉంది. ఇది చాలా బలమైన రాళ్ళతో కట్టబడిన కోట. ఈ రాతికోట దళసరిగా అష్టకోణాకారంలో ఉంటుంది. ఈ రాతికోట ప్రాకారం లోపలి భాగంలో ఇటుక కోట ఒకటి ఉంది. దాన్నే భూమి కోట అని కూడా పిలుస్తారు.

కంపకోట, దాని లోపల అగడ్త, దాని లోపల మట్టికోట, తర్వాత రాతికోట, తర్వాత భూమి కోట ఉండటం చేత ఓరుగల్లు శత్రు దుర్భేద్యంగా ఉండేది. భూమి కోటకు నాలుగు గవనులు, ఎనిమిది దిడ్లు ఉండేవి. రాతి కోటకు నాలుగు గవనులు, ఎనిమిది దిడ్లు ఉండేవి. పుట్టకోటకు ఎనిమిది గవనులు, పదునెనిమిది దిడ్లు ఉండేవి. దిడ్లయందు, గవనుల యందు ఇనుముతో చేసిన పెద్ద పెద్ద తలుపులుండేవి.

యుద్ధ సమయంలో రుద్రమదేవి కోటను రక్షించేందుకు ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నది. అలంగముల మీద రక్షణ భారం రాజబంధువుల్లోని ప్రసిద్ధులకు అప్పగించింది. భూమి కోటను మిగతా బంధువులకు అప్పగించింది.

భూమి కోటలోని ఎనిమిది గవనులను, గవనికి పనూరు మంది చొప్పున, పదునెనిమిది దిడ్లకు, దిడ్డి ఒకటికి నూరుగురు వంతున నిలిపి దాన్ని జన్నిగ దేవసాహిణి ఆధీనంలో ఉంచింది. రాతికోటలో దిడ్డి ఒకంటికి నూరుగురు, గవనికి పనూరు మందిని నియమించడానికి త్రిపురాంతక దేవుని నాయకుని చేసింది. అంబయ దేవ మహారాజును మట్టికోటకు రక్షకునిగా చేసింది. గోన బుద్ధారెడ్డి తన సైన్యంతో కోటను రక్షించే ఏర్పాటు చేసింది. దాదియ సోమయ సాహిణి తన సేన నుండి బురుజుకు ఏభై మంది నియమించేటట్లు ఏర్పాటు చేసింది. రుద్రమ నాయకుడు, నాగచమూపతి ఇద్దరికి యుద్ధసాధనాలను సిద్ధం చేయించే పని అప్పగించింది. తక్కిన సేనానులు కంపకోటను, పరిఘను కాపాడే విధంగా నియమించింది.

ఇంత శత్రుదేర్భేద్యంగా నిర్మించటం వల్ల, ఎక్కడ, ఎవరిని, ఎంతమందితో ఉండాలో నిర్ణయించడం వల్ల పదిహేను రోజులు యుద్ధం చేసినా మహాదేవరాజు కోటను ఆక్రమించుకోలేక పోయాడు.

**3. దేవగిరి రాజ్య విశేషాలను తెలపండి?**

**జవాబు :**

ప్రాచీనమైన దేవగిరి రాజ్యాన్ని యాదవులు పాలించేవారు. వీరిలో రెండు తెగలున్నాయి. మొదటిది ద్వారా సముద్రం. రెండవది దేవగిరి. మధురానగరంలో ఉండే సుబాహుడనే యాదవుడు. అతని సంతతి ధృడ ప్రవాహుడు, శణ చంద్రుడు, ధాడియప్ప, భిల్లయప్ప, భిల్లముడు, శ్రీరాజా, వడ్డిగ ధాడియస, భిల్లముడు అతని పుత్రుడు సేవుణ చంద్రుడు వంశపారం పర్యంగా పరిపాలించారు. వీరిలో కొంత మంది చాళుక్యులకు కొంత కాలం సామంతులుగా ఉండేవారు. కాలక్రమంలో వారు స్వతంత్రులయ్యారు. భిల్లముడనే రాజు కుంతల దేశాధిపతి అయిన వీరభల్లాణునితో యుద్ధం చేసి ఓడిపోయి మరణించాడు.

భిల్లముని పుత్రుడు జైత్రపాలుడు. ఇతడు కాకతీయ గణపతి రాజుతో యుద్ధం చేసి మరణించాడు. జైత్రపాలునికి ముగ్గురు పుత్రులు. మొదటివాడు శింగణ మాధవుడు. తండ్రి కంటే సోమపాలుడు చాలాకాలం

బంధించాడు. అతని మంత్రి గణపతి దేవుని సహాయంతో కృష్ణభూపుని విడిపించాడు. అతన్ని గణపతి దేవుడు రాజుని చేశాడు. అందువల్ల కృష్ణభూపుడు గణపతి దేవునికి మిత్రుడై రాజ్యాన్ని పాలించాడు.

ఈ కృష్ణభూపుని తమ్ముడే మహాదేవరాజు. ఇతనే రుద్రమదేవి కాలంలో దేవగిరి రాజు. అతడు కొంకణ, ఆంధ్ర, ఘూర్జర దేశాధిపతులను జయించాడు. కొంతమంది రాజులను సామంతులుగా చేసుకున్నాడు. చక్రవర్తి అనే బిరుదును పొందాడు.

అయినా అత్యాశతో దక్షిణ దేశమంతా జయించాలని, కాకతీయులను సామంతులను చేసుకోవాలని ఆకాంక్షించాడు.

అందుకోసం వ్యూహం పన్ని కమలను, ధర్మవర్ధనుని, హరిహర, మురారిదేవులను పంపించాడు. గోన బుద్ధారెడ్డి వీళ్ళవ్యూహాలను పసిగట్టి, వీరి కుట్రలను బయటపెట్టి, ధర్మవర్ధన, హరిహర, మురారి దేవులను చంపివేశాడు. ఈ మహాదేవరాజును రుద్రమదేవి దూషించింది. ఇతడు కోపంతో ఓరుగల్లుపై దండెత్తాడు. పదిహేను రోజుల పాటు భయంకరమైన యుద్ధం జరిగింది. యుద్ధంలో మహాదేవరాజు ఓడి, రుద్రమదేవి అడిగిన సొమ్ము ఇచ్చి, సంధి చేసుకుని, ఆమెకు సామంతుడయ్యాడు.

**4. నందనవనం గురించి తెల్పండి?**

**జవాబు :**

నిర్మలా పురాన్ని పాలించే సుదర్శనవర్మ, అన్హిలపురం రాజు సోమపాలుడు, మరి కొంతమంది కొన్ని భవనాలను కట్టించారు. అక్కడ ఒక దివ్యమైన తోటను నిర్మించి, దానికి 'నందనవనం' అని పేరు పెట్టారు. ఆ నందనవనంలో చాలా మంది అందగత్తెలను, యువకులను బంధించేవారు. ఈ నందనవానికి 'రాగమంజరి' అనే స్త్రీని అధిపతిగా నియమించారు. ఇక్కడ స్త్రీ, పురుషులకు అన్యోన్య సంబంధాలను కలిపించి విలాసవంతమైన ప్రదేశంగా మార్చారు. అక్కడే పాతాళ మందిరంలో 'పాతాళ భైరవి' అనే దేవతను ప్రతిష్ఠించి పూజించారు.

సుదర్శన వర్మ పాలించే నిర్మలాపురంలో తన మాట వినని వారిని, తనకు ఎదురు తిరిగిన వారిని, బంధించి ఇక్కడకు తీసుకువచ్చి, పాతాళభైరవికి బలి ఇచ్చేవారు.

దేవగిరి కృష్ణభూపుని మంత్రి శంకరరాయుడు. ఒకరోజు వీరిద్దరు ఈ ప్రాంతంలో విహరిస్తూ ఒక రావి చెట్టు దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆ సమయంలో సోమపాలుడు, అతని స్నేహితులు చేస్తున్న కుతంత్రాలు, దేవగిరిని ఆక్రమించుకోవాలనే మోసాలు తెల్సుకుంటాడు కృష్ణభూపుడు. ఆ విషయాలను కాకతీయ ప్రభువు గణపతిదేవునితో చెప్పి సాయం చేయాల్సిందిగా అర్థించాడు. అప్పుడు గణపతి దేవుడు సాయం అందించి, కృష్ణభూపాలుని, పద్మావతిని రక్షిస్తాడు. కృష్ణభూపాలుని దేవగిరికి రాజును చేస్తాడు. గణపతి దేవుని సాయంలో కృష్ణభూపాలుడు పాతాళ మందిరాన్ని, నందనవనాన్ని నాశనం చేస్తాడు. కథాకాలంలో ప్రస్తుతం అక్కడ ఈ శిథిలాలు మాత్రమే మిగిలాయి. గణపతి దేవుడు కృష్ణభూపాలుడికి సహాయం చేయకపోతే నిర్మలాపురానికి సుదర్శన వర్మ రాజు అయి ఉండేవాడు.

**5. రుద్రమ దేవి శత్రువులైన హరిహర, మురారి దేవుల గురించి రాయండి?**

**జవాబు :**

హరిహర, మురారి దేవులు అన్నదమ్ములు ఇద్దరూ ఒకే రూపంలో కనిపించేవారు. వీరిద్దరు గణపతిదేవుని ఆస్థానంలో ఉద్యోగాలు చేసేవారు. వీరి దుర్బుద్ధిని గ్రహించిన గణపతిదేవుడు వారిద్దరినీ ఉద్యోగం నుండి తొలగించాడు. వారికి రాజ్య బహిష్కరణ శిక్ష విధించాడు మారు వేశాలు వేసుకొని రాజ్యంలో తిరుగుతూ అవకాశం దొరికితే రుద్రమదేవిని జయించడానికి వ్యూహాలు రూపొందించేవారు.

కాకతీయ సామ్రాజ్యాన్ని తమ సామంత రాజ్యంగా చేసుకోవాలనుకున్న దేవగిరిరాజు మహదేవరాజు వీరిద్దరిని రమ్మని కబురు పంపాడు. తర్వాత వారి కుట్రలో భాగంగా కమల అనే మహిళను రుద్రమదేవి అంతః పురంలోకి చెలికత్తెలా పంపించి, రుద్రమ కదలికలు పసిగట్టి, ఆమెను బంధించేందుకు పథకాలు వేశారు. ఆ పథకంలోని భాగంగా మదనమంజరి (కమల) రుద్రమదేవిని, ఆమె ఇద్దరు కూతుళ్ళను ముందుగా వడ్డేపల్లికి, ఆ తర్వాత మొగిలిచెర్లకు వచ్చేలా చేసింది. మొగిలిచర్లలో రుద్రమ బస చేసిన ఇంటి చుట్టూ, మొగిలిచర్ల గ్రామం చుట్టూ మహదేవరాజు సైన్యాన్ని మోహరించి, రుద్రమసైన్యాన్ని దరిదాపుల్లోకి రాకుండా హరిహర, మురారిదేవుళ్ళు సఫలమయ్యారు. ఆ రోజు రాత్రి రుద్రమదేవిని బంధించాలని పథకం వేశారు. కాని వీరి కుట్రలను ముందు నుంచే పసిగట్టిన గోన గన్నారెడ్డి, రుద్రమకు కబురు పంపి, రాత్రికి రాత్రే ఒక రహస్య సొరంగం ద్వారా రుద్రమదేవిని ఆమెకూతుళ్ళను సురక్షితంగా రక్షించాడు. ఈ పథకం విఫలమవడంతో హరిహర, మురారిదేవుళ్ళు మహదేవరాజు సైన్యంతో కలిసి రుద్రమ దేవిపైకి దండెత్తి వచ్చారు. కాని గోన గన్నారెడ్డి ముందుండి కాకతీయ సైన్యాలను నడిపించాడు. దీనితో వీరిద్దరూ పారిపోయారు. కాని రుద్రమ వారిని వెంటాడి, వెంటాడి గోన గన్నారెడ్డి చేత హతమార్చింది.

కాకతీయ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా శత్రుత్వం పెంచుకొని హరిహర, మురారి దేవుళ్ళు, మహదేవ రాజుతో చేతులు అందుకే పెద్దలంటారు “చెఅపకురా చెడేవు”.

**6. ధర్మ వర్ధనుని పాత్రను వివరించండి.**

**జవాబు :**

ధర్మ వర్ధనుడు జైన మతానికి చెందిన బ్రాహ్మణుడు, పూర్వం గణపతి దేవుడు (రుద్రమదేవి తండ్రిగారు) జైనమతానికి చేసిన ద్రోహమును మనస్సులో పెట్టుకొని, ఎలాగైనా కాకతీయ సామ్రాజ్యాన్ని నాశనం చేయాలని భావించాడు. గణపతి దేవుడి మరణానంతరం, రుద్రమదేవి మహారాణి అవుతుందని తెలిసి, తండ్రివలనే రుద్రమదేవి కూడ సర్వమతహితాన్ని కోరుకొందు అనుకొని దేవగిరి రాజ్యాన్ని పరిపాలిస్తున్న మహాదేవరాజు వద్దకు వెళ్లి రుద్రమదేవిని అంతం చేసేందుకు సరైన ప్రణాళిక రూపొందించి, కాకతీయ సామ్రాజ్యాన్ని సర్వనాశనం చేయాలని ఒంటరిగా దేవగిరి రాజ్యానికి బయలుదేరతాడు.

**హరిహర మురారి దేవుడిని కలుసుకోవడం :**

మంత్రి శివదేవయ్య, రుద్రమదేవిని మహారాణిని చేసిన తరువాత, కాకతీయ సామ్రాజ్యానికి హాని చేసే వ్యక్తులను అంతర్గత శత్రువులను, రాజ్య బహిష్కరణ చేశాడు. అలా రాజ్య బహిష్కరణలో ఉన్న హరిహర మురారి దేవుడు, కాకతీయ సామ్రాజ్యానికి రాణి అయిన రుద్రమదేవిపైన పగ పెంచుకొని సరైన సమయం కోసం ఎదురుచూస్తు అడవులలో మారు వేషాలలో తిరుగుతున్నారు.

**హరిహర మురారి దేవుడు, ధర్మవర్ధనుడిల కలయిక**

దేవగిరి రాజ్యానికి బయలుదేరిన ధర్మవర్ధనుడు దట్టమైన అడవి గుండా ఒంటరిగా ప్రయాణం చేస్తున్నాడు బాగా అలసి పోవడం వల్ల ఒక్కచోట విశ్రాంతి తీసుకొందామని ఆగాడు. ప్రక్కనే ఉన్న సెలయేరులో నీళ్లు త్రాగి వెంటతెచ్చుకున్న ఆహార పదార్థాలను తిన్నాడు. ఆ వెంటనే నిద్రలోకి జారుకున్నాడు. కొంత సేపటి తరువాత హరిహర మురారి దేవుడు, ధర్మవర్ధనుడు, విశ్రాంతి తీసుకుంటున్న ప్రాంతానికి వచ్చారు. ఈ అడవి ప్రాంతంలో ఇలా ఒంటరిగా వున్న ధర్మవర్ధనుడిని చూసి ఆశ్చర్యపోయారు. దగ్గరగా వచ్చి అతడిని లేపే ప్రయత్నం చేశారు. అప్రమత్తంగా ఉన్న ధర్మవర్ధనుడు తెలివిగా వారిని గమనించాడు. వారి ధరించిన దుస్తులు రాజ్యాధికారం గలవారు ధరించేవిగా ఉన్నవి. వీరిరువురు ఒకే విధమైన రూపురేఖల (పోలికల)తో ఉన్నారు. వారిని చూసిన వెంటనే వారిద్దరూ అన్నదమ్ములు అని ధర్మవర్ధనుడు నిర్ధారించుకొన్నాడు. ముందు వారి వివరాలు తెలుసుకొని తరువాత మన గురించి వారికి తెలిపితే బాగుటుందని ధర్మవర్ధనుడు భావించి ఎదురుగా ఉన్న హరిహర మురారి దేవుడిని మీరెవరని అడిగాడు. వారు చెప్పిన సమాధానములను విన్న ధర్మవర్ధనుడు వీరు కూడా కాకతీయులకు శత్రువులని గ్రహించి మనస్సులో సంతోషించి, తన గురించి తనకు కాకతీయులపై ఉన్న పగ, ప్రతికారాల గురించి తెలిపి శత్రువు, శత్రువు మనకి మిత్రుడు, అన్న ఆర్యోక్తి ప్రకారం, మీరు కాకతీయులకు శత్రువులు నేను కాకతీయులకు శత్రువును అలా చూస్తే మనం, ముగ్గురం స్నేహితులమే అవుతామని ఎలాగైన రుద్రమదేవిని రాజ్యాధికారం నుండి తప్పించి, తమ పగను తీర్చుకోవాలని హరిహర, మురారి దేవుడు, ధర్మవర్ధనుడు భావించారు.

**దేవగిరి రాజ్యానికి ప్రయాణం**

హరిహర దేవుడు, మురారి దేవుడు, ధర్మవర్ధనుడు, వీరు ముగ్గురు కలసి దేవగిరి రాజ్యంలో ఉన్న మహాదేవరాజు వద్దకు వెలుతారు. దేవగిరి రాజ్యంలో ఉన్న మహాదేవరాజు కూడ కాకతీయ సామ్రాజ్యాన్ని జయించి చక్రవర్తి అవ్వడం కోసం తన ప్రయత్నాలను ప్రారంభించాడని తెలిసి ఈ ముగ్గురు సంతోషిస్తారు.

ఖోల్శ్వరుడి సహాయంతో ధర్మవర్ధనుడు హరిహర మురారి దేవుడు మహదేవరాజును కలుసుకొని, కాకతీయులపై తమకు గల ద్వేషాన్ని పగను తెలియచేసారు. కాకతీయులను జయించడం కోసం, మహాదేవరాజు ఒక్క ఉపాయం పన్ని అందులో భాగంగా మదన మంజరిని రుద్రమదేవి వద్దకు పంపించారు.

**మదన మంజరి**

రుద్రమదేవి వద్ద దాసిగా చేరిన మదన మంజరి నమ్మకమైన దాసిలా ప్రవర్తించి రుద్రమదేవి తాను చెప్పినట్లు చేసే విధంగా తనకు అనుకూలముగా మార్చుకుంటుంది. రుద్రమదేవిని ఆమె కుమార్తెలను హతమార్చడ కోసమని వడ్డెపల్లిలో ఉన్న బుద్ధ గణపతి దేవాలయానికి తీసుకొస్తుంది.

అక్కడికి ధర్మవర్థనుడు, శరీరమంతా విభూతిని ధరించి, రుద్రమదేవితో మాట్లాడుతాడు కాని ధర్మవర్థనుడు చెప్పిన అంశాలు ఏవి నమ్మశక్యంగా లేకపోవడం వల్ల అతనిని రుద్రమదేవి నమ్మలేదు. కొంత సేపటి తరువాత దేవత ఆవహించిన వాడివలె నటించి రుద్రమదేవికి నమ్మకం కలిగే విధంగా ప్రవర్తిస్తాడు. కాని రుద్రమదేవి నమ్మలేదు చివరికి మీ కోరిక నెరవేరుతుందని ఆశీర్వదించి అక్కడి నుండి వెళ్లిపోతాడు.

**మొగిలిచెర్ల**

రుద్రమదేవిని వడ్డెపల్లిలో హతమార్చే అవకాశం లేనందున మొగిలిచెర్ల, ఏకవీరాదేవి ఆలయంలో రుద్రమదేవిని హతమార్చే విధంగా ప్రణాళిక రూపొందిస్తారు. రుద్రమదేవి తమ కూతుళ్లతో సహ భక్తి శ్రద్ధలతో ఏకవీరదేవిని పూజలు చేస్తు తన వెనుక జరుగుతున్న కుట్రలను తెలుసుకోలేకపోయింది.

**గోన గన్నారెడ్డి**

మొగిలిచెర్లలో ఉన్న ఏకావీర దేవి ఉపాసనలో ఉన్న రుద్రమదేవిని హతమార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని గ్రహించిన గోనగన్నారెడ్డి మొగిలిచెర్లలకు చేరుకొని రుద్రమదేవిని రక్షిద్దామని అనుకుంటే అప్పటికే అక్కడికి అనేక మంది శత్రు సైనికులు ఉన్నారు. వారిని అధిగమించి రుద్రమను చేరుకోలేమని గ్రహించిన గోనగన్నారెడ్డి, ఒక్క సైనికుడి ద్వారా మంత్రి శివదేవయ్యకు కబురు పంపించి సైన్యం సహాయాన్ని కోరతాడు. మరోవైపు ప్రక్క ఊరిలో మట్టిపని చేసేవారిని తీసుకొని రాత్రికి రాత్రి ఏకవీరదేవి ఆలయానికి సొరంగం తవ్విస్తాడు. దాని గుండా గోనగన్నారెడ్డి వెళ్లి రుద్రమదేవిని అసలు విషయం చెప్పి, ఆమెను, ఆమె కూతుర్లను రక్షిస్తాడు.

**7. వడ్డేపల్లిని గూర్చి వ్రాయండి?**

**జవాబు:**

అనుమకొండకు, పడమటి దిక్కున సుమారు నాలుగు మైళ్ళ దూరంలో వడ్డేపల్లి ఉంది. ఊరికి దక్షిణాన ఒక పెద్ద చెరువు ఉండేది.దాని ఒడ్డును ఒక పెద్ద మర్రి చెట్టు విశాలంగా ఉండేది. ఎంత విశాలమంటే దాని నీడన రెండు పెద్ద కుటుంబాలు కాపురం చేయవచ్చు.

రుద్రమదేవి తన కూతుళ్ళకు మగ సంతానం కావాలనే ఉద్దేశంలో వడ్డేపల్లిలో ఉన్న బుద్ధ గణపతి దేవాలయమునకు వెళ్ళింది. ఈ దేవాలయం చాలా మహిమాన్వితమైనదని, అందులోని భగవంతుడు కోరిన కోర్కెలు తీరుస్తాడని ఎందరో మొక్కుకుంటారు. ఈ విషయాన్ని మదన మంజరి రుద్రమ చెప్పి వడ్డేపల్లికి తీసుకొచ్చింది. అక్కడ రుద్రమదేవి గణపతి విశేష పూజలు భక్తి శ్రద్ధలతో జరిపి, బ్రాహ్మణులకు విరివిగా దాన ధర్మాలు చేసింది.

రుద్రమ్మ బంధించాలనే కుట్రతో మదనమంజరి ధర్మవర్ధనుడు, హరిహర, మురారి దేవుళ్ళు అక్కడ సమయం కోసం చూస్తున్నారు. పథకం ప్రకారం ధర్మవర్ధనుడు బ్రాహ్మణ వేశంలో దేవత ఆవహించినట్లుగా నటించి, రుద్రమదేవిని మొగిలి చెర్లకు వెళ్ళి అక్కడ ఉన్న ఏకవీరాదేవిని ప్రసన్నం చేసుకోవాలని చెప్పాడు.

Rahul Publications

ముందు నుంచి మదన మంజరి ప్రవర్తన పై అనుమానం ఉన్న గోన గన్నారెడ్డి, మదన మంజరి, వడ్డేపల్లి చెరువు దగ్గర రహస్యంగా ధర్మవర్ధనున్ని, హరిహర మురారిదేవుళ్ళతో రహస్యంగా కలవడాన్ని గమనించాడు. కాని ఇక్కడ జరుగుతున్న సంఘటనలను రుద్రమదేవి సాధారణంగానే భావించింది.

మంత్రి శివదేవయ్య సహాయంతో మొగిలి చెర్లలో ముందుగా సైనికుల నేర్పాటు చేసి, హరిహర మురారి దేవుళ్ళను చంపి, మదన మంజరిని బంధించి రుద్రమ దేవి ముందు హాజరు పరిచాడు గోన గన్నారెడ్డి.

**8. మొగిలిచెర్లలో జరిగిన సంఘటనల గూర్చి వ్రాయండి ?**

**జవాబు:**

మొగిలిచెర్ల, ఓరుగల్లుకి ఈశాన్యదిక్కున నాలుగు కోసుల దూరంలో ఉంటుంది. ఆ ఊర్లో ఏకవీరాదేవి దేవాలయం ఉంది. ఆ దేవి చాలా మహిమ గలదని ఆనాటి ప్రజల నమ్మకము. ఆమెను పూజించి వేడుకొంటే మన కోరికలు తీరుతాయని జనుల నమ్మకం. ఈ విషయాన్ని ధర్మవర్ధనుడు మారు వేశంలో ఉండి, రుద్రుమ కూతుళ్ళకు మగ సంతానం కావాలంటే ఏకవీరాదేవిని పూజించమని చెపుతాడు. ఈ విషయాన్ని నమ్మిన రుద్రమ దేవి అక్కడి వెళ్ళింది.

మొగిలిచెర్ల చిన్న పల్లె, దాని చుట్టూ దట్టమైన అడవి పగల చీకటిగా ఉంటుంది. మనుషులు, బండ్లు వెళ్ళడానికి ఒక చిన్న బాట మాత్రమే ఉంటుంది. ప్రజల సౌకర్యం కోసం కొందరు దాతలు మార్గమధ్యలో అక్కడక్కడ ధర్మసత్రాలు కట్టించారు.

తమ మొక్కులు తీర్చుకోవడానికి రుద్రమదేవి తన కూతుళ్ళతో సహా ఆ వూరిలో ఒక ఇంట్లో బస చేసింది. ఆ ఇంటి చుట్టూ శత్రు సైనికులు మోహరించి ఉన్న విషయాన్ని రుద్రమ, ఏకవీరా దేవి పూజలో మునిగి ఉన్నందున గమనించలేకపోయింది. ఈ కుట్రను పసిగట్టిన గోన గన్నారెడ్డి ఆ ఇంటి నుండి అరణ్యంలోనికి, రాత్రికి రాత్రే ఒక రహస్య సొరంగం తవ్వించి రుద్రమ దేవిని, ఆమె కూతుర్లను సురక్షితంగా రక్షించాడు. ఈ విషయం తెల్సుకొన్న రుద్రమదేవి, మంత్రి శివదేవయ్య సహకారంతో ధర్మవర్ధనున్ని, హరిహర, మురారి దేవుల్లను చంపి, మదనమంజరిని బంధించడంలో గోన గన్నారెడ్డి సహకారం ఎంతో ప్రశంసనీయమైనది. ఈ విధంగా 'రుద్రమదేవి' నవల కధాంశం ఆధారంగా "మొగిలిచెర్ల" చాలా ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది.

Rahul Publications

# యూనిట్-4

## వ్యాకరణం

1. పర్యాయ పదాలు
2. నానార్థాలు
3. తెలుగు వాక్యం
4. సంధులు
5. సమాసాలు

## 1. పర్యాయపదాలు

**ఒకే అర్థం ఉన్న పదాలను పర్యాయ పదాలు అంటారు.**

| | | |
|---|---|---|
| **అంగడి** | : | దుకాణము, విపణి, పచారము, పసారు |
| **అంగుళి** | : | అంగుళము, అంగుష్టము, వ్రేలు |
| **అంతఃపురము** | : | అంతిపురి, అంతఃపురి, శుద్ధాన్తము, అంతిపురము, రాణివాసము |
| **అందె** | : | మంజీరము, నూపురము, పాదకటకము |
| **అడవి** | : | అటవి, అరణ్యము, విపినము, గహ్వరము, గహనము, కాన, కాననము, వనము, కాంతారము |
| **అద్దము** | : | దర్పణము, ముకురము, కర్కము |
| **అన్న** | : | అగ్రజుడు, అగ్రియుడు, పూర్వజుడు, పెద్ద, మొదటివాడు |
| **అన్నము** | : | బువ్వ, వంటకము, బోనము, మెతుకు, కూడు, ఓగిరము, ప్రసాదము, ఓదనము |
| **ఆకాశగంగ** | : | మందాకిని , వియద్గంగ, టేఱు, కడలివెలందుకు |
| **ఆకాశము** | : | అభ్రము, వ్యోమము, అంబరము, నభము, అంతరిక్షము, గగనము, గగనము, నింగి, వియత్తు |
| **ఆకు** | : | పత్రము, ఛదనము, దళము, పర్ణము, ఛదము |
| **ఆలుమగలు** | : | జాయాపతులు, జం(జం)పతులు, భార్యాభర్తలు |
| **ఇల్లు** | : | గృహము, గేహము, సద్మము, నికేతనము, సదనము, భవనము, మందిరము, శరణము, ఆలయము, నిలయము |

Rahul Publications

| | | |
|---|---|---|
| **ఉంగరము** | : | ఊర్మిక, అంగుళీకము, బటువు |
| **ఉదకము** | : | తోయము, పానీయము, అమృతము, నీరు, జలము, వారి, సలిలము |
| **ఉపాధ్యాయుఁడు** | : | ఆచార్యుఁడు, అధ్యాపకుఁడు, ఒజ్జ, గురువు |
| **ఊయల** | : | డోల, డోలిక, తొట్టె, లాలి, ఉయ్యెల, ఉయ్యాల మొ ॥ |
| **ఏడాది** | : | అబ్దము, ఏడువత్సరము, వర్షము, సంవత్సరము, సమ–హాయనము |
| **ఏనుఁగు** | : | దంతి, హస్తి, ద్విరదము, అనేకపము, ద్వీపము, సామజము, మాతంగము, గజము, నాగము, కరి, ఇభము |
| **కడవ** | : | భాండము, భాజనము, కలశము, ఘటము, కుంభము, కుటము, పనటి, కుండ |
| **కత్తి** | : | ఖడ్గము, అసి, కృపాణము, కరవాలము, కైదువు, అడిదము |
| **కన్ను** | : | అక్షి, చక్షువు, నేత్రము, నయనము, దర్శనము, దృక్కు, దృష్టి |
| **కాంతి** | : | ధామము, ఛట, వన్నె, జ్యోతి, ప్రభ, రుచి, ఛవి, ద్యుతి, దీప్తి, రోచి, వెలుఁగు, డాలు |
| **కాకి** | : | కరటము, బలిభుక్కు, వాయసము |
| **కుందేలు** | : | శరభము, గవయము, శశము, శశకము, చెవులపోతు |
| **కుమారుడు** | : | ఆత్మజుఁడు, తనయుఁడు, సూనుఁడు, సుతుఁడు, పుత్రుఁడు, కొమరుఁడు, కొడుకు |
| **కుమార్తె** | : | ఆత్మజ, కన్య, కూఁతురు, తనయ, పుత్రి, దుహిత, సుత, సూన |
| **కేతనము** | : | పతాకము, వైజయన్తి, ధ్వజము, సిడెము, టెక్కెము, జెండా, పడగ, డాలు |
| **కోన** | : | అడవి, అరణ్యము, కాననము, గహము, జంగలము, కాంతారము, వనము |
| **గుడి** | : | ఆలయము, చైత్యము, దేవాలయము, కోయిల, కోవెల, దేవళము |
| **గుఱ్ఱము** | : | ఘోటకము, తురగము, తురంగము, అశ్వము, వాజి, హయము, సైంధవము, సప్తి, తేజి, వారువము |
| **గోవు** | : | ఆవు, గిడ్డి, మొదవు, కపిల, ధేనువు, సురభి |
| **చంద్రుడు** | : | హిమాంశువు, ఇందుఁడు, విధుఁడు, సుధాంశుఁడు, నిశాపతి, |

Rahul Publications

| | | |
|---|---|---|
| | | సోముఁడు, శశిధరుఁడు, నక్షత్రేశుండు, జాబిల్లి, చందమామ |
| **చిలుక** | : | కీరము, శుకము, హరి |
| **చీకటి** | : | అంధకారము, తమిస్రము, తిమిరము, తమస్సు |
| **చెక్కిలి** | : | కపోలము, గండము, చెంప, చెక్కు, దవడ |
| **చెట్టు** | : | వృక్షము, మహీరుహము, పాదపము, తరువు, కుటము, ద్రుమము, కుజము |
| **చెవి** | : | కర్ణము, శ్రోతము, శ్రుతి, వీను |
| **చేయి** | : | చెయి, చెట్ట, కయి, కై, కేలు, కరము, పాణి, హస్తము |
| **టెక్కెము** | : | కేతువు, పతాక, వైజయంతి, కేతనము, ధ్వజము, జెండా, పడగ, సిడెము |
| **తండ్రి** | : | తాత, జనకుడు, పిత, అబ్బ, అయ్య, అప్ప, నాయన, పితురుడు |
| **తమ్ముడు** | : | అనుజుడు, ఆనుజన్ముడు, సహోదరుఁడు, సోదరుఁడు |
| **తల** | : | ఉత్తమాంగము, శిరస్సు, శీర్షము, మూర్ధము, మస్తకము |
| **తల్లి** | : | జనయిత్రి మాత, జనని, అమ్మ, అవ్వ |
| **తోట** | : | తోపు, తోట, ఆరామము, ఉద్యానము, ఉపవనము, పమదావనము |
| **దీపము** | : | దివియ, దివ్వె, దీవె, దివ్వియ, దీపిక, దివిటీ, తిత్తిక, కాగడా |
| **దేవతలు** | : | అమరులు, నిర్జరులు, దేవులు, సురలు, గీర్వాణులు, బృందారకులు, దైవతములు, వేలుపులు |
| **దేవాలయం** | : | గుడి, దేవళము |
| **ధనము** | : | అర్థము, ద్రవ్యము, విత్తము, ధనము, హిరణ్యము, పైకము, ద్రవిణము, రొక్కము, సొమ్ము |
| **ధనుస్సు** | : | చాపము, ధనువు, శరాసనము, కోదండము, కార్ముకము, విల్లు |
| **ధరణి** | : | ధరిత్రి, భూమి, పుడమి, పృథ్వి |
| **నగ** | : | అలంకారము, ఆభరణము, కలాపము, భూషణము, తోడవు, సొమ్ము |
| **నది** | : | అపగ, నిర్ఝరిణి, తరంగిణి, తటిని, ధుని, వరద, వాఁక, పదము, ఝరి, హైమావతి |

Rahul Publications

| | | |
|---|---|---|
| **నవ్వు** | : | స్మితము, (ఉప) హసితము, హసనము, హసము, హాస్యము |
| **నెమలి** | : | మయూరము, బర్హిణము, సారంగము, కేకి |
| **నేయి** | : | ఆజ్యము, ఘృతము, నెయ్యి, హవిస్సు |
| **నోరు** | : | మూతి, ఆననము, ఆస్యము, ముఖము, వదనము |
| **పండితుఁడు** | : | విద్వాంసుఁడు, సూరి, బుధుఁడు |
| **పక్షి** | : | ఖగము, విహంగము, విహగము, విహంగమము |
| **పాలు** | : | క్షీరము, దుగ్ధము, పయస్సు, పాఁడి |
| **పిల్లి** | : | బిడాలము, మార్జారము, మార్జాలము |
| **పుత్రిక** | : | కూతురు, కుమార్తె |
| **పుష్పము** | : | ప్రసూనము, కుసుమము, సుమము, పువ్వు, పువు, పూ, విరి, అలరు |
| **పెండ్లి** | : | వివాహము, పరిణయము, ఉద్వాహము, పాణిపీడనము, పరిగ్రహము, పాణిగ్రహణము |
| **పెద్దపులి** | : | శార్దూలము, వ్యాఘ్రము, పుండరీకము, వ్యాళము, బెబ్బులి, పులి |
| **పేరు** | : | నాము(ధేయ)ము, సంజ్ఞ, అభిధ, అభిధానము, ఆఖ్య |
| **బంగారము** | : | స్వర్ణము, సువర్ణము, హిరణ్యము, కనకము, హేమము, పసిఁడి, బంగరు, బంగారు, పైఁడి, పుత్తడి, మేలిమి, కుందము, అపరంజి |
| **బ్రాహ్మణుఁడు** | : | ద్విజుఁడు, భూదేవుఁడు, విప్రుఁడు, భూసురుఁడు, పాఱుఁడు, పుడమివేల్పు, బాపఁడు |
| **భర్త** | : | ధవుఁడు, నాథుఁడు, పతి, ప్రియుఁడు, మగఁడు, వరుఁడు, వల్లభుఁడు |
| **భార్య** | : | పత్ని, పాణిగృహీతి, అర్ధాంగి, ద్వితీయ, సహధర్మిణి, జాయ, దార, ఆలు, పెండ్లాము, ఇల్లాలు, కళత్రము, వధువు |
| **భూమి** | : | అచల, విశ్వంభర, ధరిత్రి, ధరణి, క్షోణి, క్షితి, వసుమతి, వసుధ, ఉర్వి, అవని, మేదిని, మహి, ధాత్రి, రత్నగర్భ |
| **మనుష్యుఁడు** | : | మానుషుఁడు, మర్త్యుఁడు, మనుజుఁడు, మానవుఁడు, నరుఁడు, పురుషుఁడు, జనుఁడు |
| **మాట** | : | ఉక్తి, పలుకు, భారతి, భాషితము, వచనము |
| **ముఖము** | : | ఆస్యము, వదనము, ఆననము, ప్రతీకము, మొగము, మోర, మోము, వాయి, మూతి |

Rahul Publications

| | | |
|---|---|---|
| **మేఘం** | : | మబ్బు, అంబుదము |
| **రథము** | : | అరదము,తేరు, శతాంగము, స్యందనము |
| **రాజు** | : | ఇనుఁడు, ఏలిక, ఒడయఁడు, జనపాలుఁడు, నృపుడు, ప్రభువు, పార్థివుఁడు, భూపాలుఁడు, భూపుఁడు, భూరమణుఁడు, ఱేఁడు, రాయలు, సామి |
| **వాన** | : | చిత్తడి, జడి, జల్లు, తొలకరి, మసురు, వర్షము, వృష్టి |
| **విల్లు** | : | అస్త్రము, కార్ముకము, కోదండము, చాపము, ధనువు, సింగాణి, సింగిణి |
| **వృషభము** | : | సైరిభము, బసవడు, ఆబోతు, గిత్త, ఎద్దు, కోడె |
| **వైద్యుఁడు** | : | వెజ్జు, భిషక్కు, భిషజుఁడు |
| **శిష్యుఁడు** | : | చట్టు, అంతేవాసి, ఛాత్రుఁడు, శైక్షుండు |
| **సంగరము** | : | యుద్ధము, రణము |
| **సముద్రము** | : | ఉదధి, సింధువు, అర్ణవము, రత్నాకరము, జలనిధి, పాథోధి, పాథోనిధి, మున్నీరు, కడలి, సంద్రము |
| **సింహము** | : | మృగేంద్రము, పంచాస్యము, పంచాననము, హర్యక్షము, కేసరి, హరి, కంఠీరవము |
| **సూర్యుఁడు** | : | సూర్యుఁడు, ఆదిత్యుఁడు, భాస్కరుడు, ప్రభాకరుఁడు, అర్కుఁడు, మార్తాండుఁడు, ద్యుమణి, తరణి, మిత్రుఁడు, సహస్రాంశుఁడు, తపనుఁడు, భానుడు, దినమణి, ఱేడు, చెయ్యులసాకిరి, చాయ మనువు, మింటితెరువరి, హేళి, రవి. |
| **స్త్రీ** | : | అబల, నారి, వనిత, మహిళ, అంగన, కామిని, మానిని, లలన, కాంత, ముద్దియ, మగువ, సుదతి, పడఁతి, అతివ, యుగ్మలి, ఇంతి, నవల, నాతి, వెలది, చాన, లేమ, చెలువ, నెలత, పొలతి |
| **హరి** | : | విష్ణువు, శ్రీహరి |

Rahul Publications

## 2. నానార్థాలు

**ఒక పదానికి ఉన్న అనేకమైన అర్థాలను నానార్థాలు అంటారు.**

| | | |
|---|---|---|
| **అంకము** | : | నాటకములో ఒక భాగం, యుద్ధము, సంఖ్య, అభరణము |
| **అంగజుడు** | : | కుమారుడు, మన్మథుడు |
| **అంగము** | : | భాగము, అవయవము, ఉపాయము |
| **అంగుళము** | : | వ్రేలు; అడుగులో పంద్రెండవ భాగము |
| **అండజము** | : | చేప, పక్షి, పాము |
| **అంతస్తు** | : | మిద్దె, తారతమ్యము |
| **అంబకము** | : | కన్ను, బాణము |
| **అంబరము** | : | ఆకాశము, వస్త్రము, దూది |
| **అంబుజము** | : | తామర, శంఖము, వజ్రాయుధము |
| **అంశుకము** | : | వస్త్రము, కాంతి |
| **అక్షము** | : | రుద్రాక్షపూస, ఎలుగుబంటి, బండి ఇరుసు |
| **అక్షరము** | : | ఆకాశం, అక్కరము, నీరు |
| **అగము** | : | చెట్టు, పర్వతము, పాము |
| **అఘము** | : | పాపము, దుఃఖము |
| **అడుగు** | : | పాదము, కింది భాగము, పాతాళము, నీచము |
| **అద్రి** | : | పర్వతము, వృక్షము |
| **అధ్వగుడు** | : | బాటసారి, సూర్యుడు |
| **అధ్వరము** | : | యాగము, ఆకాశము |
| **అని** | : | యుద్ధము, సైన్యము, కారణము |
| **అనిలజుడు** | : | ఆంజనేయుడు, భీముడు |
| **అబ్దము** | : | సంవత్సరము, అద్దము, కొండ, మేఘము |
| **అభ్రము** | : | ఆకాశము, స్వర్గము, బంగారము, మేఘము |
| **అమృతము** | : | సుధ, నేయి, పాలు, మజ్జిగ, నీరు |

Rahul Publications

| | | |
|---|---|---|
| **అరిష్టము** | : | కీడు, కాకి, వేపచెట్టు, రాగి |
| **అర్థము** | : | పదానికి గల అర్థము, కారణము, అవసరము, పురుషార్థము |
| **అవసారము** | : | హద్దు, చావు, సమాప్తము |
| **అస్త్రము** | : | ఆయుధము, బాణము, కత్తి, విల్లు |
| **అహి** | : | పాము, శత్రువు, వజ్రాయుధము, భూమి, ధేనువు |
| **అళి** | : | తుమ్మెద, తేలు, కాకి, వరుస, సమూహము |
| **ఆగ్రహము** | : | కోపము, పట్టుదల, నిగ్రహము, ఆసక్తి |
| **ఆమోదము** | : | సంతోషము, అనుమతి |
| **ఆయతనము** | : | ఇల్లు, దేవాలయము |
| **ఆకు** | : | చెవికమ్మ, తాటాకు, జాబు, బండికంటి ఆకు |
| **ఆక్రందనము** | : | అరుపు, ఏడుపు, పిలుపు |
| **ఆగమము** | : | రాక, ఆదాయము, వేదము, శాస్త్రము |
| **ఆఱు** | : | ఆక సంఖ్య, నశించు, తగ్గిపోవు |
| **ఆలము** | : | యుద్ధము, వినోదము |
| **ఆలయము** | : | ఇల్లు, ఆధారము |
| **ఆశ్రమము** | : | పర్ణశాల, గుడిసె, పాఠశాల |
| **ఆసవము** | : | పూదేనె, సారాయి |
| **ఆస్యము** | : | నోరు, ముఖము |
| **ఆహవము** | : | యజ్ఞము, యుద్ధము |
| **ఈడు** | : | సాటి, వయస్సు, యౌవనము |
| **ఈశుడు** | : | రాజు, శివుడు, భర్త |
| **ఉత్తరము** | : | జాబు, ఒక దిక్కు, తరువాతిది, సమాధానము |
| **ఊరు** | : | లో నుండి పైకి వచ్చు, పుట్టు, గ్రామము, పెరుగు |
| **ఓఘము** | : | సమూహము, ప్రవాహము, ఉపదేశము |
| **ఓదనము** | : | అన్నము, మేఘము |

Rahul Publications

| | | |
|---|---|---|
| **కంకణము** | : | నీటి బిందువు, ఒక ఆభరణము |
| **కంఠీరము** | : | మత్తగజము, సింహము, పావురము |
| **కంత** | : | చిల్లి, దారి |
| **కక్ష** | : | కచ్చ, పోటీ, గది, మొలనూలు, నడుము |
| **కదంబము** | : | సమూహము, బాణము, పిండి |
| **కనకము** | : | బంగారము, ఉమ్మెత్త |
| **కనిష్ఠ** | : | చిటికెన వ్రేలు, తమ్ముని భార్య, చెల్లెలు |
| **కన్ను** | : | నేత్రము, బండి చక్రము, నెమలి కన్ను |
| **కప్పు** | : | ఇంటికప్పు, చీకటి, వ్యాపించు |
| **కమ్మ** | : | పత్రిక, చెవి భూషణము, రుచి భేదము |
| **కరము** | : | చేయి, తొండము, మేఘము, కిరణము |
| **కర్మ** | : | పని, పాపము, పుణ్యము, యాతన |
| **కాండము** | : | గ్రంథభాగము, నీరు, గుర్రము, బాణము, ఆకుఈనె |
| **కాంతుడు** | : | భర్త, ప్రియుడు, చంద్రుడు |
| **కిశోరము** | : | సాలె పురుగు, గుర్రపు పిల్ల |
| **కుమారి** | : | పెండ్లికాని స్త్రీ, పార్వతి, ఒక నది, కూతురు |
| **కుమారుడు** | : | కొడుకు, కుమారస్వామి, బాలుడు |
| **కులము** | : | జాతి, దేశము, వంశము |
| **కువలయము** | : | కలువ, భూమి |
| **కేతనము** | : | జెండా, ఇల్లు, దేహము |
| **కేతువు** | : | అగ్ని, గుర్తు, ఒక గ్రహము, జెండా |
| **కొమ్ము** | : | ఏనుగు దంతము, శిఖరము, పసుపు కొమ్ము, పశువుల కొమ్ము, ఒక వాద్యము |
| **కోన** | : | తోట, లోయ, మూల |
| **క్షీరము** | : | పాలు, నీరు |

Rahul Publications

| | | |
|---|---|---|
| **ఖగము** | : | పక్షి, బాణము |
| **ఖేచరుడు** | : | దేవుడు, సూర్యుడు, రాక్షసుడు |
| **గజము** | : | ఏనుగు, 36 అంగుళముల దూరము |
| **గడ్డ** | : | కురుపు, దుంప |
| **గర్భము** | : | కడుపు, పిండము |
| **గోత్రము** | : | వంశము, గొడుగు, కొండ, భూమి, పేరు |
| **గోవు** | : | ఆవు, ఎద్దు, యజ్ఞము, స్వర్గము |
| **చిత్రము** | : | బొమ్మ, ఆశ్చర్యము, ఒక అలంకారము |
| **చుక్క** | : | నక్షత్రము, నీటిబొట్టు |
| **జలజము** | : | తామర, శంఖము, నత్త |
| **జిహ్వ** | : | నాలుక, అగ్నిజ్వాల, వాక్కు |
| **జ్యా** | : | వింటితాడు, తల్లి, భూమి |
| **జ్యేష్ఠ** | : | బల్లి, దరిద్రము, పెద్దది, ఒక నెల |
| **తగవు** | : | న్యాయము, యుద్ధము, తీర్పు |
| **తమము** | : | చీకటి, దుఃఖము, ధూళి |
| **తార** | : | నక్షత్రము, కంటి నల్లగుడ్డు, బృహస్పతి భార్య |
| **తాలము** | : | తాడిచెట్టు, అరచేయి, చప్పట |
| **తేలు** | : | నీటిపై తిరుగు, వృశ్చికము, మైమరచు |
| **త్రాడు** | : | దారము, పాశము, మంగళ సూత్రము |
| **దండము** | : | ఒక ఉపాయము, ఒక వ్యూహము, సమూహము |
| **దక్షిణము** | : | కుడి దిక్కు, దానముగా ఇచ్చెడిది |
| **దళము** | : | ఆకు, సేన, భాగము, చెట్టు ఆకు |
| **దార** | : | భార్య, నీటి చాలు |
| **ధాటి** | : | దండయాత్ర, శక్తి, ధైర్యము |
| **ధార** | : | నీటి చాలు, కత్తి పదును |

Rahul Publications

| | | |
|---|---|---|
| **నరుడు** | : | మనిషి, అర్జునుడు, ఒక ముని |
| **నాగము** | : | పాము, గుర్రము, కొండ, ఏనుగు |
| **నాధుడు** | : | యజమాని, భర్త, రాజు |
| **నారి** | : | స్త్రీ, నరము, భార్య, అల్లెత్రాడు |
| **నాళము** | : | కాడ, రంధ్రము |
| **నెల** | : | చంద్రుడు, మాసము, చోటు |
| **పక్షము** | : | పక్క – బలము, చెయ్యి, రెక్క |
| **పట్టము** | : | సింహాసనము, వస్త్రము, కిరీటము |
| **పడగ** | : | పాము పడగ, జెండా |
| **పత్రము** | : | ఆకు, బాణము, ఉత్తరము, కాగితము |
| **పదము** | : | పాదము, శబ్దము, స్థలము, పద్యపాదము |
| **పర్వము** | : | కణుపు, పండుగ, సమూహము |
| **పశువు** | : | ప్రాణి, జంతువు |
| **పాడి** | : | ధర్మము, న్యాయము, స్వభావము |
| **పాలు** | : | భాగము, వంతు, క్షీరము, చెట్టు రసము |
| **పురి** | : | మెలి త్రిప్పెడి పద్ధతి, నెమలి పింఛము, ధాన్యపుపురి |
| **పేట** | : | నగరము, అంగడి |
| **పేరు** | : | నామము, ఆభరణము, పెద్దది |
| **ప్రవాళము** | : | పగడము, రాత్రము, చిగురు |
| **బాలిశుడు** | : | బాలుడు, మూర్ఖుడు |
| **భోగి** | : | పాము, రాజు, సుఖించువాడు |
| **మినుకు** | : | కిరణము, వేదము, మంగళసూత్రము |
| **మిత్రుడు** | : | స్నేహితుడు, సూర్యుడు |
| **మృగము** | : | జింక, పశువు |
| **రాజు** | : | ప్రభువు, చంద్రుడు, ఇంద్రుడు |

Rahul Publications

| | | |
|---|---|---|
| **రుచి** | : | కాంతి, కోరిక, చవి, సూర్య కిరణము |
| **వంశము** | : | తండ్రి తాతల పరంపర, గుంపు, వెదురు, పిల్లనగ్రోవి, కులము |
| **వర్ణము** | : | అక్షరము, రంగు, జాతి, కులము |
| **విగ్రహము** | : | బొమ్మ, శరీరము, విభాగము |
| **వీడు** | : | విడిచిపెట్టు, పట్టణము, దండు, శిబిరము |
| **శిఖ** | : | సిగ, కిరణము, మంట, కొమ్మ |
| **శ్రీ** | : | లక్ష్మి, సంపద, మంగళ ప్రదము, అలంకారము |
| **శ్రుతి** | : | చెవి, వేదము, సామెత |
| **సచివుడు** | : | మంత్రి, స్నేహితుడు |
| **సాల** | : | ఇల్లు, చావడి, ఒక చెట్టు |
| **సిరి** | : | లక్ష్మి, సంపద, శోభ |
| **సూరి** | : | పండితుడు, శూరుడు |
| **స్మృతి** | : | ఆలోచన, ధర్మశాస్త్రము |
| **హరి** | : | విష్ణువు, ఇంద్రుడు, సింహము, గుర్రము, కోతి, పాము |
| **హస్తము** | : | చేయి, ఏనుగు, తొండము |
| **హరము** | : | ముత్యాలపేరు, పుష్పమాలిక, భిన్నాంకములలో క్రిందిది |

Rahul Publications

## 3. తెలుగు వాక్యం

**1. తెలుగు వాక్య నిర్మాణ రీతులను సోదాహరణంగా తెల్పండి.**

**జవాబు :**

అక్షరాలతో పదాలు ఏర్పడతాయి. అదే విధంగా పదాలతో వాక్యాలు ఏర్పడతాయి. పదాలతో వాక్యాలు ఏర్పడతాయి అంటే ఏ పదాలయినా, ఎలా ఉన్నా పదాలు ఏర్పడవు. వాక్యంలో ఉండే పదాల మధ్య ఎలాంటి సంబంధం ఉండాలి, వాక్యం ఎలా ఉండాలి మొదలైన విషయాల గురించి తెలిపేదే వాక్య నిర్మాణం. వాక్య నిర్మాణానికి దోహదపడే పదాల గురించి తెలుసుకుందాం.

**I.** 1) **పదాలకు యోగ్యత :** పదాలకు ఒక దానితో ఒకటి అన్వయించుకునే అర్హతనే యోగ్యత అంటారు. పదాలు వరుసలో ఉపయోగించినప్పుడు వాటి సంబంధానికి ఎలాంటి బాధ కలుగకూడదని చెప్పేదే యోగ్యత.

2) **ఆకాంక్ష :** ఆకాంక్ష అంటే పదాన్వయంలో ఆపేక్షా రూపంలో ప్రశ్నించుకునే అవకాశం. అంటే విన్న వెంటనే కలిగే వేరొక పదార్థమందలి ఆదరం.

3) **ఆసత్తి :** ఆసత్తి అనగా పదములు ఒకదానికొకటి దగ్గరగా చేరి యుండుట.

ఈ విధంగా యోగ్యత, ఆకాంక్ష, ఆసత్తి కలిగిన పదాలు ఒకదాని ప్రక్కన ఒకటి చేరినట్లయితే అలాంటి దానిని వాక్యము అంటారు. దీనిని ప్రేఢవ్యాకర్త ఈ విధంగా చెప్పాడు.

"వాక్యము నా యోగ్యతాకాంక్షా సహితంబగు నర్థముగల యాసక్తి యుక్త పదసముదాయంబు".

**ఉదా :** నేను నిప్పుచే తడుపుచున్నాడు. ఈ వాక్యంలో మూడు పదాలున్నాయి. మూడు పదాలకు పరస్పర సంబంధం లేదు. తడపడానికి జలం తగింది కాని నిప్పు కాదు. నేను అనే పదానికి, క్రియకు అన్వయం ఉండదు. అందుచే పదాలు ఉన్నా ఇది వాక్యం కాదు.

**II.** వాక్యం అంటే తెలియదగిన అంశాన్ని బోధించగల పదాల సముదాయం అయి ఉండాలి. దానినే ప్రేఢ వ్యాకర్త "విషయ బోధకము వాక్యము" అని సూత్రీకరించాడు.

**ఉదా :** రాముడు సీతను వివాహమాడెను

ఈ వాక్యంలో కర్త – రాముడు

కర్మ – సీతను

క్రియ – వివాహమాడెను

ఈ పదాలు కలవడం వల్ల ఈ వాక్యం ఒక అంశాన్ని ప్రత్యేకంగా బోధిస్తూ ఉంది. అందుచేత అంశబోధన సామర్థ్యం కలిగిన పదాలతో ఏర్పడింది కాబట్టి ఇది వాక్యం అవుతుంది.



Rahul Publications

**III.** ఉద్దేశ్య విదేయాలతో కూడినది వాక్యము. దీనిని గురించి ఉద్దేశించి చెప్పబడుతుందో అది ఉద్దేశ్యం. ఉద్దేశ్యాన్ని గురించి ఏది చెప్పబడుతుందో అది విధేయం వీనిలో

ఉద్దేశ్యం – ఇది చెప్పేవాడికి, వినేవాడికి తెలుస్తుంది.

విధేయం – వినేవాడికి మాత్రమే తెలుస్తుంది.

విశేష్యం, విశేషణం, సర్వనామం – ఈ మూడు ఉద్దేశ్యమే కాక విధేయం కూడా అవుతాయి.క్రిములు విధేయం మాత్రమే అవుతాయి. క్రియలు ఉద్దేశ్యాలు కావు.

**IV.** **వాక్యాంగాలు :** వాక్యం ఏర్పడాలంటే దానిలోకర్త, కర్మ, క్రియ అనే వాక్యాంగాలు ఉండాలి. అవి ఉంటేనే అది పరిపూర్ణమైన వాక్యం అవుతుంది.

**ఉదా :** అర్జునుడు కర్ణుని సంహరించెను. ఇది పరిపూర్ణ వాక్యం.

దీనిలో కర్త – అర్జునుడు

కర్మ – కర్ణుని

క్రియ – సంహరించెను

ఈ వాక్యంలో ఎవరు చంపారు? – అర్జునుడు

ఎవరిని చంపారు? – కర్ణుని

అర్జునుడు కర్ణుని ఏం చేశాడు ? – సంహరించాడు

ఈ విధంగా ప్రశ్నలు, వానికి సరైన సమాధానాలు పరిపూర్ణ వాక్యంలో కనిపిస్తాయి.

ఒక్కోసారి వాక్యంలో కర్త, కర్మ, క్రియ లేకపోయినా వాక్యం అర్థబోధకం అవుతుంది. అవి కూడా వాక్యాలుగానే పరిగణించాలి.

**ఉదా :** సీత గుణవతి – కర్మ, క్రియ లేదు

రవి వచ్చాడు – కర్మ లేదు

గంగ మ్రోగింది – కర్మలేదు

పుస్తకాన్ని చదివింది – కర్మ లేదు

వాక్యాలను అర్థబోధ కలిగేటట్లు, అర్థవంతమైన పదాలతో, వాక్యాంగాలతో వ్రాసినప్పుడే చెప్పదలచిన భావం శ్రోతకు అవగతమవుతుంది. ప్రయోజనం నెరవేరుతుంది.

Rahul Publications

**2. క్రియల ఆధారంగా వాక్యాలు ఎన్ని రకాలు ? సోదాహరణంగా వివరించండి.**

**జవాబు :**

సామాన్యంగా వాక్యంలో కర్త, కర్మ, క్రియ ఉంటాయి. క్రియలను సమాపక క్రియలు, అసమాపక క్రియలు అను రెండు విధాలుగా విభజించవచ్చు. వాక్యం యొక్క భావాన్ని పూర్తి చేసే క్రియలను సమాపక క్రియలు అంటారు. వాక్యం యొక్క భావాన్ని పూర్తి చేయలేని క్రియలను అసమాపక క్రియలు అంటారు. వాక్యంలో సమాపక, అసమాపక క్రియలను బట్టి వాక్యాలను మూడు రకాలుగా విభజించవచ్చు.

1. సామాన్య వాక్యాలు
2. సంశ్లిష్ట వాక్యాలు
3. సంయుక్త వాక్యాలు

వీనిని గురించి తెలుసుకుందాం.

**1. సామాన్య వాక్యం :** అసమాపక క్రియలు లేకుండా, సమాపక క్రియతో పూర్తి అయ్యే వాక్యాన్ని సామాన్య వాక్యం అంటారు. సామాన్య వాక్యాల్లో కొన్నింటిలో కర్మ ఉండదు. మరికొన్నింటిలో క్రియ ఉండదు. క్రియ లేని వాక్యాలను క్రియారహిత వాక్యాలు అని, క్రియ ఉన్న వాక్యాలను క్రియాసహిత వాక్యాలు అని అంటారు.

**ఉదా :**

1) రాముడు పాఠమును చదివెను.

దీనిలో కర్త – రాముడు

కర్మ – పాఠమును

సమాపక క్రియ – చదివెను.

కనుక ఇది క్రియాసహిత సామాన్య వాక్యము

2) రాముడు బలవంతుడు

దీనిలో కర్త – రాముడు

కర్మ – లేదు

క్రియ – లేదు

3) రాముడు చదివాడు

దీనిలో కర్త – రాముడు

కర్మ – లేదు

ఇది కర్మరహిత సామాన్య వాక్యము.

Rahul Publications

2. **సంశ్లిష్ట వాక్యం :** ఒకటి గాని, అంతకంటే ఎక్కువగాని అసమాపక క్రియలును, ఒక సమాపక క్రియను కలిగి ఉన్న వాక్యాన్ని సంశ్లిష్ట వాక్యం అంటారు.

**ఉదా :** రాముడు అన్నము తిని, పాఠములను చదివి, బడికి వెళ్ళెను.

దీనిలో కర్త – రాముడు

అసమాపక క్రియలు – తిని, చదివి

సమాపక క్రియ – వెళ్ళెను

ఈ వాక్యంలో రెండు అసమాపక క్రియలు, ఒక సమాపక క్రియ ఉన్నవి కాబట్టి ఇది సంశ్లిష్ట వాక్యము అవుతుంది.

3. **సంయుక్త వాక్యం :** రెండు గాని అంతకంటె ఎక్కువగాని సమాపక క్రియలు కలిగిన వాక్యాన్ని సంయుక్త వాక్యం అంటారు. ఈ సంయుక్త వాక్యంలో రెండు చిన్న వాక్యాలు ఉంటాయి. వాటి రెండింటికి ఏదో ఒక సంబంధం ఉంటుంది. లేకపోతే రెండు వాక్యాలకు కర్త ఒకటే ఉంటుంది.

**ఉదా :**

1) రైలు బండి వచ్చింది కాని చుట్టము రాలేదు.

ఈ వాక్యంలో వచ్చింది, రాలేదు అనేవి సమాపక క్రియలు. రెండు సమాపక క్రియలున్నవి కనుక ఇది సంయుక్త వాక్యం. దీనిలో రెండు వాక్యాలకు సంబంధం ఉంది.

2) సీత గుణవతి, విద్యావతి, సౌందర్యవతి

దీనిలో మూడు వాక్యాలున్నాయి. కర్త మూడింటికి ఒక్కటే. అది సీత, మూడు వాక్యాలున్నాయి కనుక ఇది సంయుక్త వాక్యం.

3) రాముడు పాఠము చదివెను. బడికి వెళ్ళెను. ఈ రెండు వాక్యాలకు కర్త రాముడు. చదివెను, వెళ్ళెను అనేవి సమాపక క్రియలు. కనుక ఇది సంయుక్త వాక్యం అవుతుంది.

ఈ విధంగా వాక్యంలోని క్రియలను బట్టి వాక్యాలను సామాన్యవాక్యం, సంశ్లిష్ట వాక్యము, సంయుక్త వాక్యం అని మూడు విధాలుగా విభజించవచ్చు.

3. **అర్థాన్ని బట్టి వాక్యాలను ఎన్ని రకాలుగా విభజించవచ్చు? సోదాహరణంగా వివరించండి.**

**జవాబు :**

వాక్యం తెలియజేసే భావాన్ని లేక అర్థాన్ని బట్టి వాక్యాలను 14 రకాలుగా విభజించవచ్చు.

Rahul Publications

**1.** **నిశ్చయార్థక వాక్యం :** నిశ్చయాన్ని తెలిపే వాక్యాన్ని నిశ్చయార్థక వాక్యం అంటారు. వీని యందు కర్తకు గాని, మరొక పదానికి గాని 'ఏ' – 'అ' అనునవి చేరుతాయి.

**ఉదా :** వాడే చెప్పాలి. (వాడు + ఏ)

వాడు చెప్పాలి. (వాడు + అ)

ఈ అర్థంలో కొన్ని వాక్యాల్లో 'తీరవలయును' అని చేరుతుంది.

**ఉదా :** నీవు వచ్చి తీరవలయును.

**2.** **ప్రతిపాదక వాక్యం :** ఏదైనా ప్రతిపాదనం చేసే వాక్యానికి ప్రతిపాదక వాక్యమని పేరు.

**ఉదా :** 1. నీరు పల్లానికి ప్రవహిస్తుంది.

2. ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడైన వాడే ఉద్యోగానికి అర్హుడు.

**3.** **ప్రశ్నార్థక వాక్యం :** ప్రశ్నకు తెలిపే వాక్యం ప్రశ్నార్థక వాక్యం అవుతుంది.

ఇది రెండు విధాలు :

అ) క్రియకు 'ఆ' ప్రత్యయాన్ని చేర్చడం

**ఉదా :** నీవు పోవా ?

వాడు రాడా ?

ఆ) వాక్యంలో ఎవరు ?ఎప్పుడు ? ఎందుకు ? మొదలైన ప్రశ్నార్థకాలైన అవ్యయాలను చేర్చి వ్రాయడం.

**ఉదా :** నీవు ఎప్పుడు వచ్చావు?

అతడు ఎవరు?

**4.** **అనుకృతి వాక్యం :** ఒకరు చెప్పిన మాటలను యధాతథంగా ఉపయోగించు వాక్యం.

**ఉదా :** మా ఉపాధ్యాయుడు "నీ పేరేమి?" అని నన్ను అడిగారు. "ఇందులో మా ఉపాధ్యాయుడు అడిగారు" అనేది ప్రధాన వాక్యం కాగా "నీ పేరేమి?" అనునది అనుకృతి వాక్యం అవుతుంది.

**5.** **విధ్యర్థక వాక్యం :** ఆజ్ఞను తెలియచేసేది

**ఉదా :** నీవు వెళ్ళాలి

మీరు చెప్పండి

ఈ వాక్యాల్లో కర్త లోపించినా అర్థ భాగం ఉండదు

రేపు రా!

ఈ అర్థంలో ధాతువునకు 'అది' చేరుతుంది.

నీవు వచ్చునది.

Rahul Publications

**6. వ్యతిరేక వాక్యం :** వ్యతిరేకార్థాన్ని తెలిపే వాక్యం వ్యతిరేక వాక్యం. సమాపక క్రియ, అసమాపక క్రియ వ్యతిరేక భావాన్ని తెలియజేస్తాయి.

'అ' – 'అక' – 'ఇమి' – అనేవి చేరడం చేత వ్యతిరేకార్థం తెలుస్తుంది.

**ఉదా :** చేయను, చేయక, చేయమి

లేదు, కాదు అనేవి కూడా వ్యతిరేకార్థాన్నే తెలుపుతాయి.

**7. అనుమత్యర్థక వాక్యం :** అనుమతిని తెలియజేసే వాక్యాలు.

**ఉదా :** నీవు వెళ్ళవచ్చు.

అతనిని పంపవచ్చు.

**8. సామర్థ్యార్థక వాక్యం :** కర్త సమర్థతను తెలిపే వాక్యాలు. ఈ అర్థంలో క్రియాధాతువుకు 'కలుగు' చేరుతుంది.

**ఉదా :** వాడు నటించగలడు.

వీడు పాడగలడు.

**9. ప్రార్థనార్థక వాక్యం :** ప్రార్థనలను, అభ్యర్థనలను తెలియజేసే క్రియాపదాలు ఉన్న వాక్యాలు.

**ఉదా :** నీవు చదువుడయ్యా

మీరు చూడమ్మా

**10. సందేహార్థక వాక్యం :** సందేహాలను తెలియజేసే క్రియా రూపం గల వాక్యాలు. ఓ, ఏయో పదాలను చేర్చడం వల్ల సందేహార్థకం కలుగుతుంది.

**ఉదా :** 1. వాడు ఎందుకు వచ్చాడో తెలియదు.

2. ఈ రోజు బడికి వాడు రాడేమో !

**11. ప్రేరణార్థక వాక్యం :** పని చేయడానికి, ఇతరులను ప్రేరేపించే వాక్యాలను ప్రేరణార్థక వాక్యాలు అంటారు. దీనినే ఆత్మనే పదమని కూడా అంటారు.

ఈ అర్థంలో ధాతువునకు ఇంచు, పు, చు అనేవి చేరుతాయి.

**ఉదా :**

1) ఆమె చెప్పించింది.

2) ఆమె చేయించింది.

3) ఆమె వ్రాయించింది.

Rahul Publications

**12. ఆత్మార్థక వాక్యం :** క్రియాఫలం ఎవరు చేశారో వారికే చెందినచో ఆ వాక్యాన్ని ఆత్మార్థక వాక్యం అంటారు. దీనినే ఆత్మనే పదమని కూడా అంటారు.

**ఉదా :** 1) అమ్మ వండుకొన్నది.

2) నేను చదువుకొన్నాను

**13. ఆశీర్వాద్యర్థక వాక్యం :** ఒక వ్యక్తిని దీవిస్తున్నట్లు తెలిపేవాడు. ఈ అర్థంలో ఎడు, త అనే వర్ణకాలు ధాతువుకు చేరుతాయి.

**ఉదా :** 1. నీవు నూరేళ్ళు వర్థిల్లెదు గాక !

2. నీకు శుభం కల్గుతన్ !

**14. ఆశ్చర్యార్థక వాక్యం :** ఆశ్చర్యాన్ని తెలిపే వాక్యం

**ఉదా :** ఆహా! ఆ బొమ్మ ఎంత బాగుందో !

ఓహో ! ఎంత బాగా వ్రాశాడో !

**4. వాక్యాల్లో ఉపయోగించే విరామ చిహ్నాలను గురించి వివరించండి.**

**జవాబు :**

చదివేటప్పుడుగాని, వ్రాసేటప్పుడుగాని పదాల మధ్య, వాక్యాల మధ్య ఎక్కడ ఆపాలో, ఎక్కడ, ఆగాలో, ఎలా అర్థం చేసుకోవాలో తెలియజేసే గుర్తులను విరామ చిహ్నాలు అంటారు. విరామమంటే ఆపడమని, చిహ్నమంటే గుర్తులను విరామ చిహ్నాలు అంటారు. విరామమంటే ఆపడమని, చిహ్నమంటే గుర్తు అని అర్థాలు.

వ్రాసే భాషలోను, అచ్చువేయించడంలోను, మధ్యలో ఆపినప్పుడే అర్థము స్పష్టమవుతుందని తెలిసినప్పుడు "ఇక్కడ ఆపాలి", "ఇక్కడ కొద్దిసేపు నిలపాలి", "ఇది ప్రశార్థకం" ఇది ఆశ్చర్యార్థకం" – ఈ విధంగా సూచనలు చెప్పడం గాని, అచ్చు వేయించడం గాని కుదరదు. అంతేగాక ఈ సూచనల వల్ల అర్థబోధ సరిగ్గా జరుగదు. అందుకే ప్రతి విషయానికి సంకేతాలను ఏర్పాటు చేశారు. ఆ సంకేతాలనే విరామ చిహ్నాలు అంటారు.

విరామ చిహ్నాలను వాడడం వల్ల చదివే పాఠకునికి అర్థబోధ సులభంగా జరుగుతుంది. రచయిత భావాన్ని సులభంగా, స్పష్టంగా గ్రహించగలుగుతాడు. ఈ గుర్తులే లేకపోతే కలిగే కష్టం ఎలా ఉంటుందో క్రింది ఉదాహరణ ద్వారా తెలుసుకోవచ్చు.

**ఉదా :** రాముని తోక పివరుండిట్లనియె.

నిజానికి ఈ వాక్యం రామునితో కపివరుండు ఇట్లనియె – అని ఉండాలి. అచ్చులో 'క' అక్షరాన్ని రామునితో కలిపి అచ్చువేయడం వల్ల పాఠకునికి అర్థబోధకలుగదు' – రామునికి తోక ఉంటుందా? అనే సందేహం కలుగుతుంది. అందుచేత విరామ చిహ్నాలు తప్పనిసరిగా అవసరం అని తెలుస్తోంది.

తెలుగు భాషలో విరామ చిహ్నలను పది విధాలుగా చెప్పారు. ప్రతి చిహ్నానికి ఒక గుర్తును, ఒక పేరును తెలిపారు. వాటిని తెలుసుకుందాం.

1. **బిందువు. ఫుల్‌స్టాప్ (.) :** వాక్యం పూర్తి అయినట్లుగా తెలియజేయడానికి బిందువు (.) పెడతారు. దీనిని నిశ్చయార్థక, ప్రార్థనాద్యర్థక వాక్యాల చివర ఉంచుతారు.

   **ఉదా :** అర్జునుడు గొప్ప విలుకాడు. బడికి వెళ్ళు.

   సంక్షిప్త రూపాలకు కూడా బిందువును ఉంచుతారు.

   **ఉదా :** క్రీ.శ. (క్రీస్తు శకము). కి.గ్రా, (కిలోగ్రాము)

   రూ.(రూపాయి). శ్రీ.శ్రీ. (శ్రీరంగం శ్రీనివాసరావు)

2. **వాక్యాంశ బిందువు, కామా (,) :** చదవడంలో రవ్వంత నిలుపవలసిన చోట్ల, చెప్పదలచిన విషయం ముగియనప్పుడు, అసమాపక క్రియల తరువాత, వాక్యం పూర్తి కానప్పుడు, రచనలో స్పష్టత సాధించడానికి ఈ గుర్తును వాడుతారు. అలాగే వ్యక్తుల పేర్ల తర్వాత చేర్చే డిగ్రీలకు, బిరుదులకు, పదవులకు ముందు దీనిని వాడుతారు. అన్వయంలో సమీప బంధం కలిగిన నామవాచకములు, విశేషణాలు, అసమాపక క్రియలు వరుసగా నున్నప్పుడు వాని మధ్య, ఉత్తరం వ్రాసేటప్పుడు ప్రారంభంలోను, చివర ఈ వాక్యంశ బిందువును ఉపయోగిస్తారు.

   **ఉదా :**

   1) శ్రీ. పి.వి. నరసింహారావు, ప్రధానమంత్రి

   2) డా.కె. రామారావు, ఎం.ఏ.,

   3) వీరేశలింగం కవి, నవలా రచయిత, సంఘ సంస్కర్త, పరిశోధకుడు.

   4) సీత గుణవతి, శీలవతి, పతివ్రత

   5) రవి అన్నం తిని, బయలుదేరి, గుంటూరు వెళ్ళి, పని చేసుకొని రాత్రికి ఇంటికి తిరిగి వచ్చాడు.

   6) ప్రియమైన మిత్రునికి, నీ ఆప్తమిత్రుడు,

3. **అర్ధబిందువు సెమికోలన్ ( ; ) :** ఇది సమన్వయ చిహ్నం సమాపక క్రియలతో కూడిన చిన్నచిన్న వాక్యాలు వరుసగా వచ్చినప్పుడు వాటి మధ్య ఉన్న సంబంధాన్ని వ్యక్తం చేయడానికి ఈ అర్థ బిందువు (సెమికోలన్) వాడుతారు.

   **ఉదా :** సాహిత్యం వర్తకమైనప్పుడు అది జీవితాన్ని చిత్రించదు ; కృత్రిమ అనుభూతులనే సృష్టిస్తుంది.

Rahul Publications

4. **శూన్య బిందువు – కోలన్ ( : ) :** వాక్యంలో పట్టిక ఇచ్చేటప్పుడు ఈ గుర్తును వాడుతారు.

**ఉదా :** విద్యార్థి తెచ్చుకోవలసినవి : పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, పెన్ను, పెన్సిలు.

5. **పొట్టిగీత – (హైఫన్) (–) :** వాక్యంలో వచ్చే విషయాలకు వివరణ ఇవ్వవలసిన సందర్భాల్లో ఈ గుర్తును వాడుతారు.

**ఉదా :** రాముడు – దశరథుని కుమారుడు – అయోధ్యకు ప్రభువు.

6. **అనుకరణ చిహ్నాలు – కొటేషన్ మార్క్స్ (" – ") :** ప్రత్యక్షానుకరణంలో గానీ, ఉద్ధరణ వాక్యాలను ఉదహరించేటప్పుడు గానీ ఈ అనుకరణ చిహ్నాలను ఉపయోగిస్తారు.

**ఉదా :** "ఓం నమశ్శివాయ" అనే మంత్రాన్ని చదువుతున్నాడు.

"నేను మహాప్రస్థానం వ్రాశాను" అని శ్రీశ్రీ అన్నాడు.

7. **ప్రశ్నార్థకాలు – క్వశ్చన్ మార్కు ( ? ) :** ఏదైనా విషయాన్ని గూర్చి ప్రశ్నించేటప్పుడు ఆ వాక్యం చివర ఈ గుర్తును ఉంచితే అది ప్రశ్నార్థక వాక్యమని తెలుస్తుంది.

**ఉదా :** నిన్న బడికి వెళ్ళావా? ఇంటికి ఎప్పుడు వచ్చావు?

8. **ఆశ్చర్యార్థకం – ఎక్స్‌క్లమేటరీ మార్క్ ( ! ) :** ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని భయాన్ని, వింతను, మెచ్చుకోలును వ్యక్తం చేసేటప్పుడు ఆ వాక్యం చివర ఈ గుర్తును ఉంచుతారు.

**ఉదా :**

1) ఈ బొమ్మ ఎంత బాగుందో !

2) అమ్మో ! నాకు పామును చూస్తే భయం.

9. **కుండలీకరణము – బ్రాకెట్ [( )] :** భాషాపదాల వివరణ ఇవ్వడానికి, ఇతరమైన పేర్లను తెలపడానికి, అంకెలను అక్షరాల్లో వ్రాసేటప్పుడు ఈ కుండలీకరణాన్ని వాడతారు.

**ఉదా :** రేఖాగణిత (Geometry), నాలుగువందలు (400).

10. **మూడు చుక్కలు (....) :** వాక్యంలో చెప్పవలసిన మాటలు లోపించినప్పుడు అక్కడ మరికొన్ని మాటలు ఉన్నాయని సూచించడానికి ఈ మూడు చుక్కలను ఉపయోగిస్తారు. వాక్యం మధ్యలో అయితే మూడు చుక్కలను, వాక్యం చివర అయితే ఫుల్‌స్టాప్‌తో కలిపి నాలుగుచుక్కలను వాడాలి.

**ఉదా :** 1. నిన్న బడికి రాలేదు. ఎందుకంటే ...

2. దొంగలం...

ఈ విధమైన విరామ చిహ్నాలను ఉపయోగించడం వల్ల రచయిత చెప్పే విషయం పాఠకునికి సులభంగా అర్థమవుతుంది.

Rahul Publications

**5. ప్రత్యక్ష, పరోక్ష, కథనాలను తెలిపి, ప్రత్యక్ష కథనం, పరోక్ష కథనంగా మారేటప్పుడు ఎలాంటి మార్పులు కలుగుతాయో ఉదాహరణ పూర్వకంగా తెలపండి.**

**జవాబు :**

ఒక వక్త ఒక శ్రోతతో చెప్పిన విషయాన్ని, మరొక వక్త శ్రోతతో చెప్పడాన్ని 'కథనం' అంటారు. ఈ కథనంలో ప్రధానంగా మూడు అంశాలు ఉంటాయి.

1. అనుకృతాంశం : మొదట వక్త చెప్పిన విషయం
2. అనుకారకం : అనుధాతువు యొక్క క్త్వార్థక రూపం అయిన "అని" అనునది
3. అనుకర్త క్రియ : రెండవ వక్త అనుకృతాంశాన్ని ముగించిన తరువాత చెప్పే " చెప్పాడు, అన్నాడు, పలికాడు" వంటి క్రియలు.

**ప్రత్యక్ష కథనం :** అనుకృతాంశంలో ఉన్న విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా అనుకరించి చెప్పడాన్ని 'ప్రత్యక్ష కథనం' అంటారు.

**ఉదా :** "నేను పరీక్ష బాగా వ్రాశాను" అని గీత చెప్పింది.

ఈ వాక్యంలో అనుకృతాంశం – నేను పరీక్ష బాగా వ్రాశాను

అనుకారకం – అని

అనుకర్త – గీత

అనుకర్తక్రియ – చెప్పింది.

ప్రత్యక్ష కథనంలో అనుకృతాంశం అనుకరణ చిహ్నాల (" – ") మధ్య ఉంటుంది. అనుకారకం పదం (అని) అనుకృతాంశం తరువాత ఉంటుంది.

**పరోక్ష కథనం :** అనుకృతాంశంలోని విషయాన్ని మాత్రమే భావం మారకుండా చెప్పడాన్ని "పరోక్ష కథనం" – అంటారు.

**ఉదా :** తాను పరీక్ష బాగా వ్రాశానని గీత చెప్పింది.

అనుకృతాంశం – పరీక్ష బాగా వ్రాయడం

అనుకారకం – అని

అనుకర్త – గీత

అనుకర్తక్రియ – చెప్పింది

Rahul Publications

దీనిని బట్టి పరోక్ష కథనంలో అనుకరణ చిహ్నాలు ఉండవని, అనుకారకం పదం (అని) అనుకృతాంశంలోని క్రియతో చేరుతుందని అర్థమవుతుంది. అంతేగాక అనుకృతాంశంలో కొన్ని మార్పులు కలుగుతాయి. ఆ మార్పులు గురించి తెలుసుకుందాం.

| | ప్రత్యక్ష కథనం | పరోక్ష కథనం |
|---|---|---|
| 1. | ఉద్ధరణ చిహ్నాలు ఉంటాయి. | ఉద్ధరణ చిహ్నాలు ఉండవు. |
| 2. | అనుకారక పదం (అని) వేరుగా ఉంటుంది. | అనుకారక పదం (అని) అనుకృత అంశంలోని క్రియతో కలిసి ఉంటుంది. |
| 3. | ప్రశ్నార్థకం, ఆశ్చర్యార్థకం వంటి గుర్తులు ఉండవచ్చు. | ఇటువంటి గుర్తులు ఉండవు. |
| 4. | నేను ఉంటుంది. | తానుగా మారుతుంది. |
| 5. | నా, నాతో, నాకు ఉంటాయి. | తన, తనతో, తనకు అని మారుతాయి. |
| 6. | మా ఉంటుంది. | తమ అవుతుంది. |
| 7. | ఇది, ఇవి – ఉంటాయి. | అది, అవి అని మారుతాయి |
| 8. | ఇక్కడ – ఉంటుంది. | అక్కడ – అవుతుంది. |
| 9. | ఇప్పుడు – ఉంటుంది. | అప్పుడు – అవుతుంది. |
| 10. | నీవు – ఉంటుంది. | నేను – అవుతుంది |
| 11. | నువ్వు – ఉంటుంది. | నన్ను – అని మారుతుంది. |

**ఉదా :** ప్రత్యక్ష కథనం నుండి పరోక్ష కథనంలోకి మార్చడానికి ఉదాహరణలు.

1. "నేను ఈ రోజు బడికి రాను" అని రాధ చెప్పింది. (ప్రత్యక్ష)

   తాను ఈ రోజు బడికి రానని రాధ చెప్పింది. (పరోక్ష)

2. "నేను నా కుమారుని దగ్గర ఉన్నాను" అని నానమ్మ చెప్పింది. (ప్రత్యక్ష)

   తాను తన కుమారుని దగ్గర ఉన్నానని నానమ్మ చెప్పింది. (పరోక్ష)

   ఈ విధంగా ప్రత్యక్ష కథనాలను పరోక్ష కథనాలుగా మార్చుకోవచ్చు.

Rahul Publications

**6. కర్తరి, కర్మరి వాక్యాలను సోదాహరణంగా వివరించండి.**

**జవాబు :**

తెలుగు వాక్యాలలో కర్త, కర్మ, క్రియ అనేవి ఒక వరుసలో ఉంటాయి. ఇది తెలుగు వాక్యపద్ధతి.

**ఉదా :** రాముడు రావణుని సంహరించెను.

| | | | |
|---|---|---|---|
| ఇందులో | రాముడు | – | కర్త |
| | రావణుని | – | కర్మ |
| | సంహరించెను | – | క్రియ |

కాని కర్త, కర్మల యొక్క వరుసలను మార్చడం వల్ల కర్మణి వాక్యాలు ఏర్పడతాయి. వాక్య స్వరూపం మారినా భావంలో మార్పు ఉండదని గ్రహించాలి.

1. **కర్తరివాక్యం :** కర్తకు ప్రాధాన్యాన్ని కల్పిస్తూ, కర వాక్యం మొదట ఉండేటట్లు వాక్యం ఉంటే అది కర్తరి వాక్యం. ఇదే వాస్తవానికి తెలుగు భాషకు సహజమైన వాక్య పద్ధతి.

**ఉదా :**

| | | |
|---|---|---|
| అర్జునుడు | కర్ణుని | సంహరించాడు |
| కర్త | కర్మ | క్రియ |

పై వాక్యంలో కర్తకు ప్రాధాన్యం ఉంది. ఎలాగంటే 'సంహరించాడు' అనే క్రియ కర్తను ఆశ్రయించింది. సంహరించుట అనే పనిని చేసినవాడు అర్జునుడు కనుక అతడు కర్త అయినాడు. అంతేగాక కర్త వాక్యారంభంలో చెప్పబడింది. కనుక ఇది కర్తరి వాక్యం. దీనినే ఆంగ్ల భాషలో 'Active Voice' అంటారు.

2. **కర్మణి వాక్యం :** కర్మకు ప్రాధాన్యాన్ని ఇస్తూ చెప్పబడే వాక్యం కర్మణి వాక్యం. ఈ వాక్యానికి మొదట కర్మ ఉంటుంది. ఇది తెలుగు వాక్యపద్ధతి కాదు. ఆంగ్ల భాషా ప్రభావంతో తెలుగులోనికి వచ్చింది. కర్మణి వాక్యంలో కర్తకు చే, చేత అనే విభక్తి ప్రత్యయం చేరుతుంది. అంతేగాకుండా ధాతువునకు 'పడు' అనేది చేరుతుంది.

**ఉదా :**

| | | | |
|---|---|---|---|
| కర్ణుడు | అర్జునుని | చేత | సంహరింపబడెను |
| కర్మ | కర్త | అదనంగా చేరిన విభక్తి | పడు అనేది చేరిన ధాతువు |

పై వాక్యంల కర్మకు ప్రాధాన్యం ఉంది. కర్మే వాక్యానికి ఆరంభంలో ఉంది. కర్తకు 'చేత' అనే ప్రత్యయం చేరింది. ధాతువునకు 'పడు' అనునది చేరింది. కనుక ఈ వాక్యాన్ని కర్మణి వాక్యం అనవచ్చు.

Rahul Publications

**కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చుట :**

1. కర్తరి వాక్యంలో ఉన్న కర్మకు ప్రథమావిభక్తి చేర్చి వాక్యారంభంలోకి తీసుకొని రావాలి.
2. కర్తరి వాక్యంలో ఉన్న కర్తకు చేత వర్ణకం చేర్చాలి.
3. ధాతువునకు 'పడు' అనేది చేర్చాలి.

**ఉదా :** పోలీసులు దొంగను బంధించారు. (కర్తరి వాక్యం)

దొంగ పోలీసుల చేత బంధింపబడ్డాడు. (కర్మణి వాక్యం)

కర్తరి వాక్యంలో ఉన్న 'దొంగను' అనే ద్వితీయా విభక్తిలో ఉన్న కర్మ ప్రథమా విభక్తిలోనికి మారి 'దొంగ' అయింది. వాక్యానికి మొదట చేరింది. 'పోలీసులు' అనే కర్తకు 'చేత' చేరింది. ధాతువునకు 'పడు' చేరింది. కనుక ఇది కర్మణి వాక్యం.

**మరికొన్ని ఉదాహరణలు :**

| | | | |
|---|---|---|---|
| 1. | నేను పరీక్ష వ్రాశాను | – | కర్తరి వాక్యం |
| | పరీక్ష నాచేత వ్రాయబడింది | – | కర్మణి వాక్యం |
| 2. | నన్నయ భారతాన్ని రచించాడు | – | కర్తరి వాక్యం |
| | భారతం నన్నయ చేత రచింపబడింది | – | కర్మణి వాక్యం |
| 3. | రాజు గీతను ప్రేమించాడు | – | కర్తరి వాక్యం |
| | గీత రాజుచేత ప్రేమించబడింది | – | కర్మణి వాక్యం |
| 4. | నాన్న పుస్తకాలను కొన్నాడు | – | కర్తరి వాక్యం |
| | పుస్తకాలు నాన్నచేత కొనబడ్డాయి | – | కర్మణి వాక్యం |

Rahul Publications

## 4. సంధులు

పూర్వ పరస్వరాలకు పరస్వరం ఏకాదేశం అయితే దానిని సంధి అంటారు. సంధులు నాలుగు విధాలు. అవి : వర్ణలోపము, వర్ణాగమము, వర్ణాదేశము, సంశ్లేషము. తెలుగుభాష అజంత భాష (అచ్చుతో అంతమయ్యే పదాలుకల భాష). కాబట్టి అచ్ సంధి తరచుగా వస్తుంది.

(1) సంధి జరిగినప్పుడు ఒక వర్ణం లోపిస్తే దానిని వర్ణలోపము అంటారు.

**ఉదా :** ప్రాత + ఇల్లు = ప్రాయిల్లు

(2) వర్ణం ఇంకొకటి వచ్చి చేరడాన్ని వర్ణాగమము అంటారు. సంధి లేనిచోట – జరిగే అవకాశం లేని చోట – ఒక వర్ణం ఆగమముగా వస్తుంది.

**ఉదా :** మా + అమ్మ = మా + య్ + అమ్మ = మాయమ్మ

(3) ఒక వర్ణానికి బదులు ఇంకొక వర్ణం వచ్చి చేరడం – వర్ణాదేశము.

**ఉదా :** కూర + కాయలు = కూరగాయలు

(4) పూర్వపదంలోని చివరిహల్లు పరపడంలోని మొదటిహల్లుతో హల్లు కలవడాన్ని సంశ్లేషము అంటారు. (మీది హల్లుతో కలవడం)

**ఉదా :** పూచెను + కలువలు – పూచెన్ + గలువలు = పూచెన్గలువలు

ఈ నాలుగు రూపాలను సంధి స్వరూపం అని అంటారు. దీనినే 'బహుళం' అని అంటారు.

### (I) సంస్కృత సంధులు

### (i) సవర్ణదీర్ఘసంధి

**సూత్రం :** అ, ఇ, ఉ, ఋ లకు అవే అచ్చులు పరమైతే వాటి దీర్ఘాలు ఏకాదేశమగును. సవర్ణం అంటే అదే వర్ణం అని అర్థం. స్థూలంగా హ్రస్వం, దీర్ఘం, ప్లుతం అని మూడు విధాలు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| **ఉదా :** | ముఖాంతరం | = | ముఖ | + | అంతరం |
| | మునీశ్వర | = | ముని | + | ఈశ్వర |
| | మధూహ | = | మధు | + | ఊహ |
| | మాతౄణము | = | మాతృ | + | ఋణము |

### (ii) గుణసంధి

**సూత్రం :** అకారానికి ఇ, ఉ, ఋ, లు పరమైతే క్రమంగా ఏ, ఓ, అర్ లు ఏకాదేశమగును.

| | | | | |
|---|---|---|---|---|
| **ఉదా :** నాగేంద్రము | = | నాగ | + | ఇంద్రము |
| భరణోత్పత్తి | = | భరత | + | ఉత్పత్తి |
| దేవర్షి | = | దేవ | + | ఋషి |

**(iii) వృద్ధి సంధి**

**సూత్రం :** అకారానికి ఏ, ఐ, లు పరమైతే ఐకారం, ఓ, ఔలు పరమైతే ఔకారం ఏకాదేశమగును.

| | | | | |
|---|---|---|---|---|
| **ఉదా :** ఏకైక | = | ఏక | + | ఏక |
| అతులితైశ్వర్యుడు | = | అతులిత | + | ఐశ్వరుడు |
| పాపౌఘము | = | పాప | + | ఓఘము |
| మహౌషధము | = | మహా | + | ఔషధము |

**(iv) యణాదేశ సంధి**

**సూత్రం :** ఇ, ఉ, ఋ,లకు అసవర్ణములైన అచ్చులు పరమైతే వరుసగా య, వ, ర, లు ఆదేశమగును.

| | | | | |
|---|---|---|---|---|
| **ఉదా :** అత్యంతము | = | అతి | + | అంతము |
| గుర్వాజ్ఞ | = | గురు | + | ఆజ్ఞ |
| పిత్రంశ | = | పితృ | + | అంశ |

**(II) తెలుగు సంధులు**

**(i) అకార సంధి లేదా అత్వసంధి**

**సూత్రం :** అత్తునకు సంధి బహుళముగా అగును. అత్తు అంటే హ్రస్వ అకారం. బహుళంలోని 4 రూపాలు ఇందులో వస్తాయి.

(అ) పొట్టి అ కారానికి సంధి బహుళంగా జరుగుతుంది. సంధి జరగనపుడు ఈ రూపం వస్తుంది.

**ఉదా :** మేన + అత్త = మేనత్త, మేనయత్త

(ఆ) స్త్రీ వాచక తత్సమ సంబోధనాంతాలకు సంధి లేదు.

**ఉదా :** అమ్మ + ఇచ్చెను = అమ్మయిచ్చెను

(ఇ) అకారానికి అయ్య, అమ్మ పదాలు పరమైతే అన్ని అచ్చులకు సంధి నిత్యంగా జరుగుతుంది.

**ఉదా :** సోమ + అయ్య = సోమయ్య

సత్య + అమ్మ = సత్యమ్మ

(ఈ) అన్యవిధంగా సంధి జరగడం.

**ఉదా :** ఒక + ఒక = ఒకానొక

Rahul Publications

**(ii)** ఇకారసంధి లేదా ఇత్వసంధి

**1వ సూత్రం** : ఏమ్యాదుల ఇత్తునకు సంధి వైకల్పికము

**ఏమ్యాదులు** : ఏమి, ఏవి, ఏది, అది, అవి, ఇది, ఇవి, ఏది, ఏవి – మొదలైన పదాలను ఏమ్యాదులు అని అంటారు.

'వైకల్పికము' అంటే సంధి జరిగిన రూపం, సంధి జరగని రూపం రెండూ ఉండడం.

'ఇత్తు' అనగా హ్రస్వ ఇకారం

**ఉదా** : పిడికిలి + ఎత్తక = పిడికిలెత్తక

**2వ సూత్రం** : మధ్యమపురుష క్రియలలో ఇత్తునకు సంధి 'వైకల్పికము'.

**ఉదా** : ఏలితివి + ఇపుడు = ఏలితివిపుడు

**3వ సూత్రం** : క్త్వార్థంబైన ఇత్తునకు సంధి లేదు.

క్త్వార్థం అంటే భూతకాలాన్ని తెలిపే అసమాపక క్రియా పదం.

**ఉదా** : వచ్చి + ఇచ్చెను = వచ్చి యిచ్చెను

**(iii)** త్రికసంధి

**1వ సూత్రం** : ఆ, ఇ, ఏ అనే సర్వనామాలను 'త్రికము' అని అంటారు.

**2వ సూత్రం** : త్రికము మీది అసంయుక్త హల్లుకు ద్విత్వము బహుళముగా అగును.

**3వ సూత్రం** : ద్విరుక్తమైన హల్లు పరమైనపుడు అచ్చికమైన దీర్ఘమునకు హ్రస్వము అగును.

**ఉదా** : అ + విరజ = అవ్విరజ

ఆ + నగరి = అన్నగరి

ఈ + పాటి = ఇప్పాటి

ఏ + వాని = ఎవ్వాని

**(iv)** గ, స, డ, ద, వా దేశ సంధి

**1వ సూత్రం** : ప్రథమ మీది పరుషములకు గ, స, డ, వలు బహుళముగా అగును.

**ఉదా** : వాడు + పెట్టుకొని = వాడువెట్టుకొని

ఎడ + కలుగ = ఎడగలుగ

**2వ సూత్రం** : తెనుగుల మీది సాంస్కృతిక పరుషములకు గ,స, డ, ద, వ లు రావు.

**ఉదా** : వాడ + కంసారి = వాడు గంసారి

Rahul Publications

**3వ సూత్రం** : ద్వంద్వములో పదము పైన పరుషములకు గ, స, డ, ద, వ లు అగును.

**ఉదా** : కూర + కాయలు = కూరగాయలు

కాలు + చేతులు = కాలుసేతులు

తల్లి + తండ్రులు = తల్లిదండ్రులు

ఊరు + పల్లెలు = ఊరుపల్లెలు

**(v) రుగాగమ సంధి**

**1వ సూత్రం** : కర్మధారయంలో పేదాది పదాలకు 'ఆలు' శబ్దం పరమైతే రుగాగమము అగును.

**పేదాది శబ్దాలు** : పేద, బీద, జవ, కొమర, బాలెంత, మనుమ, ముద్ద మొదలైన పదాలు.

**ఉదా** : పేద + ఆలు = పేదరాలు

బీద + అలు = బీదరాలు

జవ + అలు = జవరాలు

బాలెంత + ఆలు = బాలెంతరాలు

మనుమ + ఆలు = మనుమరాలు

**2వ సూత్రం** : కర్మధారయంలో తత్సమ శబ్దాలకు 'ఆలు' శబ్దం పరమైనపుడు అత్వమునకు ఉత్వము, రుగాగమము – రెండూ అవుతాయి.

**ఉదా** : ధీర + ఆలు = ధీరురాలు

గుణవంత + ఆలు = గుణవంతురాలు

శ్రీమంత + ఆలు = శ్రీమంతురాలు

**(vi) టుగాగమ సంధి**

**1వ సూత్రం** : కర్మధారయంలో ఉత్తునకు అచ్చు పరమైతే 'టుగాగమము' అగును.

**ఉదా** : కఱకు + అమ్ము = కఱకుటమ్ము

ముద్దు + ఉంగరం = ముద్దుటుంగరం

**2వ సూత్రం** : కర్మధారయంలో పేర్వాది శబ్దములకు అచ్చు పరమైతే టుగాగమము విభాషగా అగును.

**పేర్వాది శబ్దములు** : పేరు, చిగురు, పొదరు, అలరు మొదలైన పదాలు పేర్వాది శబ్దాలు

**ఉదా** : పేరు + ఉరము = పేరుటురము, పేరురము

చిగురు + ఆకు = చిగురుటాకు, చిగురాకు

పొదరు + ఇల్లు = పొదరుటిల్లు, పొదరిల్లు

**(vii) ఆమ్రేడిత సంధి**

**1వ సూత్రం** : అచ్చునకు ఆమ్రేడితం పరమైతే సంధి తరచుగా అగును.

ఆమ్రేడితం – ద్విరుక్తం యొక్క పరరూపమును ఆమ్రేడితం అంటారు.

**ఉదా** : ఔర + ఔర = ఔరౌర

ఆహా + ఆహా = ఆహాహా

ఏగి + ఏగి = ఏగేగి

**2వ సూత్రం** : ఆమ్రేడితం పరమైతే కడాదుల తొలి అచ్చుమీది వర్ణాలకెల్ల అదంతమైన ద్విరుక్త టకారము అగును.

**ఉదా** : కడ + కడ = కట్టకడ

నడుమ + నడుమ = నట్టనడుమ

**3వ సూత్రం** : ఆమ్రేడితము పరమైనపుడు విసర్గ లోపము బహుళముగా అగును.

**ఉదా** : అప్పటికిన్ + అప్పటికిన్ = అప్పటప్పటికిన్

ఎక్కడన్ + ఎక్కడన్ = ఎక్కడెక్కడన్

Rahul Publications

## 5. సమాసాలు

వేరు వేరు అర్థాలు కలిగిన రెండు పదాలు కలిసి ఒకే పదంగా ఏర్పడి ఒకే అర్థాన్ని వెల్లడిస్తే దానిని 'సమాసం' అంటారు.

**ఉదా** : నల్లపిల్లి – నల్లని = రంగు

నల్లని పిల్లి – పిల్లిలోని ప్రత్యేకత

రెండు పదాలు కలిసి 'నల్లపిల్లి'కి నల్లరంగులోని పిల్లి అని అర్థం.

అర్థాన్ని బట్టి సమాసాలను 'మూడు' రకాలుగా విభజించవచ్చు.

1) తత్పురుష 2) కర్మధారయం 3) బహుప్రీహి

**1. తత్పురుష సమాసం**

ఇందులో ఉత్తరపదానికి ప్రాధాన్యం ఉంటుంది. విభక్తులతో ఏర్పడే సమాసం – తత్పురుష సమాసం

| సమాసం పేరు | సమాసం | విగ్రహ వాక్యం |
|---|---|---|
| ప్రథమా తత్పురుషము | పూర్వకాలము | కాలము యొక్క పూర్వము |
| ద్వితీయ తత్పురుషము | నెలతాల్పు | నెలను దాల్చినవాడు |
| తృతీయ తత్పురుషము | పూలదండ | పూలతో కూడిన దండ |
| చతుర్థీ తత్పురుషము | దేవరమేలు | దేవర కొరకు మేలు |
| పంచమీ తత్పురుషము | దొంగ భయము | దొంగ వలన భయము |
| షష్ఠీ తత్పురుషము | దేవర్షిగణము | దేవర్షుల యొక్క గణము |
| సప్తమీ తత్పురుషము | మాటనేర్పరి | మాట యందు నేర్పరి |

**నఞ్ తత్పురుష సమాసం**

అకారము, నకారము సమానపదానికి మొదట ఉండి వ్యతిరేకార్థాన్ని బోధిస్తే రాన్నే 'నఞ్ తత్పురుష సమాసం' అంటారు.

**ఉదా :** అధర్మము – ధర్మము కానిది

అసత్యము – సత్యము కానిది

**2. కర్మధారయ సమాసం**

సమాసపదంలో ఒక పదం విశేషణం మరొకపదం విశేష్యం (నామవాచకం) అయితే దానిని 'కర్మధారయ సమాసం' అంటారు.

**వ్యాకరణం**

**(అ) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం**

విశేషణం పూర్వపదంగా, నామవాచకం (విశేష్యము) పరపదంగా ఉండే సమాసం.

**(ఆ) విశేషణ ఉత్తరపద కర్మధారయ సమాసం**

విశేషణం ఉత్తర పదంగా, నామవాచకం పూర్వపదంగా ఉండే సమాసం.

**ఉదా** : కపోత వృద్ధము – వృద్ధమైన కపోతము

పురుషోత్తముడు – ఉత్తముడైన పురుషుడు

**(ఇ) విశేషణ ఉత్తరపద కర్మధారయ సమాసం**

సమాసంలోని రెండు పదాలు కూడా విశేషణాలు అయి ఉండాలి.

**ఉదా** : శీతోష్ణము – శీతలము, ఉష్ణము అయినది

రాగద్వేషము – రాగము, ద్వేషము అయినది

**(ఈ) ఉపమాన పూర్వపద కర్మధారయ సమాసం**

ఉపమానం పూర్వపదంగా, ఉపమేయం ఉత్తరపదంగా ఉండే సమాసం.

**ఉదా** : తేనె పలుకులు – తేనె వంటి పలుకులు

కంచుకంఠము – కంచు వంటి కంఠము

**(ఉ) ఉపమాన ఉత్తరపద కర్మధారయ సమాసం**

ఉపమేయం పూర్వపదంగాను, ఉపమానం ఉత్తరపదంగా ఉండే సమాసం.

**ఉదా** : చరణ కమలము – కమలము వంటి చరణములు

ముఖారవిందము – అరవిందము వంటి ముఖము

**(ఊ) అవధారణ పూర్వపద కర్మధారయ సమాసం లేదా రూపక సమాసం**

'అవధారణము' అనగా ఒక వస్తువులో మరో వస్తువు యొక్క ధర్మాన్ని ఆరోపించడం. అది పూర్వపదంగా ఉంటుంది.

Rahul Publications

**ఉదా** : విద్యాగంధం – విద్య అనే గంధం

కోపాగ్ని – కోపమనే అగ్ని

**(ఎ) సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం**

జాతి, సంజ్ఞా వాచకం ముందు పదముగాగల సమాసం.

**ఉదా** : మంజీరానది – మంజీర అనే పేరు గల నది

వేపచెట్టు – వేప అనే పేరుగల చెట్టు

**3. బహువ్రీహి సమాసం**

అన్యపద అర్థ ప్రధానమైనది.

కలది, కలవాడు అను అర్థంగల విగ్రహవాక్యం వచ్చే సమాసం.

**ఉదా** : పీతాంబరుడు – పసుపు వర్ణము గల వస్త్రమును ధరించినవాడు (విష్ణువు)

చతుర్ముఖుడు – నాలుగు ముఖాలు కలవాడు (బ్రహ్మ)

సమాసాలను అర్థాన్ని బట్టే కాకుండా వాటిలో ఉండే పదాల ప్రాధాన్యతను, సంఖ్యానామ విశేషణాలను బట్టి కింది విధంగా విభజించవచ్చు.

**4. ద్వంద్వ సమాసం**

సమాసంలోని ఉభయపదాలకు ప్రాధాన్యత ఉండే సమాసం.

**ఉదా** : తల్లిదండ్రులు – తల్లియు, తండ్రియు

సీతారాములు – సీత మరియు రాముడు

**5. ద్విగు సమాసం**

సమాసంలోని పూర్వపదము సంఖ్యావాచకంగా ఉండేది.

**ఉదా** : కోటి ధనరాశులు – కోటి సంఖ్య గల ధనరాశి

దశావతారములు – పది అయిన అవతారములు

Rahul Publications

FACULTIES OF ARTS, COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE

**B.A., B.Com., B.B.A., B.Sc. & B.S.W I-Year I-Semester (CBCS) Examination**

**August - 2021**

**SUBJECT: TELUGU(SECOND LANGUAGE)**

**PAPER - I**

# తెలుగు

Time : 2 Hours] [Max. Marks : 80

**విభాగము - ఎ (4 × 5 = 20 మార్కులు)**

**సూచన:** ఈ క్రింది వాటిలో ఏవైన **నాలుగు** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. ధాత్రీ తలనాథ! యంత ధర్మేతరనే - సందర్భసహిత వ్యాఖ్య రాయండి.

**జవాబు :**

**కవి పరిచయం :** ఈ వాక్యం నన్నయ రచించిన ఆంధ్రమహాభారతం "ఆదిపర్వం" నుండి గ్రహించిన "శకుంతలోపాఖ్యానము" అనే పాఠ్యాంశములోనిది.

**సందర్భము :** సత్యవాక్య మహిమను వివరించి, భార్యపుత్రుల ప్రాధాన్యాన్ని వివరిస్తూ, కుమారుడిని దయతో స్వీకరించమని శకుంతల దుష్యంతుని కోరిన సందర్భములోనిది.

**వ్యాఖ్య :** దుష్యంతుడు కణ్వాశ్రమములో శకుంతలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొమ్మని, తమ కుమారుడు అయిన భరతుడిని దయతో స్వీకరించమని వేడుకొంది. నేను క్షత్రియుడైన విశ్వామిత్రుడికి, పవిత్రురాలైన మేనకకు జన్మించాను. అలాంటి ఉత్తరాములైన నేను అసత్యము ఆడను. అబద్ధం చెప్పేటంత అధర్మపరురాలను కాను, అని దుష్యంతుడిని హెచ్చరించింది.

2. ప్రేమ నిచ్చిన ప్రేమ వచ్చును - సందర్భసహిత వ్యాఖ్య రాయండి.

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.51, Q.No. 7

3. పల్లా దుర్గయ్యను పరిచయం చేయండి.

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.72



Rahul Publications

4. ఈ క్రింది పదాలకు నానార్థాలు రాయండి.

(1) రాజు → ప్రభువు, చంద్రుడు

(2) క్షేత్రము → పొలము, పుణ్యస్థలం

(3) కరము → చెయ్యి, హస్తం

(4) ఇనుడు → భానుడు, రవి

(5) అంబరం → ఆకాశం, గగనము

5. ఈ క్రింది ఐదు పదాలకు పర్యాయ పదాలు రాయండి.

(1) పతి → భర్త, మొగుడు

(2) సూర్యుడు → మిత్రుడు, రవి

(3) శపథం → ప్రమాణం, మాట

(4) స్త్రీ → వనిత, నారి

(5) పుత్రుడు → తనయుడు, కొడుకు

Rahul Publications

6. మదన మంజరి పాత్రను పరిచయం చేయండి.

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.102, Q.No. 5

7. పాల్కురికి సోమనాథుడిని పరిచయం చేయండి.

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.18

8. గుణసంధి.

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.40, Bit - 2

**విభాగము - బి (3 × 20 = 60 మార్కులు)**

**సూచన:** ఈ క్రింది వాటిలో మూడు ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

9. ఈ కింది పద్యానికి సమగ్ర వ్యాఖ్యను రాయండి.

నాళీకాప్తుcడు గోరగించునట మున్ ప్రత్యేష కాలంబునన్
వాలాయంబుగ పుల్లతామరస భవ్యంబైన శృంగారపుం
గేళాకూళినిc దీర్థమాడి యనురక్తిన్ ధౌతకాషాయుcడై
ఫాలాది స్థలులందు నవ్యభసిత ప్రాగల్భ్యు మేపారcగన్.

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.31, Q.No. 1

10. నుతజలపూరితంబు లగు నూతులు నూఱిటికంటె సూనృత
వ్రత యొకబావి మేలు మఱి బావులు నూఱిటికంటె నొక్కస
త్క్రతు వది మేలు తత్క్రతుశతంబునకంటె సుతుండు మేలు త
త్సుతశతకంబుకంటె నొక సూనృత వాక్యము మేలు సూడcగన్

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.5, Q.No. 2

11. గంగిరెద్దు కళా వైభవాన్ని తెలపండి.

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.73, Q.No. 1

12. సంవరణుడి తపస్సును గూర్చి తెలుపుము.

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.35, Q.No. 1

13. ధర్మ వర్ధనుని పాత్రను వివరించండి.

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.107, Q.No. 6

Rahul Publications

14. రుద్రమదేవి గొప్పతనాన్ని గూర్చి రాయండి.

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.92, Q.No. 1

15. వాక్యం గురించి రాయండి.

**జవాబు :**

యూనిట్-4, పేజీ నెం.127, Q.No. 4

16. కింది సంధులను లక్ష్య లక్షణ సమన్వితంగా నిరూపించండి.

(అ) సవర్ణదీర్ఘ సంధి

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.40, Bit - 1

(ఆ) ఆమ్రేడిత సంధి

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.66, Bit - 6

(ఇ) రుగాగమ సంధి

**జవాబు :**

కర్మధారయంలో పేదాది పదాలకు "ఆట" శబ్దం పరమైనప్పుడు రుగాగమము ఆదేశం అగును.

**ఉదా :**

1) బీదరాలు – బీద + ఆలు

2) మనుమరాలు – మనుమ + ఆలు

Rahul Publications

FACULTIES OF ARTS, COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE

**B.A., B.Com., B.B.A., B.Sc. & B.S.W I-Year I-Semester (CBCS) Examination**

**November-2020**

## SUBJECT: TELUGU(SECOND LANGUAGE)

## PAPER - I

## తెలుగు

| Time : 2 Hours] | [Max. Marks : 80 |
|---|---|

**విభాగము - ఎ (4 × 5 = 20 మార్కులు)**

**సూచన:** ఈ క్రింది వాటిలో ఏవైన **నాలుగు** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. కడువేడియో నీరు గలిసినవనియొ !

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.23 Q.No. 2

2. తెల్లరేకై పల్లవిస్తాను - సందర్భవ్యాఖ్య

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.85, Q.No. 2

3. గుఱ్ఱం జాషువా గురించి పరిచయం చేయండి.

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.58

4. క్రింది పదాలకు నానార్థాలు రాయండి.

అ) అంబరం → ఆకాశం, వస్త్రం

ఆ) పక్షము → పక్క , బలం

ఇ) చరణం → పాదం, పద్యభాగం

ఈ) పాలు → సుధ, అమృతం

ఉ) ఫలం → పండు, ప్రయోజనం, లాభం

5. కింది పదాలకు పర్యాయ పదాలు రాయండి.

అ) రవి → సూర్యుడు, దినకరుడు

ఆ) మహిళ → స్త్రీ, కోమలి

ఇ) చెట్టు → వృక్షం, భూరుహం

ఈ) నీరు → ఉదకం, జలం

ఉ) ఆవు → గోవు

6. కాకతీయుల శాసనాల గూర్చి తెలపండి?

**జవాబు :**

యూనిట్–3, పేజీ నెం.104, Q.No. 1

---

7. నన్నయను పరిచయం చేయండి.

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.1

---

8. ఇత్వ సంధిని వివరించండి.

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.26, Bit- 2

**విభాగము – బి (3 × 20 = 60 మార్కులు)**

**సూచన:** కింది పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్య సహిత సమగ్ర వ్యాఖ్య రాయండి.

9. కింది పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్య సహిత సమగ్ర వ్యాఖ్య రాయండి.

నుతజలపూరితంబు లగు నూతులు నూఱిటికంటే నూన్నత
వ్రత యొకబావి మేలు మఱి బావులు నూఱిటికంటె నొక్క స
త్క్రతు పది మేలు తత్క్రతుశతంబునకంటె సుతుండు మేలు త
త్సుత శతకంబుకంటె నొక సూనృతవాక్యము మేలు సూడఁగన్

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.5, Q.No. 2

10. ఈ క్రింది పద్యానికి సమగ్ర వ్యాఖ్యను రాయండి.

నయమొప్పం బదునాఱుమార్గముల దెందంబందు నర్చించి భ
క్తి యథోక్తంబుగ సావధానమున మూర్తి ధ్యానముం జేయుచో
నయతేజోనిధి నిల్చినట్లయిన బ్రహ్మానంద సౌఖ్యంబుసన్
జయ మార్తాండసరోజినీ! రమణ హంసా యంచు వాచార్భటిన్

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.34, Q.No. 3

11. కాసులు కవితా ఖండికలో గురజాడ వివరించిన ప్రేమతత్త్వాన్ని చర్చించండి.

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.47, Q.No. 1

12. శివుడు పాలు తాగకపోవడానికి కారణాలు తెలుపండి.

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.20, Q.No. 5

13. గోనగన్నారెడ్డి రుద్రమదేవికి ఎలా సహకరించాడు?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.99, Q.No. 4

14. రుద్రమదేవి నవలలో మహాదేవరాజు పాత్ర గురించి వివరించండి.

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.95, Q.No. 2

15. రూపాన్ని బట్టి తెలుగు వాక్య నిర్మాణంలో ఏర్పడే భేదాలను వివరించండి.

**జవాబు :**

యూనిట్-4, పేజీ నెం.122, Q.No. 1

16. కింది సంధులను లక్ష్య, లక్షణ సమన్వితంగా నిరూపించండి.

అ) ఆమ్రేడిత సంధి

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.66, Bit- 6

ఆ) సవర్ణదీర్ఘ సంధి

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.12, Bit - 1

ఇ) అకార సంధి

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం.26, Bit - 1

17. కొరవి గోపరాజు త్యాగనిరతి వృత్తాంతాన్ని పేర్కొనండి.

**జవాబు :**

Out of syllabus

18. రాజుకవి పాఠ్యాంశంలోని గుర్రంజాషువా దృక్పథాన్ని వివరించండి.

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం.61, Q.No. 2

FACULTIES OF ARTS, COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE

**B.A., B.Com., B.B.A., B.Sc. & B.S.W I-Year I-Semester (CBCS) Examination**

**November/ December - 2019**

## SUBJECT: TELUGU(SECOND LANGUAGE)

## PAPER - I

## తెలుగు

Time : 2 Hours] [Max. Marks : 80

**విభాగము – ఎ (4 × 5 = 20 మార్కులు)**

**సూచన:** ఈ క్రింది వాటిలో ఏవైన **నాలుగు** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. కరకంఠ! యింతయు మఱవకు – సందర్భవ్యాఖ్య

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.25, Q.No. 6

2. జీతమీక సుకవి సేవలందు – సందర్భవ్యాఖ్య

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం.62, Q.No. 3

3. గురజా అప్పారావు గారి గురించి పరిచయం చేయండి.

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం.45

4. కింది పదాలకు పర్యాయ పదాలు రాయండి.

(అ) వేలుపు → అమరాలు, సురలు

(ఆ) ధారుణి → క్షితి, మహి

(ఇ) శైలము → అద్రి, గిరి

(ఈ) నయనము → నేత్రం, అక్షి

(ఉ) తనయుడు → కొడుకు, పుత్రుడు, కుమారుడు

Rahul Publications

5. కింది పదాలకు నానార్థాలు రాయండి.

(అ) నరుడు → మనిషి, అర్జునుడు, ఒక ముని

(ఆ) ధర → వెల, భూమి, మెదడు

(ఇ) రాజు → ప్రభువు, చంద్రుడు

(ఈ) కృషి → పట్టుదల, ఓపిక

(ఉ) హరి → విష్ణువు, ఇంద్రుడు, సింహం

6. మదన మంజరి పాత్ర చిత్రణ

**జవాబు :**

యూనిట్–3, పేజీ నెం.102, Q.No. 5

**విభాగము – బి (4 × 15 = 60 మార్కులు)**

**7. కింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థ తాత్పర్య సహిత సమగ్ర వ్యాఖ్య రాయండి.**

(ఎ) విమలయశోనిధీ! పురుషవృత్త మెఱుంగుచునుండుఁ జూవె వే
దములునుఁ బంచభూతములు ధర్మువు సంధ్యలు నంతరాత్మయున్
యముఁడునుఁ జంద్రసూర్యులు సహంబును రాత్రియు నన్మహాపదా
ర్థము లివి యుండఁగా నరుఁడు దక్కొననేర్చునె తన్ను ముచ్చిలన్.

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.3, Q.No. 1

(బి) ఆ నడబావిదండ గలయం జిగిరించిన దేవదారు శా
ఖానికరంబు క్రిందట నొకానొకచోఁ కురువిందతీవ పూఁ
బానుపుటింటిలోన వనపాలుర కెవ్వరికి న్నునుంగఁగా
రాని ప్రదేశమందున ధరాధిపుఁ డొంటి సమాధి నిష్ఠఁడై

**జవాబు :**

యూనిట్–3, పేజీ నెం.33, Q.No. 2

8. (ఎ) గొడగూచి ముగ్ధభక్తిని వివరించండి.

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం.20, Q.No. 1

లేదా

(బి) శ్రీశ్రీ జయభేరి కవిత ద్వారా శ్రమ తత్వాన్ని వివరించండి.

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం.83, Q.No. 1

9. (ఎ) రుద్రమదేవి పాత్ర చిత్రణను విశ్లేషించండి.

**జవాబు :**

యూనిట్–3, పేజీ నెం.92, Q.No. 1

లేదా

(బి) రుద్రమదేవికి వ్యతిరేకంగా శత్రువులు పన్నిన వ్యూహాలు ఏవి? ఎలా భగ్నం చేయబడ్డాయి?

**జవాబు :**

యూనిట్–3, పేజీ నెం.99, Q.No. 4

10. (ఎ) కింది సంధులను లక్ష్య, లక్షణ సమన్వితంగా నిరూపించండి.

(అ) గుణసంధి

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.12, Bit - 2

(ఆ) ఇకార సంధి

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.26, Bit - 2

(ఇ) గసడదవాదేశ సంధి

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం.77, Bit - 1

Rahul Publications

(లేదా)

(బి) కింది సమాసాలను లక్ష్య, లక్షణ సమన్వితంగా నిరూపించండి.

(అ) సప్తమీ

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం.78, Bit - 4

(ఆ) ద్విగు

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం.78, Bit - 5

(ఇ) ఉపమాన పూర్వపద మరియు ఉత్తరపద కర్మధారయ సమాసాలు

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం.67, Bit - 4

Rahul Publications

FACULTIES OF ARTS COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE

## B.A, B.Com, B.Sc, B.B.A & B.S.W. I Year - I Semester Examination

## Model Paper - I

## తెలుగు

Time : 3 Hours] [Max. Marks : 80

**విభాగము - అ** **(5 × 4 = 20 Marks)**

**సూచన: ఈ క్రింది ప్రశ్నలలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. నరుదు దక్కొన నేరునే తన్ను మ్రుచ్చిలన్ – సందర్భ సహిత వ్యాఖ్య రాయండి

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.9, Q.No. 4

2. కడువేడియో నీరు గలిసిన వనియో? – సందర్భ సహిత వ్యాఖ్య రాయండి.

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.23, Q.No. 2

3. నన్నయ గూర్చి వ్రాయండి?

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.1

4. మదన మంజరి పాత్ర గురించి రాయండి?

**జవాబు :**

యూనిట్–3, పేజీ నెం.102, Q.No. 5

5. ఈ క్రింది పర్యాపదాలు రాయండి?

1) వృక్షం → తరువు, చెట్టు

2) దేవాలయం → గుడి, దేవళం

3) ధరణి → ధరిత్రి, భూమి

4) మేఘం → మబ్బు అంబుధం

5) బంగారం → సువర్ణ, పైడి

Rahul Publications

6. ఈ క్రింది పదాలకు నానార్థాలు రాయండి?

1) అంబరం → ఆకాశం, వస్త్రం

2) కరము → చేయి, తొండం

3) నారి → స్త్రీ, నరము

4) రాజు → ప్రభువు, చంద్రుడు

5) సిరి → లక్ష్మి, సంపద

<u>విభాగము – ఆ</u>

**(వ్యాస రూప సమాధానాలు)** **(4 × 15 = 60 Marks)**

**సూచన :** అన్ని ప్రశ్నలకు సవివరంగా సమాధానాలు రాయండి ప్రతి ప్రశ్నకు 15 మార్కులు

7(అ). విమలయశోనిధీ! పురుషవృత్త మెఱుంగుచునుండుఁ జూవె వే
దములునుఁ బంచభూతములు ధర్మువు సంధ్యలు నంతరాత్మయున్
యముఁడునుఁ జంద్రసూర్యులు సహంబును రాత్రియు నన్మహోపదా
ర్థము లివి యుండఁగా నరుఁడు దక్కొననేర్చునె తన్ను మ్రుచ్చిలన్.

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.3, Q.No. 1

(లేదా)

(ఆ) నాళీకాప్తుఁడు గోరగించునట మున్ ప్రత్యూష కాలంబునన్
వాలాయంబుగ పుల్లతామరస భవ్యంబైన శృంగారపుం
గేళాకూళినిఁ దీర్ఘమాడి యనురక్తిన్ ధౌతకాషాయుఁడై
ఫాలాది స్థలులందు నవ్యభసిత ప్రాగల్భ్య మేపారఁగన్.

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.31, Q.No. 1

8(అ). గొడగూచి యొక్క ముగ్ధ భక్తిని తెలియజేయండి?

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.20, Q.No. 1



Rahul Publications

(లేదా)

(ఆ) "ప్రేమ కలుగక బ్రతుకు చీకటి" – కాసులు ఆధారంగా ఈ వాక్యాన్ని సమర్థించండి.

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం.47, Q.No. 1

9(అ). రుద్రమదేవి గుణశీలములను వివరించుము?

**జవాబు :**

యూనిట్–3, పేజీ నెం.92, Q.No. 1

(లేదా)

(ఆ) గోన గన్నారెడ్డి పాత్రౌచిత్యము తెల్పండి?

**జవాబు :**

యూనిట్–3, పేజీ నెం.99, Q.No. 4

10(అ). క్రియల ఆధారంగా వాక్యాలు ఎన్ని రకాలు? సోదాహరణంగా వివరించండి.

**జవాబు :**

యూనిట్–4, పేజీ నెం.124, Q.No. 2

(లేదా)

(ఆ) ఈ క్రింది సమాసాలను లక్ష్య లక్షణ సమన్వితంగా వివరించండి?

1. బహువ్రీహి సమాసం

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం.54, Bit - 6

2. ద్విగు సమాసం

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం.54, Bit - 9

3. ద్వంద సమాసం

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం.54, Bit - 8

Rahul Publications

FACULTIES OF ARTS COMMERCE, SCIENCE,
MANAGEMENT & SOCIAL SCIENCE

**B.A, B.Com, B.Sc, B.B.A & B.S.W. I Year - I Semester Examination**

**Model Paper - II**

## తెలుగు

Time : 3 Hours] [Max. Marks : 80

<u>విభాగము - అ</u> **(5 × 4 = 20 Marks)**

**సూచన: ఈ క్రింది ప్రశ్నలలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. కడు వేడియో నీరు గలిసిన వనియొ?

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.23, Q.No. 2

2. ఒక సూనృత వాక్యము మేలు చూడగన్ !

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.10, Q.No. 5

3. డా.పల్లా దుర్గయ్య గురించి రాయండి?

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.72

4. వడ్డేపల్లి గురించి రాయండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.109, Q.No. 7

5. క్రింది పదాలకు పర్యాయ పదాలు రాయండి.

1) తల్లి → జనయిత్రి, మాత

2) దేవాలయం → గుడి, కోవెల

3) ఏనుగు → కరి, గజా

4) పెద్దపులి → శార్దూలం, పుండరీకం

5) భార్య → సతి, పత్ని

Rahul Publications

6. క్రింది పదాలకు నానార్థాలు రాయండి.

1) పొలం → చేను, పైరు

2) అర్కుడు → సూర్యుడు, ఇంద్రుడు

3) హరి → మహావిష్ణువు, సింహం

4) అమృతం → సుధ, పాలు

5) ఉత్తరము → ఒక దిక్కు, సమాధానం

**విభాగము – ఆ**

**(వ్యాస రూప సమాధానాలు) (4 × 15 = 60 Marks)**

**సూచన :** అన్ని ప్రశ్నలకు సవివరంగా సమాధానాలు రాయండి ప్రతి ప్రశ్నకు 15 మార్కులు

7(అ). తడయక పుట్టిననా డ తల్లిచేఁ దండ్రిచే విడువఁ

బడితి నిప్పుడు పతిచేతను విడువఁబడియెద నొక్కొ

నుడువులు వేయు నింకేల యిప్పాటినోములు దొల్లి

కడ గి నోఁచితిని గాకేమి యనుచును గందె డెందమున.

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.6, Q.No. 3

(లేదా)

(ఆ) ఆ నడబావిదండ గలయం జిగిరించిన దేవదారు శా

ఖానికరంబు క్రిందట నొకానొకచోఁ గురువిందతీవ పూఁ

బానుపుటింటిలోన వనపాలుర కెవ్వరికి న్నునుంగఁగా

రాని ప్రదేశమందున ధరాధిపుఁ డొంటి సమాధి నిష్ఠుఁడై

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.33, Q.No. 2

8(అ). సంవరణుడి తపస్సు గూర్చి తెలుపండి?

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.35, Q.No. 1

(లేదా)

(ఆ) 'రాజు-కవి' వీరిద్దరిలో ఎవరు గొప్పవారు? ఎందుకు?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.60, Q.No. 1

9(అ). రుద్రమ దేవి శౌర్య పరాక్రమాలను తెల్పండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.92, Q.No. 1

(లేదా)

(ఆ) ధర్మవర్ధనుని గూర్చి రాయండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.107, Q.No. 6

10(అ). వాక్యాల్లో ఉపయోగించే విరామ చిహ్నాలను గురించి వివరించండి?

**జవాబు :**

యూనిట్-4, పేజీ నెం.128, Q.No. 4

(లేదా)

(ఆ) ఈ క్రింది సంధులను లక్ష్యలక్షణ సమన్వితంగా వివరించండి?

1. సవర్ణ దీర్ఘ సంధి

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.12, Bit - 1

2. ఆమ్రేడిత సంధి

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.66, Bit - 6

3. సరళాదేశ సంధి

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.66, Bit - 4

Rahul Publications

## FACULTIES OF ARTS COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE

## B.A, B.Com, B.Sc, B.B.A & B.S.W. I Year - I Semester Examination

## Model Paper - III

## తెలుగు

Time : 3 Hours] [Max. Marks : 80

**విభాగము – అ** **(5 × 4 = 20 Marks)**

**సూచన: ఈ క్రింది ప్రశ్నలలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. జీవులకు హృద్యంచే కడున్ శీతమే!

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.11, Q.No. 7

2. పవన విరహిత నిభృత దీపంబు పగిది!

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.37, Q.No. 1

3. గురజాడ అప్పారావు గారి గురించి రాయండి?

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.45

4. ఓరుగల్లు కోట వైశిష్ట్యమును వివరించండి?

**జవాబు :**

యూనిట్–3, పేజీ నెం.104, Q.No. 2

5. క్రింది పదాలకు పర్యాయపదాలు రాయండి.

1) ఇల్లు → గృహం, సదనం

2) అంగడి → దుకాణం, పచారం

3) చెవి → శ్రోతం, విను

4) పుత్రిక → కూతురు, కుమార్తె

5) సంగరము → యుద్ధం, రణం

Rahul Publications

6. ఈ క్రింది పదాలకు నానార్థాలు రాయండి.

1) అర్థము → సంపద, పదం యొక్క అర్థం, పురుషార్థం

2) అస్త్రము → ఆయుధం, బాణం, కత్తి

3) కరము → చేయి, మేఘం, కిరణం

4) నారి → స్త్రీ, నరము, భార్య, అల్లెత్రాడు

5) సిరి → లక్ష్మి, సంపద, శోభ

**విభాగము – ఆ**

**(వ్యాస రూప సమాధానాలు) (4 × 15 = 60 Marks)**

**సూచన :** అన్ని ప్రశ్నలకు సవివరంగా సమాధానాలు రాయండి ప్రతి ప్రశ్నకు 15 మార్కులు

7(అ). నుతజలపూరితంబు లగు నూతులు నూఱిటికంటె సూనృత

వ్రత యొకబావి మేలు మఱి బావులు నూఱిటికంటె నొక్కస

త్క్రతు వదిమేలు తత్క్రతుశతంబునకంటె సుతుండు మేలు త

త్సుతశతకంబుకంటె నొక సూనృత వాక్యము మేలు సూడఁగన్.

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.5, Q.No. 2

(లేదా)

(ఆ) ఆ నడబావిదండ గలయం జిగిరించిన దేవదారు శా

ఖానికరంబు క్రిందట నొకానొకచోఁ గురువిందతీవ పూఁ

బానుపుటింటిలోన వనపాలుర కెవ్వరికి న్నునుంగఁగా

రాని ప్రదేశమందున ధరాధిపుఁ డొంటి సమాధి నిష్ఠుఁడై

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.33, Q.No. 2

8(అ). శకుంతలో పాఖ్యానమును వివరంగా తెల్పండి?

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.7, Q.No. 1

(లేదా)

(ఆ) గంగిరెద్దు కథాంశాన్ని తెల్పండి?

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం.73, Q.No. 1

9(అ). ధర్మవర్ధనుని గూర్చి రాయండి?

**జవాబు :**

యూనిట్–3, పేజీ నెం.107, Q.No. 6

(లేదా)

(ఆ) నందన వనం గూర్చి తెలపండి?

**జవాబు :**

యూనిట్–3, పేజీ నెం.106, Q.No. 4

10(అ).తెలుగు వాక్య నిర్మాణ రీతులను సోదాహరణంగా తెల్పండి?

**జవాబు :**

యూనిట్–4, పేజీ నెం.122, Q.No. 1

(లేదా)

(ఆ) ఈ క్రింది సంధులను లక్ష్యలక్షణ సమన్వితంగా వివరించండి.

1. వృద్ధి సంధి

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం.65, Bit - 4

2. త్రిక సంధి

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.13, Bit - 4

3. యణాదేశ సంధి

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం.12, Bit - 3

Rahul Publications